# తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనల్లో

43715

# గ్రామీణ జీవితం

(పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం)



**డాక్టర్ బొంతు శ్రీరాములు**

ఎం.ఏ., పిహెచ్.డి., బి.ఇడి. టి.పి.టి.

# తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనల్లో గ్రామీణ జీవితం

(పి.హెచ్.డి. సిద్ధాంత గ్రంథం)

డాక్టర్ బొంతు శ్రీరాములు
ఎం.ఏ., పి.హెచ్.డి., బి.ఇడి. టి.పి.టి.

ఈశ్వరి పబ్లికేషన్స్
అల్లుపాల్తేరు
1999

THIS BOOKS IS PUBLISHED
WITH THE FINANCIAL ASSISTANCE OF
TIRUMALA TIRUPATHI DEVASTANMS
UNDER THEIR SCHEME
**"AID TO PUBLISH RELIGIOUS BOOKS"**

*Printed at*

**S.V.S. Offset Printers**
Old Bus Stand, BOBBILI
**Phone: (08944) 54962**

**తాళ్లపాక అన్నమయ్య సంకీర్తల్లో గ్రామీణ జీవితం**
**డా॥ బి. శ్రీరాములు**

ప్రథమ ముద్రణ - 1999
ప్రతులు - 1000
వెల రూ. 50/-

ప్రతులకు :
**ఈశ్వరి పబ్లికేషర్లు**
డా॥ బి. శ్రీరాములు, తెలుగు లెక్చరర్
రాజా. ఆర్.ఎస్.ఆర్.కె. రంగరావు కాలేజి
బొబ్బిలి.

**డా॥ బి. శ్రీరాములు**
అల్లుపాల్తేరు, పాల్లేరు (పోస్టు)
బాడంగి (మండలం)
విజయనగరం (జిల్లా)
పిన్: 535 587

... VENKATESWARA
...TRAL LIBRARY &
...ARCH CENTRE
Acc No. 43715
Date ...
TIRUPATI

ప్రింటర్స్ :

డి.టి.పి:
హరిన్ గ్రాఫిక్స్
మంగువారితోట
శ్రీకాకుళం

# ప్రశంస

పదకవితా పితామహుడు, సంకీర్తనాచార్యుడు అయిన తాళ్లపాక అన్నమయ్య 32 వేల సంకీర్తనలు రచించాడు. తన సంకీర్తనా రాశిలో ఎన్నో ఆధ్యాత్మికాంశాలు, మధుర భక్తి విషయాలు, శృంగార భావాలు, సామాజికాంశాలు ఉన్నాయి. అంతేగాకుండా గ్రామీణ జన జీవనానికి సంబంధించిన అంశాలు ఎన్నో తన సంకీర్తనారాశిలో చోటు చేసుకున్నాయి.

తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనలన్నింటినీ పరిశోధించి ఆమూలాగ్రంగా పరిశీలించి గ్రామీణ వాతావరణానికి సంబంధించిన అంశాలన్నీ విశ్లేషించిన శ్రీరాములుగారు ప్రశంసనీయులు. డా॥ బి. శ్రీరాములు రచించిన తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనల్లో గ్రామీణ జీవితం అనే ఈ పుస్తకం పాఠకలోకాన్ని అలరిస్తూ ఆహ్లాదపరుస్తుందని నా ఆశ. సాహిత్య ప్రియులందరూ ఈ పుస్తకాన్ని ఆదరిస్తారని నమ్ముతున్నాను. అంతే గాకుండా శ్రీరాములుగారు ఇంకా ఎన్నో ఇటువంటి గ్రంథాలు వెలువరించాలని ఆశీర్వదిస్తున్నాను.

**శ్రీ ఆర్.వి. సుజయ్ కృష్ణ రంగారావు**

కుమార్ రాజా ఆఫ్ బొబ్బిలి

కరస్పాండెంటు

రాజా ఆర్.ఎస్. ఆర్.కె. రంగారావు కళాశాల

బొబ్బిలి

విజయనగరం (జిల్లా)

# అభినందన


భారతీయ సంస్కృతికి గ్రామాలే పట్టుగొమ్మలు. అటువంటి గ్రామంలో పుట్టినవాడు అన్నమయ్య. అందువల్ల తమ సంకీర్తనలు రచించే సమయానికి వారి ప్రాంతంలో ఉన్న కుటుంబ వ్యవస్థ జాతులు, వృత్తులు, ఆచారాలు, అలంకరణలు, వంటకాలు కాకుండా ఇంకా ఎన్నో గ్రామీణ అంశాలు అన్నమయ్య సంకీర్తనా బండాగారంలో చోటుచేసుకున్నాయి.

డా. బి. శ్రీరాములు కూడా గ్రామీణుడే. కాబట్టి అన్నమయ్య ఆధ్యాత్మిక, శృంగార సంకీర్తనల్లో ఉన్న గ్రామీణ అంశాలు నన్నింటిని వదలకుండా క్షుణ్ణంగా చదివి విశ్లేషించిన ఘనత శ్రీరాములకు దక్కింది.

తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనలన్నీ సమగ్రంగా సమీక్షించి నిశితమైన పరిశోధను నిర్వహించి డాక్టరేట్ పట్టాను పొందిన డా. బి. శ్రీరాములు సాహిత్య ప్రియులకు అభినంద నీయుడు.


విషయ వ్యక్తీరణలోనూ శ్రీరాములు చక్కని ప్రావీణ్యత చూపించాడు. పరిశోధనా విషయానికి ధీటుగా భాషాశైలి, సరళత, సంక్షిప్తత మెచ్చుకోదగ్గవి. సాహిత్య ప్రియులు దీన్ని ఆదరిస్తారని నా ఆశ. శ్రీరాములు సాహిత్య కృషి కొనసాగించాలని అభినందన పూర్వకంగా ఆశీర్వదిస్తున్నాను.

**శ్రీ డి. రఘునాధరావు**, ఎం.ఎస్సి.,
ప్రిన్సిపాల్
**రాజా ఆర్.ఎస్.ఆర్.కె. రంగారావు కాలేజి**
బొబ్బిలి



శ్రుతులై శాస్త్రములై పురాణ కదలై
సుజ్ఞాన సారంబులై
యతిలోకాగమ వీధులై విమల మం
త్రార్థంబులై నీతులై
కృతులై వేంకట శైల వల్లభ రతి
క్రీడా రహస్యంబులై
నుతులై తాళమపాక యన్నయవచో
నూత్న క్రియల్ చెన్నగున్

# అంకితం



నారాయణుని కీర్తించు పవిత్ర జిహ్వతో

నరుని నుతించనేరక ప్రభువులనే ఛీత్కరించిన

పరమపావన చరితుడు తాళ్ళపాక అన్నమయ్య

తిరుమలేశునికే తన కృతులనంకితమిచ్చిన రీతిగా

ఎవరు ఆదరించినా నిరాదరించినా నిరాకరించక

నిరంతరమూ నిజభక్తులను సంరక్షించి కాపాడే

ఆశ్రిత మందారా (కరుణాసముద్రా)

నేనంకితమిచ్చు ఈ చిన్ని కానుకను

గైకొనుమా సంప్రీతితో శ్రీ వేంకటేశ్వరా!

# అంజలి

"తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనల్లో గ్రామీణ జీవితం" అనే అంశం పరిశోధనకు అవకాశం కల్పించిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయనశాఖ ఉపాధ్యాయ వర్గానికి ...

నా పరిశోధనకు పర్యవేక్షణ వహించడమేగాక అన్నివిధాల తోడ్పడిన ప్రియతమ గురువర్యులు ఆచార్య కె. సర్వోత్తమరావుగారికి ...

నా పరిశోధనకు, ఈ పుస్తక ప్రచురణకు ఆర్థిక సహాయమందించిన తిరుమల తిరుపతి దేవస్థానం వారికి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం.వి.యస్. ప్రసాద్, ఐ.ఎ.ఎస్. గారికి, అన్నమాచార్య ప్రాజక్టు డైరెక్టరు డా॥ మేడసాని మోహన్‌గారికి ...

నా పరిశోధనా కాలంలో నాకు ఉపకార వేతనం మంజూరు కావడంలోనూ ఔత్సుక్యం చూపిన తిరుమల తిరుపతి దేవస్థాన మాజీ కార్య నిర్వహణాధికారి మరియు మాజీ చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థాన పాలక మండలి అయిన పూజ్యశ్రీ చెలికాని అన్నారావుగారికి ...

తిరుమల తిరుపతి దేవస్థానం వారు తయారు చేయించి ముద్రణకు సిద్ధమయిన అన్నమయ్య సంకీర్తనలు 32, 33 సంపుటాలు, 34,35 సంపుటాలు చూసే అవకాశం కలిగించిన గురుతుల్యులు శ్రీ కామిశెట్టి శ్రీనివాసులు శెట్టి గారికి, డా॥ మేడసాని మోహన్ గారికి ...

నా పరిశోధనా వ్యాసంగంలో అవిరామంగా పరిశ్రమించి తోడ్పడినవారు, నాపట్ల వాత్సల్యం కలవారు అయిన డా॥ జె.మునిరత్నంగారికి, అవసరమయిన పుస్తకాలు అందజేసిన ఆచార్య ఎన్.బి.రఘునాధచార్యులు గారికి, డా॥ జి. చలపతిరావుగారికి, డా॥ సి. గోవిందరాజుగారికి శ్రీ కోరాడ రామకృష్ణగారికి మా విద్యాలయ గ్రంధాలయోద్యోగి శ్రీ వి. షణ్ముగంగారికి ...

నా పరిశోధనా కాలంలో నాకు పూర్తి సహకారాన్ని అందించిన నా శ్రీమతి బి. ఈశ్వరికి, నా తల్లిదండ్రులు మహలక్ష్మి, అప్పలనాయుడు గారికి ... ప్రూఫులు సరిదిద్దిన ఎల్. తిరుపతిరావుగారికి...

కృతజ్ఞతాంజలి

**డా॥ బొంతు శ్రీరాములు**

THIS BOOK IS PUBLISHED
WITH THE FINANCIAL ASSISTANCE OF
TIRUMALA TIRUPATHI DEVASTANAMS
UNDER THEIR SCHEME

**"AID TO PUBLISH RELIGIOUS BOOKS"**

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | ప్రస్తావన | 1-3 |
| 2. | ప్రాచీన సాహిత్యంలో గ్రామీణ జీవనం | 4-27 |
| 2.1 | నన్నయ యుగం | 5-6 |
| 2.2 | శివ కవియుగం | 7-11 |
| 2.3 | తిక్కన యుగం | 11-13 |
| 2.4 | ఎఱ్ఱన యుగం | 13-19 |
| 2.5 | శ్రీనాధయుగం | 19-27 |
| 3. | దైనందిన.జీవనం | 28-50 |
| 3.1 | కేవల ఆహార పదార్థాలు | 29 |
| 3.1.1 | ఆధ్యాత్మిక అంశాలలో ఆహార పదార్థాలు | 29 |
| 3.1.1.1 | అంబలి | 29-30 |
| 3.1.1.2 | అన్నం | 30 |
| 3.1.1.3 | కంచముకూడు | 30 |
| 3.1.14 | కారపు పిడెము | 30-31 |
| 3.1.1.5 | కూడు | 31 |
| 3.1.1.6 | కూర | 31 |
| 3.1.1.7 | గంజి | 31 |
| 3.1.8 | గుగ్గిళ్లు | 31-32 |
| 3.1 19 | చద్దికూడు | 32 |
| 3.1.1.10 | చింతకాయ కజ్జము | 32 |
| 3.1.111 | చింతకాయతొక్కు | 32-33 |
| 3.1.112 | దంగుడుబియ్యం | 33 |
| 3.1.1.13 | దుస్గాన్నం | 33 |
| 3.1.1.14 | నూనెలు | 33 |
| 3.1.1.15 | వెన్న | 34 |
| 3.1.2 | మధురభక్త అంశాలలో ఆహారపదార్థాలు | 34 |
| 3.1.2.1 | అంబళ్లు | 34-35 |
| 3.1.2.2 | ఆవపచ్చడి | 35 |
| 3.1.2.3 | ఉప్పు | 35 |
| 3.1.2.4 | కందికుడుము | 35-36 |
| 3.1.12.5 | కజ్జాయము | 36 |
| 3.1.2.6 | కారం | 36 |
| 3.1.2.7 | చద్ది | 36-37 |

| | | |
|---|---|---|
| 3.1.12.8 | చల్ల | 37 |
| 3.1.2.9 | చింతలపులుసులు | 37 |
| 3.1.2.10 | తారిబియ్యం | 37.38 |
| 3.1.2.11 | నిప్పటి | 38 |
| 3.1.2.12 | పెరుగు | 38-39 |
| 3.1.2.13 | విందు | 39 |
| 3.1.2.14 | వేడికూరలు | 29-40 |
| 3.1.3 | కేవలం నైవేద్యాలు | 40 |
| 3.2 | ఆభరణాలు-అలంకారాలు | 41 |
| 3.2.1 | కేవల ఆభరణాలు | 41 |
| 3,2.2 | శృంగారాత్మకత | 41 |
| 3.2.2.1 | నీలమణిహారం | 41-42 |
| 3.2.2.2 | మానికములపేరు | 42 |
| 3.2.3 | స్వామి ఆభరణాలు | 42 |
| 3.2.3.1 | వేంకటేశ్వరుని ఆభరణాలు | 42 |
| 3.2.23.2 | అలువేలుమంగ ఆభరణాలు | 42 |
| 3.2.3.3 | నారసింహ ఆభరణాలు | 42-43 |
| 3.2.3.4 | పండురంగనాదుని ఆభరణాలు | 43 |
| 3.2.3.5 | హనుమంతుని ఆభరణాలు | 43 |
| 3.3 | అలంకరణలు | 43 |
| 3.3.1 | స్త్రీపురుషుల అలంకరణలు | 43-44 |
| 3.3.2 | ఆధ్యాత్మిక భావనలో అలంకారణాల ప్రసక్తి | 44 |
| 3.3.3 | మదురభక్తి అంశాలలో అలంకరణాలు | 45 |
| 3.3.3.1 | ముత్తెపునామము | 45 |
| 3.3.4. | స్వామి అలంకరణ | 45 |
| 3.3.4.1 | పుళుగుకాపు | 45 |
| 3.4. | తాంబూలం | 45-46 |
| 3.5 | శయ్య | 46-47 |
| 3.5.1 | ఆధ్యాత్మిక అంశాలలో శయ్య | 47 |
| 3.5.1.1 | చాప | 47 |
| 3.5.1.2 | మంచం | 47 |
| 3.5.1.3 | కుక్కిమంచం | 47 |
| 3.5.2. | మధురభక్తి అంశాలలో శయ్యను చెప్పడం | 47 |
| 3.5.2.1 | పట్టెమంచం | 47-48 |
| 3.5.2.2 | బంగారు పట్టెమంచం | 48 |

| | | |
|---|---|---|
| 3.5.2.3 | తూగుమంచం | 48 |
| 3.5.2.4 | ఉయ్యాల మంచం | 48 |
| 3.5.2.5 | పరుపు | 49 |
| 3.5.2.6 | తలగడ | 49-50 |
| 3.5.2.7 | దోమతెర | 49-50 |
| ఆర్థిక జీవనం | | 51-104 |
| 4.1 | నివాసస్థితి | 53 |
| 4.1.1 | సామాన్య నివేశనం | 53 |
| 4.1.1.1 | ఇల్లు | 53 |
| 4.1.1.2 | కొట్టం | 53-54 |
| 4.1.1.3 | గుడిశ | 54 |
| 4.1.1.4 | తలుపులు | 54-55 |
| 4.1.1.5 | పెద్దచావడి | 55 |
| 4.1.1.6 | మేడ | 55-56 |
| 4.1.1.7 | వాకిలి | 56 |
| 4.1.2 | మధురభక్తి అంశాలలో నివేశనం | 56 |
| 4.1.2.1 | ఇంటిపంచ | 56-57 |
| 4.1.2.2 | కొంపలు | 57 |
| 4.1.2.3 | తలవాకిలి | 57-58 |
| 4.2 | గృహోపకరణాలు | 58 |
| 4.2.1 | సామాన్యుల గృహోపకరణాలు | 58 |
| 4.2.1.1 | వంటశాల | 58-59 |
| 4.2.1.2 | అట్టుక | 59 |
| 4.2.1.3 | అబక | 59-60 |
| 4.2.1.4 | ఉట్టి | 60 |
| 4.2.1.5 | కుండ | 60 |
| 4.2.1.6 | కూటికుండ | 60-61 |
| 4.2.1.7 | చిల్లులకడవ | 61 |
| 4.2,1.8 | చెంబు | 61 |
| 42.1.9 | తెడ్డు | 62 |
| 4.2.1.10 | మూకుడు | 62 |
| 4.2.2 | మదురభక్తి అంశాలు | 62 |
| 4.2.2.1 | గొడుగు | 62-63 |
| 4.2.2.2 | పెరుగు చిప్ప | 63 |
| 4.2.2.3 | రోకలి | 63 |

| | | |
|---|---|---|
| 4.2.2.4 | సూరట | 64 |
| 4.2.3. | శ్రీకృష్ణుని సంబంధించినవి | 64 |
| 4.2.4 | అధ్యాత్మికాంవాలలో గృహోపకరణాలు | 64 |
| 4.2.4.1 | గడ్డపార | 64 |
| 4.2.4.2 | గొడ్డలి | 65 |
| 4.2.4.3 | చేట | 65 |
| 4.2.4.4 | దాలి | 65 |
| 4.3 | వృత్తులు - జాతులు | 66-68 |
| 4.3.1 | బ్రాహ్మణ | 68-69 |
| 4.3.2 | కోమటి / వైశ్య | 69-70 |
| 4.3.3 | రెడ్డి / కాపు | 70-71 |
| 4.3.4 | బోయ / నాయుడు | 71-72 |
| 4.3.5 | యాదవులు / గొల్ల | 72-73 |
| 4.3.6 | పంచములు | 73-74 |
| 4.3.7 | ఎరుక /సోది | 74-75 |
| 4.3.8 | చెంబు | 75-78 |
| 4.4 | వృత్తి వ్యవస్థ | 78 |
| 4.4.1 | అన్నమయ్య సంకీర్తనల్లో వృత్తి | 78 |
| 4.4.2 | స్థిర వృత్తి | 78 |
| 4.4.2.1 | నేరవృత్తి | 78-79 |
| 4.4.2.2 | వైద్య వృత్తి | 78-79 |
| 4.4.2.3 | వ్యవసాయం | 81-84 |
| 4.4.2.4 | ఊడిగం / వెట్టి / సాకిరి | 84-85 |
| 4.4.2.5 | కమ్మరి / కంసాలి | 85-86 |
| 4.4.2.6 | కుమ్మరం | 86-87 |
| 4.4.2.7 | చాకలి | 87 |
| 4.4.2.8 | తలారులు | 87-88 |
| 4.4.2.9 | మంగలి | 88 |
| 4.4.2.10 | విప్రవినోది | 88-89 |
| 4.4.2.11 | పశువుల కాపరి | 89 |
| 4.4.2.12 | వడ్డెవారు | 89-90 |
| 4.4.3 | చరవృత్తులు | 90 |
| 4.4.3.1 | ఉప్పర / ఉప్పమ్మేవారు | 90 |
| 4.4.3.2 | చల్లలమ్మడం | 90-91 |
| 4.4.3.3 | దొమ్మరులు / దిమ్మరులు | 91-92 |

| | | |
|---|---|---|
| 4.4.3.4 | దొంగతనం | 92 |
| 4.4.3.5 | పూత, పూస, బొమ్మలపని | 92-93 |
| 4.4.3.6 | బొమ్మలాట | 93-94 |
| 4.4.3.7 | మేదరి | 94 |
| 4.4.3.8 | ఆటది | 94-95 |
| 4.4.3.9 | పాములవారు | 95 |
| 4.4.3.10 | సూదులమ్మట | 95 |
| 4.4.3.11 | వేశ్యా వృత్తి | 95 |
| 4.5 | వ్యాపారం | 96 |
| 4.5.1 | స్వదేశీ వాణిజ్యం | 97 |
| 4.5.1.1 | అంగడి | 97 |
| 4.5.1.2 | అంగడి సరకు | 97 |
| 4.5.1.3 | అంగడి బేహారి | 97 |
| 4.5.1.4 | బేరగాడు | 98 |
| 4.5.1.5 | సంతలు | 98 |
| 4.5.1.6 | సంతకూటమి | 98-99 |
| 4.5.1.7 | సంతవేడుకలు | 99 |
| 4.5.1.8 | సంతపాక | 99 |
| 4.5.2 | విదేశీ వాణిజ్యం | 99 |
| 4.5.2.1 | ఓడబేరం | 100 |
| 4.5.2.2 | పెద్దఓడ | 100 |
| 4.5.2.3 | సుంకం | 100 |
| 4.6 | కొలమానం | 100-103 |
| 4.7 | ధనమానం | 103-104 |
| **సాంస్కృతిక జీవనం** | | 105-174 |
| 5.1 | శైశవం | 106 |
| 5.1.1 | ఉయ్యాల తొట్టె | 106-107 |
| 5.1.2 | ఉయ్యాల | 107 |
| 5.1.3 | జోల | 107 |
| 5.1.4 | ఉగ్గు | 107-108 |
| 5.2 | బాల్యం-క్రీడలు | 108-113 |
| 5.3 | వివాహం | 113-121 |
| 5.4 | కుటుంబ వ్యవస్థ | 121 |
| 5.4.1 | మగవాడు - మగువ | 121-122 |
| 5.4.2. | భార్య-భర్త | 122-125 |

| | | |
|---|---|---|
| 5.4.3 | సపత్నీత్వం | 123-125 |
| 5.4.4 | అత్తాకోడలు | 125-126 |
| 5.4 5 | బావమరదలు | 126 |
| 5.4.6 | వదిన-మరిది | 126 |
| 5.4.7 | తల్లిదండ్రులు-బిడ్డ | 126-127 |
| 5.4.8 | తోడబుట్టినవారు | 127 |
| 5.4.9 | చుట్టాలు - బంధువులు | 127-128 |
| 5.5 | ప్రాణిజాలం | 128 |
| 5.5.1 | పెంపుడు జంతువులు | 128 |
| 5.5.1.1 | ఎద్దు | 128 |
| 5.5.1.2 | కోడి | 128 |
| 5.5.1.3 | కుక్క | 129 |
| 5.5.1.4 | కోడెలు | 129 |
| 5.5.1.5 | గుఱ్ఱం | 129-130 |
| 5.5.1.6 | ఆవు | 130 |
| 5.5.1.7 | దూడ | 130 |
| 5.5.1.8 | పొట్టేలు | 130 |
| 5.5.1.9 | మేక | 130-131 |
| 5.5.1.10 | చిలుక | 131 |
| 5.5.1.11 | నెమలి | 131 |
| 5.5.1.12 | హంస | 131 |
| 5.5.2 | ఇతర జీవరాశి | 131 |
| 5.5.2.1 | ఎలుక | 131-132 |
| 5.5.2.2 | చీమ | 132 |
| 5.5.2.3 | తేలు | 132 |
| 5.5.2.4 | ఏనుగు | 132 |
| 5.5.2.5 | జింక | 132-133 |
| 5.5.2.6 | సింహం | 133 |
| 5.6 | పండుగలు | 133 |
| 5.6.1 | ఉగాది | 134 |
| 5.6.2 | దీపావళి | 134 |
| 5.6.3 | కృష్ణజయంతి - శ్రావణబహుళాష్టమి | 134-135 |
| 5.6.4 | విజయదశమి | 135 |
| 5.6.5 | పెనుపండగ | 135-136 |
| 5.6.6 | లక్ష్మీదేవి పండుగ | 136 |

| | | |
|---|---|---|
| 5.7 | నోములు | 136 |
| 5.8 | ఆచారం | 136-138 |
| 5.8.1 | కర్మకాండ | 138 |
| 5.9 | వినోదం | 138-142 |
| 5.10 | కళలు | 142 |
| 5.10.1 | వాయిద్యాలు | 142-144 |
| 5.11.1 | నొసటి వ్రాతను నమ్మడం | 144-145 |
| 5.11.2 | భూత విశ్వాసం | 145 |
| 5.11.3 | బాల రక్షకు సంబంధించిన నమ్మకం | 145-146 |
| 5.12 | సామెతలు | 146-148 |
| 5.13 | గ్రామీణుల మనోభావం | 148-163 |
| 5.14 | పరిశిష్టం | 163-165 |
| 5.15 | గ్రామీణుల భాష | 165-167 |
| 5.15.1 | గ్రామీణుల ఉచ్చారణ విశేషాలు | 167-170 |
| 5.16 | అన్నమయ్య సంకీర్తనల్లో కొన్ని భౌగోళిక ప్రదేశాలు | 170-172 |
| 5.17 | కనుమలు | 172-173 |
| **ఆధ్యాత్మిక జీవనం** | | 175-214 |
| 6.1 | అన్నమయ్య సంకీర్తనల్లో మతం | 177 |
| 6.2 | అన్నమయ్య కాలంనాటి మత సంప్రదాయాలు | 177 |
| 6.2.1 | వీరశైవ సంప్రదాయం | 177-178 |
| 6.2.2 | అద్వైత సిద్ధాంతాలు | 179-180 |
| 6.2.2.1 | దేవతాస్తుతి | 179 |
| 6.2.2.2 | అద్వైత సిద్ధాంతాలు | 179-180 |
| 6.2.2.2.1 | వృద్ధ చైతన్యవాదం | 180 |
| 6.2.2.2.2 | సమదర్శనత్వం | 180 |
| 6.2.2.3 | అద్వైత పరిభాష | 180-181 |
| 6.3 | నాస్తికులు | 181 |
| 6.4 | అన్నమయ్య కాలం నాటి అర్చామూర్తులు | 182 |
| 6.4.1 | విఠలారాదన | 182 |
| 6.4.1.1 | అన్నమయ్య సంకీర్తనల్లో విఠలుడు | 182-183 |
| 6.4.2 | రాధామాధవ ఆరాధన | 183 |
| 6.4.2.1 | అన్నమయ్య సంకీర్తనల్లో రాధామాధవులు | 183-184 |
| 6.4.3 | జగన్నాధారాధన | 184-185 |
| 6.4.3.1 | అన్నమయ్య సంకీర్తనల్లో జగన్నాధుడు | 185 |

| | | |
|---|---|---|
| 6.4.4 | హనుమధారాదన | 185 |
| 6.4.4.1 | అన్నమయ్య సంకీర్తనల్లో హనుమంతుడు | 185-186 |
| 6.5 | గ్రామాలు - అర్చామూర్తులు | 186-187 |
| 6.5.1 | వేంకటేశ్వరుడు | 187 |
| 6.5.2 | ప్రసన్నవేంకటేశ్వరుడు | 188-190 |
| 6.5.3 | గోవిందరాజస్వామి | 190-191 |
| 6.5.4 | చెన్నకేశవస్వామి | 191-194 |
| 6.5.5 | శ్రీకృష్ణుడు / గోపాలు /మధనగోపాలుడు / జనార్ధనుడు | 194-196 |
| 6.5.6 | రఘురాముడు / కోదండరాముడు | 196-197 |
| 6.5.7 | రంగనాయకులు | 197 |
| 6.5.8 | నృసింహుడు | 197-202 |
| 6.5.8.1 | అహోబలంలో నవనారసింహులు | 202-203 |
| 6.5.9 | సౌమ్యనాధుడు | 203 |
| 6.5.10 | హనుమంతుడు | 204-205 |
| 6.6 | భక్తి | 205 |
| 6.6.1 | ఉన్మాధభక్తి | 206 |
| 6.6.2 | రాక్షస భక్తి | 206-207 |
| 6.6.3 | తామసభక్తి | 207-208 |
| 6.7 | పూజారి | 208 |
| 6.7.1 | మడి | 208 |
| 6.7.2 | వేదపఠనం | 208-209 |
| 6.7.3 | సంధ్య | 209 |
| 6.8 | పూజావిధానం | 209-210 |
| 6.8.1 | అఖండదీపం | 210-211 |
| 6.9 | వ్రతం | 211 |
| 6.9.1 | ధనుర్మాస వ్రతం | 211 |
| 6.10 | సన్యాసాలు | 212 |
| 6.11 | తులసి | 212 |
| 6.13 | బలి | 212-213 |
| 6.14 | నమ్మకాలు | 213 |

ఉపయుక్త గ్రంధసూచి

# 1. ప్రస్తావన

శిష్ట సాహిత్యానికి జానపద సాహిత్యానికి వారధిలాంటిది పదసాహిత్యం. అయితే, శిష్ట కవులకున్నంత గౌరవం, ప్రచారం, డాబు, దర్జా ఇతర కవుకలు లేవు. పద కవులయినా, జానపద కవులయినా, వీరందరు పల్లెల్లో పుట్టినవారు ప్రకృతిని యథాతథ రూపంలో దర్శించి, తన్మయత్వం చెందినవారు. తమ అనుభూతిని పాటల ద్వారా మనసారా విప్పి చెప్పుకున్నవారు. వారిలో కల్మషత్వం లేదు. కాపట్యం లేదు. కొన్ని వేళ్లల్లో తమ కోసం పాడినా ప్రజల కోసం ఆరాటపడ్డారు. సామాన్య ప్రజల్లో మార్పుకోసం, మనోహ్లాదం కోసం ఏకంగా కొన్ని సమయాల్లో గుంపుతో కలిసి కీర్తించారు. జానపద కవులలో అంటే పద కవులలో భక్తి, ఆవేశం కాసంత ఎక్కువ. తంబూరా మీటినా, తాళం వేసినా, గజ్జె కట్టి ఆడినా, ప్రకృతిలోని వస్తువుల్ని నెపంగా పెట్టుకొని పాడినా అంతా ఆనందం కోసమే, పరమానందం కోసం.

వాగ్గేయకారులనే మాటలో వాక్కారుడు, గేయకారుడు అనే రెండు పదబంధాలున్నాయి. సంస్కృతంలో జయదేవాదులు తమిళంలో ఆళ్వారులు, నాయన్మారులు, కన్నాడంలో శ్రీపాదరాయలు, పురందరదాసు మొదలయినవారు మహారాష్ట్రలో తుకారాం మొదలయినవారు, హిందీలో మీరాబాయి లాంటివారు, బెంగాల్‌లో విద్యాపతి మొదలయినవారు ప్రసిద్ధ వగ్గేయకారులున్నట్లు తెలుగలో కృష్ణమాచార్యులు, తాళ్లపాక వంశీయులు, త్యాగయ్య, క్షేత్రయ్య ప్రసిద్ధి గన్నవారు.

తాళ్లపాక సాహిత్యం ఆంధ్ర వాఙ్మయంలోనే చాలా విశిష్టమయింది. దీన్ని గురించి శ్రీమాన్ రాళ్లపల్లివారు "అదొక సాస్వత క్షీర సముద్రం. కావ్యమూల దర్మమైన భావార్ణవంలో, శైలిలో, భావవైవిధ్యంలో, రాశిలో అన్నమాచార్యుని రచను మించినది ఆంధ్ర వాఙ్మయంలో ఇంకొకటిలేదు" అని తెలియజేశారు. వేటూరి ప్రభాకర శాస్త్రిగారు "సంగీత సారస్యముతో సవరని భాషతో వేద వేదాంతేతి హాసాది సూక్తి తదర్ధ ప్రతిపాదనతో వెల్విరిసి, పెరియావాచ్చాంబిళ్లై వంటి మహా వాఖ్యాత వెలసెనేని యఖండానంద తాండవముగా బెద్దపెద్ద వ్యాఖ్యాచమత్కారములు త్రవ్వి తీయదగినట్లు విజ్ఞాన నిధులై విరాజిల్లు చున్నది" అని చెప్పారు. డా॥ వేటూరి ఆనందమూర్తిగారు ఈ విధంగా నుడివారు "తాళ్లపాక వారి సాహిత్య మందిరమునకు మతము పునాది. సంస్కృతాంధ్రముల కట్టడవు శిలలు సంకీర్తనాది సాహితీ ప్రక్రియలు సోపానములు. అందలి యారాధ్య దవము శ్రీ వేంకటేశ్వర స్వామి. ధర్మార్ధ కామ మోక్షములు నాలుగు ప్రాకారములు. మధుర కవితలు ద్వార వాకిళ్లు. సార్వజనీనము సార్వకాలికము నగు నుత్తమ భావ సంపద తన్మందిర శ్రీభాండారము. ఆ కవులే యర్చకులు. భక్తియే భగవత్ప్రసాదము. గానమే స్వామి కంగ రంగ భోగములు. రసిక వర్యులే యాత్రికులు. ఇదియే వారి కవితా స్వరూపము" (తాళ్లపాక అన్నమయ్య జయంతి ఉత్సవ సంచిక పుట 3,4)

తాళ్లపాక అన్నమయ్య 1408 - 1503 కాలంనుండి వాడు. రాయల సీమ నివాసి. కడప జిల్లా తాళ్లపాక మండలం, తాళ్లపాక గ్రామంలో నారాయణ సూరి, లక్కమాంబలకు జన్మించిన కుమారుడు. పదహారవ యేటనే వేంకటేశ్వర స్వామి సాక్షాత్కార దర్శనం చేసుకొన్న పుణ్యాజీవి.

రోజుకొక్క కీర్తన వంతున 32 వేల సంకీర్తనలు వ్రాసిన పదకవితా పితామహుడు. వైష్ణవాన్ని భక్తి తత్వాన్ని ప్రచారం చేస్తూ అప్పటి వరకు ఆంధ్ర దేశాన్ని ఊపివేసిన వీరశైవ మత విజృంభణాన్ని అరికట్టిన సమర్థుడు. తానే గాక తన సంతతిని సయితం వేంకటేశ్వర సేవోపాసకులుగా దత్తత చేసిన ధన్యజీవి.

తాల్లపాక సాహిత్యం గురించి పరిశీలన 1935 నుండి గ్రంథ ప్రచురణ, సమీక్ష, ఉత్సవ సంచికలున వైయక్తిక పరిశోధనలు, ఎం.ఫిల్., పిహెచ్.డి., పట్టా రూపంలో వెలువడుతున్నాయి. తాళ్లపాక సాహిత్యం చదవనిదే తెలుగురాదు అన్నట్లుగా భావన పెరగడం నేటి వాస్తవికాంశం.

తాళ్లపాక అన్నమయ్య సాహిత్యం గురించి రకరకాల కోణాలలో పరిశోధన సాగింది. ఇతర వాగ్గేయకారులతో పోల్చి చూసేవారు కొందరు[1]. జానపద బాణీలతో ఉన్న సంబంధాన్ని వివరించడానికి ప్రయత్నించినవారు కొందరు[2]. కావ్య లక్షణాలను దృష్టిలో పెట్టుకొని నాయక నాయికత్వాన్ని, వర్ణనలు[3]. అలంకారం మొదలయిన వాటిని స్పష్టం చేసినవారు కొందరు[4]. అయితే అన్నమయ్య సంకీర్తనల్లో గ్రామీణ జీవితం గురించి పరిశోదన ఎవరూ చేయలేదు.

గ్రామం అనే మాట మొట్టమొదటి క్రీ.శ. 649 లో కనిపిస్తుంది[5]. అలాగే క్రీ.శ 1053లో మరికొంత స్పష్టంగా కనిపిస్తుంది. భారతీయ జీవితమంతా గ్రామాలలోనే ఉంది. వ్యవసాయిక జీవనానికి ప్రాధాన్యం ఇవ్వడం దీనికి కారణం కావచ్చు. ప్రశాంత జీవనాభిలాష అనురాగంతో కూడిన కుటుంబ వాతావరణ అభిలాష మొదలయినవి గ్రామ జీవితానికి దోహదం చేసి ఉండవచ్చు. ఆనాటి గ్రామాలు శాంతికి నిలయాలు. అంతో ఇంతో విద్యా కేంద్రాలు. గ్రామాల్లో నుండి వచ్చిన విద్యావంతులు నేటి కాలంలో గ్రామాల్ని మరచిపోతుంటారు. గ్రామీణులను చులకనగా చూస్తుంటారు. అయితే గ్రామంలో పుట్టిన అన్నమయ్య తాను చుదువరి అయిన ఆస్థాన జీవిత అంగరంగ వైభోగాలు తనంతతాను వచ్చిన తన దృష్టిని గ్రామీణుల మీద నిలిపాడు. వారు పాడుకొనే జానపద బాణీలో పాటలు వ్రాశాడు. వారి ఆలోచనా పద్ధతిలో తత్వాన్ని విశదీకరించాడు. వారితో సమానంగా చిందులు తొక్కాడు. ఏలలు పాడాడు. అల్లోనేరేల్లు అందుకున్నాడు. పురుషుడయినా, స్త్రీల మనస్తత్వాన్ని విశదీకరించాడు. ఇంతగా గ్రామీణులతో కలిసిపోయి, గ్రామీణుల కోసం సంకీర్తనలు వ్రాసిన వాగ్గేయకారులు మరెవ్వరూ కనిపించరు. ఈ విషయంలో అన్నమయ్యకు సాటి అన్నమయ్యే. అయితే సారంగపాణి పదాల్లో మాత్రం గ్రామీణ వాతావరణం కనిపిస్తుంది.

అన్నమయ్య సాహిత్యంలో గ్రామీణ జీవితాన్ని పరిశీలించే ముందు ప్రాచీన సాహిత్యంలో గ్రామీణ జీవితాన్ని పరిశీలిద్దాం.

"వేదంబులు పౌరాణిక
వాదంబులు వరకవిత్వ వాణీ వీనా
నాదంబులుకృత సుజనా
హ్లాదంబులు తాళ్లపాక యన్నయ పదముల్"

# సంఖ్యాసూచి

1. అన్నమయ్య - త్యాగయ్య
2. అన్నమయ్య - ఆళ్వారుల తులనాత్మక పరిశీలన
3. అన్నమాచార్య సంకీర్తనల్లోని వర్ణనలు
4. తాళ్లపాక అన్నమాచార్యుల పదకవితల్లోని అలంకారాలు పరిశీలన
5. S.I.I. 6 - 584
6. E.I. Vol - IV No. 43

# రెండవ ప్రకరణం

## ప్రాచీన సాహిత్యంలో - గ్రామీణ జీవనం

# 2. ప్రాచీన సాహిత్యంలో - గ్రామీణ జీవనం

ప్రపంచానికి అవయువాలు దేశాలైతే, దేశానికి అవయువాలు గ్రామాలు. ఏ దేశమైనా సౌభాగ్యవంతంగా ఉందంటే దాని గ్రామాలన్నీ కూడా సౌభాగ్యవంతంగా ఉన్నాయే అర్థం. అందుకే మనవారు భారతదేశం గ్రామాల్లోనే జీవిస్తూ ఉంది అన్నారు. దీన్నిబట్టి గ్రామాలు లేకపోతే దేశమే లేదని అర్థం. అలాంటి గ్రామలు గూర్చి, వాటిలో సాగే ఈవనం గురించి తెలుసుకుంటే ఆ దేశాన్ని గురించి తెలుసుకున్నట్లవుతుంది.

ఆదిమకాలంలో మనిషి మృగాల మధ్య తానో మృగంగానే జీవితాన్ని గడిపినా, తనకంటూ ప్రత్యేకమైన ఆలోచనను కలిగి ఉన్నాడు. అందుకే మృగాలనే కాదు ప్రకృతిలోని ఒడుదుడుకులను కూడా అధిగమించాడు. ప్రకృతినే జయించే స్థితికి రాగలిగాడు. క్రమంగా అడవికి దూరంగా ఒక నిర్దిష్టమైన జీవితాన్ని ఏర్పరచుకొని గ్రామీణుడయ్యాడు. ఈ పరిణామంలో అతడు అధిగమించిన ధశ ఆటవిక దశ. (గుంపు, తెగ, కుటుంబం, జంట) సమాజం గ్రామం. గ్రామాల్లో జనాభా సంఖ్య తక్కువగా ఉండేది. ఉన్నవారు కూడా వృత్తులనే ఆధారంగా చేసుకొని బ్రతికేవారు. వృత్తులు సంప్రదాయబద్ధంగానే సాగేవి. వృత్తి రీత్యా కూడా భిన్న వృత్తులవారి మధ్య పరస్పర సహకారావశ్యకత ఉండేది. ఈ అంశాల వల్ల సామూహిక మనుగడకు ఎక్కువ దోహదం ఏర్పడింది.

పరస్పర సహకార దోహద కారకాలైన గ్రామాలు ఎప్పుడేర్పడ్డాయో తెలియడం లేదు. తొలి దశలో ఎలా ఉండేవో కాలక్రమంగా అవి పొందిన క్రమ పరిమాణం ఎలాంటిదో తెలుసుకునేందుకు కూడా ఆధారాలు లేవు. చరిత్రకారులే గాక కవులు కూడా గ్రామాల్ని అంతగా పట్టించుకున్నట్లు లేదు. అందుకే వాటి స్వరూపం చాలా వరకు ఊహకే పరిమితమై పోయింది. బుద్ధి పూర్వకంగా అదే పనిగా కాకపోయినా తాము స్వీకరించిన వస్తువుకు, ఇతివృత్తానికి అనుగుణంగా తమ పరిధిలోనే గ్రామీణ జీవితాన్ని చిత్రించడానికి కొందరు కవులు ప్రయత్నించకపోలేదు. ఇది రేఖా మాత్ర చిత్రణే కాని గ్రామీణ జీవన ప్రతిబింబంకాదు. తెలుగులో కూడా ప్రాచీన సాహిత్యాంలో గ్రామీణ జీవన చిత్రణ దిఙ్మాత్రంగా కన్పిస్తుంది. అన్నమయ్య కాలంనాటిదాకా సాహిత్య యుగాల క్రమంలో ఈ అంశాన్ని పరిశీలిద్దాం.

## 2.1 నన్నయ్య యుగం :

తెలుగు వాఙ్మయంలో ఆదికవిగా నన్నయ్య ప్రసిద్ధుడు. అతని భారతమే తొలి తెలుగు గ్రంథం. నన్నయ గ్రామంలో జన్మించాడో లేదో తెలియదు గాని జీవితం గడపడానికోసం రాజమహేంద్రవరం పాలిస్తున్న రాజరాజ నరేంద్రుని కొలువులో చేరాడనడం వాస్తవం. అతని రచనల్లో నాగరిక వ్యవహారంతోబాటు జానపదుల సరళి కూడా కనిపిస్తుంది. వీటిలో ఆహారం, అలంకరణ, విద్య, ఆచారాలు, వినోదాలు చెప్పుకోదగ్గ అంశాలు.

మనిషి మనుగడకు ఆహారం ముఖ్యం. కేవలం ఈ ఆహారం ధాన్య సంబంధి కావచ్చు. లేదా కూరగాయలు, పండ్లు, పాలు, రసాలు కావచ్చు. నన్నయ ఏకచక్రపురంలోని బ్రాహ్మణులు భీమునికి పెట్టిన భోజన పదార్థలను

"పలుతెణంగుల పండి వంటలు పప్పు కూడును నేతి కుం
డలు గుడంబు దధి ప్రపూర్ణ ఘటంబులుం..............." - ఆదిపర్వం 6-291

అని వర్ణించాడు.

అలాగే పాండురాజు తన భార్యలతో అడవిలోనే జీవితాన్ని గడుపుతున్నప్పుడు మాద్రి అలంకరణ వర్ణించాడు.

" ................ నవ చంపక బూషయు సింధువారము
క్తా రమణీయ ముసి వకుళదామ వతంసయునై......... " - ఆదిపర్వం 5-141

కేవలం పూలనే అబరణాలుగా కలిగిన మాద్రిదేవి అపూర్వ శృంగారంతో కనిపించింది. ఇది మూలంలో లేని వర్ణన. లోహపు ఆభరణాల అందాల కంటే పూల అందం శృంగారాన్ని రేకెత్తిస్తుంది.

నారదుడు ధర్మరాజును రాజనీతి విషయాలు కొన్నిటిని అడిగే సందర్భంలో అష్టాంగ ఆయుర్వేద దక్షులైన వైద్యుల గూర్చి ప్రశ్నించాడు.

"......... అష్టాంగమైన యాయుర్వేదం
బున దక్షులైన వైద్యులు
ఘనము ననురక్తులై జగద్ధిత బుద్ధి .............. " - సభాపర్వం 1-33

భారత రచనారంభలో

" హరిహరాజు గజాన నార్క షడాస్య మాతృ సరస్వతీ" - సభాపర్వం 1.21

అని వుంది. దీనిని బట్టి ఆనాటి ప్రజల దేవాతోపాసన ఊహించుకోవచ్చు.

శత్రుసేన వృత్తాంతం చెప్పిన సందర్భంలో పుంసవన ప్రస్తావన వుంది.

"పుణ్యస్నాతమై పుంసవన హోమంబు సేయించి ఋత్వి
జుల వలన దుర్యోధనాదులయిన కొడుకుల మువ్వురం బడసే" ఆదిపర్వం 5-75

దీనివల్ల పుత్ర సంతానార్థులు పుంసవన హోమంబు చేసే వారని తెలుస్తుంది.

ఇది ఆచార సంబంధి.

అర్జునుని తీర్థయాత్ర సందర్భంలో నాగీ గీతాల ప్రస్తావన కనిపిస్తుంది.

"నీ గుణములు తొల్లియు నా
గీ గీతము లందు విని ................ " ఆదిపర్వం 8-131

అని ఉలూచి అర్జునితో పలుకుతుంది. ఈ నాగీ గీతాల ప్రసక్తి మూలంలో లేదు. నాగీ గీతాలంటే నాగులు పాడిన గీతాలు. ఇది ఆనాటి కథనానికి నిదర్శనం. పైగా ' నాగులు' ఆనాటి ప్రచారకులని కూడా చెప్పుకోవచ్చు.

## 2.2 శివకవియుగం :

శివ కవియుగంలో వెలువడిన సాహిత్యం అంతకు ముందు వెలువడిన సాహిత్యం కంటే కొంత విలక్షనంగా కనిపిస్తుంది. శివకవుల మార్గ పద్ధతి కన్న దేశీయ సంప్రదాయానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. సామాన్యుల గురించి, వారు నివసించే గ్రామాలు గురించి, సమాలోచన చేశారు. తత్ఫలితంగా వారికి గోచరించిన గ్రామీణ జీవితాన్ని పాఠకలోకం ముందు పెట్టారు. శివకవి యుగంలో మొదటి పేర్కొనదగిన కవి నన్నెచోడుడు. ఇతడు కుమార పంభవంలో ఆనాటి గ్రామీణ జానపద విశేషాలను గ్రంథస్థం చేశాడు. వీటిలో అలంకారం, వృత్తి ఆచారం, వినోదాలు మొదలైనవి చెప్పుకోదగ్గవి.

కవి వసంతాగమనం వల్ల కలిగే వాతావరణపు మార్పులను వర్ణించాడు

"లత్తుక రసమున జొత్తిల్ల బదతల
ముల నరచేతుల మోపి బూసి" - కుమార సంభవం 4-115

అని పెదవులకే కాక పాదాలు, అరచేతుకలు కూడా ఎరుపు లత్తుక రసాన్ని పూసుకుంటారని తెలుస్తున్నది.

పార్వతి తపస్సుకు వెళ్లేటప్పుడు హిమవత్పర్వతారణ్యాల్లో ఆటవిక స్త్రీ లెందరో కనిపిస్తారు. వారిలో గొడ స్త్రీలను కవి వర్ణించాడు.

"జీతిక కల్లు ద్రావి మద సింధూర గామినులన్ని కేణియల్
వాఱుచు గొడ గీతములు పాడుచు ..............." - కుమార సంభవం 6-45

దంచుతూ రాగమాలపించే శబరి కామినులను ప్రస్తావించాడు కవి.

" ......... పటికవుత్రోల ముల్ వెదురు ప్రాలొగి బోయుచు గొరుకొమ్ము
రోకటి గాని దంచుచున్ శబరకామిని పెక్కులు రాగముల్ రసో
త్కరటముగ పాడే ..................... " - కుమార సంభవం. 6-47

శివ పార్వతుల వివాహ సందర్భంలో సప్తర్షులు వెళ్లి పెద్దలుగా వ్యవహరించి వారి వివాహాన్ని కుదిర్చే అంశాన్ని

"ప్రముదిత హృదయులగుచు నిప్పరమేశ్వరి పరమేశ్వరు
నగ్ర మహిషి యగుటేమి యపూర్వంబని నిశ్చయించి
పార్వతి ముద్రారోహణంబు జేసి నగపతి చేత సత్కృతులై
వేడ్కొని చనుదెంచి ................. " - కుమార సంభవం. 7-141

అని ఆనాటి పెండ్లి పెద్దల ఆచారం వివరించాడు.

శివుని వావాహ సందర్భంలో

" ........ సుందరంబగు పచ్చపందిరియు ......" - కుమరా సంభవం. 9-3

అని పెళ్లి మంటపాన్ని పచ్చగా నిర్మింపజేవాడు. కల్ప వృక్షపుకొమ్మలు పెళ్ళి పందిరికి

స్తంభాలుకాగా ఆ వృక్షపు తీగల సముహం పెనవేసుకున్నట్లుగా వివరించాడు.

పార్వతీదేవి శైశవ క్రీడా విశేషాలను వర్ణించే సందర్భంలో

"తరుణుల చిల్కబొమ్మలును దంతపు బొమ్మలు మేవిగాజులు
న్నరులును వ్రాసి చొప్పికలు నల్లడ నోలిన పేర్చి లీలచే
కుర బొమరిండ్ల జేయునగు కూళ్లను వండుచు బొమ్మపెండ్లి మా
పరముగ జేసి యాడ నగజాతి శివార్చన సేయు నయ్యేడన్"

- కుమార సంభవం. 3-36

హిమాలయారణ్యాల్లో పార్వతికి కనిపించిన ఆటవిక తెగల్లో గౌడ గీతాలు పాడే మత్తెక్కిన సుందరీమణులు కూడా కనిపిస్తారు.

"జీతిక కల్లు ద్రావి .......... కేటీయల్
వాఱుచు గౌడ గీతములు పాడుచు" - కుమార సంభవం. 6-45

నెన్నెచోడుడు తన కుమార సంభవంలో వసంతాగమ శోభను వర్ణిస్తూ పాడుకొనే ఉయల పాటలను ప్రస్తావించాడు.

"ఉవిదలింపు మిగుల నూయల పాటలు
పాడ మధు మదమున బాడె నలులు" - కుమార సంభవం. 4-89

వినాయకుని ఏనుగు తన పుట్టుడు తలకాదు. కారణాంతరాలవల్ల అది అతనికి పెట్టుడు తల. అయితే జన్మతః వినాయుడు కరివదనుడనే విషయాన్ని కవి వర్ణించాడు.

"పురుషాకారము పటు మద
కరి వదనము కుబ్జ పాద కరములు లంబో
దరము హరి నీల వర్ణము
కరమొప్పగ తొల్చి విఘ్నకరు డుదయించెన్" - కుమారసంభవం. 1-107

ఇది జానపదుల నమ్మకానికి సంబంధించినది.

శివునికంటి మంటకు మసియైన మన్మదుని ఎడబాసి రతీదేవి తట్టుకోలేక పోతున్న సందర్భంలో

"నిన్ను బాసి జీవింతునే నిముషమైన ...." - కుమార సంభవం. 5-63

అని నెత్తీనోరూ కొట్టుకొంటూ అతి దీనంగా విలపిస్తుంది. దానినే

" ....... కరతలముల
మీఁది కందంద రతియెత్తి మోఁది కొనియె" - కుమార సంభవం. 5-90

అని రతీదేవి దుఃఖాన్ని గూర్చి వివరించాడు.

పాల్కురికి సోమన నన్నెచోడుని కంటె కూడా కొంత ముందకు వెళ్లి దేవీయతకు అరద్దం

పట్టాడు. పలు కులాల, వర్గాల వారికి తన రచనల్లో స్థానం కల్పించి తన విశాల దృష్టిని వెల్లడించాడు. దేశీయత వైపుకే ఎక్కువ మొగ్గు చూపిన ఈయన రచనల్లో కనిపించే గ్రామీణ అంశాలు అలంకరణ, వృత్తులు, ఆచారాలు, వినోదాలు, ఆనాటి నమ్మకాలు మొదలైనవి.

వస్త్రాలు పేర్లు, ప్రత్యేకించి విదేశీయ వస్త్రాల పేర్లూ సోమన పేర్కొన్నాడు. దీనివల్ల ఆనాడు విదేశాల నుండి వస్త్రాలు దిగుమతి చేసుకున్నట్లు భావించవచ్చు.

"వెంజావళియు జయ రంజయు మంచు
పుంజంబు మణికట్టు భూ తిలకంబు
శ్రీ వన్నియుము మహాచీని చీనియులును
వాయు మేఘము, జవవాళంబు .........
వారణాసియు ..................................
పట్టు, మరకతపట్టు, పొంబట్టు .......... " - బసవపురాణం. 49

అనేకులైన భక్తుల కథల్లో భాగంగా మడివాలు మాచయ్యను గూర్చి చెప్పాడు.

" బంటిప వరుపు పనులు సేయుచును
గంటి నా చేతుల కసిలో మననుచు
......................................................
మాసిన వస్త్రముల్ మఱిమోసి కొనుచు
వేగు జామున నేగి వేరొక్క రేవు
గావించి యుదుకుచు ఘట్టనల్ సేసి " - బసవపురాణం. 4-87

అని ఈమడివాలు మాచయ్య తన చాకలి కులవృత్తిని చక్కగా నిర్వర్తించిన విషయం వివరించాడు.

అలాగే భక్తుల కథల్లో భాగంగా వడ్రంగి వృత్తివారిని గూర్చి

" చటుల సంస్కృతి జీవ ఘట చక్ర కర్మ
పటు పరివర్తన భ్రమణంబు కూర్చి
కీలు పొందించి యాక్రియా రాటనముల
వాలి యాడించు నా వడ్రంగి యతండు " - బసవపురాణం. 4-89

అని వివరించాడు.

శ్రీశైలానికి వెళ్లే భక్తుల పాదయాత్ర వర్ణిస్తూ దారిలోని పిచ్చుక గుంట్లు గూర్చి తెలియజేశాడు

" పిచ్చుక గుంటులమయ్య ............."- పండితారాధ్య చరిత్ర. పర్వతప్రకరణం. 237

అని తమను తామే పరిచయం చేసుకుంటూ -

" రారో! యనుచు మము జేరంగ బిలిచి
తారముసొసగరే ధర్మాత్ములార ............ "- పండితారాధ్య చరిత్ర. పర్వతప్రకరణం 237

అని పిచ్చుకుంట్ల జాతివారు డబ్బును యాచించే వైనం పేర్కొన్నాడు.

'నాట్యమిత్తండి' శివునికి చేసిన వైద్యంలో గ్రామీణుల చికిత్సా విధానం విదితమైతుంది.

"................. ఔషధము
లెనయుంగ పండిత ననుచు నాముదము
నూనియు నొక్కింత నుసి వెచ్చజేసి

వాయు తైలముగొని వచ్చి యక్షణమ
మాయాపహరు మేన మర్దనజేసి
తవిలి యా వావిలి చివుళులు మొత్త
చివుళులు పండి జిల్లెడాకులును
నివి యాదిగా మందులన్నియు గూర్చి " - బసవపురాణం. 3-59

శివుడు పాలు త్రాగితే వీరభద్రుని జాతరకు బండి పంపుతానని గొడగూచి మొక్కుకోవడం ఆనాటి మొక్కుబడునలు తలపిస్తుంది.

" వీరభద్రుని జాత్రవేళ విన్నండి
యే రొప్పబడిచెద నీపాలు ద్రావు " - బసవ పురాణం. 3-62

శ్రీశైల యాత్ర సందర్భంలో పుణ్యాంగనల నడకలను వర్ణిస్తూ -

"మొదవి మంగళ సూత్రములు దాలచ్చునట్లు
పాడలు మంగళ సూత్రములు ధరియించి "- పండితారాధ్య చరిత్ర. పర్వతప్రకరణము 235

అని పుణ్యాంగనలు ధరించిన మంగళ సూత్రాలను గూర్చి వివరించాడు.

కళ్యాణపురానికి వస్తున్న బసవేశ్వరునికి స్వాగతం చెప్పే సందర్భంలో

"వేడుక గోలాట మాడెడె ............." - బసవపురాణం. 26

అని కోలాటాన్ని ప్రస్తావించాడు.

శ్రీశైల క్షేత్రంలో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా

" అమరాంగనలు దివినాడెడు మాడ్కి
సమరంగ గడల పై నాడెడివారు "- పండితారాధ్య చరిత్ర . పర్వతప్రకరణం. 256

అని దొమ్మరి ఆటలను ప్రస్తావించాడు.

సూత్రాల సహాయంతో భారతాది పౌరాణిక కథలను తెరపై ఆడించే పద్ధతి తెల్పి తద్వారా

తోలు బొమ్మలాట ప్రదర్శనా విధానాన్ని తెలియజేశాడు.

"భారతాది కథల జీర మఱుఁగుల
నారంగ బొమ్మల నాడించువారు
కడు నద్భుతంబుగ కంబ సూత్రంబు
లడరంగ బొమ్మల నాడించువారు "- పండితారాధ్య చరిత్ర. పర్వత ప్రకరణం. 256
"లలితాంగ రస కళారేఖ
లల వడ బహురూప మాడెడువారు "- పండితారాధ్య చరిత్ర. పర్వత ప్రకరణం. 256

అని బహు రూపులను పేర్కొన్నాడు

సకలేశ్వరు మాదిరాజు కథలో
"....... దాగుడు మూతలాట ....... "- పండితారాధ్య చరిత్ర. పర్వత ప్రకరణం. 106

అని దాగుడు మూతలాట ప్రసక్తిని తీసుకువచ్చాడు.

భక్తులు పరమ హర్షంతో ఆడుతూ పాడే పాటలుగా పేర్కొన్న వాటిలో కొన్ని నేటికీ జానపద గేయాల వరుసలుగా ప్రచారంలో ఉన్నాయి.

"పదముల తుమ్మద పదముతో ప్రభాత
పదములు పర్వత పదములానంద
పదములు శంకర పదముతో నివాళి
పదములు వాలేశు పదములు గొబ్బి .............
పదములు వెన్నెల పదములు ............. "-పండితారాధ్య చరిత్ర. వాద ప్రకరణం. 118

అని జానపద గేయ ప్రసక్తిని చేశాడు.

**2.3 తిక్కన యుగం :**

తెలుగు వారి సంతోషం కొరకు భారతం వ్రాసిన తిక్కన తెలుగు వారిని, తెలుగు వేళను, తెలుగు జీవితాన్ని అభిమానించాడు. భారతంలోని పాత్రలందరు తెలుగు వారేనోమో అనే భ్రమ కలిగించాడు. అందువల్ల తన రచనల్లో తెలుగు గ్రామీణ జీవితాన్ని కథా ప్రణాలికా పరిధికి లోబడి చిత్రించాడు. వీటిలో ఆహారం, అలంకరణ, వృత్తులు, ఆచారాలు, వినోదాలు మొదలైనవి చోటు చేసుకున్నాయి.

మూషిక మార్జాల సంవాదంలో రాత్రల్లో ఆకలితో బాధపడినవారి 'సర్ది ఆరాటాన్ని' ప్రస్తావించే సందర్భంలో

"................ పేరా
కలితో రేయెల్ల నున్న కతమున నీకుం
జలిది వలసి ....................... " - భారతం, శాంతిపర్వం. 3-233

అని చర్దిని గూర్చి పేర్కొన్నాడు.

యాదవులు జాతర జరిపిన సందర్భంలో

"............. అధిక సంభ్రములై యా

దవుల మనోజ్ఞములగు సీ

ధువులును మాంసములు వేడ్కతో " - మౌసలపర్వం . 1-28

అని జాతర ఆహారాన్ని వివరించాడు.

సుదేష్ణ సైరంధ్రి మీది మోహం వద్దని కీచకుణ్ణి వారిస్తూ అతణ్ణి సేవించే అంగనల సోయగాన్ని వర్ణించే సందర్భంలో

"లలితంబులగు మట్టియల చప్పుడింపార " - విరాటపర్వం . 2-64

అని అలంకార ఆభరణాల్లో ఒకటైన మట్టెల ప్రస్తావన తెచ్చాడు.

ఉత్తర అబిమన్యుల వివాహ సందర్భంగా

"............. చందనమున

బరిణయాగార మలుకంగ బాని యాణి

కలుగు ముత్తియముల ముగ్గుగా సొనర్ప " - విరాట పర్వం . 5-386

అని పెళ్లి మంటపాన్ని వర్ణించాడు. పైన రత్నదీపాలు, రంగుల వస్త్రాలు, ముత్యాల హారాలు, పూల మాలలు మొదలైన వాటితో అలంకరింపబడి, చందనంతో అలికి, ముత్యాల ముగ్గులతో తీర్చబడిన మంటపం సంపన్నుల వైభవానికి చిహ్నంగా కనిపించినట్లు తిక్కన వివరించాడు.

ఉత్తర గోగ్రహణ సందర్భంగా

" బాడిస నఱికిన భంగి గొన్నింటి దు

త్తునియలుగా బిట్టుద్రుంచి త్రుంచి

వెస అంపమున నిడ వ్రేసిగ, గొన్నిటి నిసు

మంతులుగా నుఱుమాడియాడి ........... " - విరాట పర్వం . 5-35

అని బాడిస, అంపాలను ప్రస్తావించాడు.

రావణుడు వరుణ పట్టణం మీదికి దాడి వెడలి అతణ్ణి వెదుకుతూ

"............. ఆతని గర్వగ్రంధి మాన్పంగనే

ర్పరినై ఎచ్చితి శస్త్ర ఘట్టమునన్ " - నిర్వచనోత్తర రామాయణం . 5-81

అని పలికినట్లుగా వైద్య ప్రస్తావన చేశాడు.

శ్రీ కృష్ణుడు జాతర జరపాలి అని నిశ్చయించి, నగరంలోని వారందరికీ చాటింపు వేసిన సందర్భంలో -

"........................ ఘంటికాస్వనో

పేతముగాగ .......... పెద్ద యెలుంగున జాటి యెల్లెడన్ "- మౌసల పర్వం . 1-24

అని చాటింపు ఆచారాన్ని తెలియ జేశాడు.

నాట్యాచార్యుడు బృహన్నలకు తెలిపిన అభినయాల్లో

"దండలాసక విధము ................. " - విరాటపర్వం . 1-240

కూడా ఉన్న విషయాన్ని చెప్పాడు. కోలాటాన్ని దండలాసకంగానే తిక్కన పేర్కొనడమే గాకుండా, ఇది నృత్య విశేషమనే అర్థంలో ఉపయోగించాడు.

దక్షిణ గోగ్రహణ సందర్భంగా విరాటరాజు సైన్యం సుశర్మల సైన్యంతో పోరాడుతున్నప్పుడు

"............. అనేక భంగి నాశ్విక సేవలు

బొమ్మలాడినట్లు పోరుచుండే ' - విరాటపర్వం . 3-165

అని ఈ సేవల పోరాటాన్ని బొమ్మలాటలో సరిపోల్చి చూపించాడు.

"కురువీరుల గెలిచి తదంబరములలో జిత్ర వర్ణ భాసురములుగా

వరమెఱిగి లోచనత్సవ కరములుగా బొమ్మపొత్తికలకుందెండీ "- విరాటపర్వం. 4-47

అని ఉత్తర బృహన్నలతో ప్రకటించుకున్న కోరికను వివరించాడు.

వాల్మీకి, గర్భవతి అయిన సీతను తనతో తీసుకుని వెళ్లె సందర్భంలో

"ఇదే మన యాశ్రమం బిచట నీవు వసింపు

................. నీ గృహంబునకుఁజేరితి గావున నీవు గర్భమ

భ్యుదయముఁబొందు ................... " - నిర్వచనోత్తర రామాయణం. 9-45

అన్నట్లు తెలిపి గ్రామీణుల మనోభావాలు వివరించాడు.

తన్ను ఆశించిన కీచకునితో ద్రౌపదీ దేవి

"అందని మ్రాకుల పండ్లు గోయదలంచుట " - విరాటపర్వం . 2-58

అనడం అచ్చంగా గ్రామీణుల సంభాషణలో దొరలే సామెత.

మంచెన (క్రీ.శ. 1182-1206), (కేతన 13 శతాబ్దం)లో కూడా తమ వంతు పాత్ర నిర్వహించి తెలుగు గ్రామీణ జీవితాన్ని తలపింప జేశాడు. గృహం, ఆర్థిక జీవితం, పల్లెటూరి సామేతలు మొదలైనవి వారి కావ్యాల్లో చోటు చేసుకున్నాయి.

తన కాలం నాటి అటకల నిర్మాణాన్ని మంచెన

"............ స్వగేహంబునటుగ మీదన్ వసియించి "- కేయూరబాహు చరిత్ర . 3-238

అని తెలియ జేశాడు.

గుండన మంత్రి దానగుణాన్ని కీర్తించే సందర్భంలో

"నలువుగ కాకులేశు తిరునాళల లోపల గుండమంత్రిని

ర్మల మతిబిట్టు వేగముగ మాడలు రత్నచయంబుఁజల్లగా "- కేయూరబాహు చరిత్ర . 1-45

అని ఆ కాలపు ఆర్థిక స్థితిని సూచించే మేడలు, రత్నాల ప్రస్తావన చేశాడు.
అనంత రాజకుమారి రాజవాహనునిపై గల విరహాన్ని చెలులకు చెప్పుకుంటున్న సందర్భంలో కేతన

"అందనిమ్రాని పండ్లకును నఱ్ఱులు సాచెద
నేమి నేయుదున్ ................. " - దశకుమార చరిత్ర 3-131

అని పల్లెటూరి సామెతను ప్రయోగించాడు.

గోన బుద్ధారెడ్డి (13వ శతాబ్దం) రంగనాథ రామాయణ కర్త. ఆ రామాయణంలో అ వాల్మీకాంశాలెన్నో ఉన్నాయి. అవన్నీ కూడా చాలా వరకు ఆ కాలం నాటి జానపదులకు సంబంధించినవి. ఈ జానపదాంశాలలో అలంకరణ, వృత్తులు, ఆచారాలు, వినోదాలు, మొదలైనవి చెప్పుకోదగ్గవి.

సీతను పెళ్లి కూతురుగా అలంకరిచే సందర్భంలో

" కొంగులు నొప్పుదుకూలముల్ కట్టి ................. "

- రంగనాధ రామాయణం - బాలకాండ . 74 పేజి

అని అలంకరణ గూర్చి చెప్పాడు.

"బంగారు సరిగె కన్పడు కుట్టు పనుల
కంగుల అయికలు కనుపట్ల దొడగి "

-రంగనాధ రామాయణం - బాలకాండ . 69 పేజి

అని ఆమే రవికపై గల కుట్ట పనులను కనిపించేలా ధిరింపజేశాడు. పై బుద్ధారెడ్డి ప్రయోగం కుట్టపని తీరును, దర్జీ వృత్తిని పారకుల దృష్టికి తీసుకువస్తుంది.

వనజలోచనలైన స్త్రీలు నివాళులిస్తుండగా, జనకుడు పుడమిరేడైన దశరథుని, అతని నందనులనూ, ఏదుర్కొని కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చే వైనాన్ని (ఎదురుకోలు)

"పుడమి జేడప్పడు పుత్రులు రామ
వనజలోచనలు నివాళులొసంగ
జనకుండెదుర్కొని సంభ్రమంబెసగ
ఖచితోరు నవర్న కళ్యాణ వేది
సుచిత పీఠంబున నున్నచో బ్రీతి "

- రంగనాధ రామాయణం - బాలకాండ . 69 పేజి

అని వివరించాడు.

సీతారాముల వివాహ సందర్భంగా

"అంతట సుమూహర్తమని తెరదీయు .............. "

- రంగనాధ రామాయణం - బాలకాండ . 70 పేజి

అని తెర చీర ఆచారాన్ని వివరించాడు.

అలాగే

"గుడముతో జిర్కఁజ గూర్చి యిద్దరకు వడి
శిరస్సుల మీద వలనొప్ప నుంచి .......... "

- రంగనాథ రామాయణం - బాలకాండ . 66 పేజి

అని జీలకర్రను బెల్లాన్ని ప్రస్తావించి ఆనాటి ఆచారాన్ని తెలిపాడు.-

వాతాపి, ఇల్వలుల కథలో

"తచ్చన దమయింట దద్దినంబునుచు
మునులను సియమించా ముదమొప్పఁదెచ్చి "

- రంగనాథ రామాయణం - అరణ్యకాండ . 143 పేజి

అని కవి ఆనాటి తద్దినప్పు ఆచారాన్ని ప్రస్తావించాడు.

జనపద పౌరాణిక గాథ అయిన లక్ష్మణ దేవర నవ్వుకు బుద్ధారెడ్డి తన కావ్యంలో స్థానం కల్పించాడు. శ్రీరామ పట్టాభిషేక సమయంలో రాజసభలో పలువురు పెద్దలు కొలువు దీరారు.

"......... ఆస్థానము నందు నగుడేమి
నిష్కారణముగ సౌమిత్రి ..................... "
అని రాముడు ప్రశ్నించాడు. అందుకు
"........................ వనముల నున్నచో వచ్చెజా నిదుర
వచ్చినఁ బదునాల్గు వత్సరంబులకు నచ్చుఁగా జేరకుమననిద్ర చనియే
బదునాలుగేండ్లను బరఁగి నిండుటయు, వదలక యెప్పుడు వచ్చె
నీదయది కారణముగా నవనీశ తిలక, యిది నేను నవ్వితి నిదియే నా తప్పు "

- రంగనాథ రామాయణం, యుద్ధకాండ . 498 పేజి

అని లక్ష్మణుడు ప్రశాంతంగా సమాధినమిచ్చినట్టు కవి విరించాడు.

వాలి మరణ శోకంతో వగచే తారా ప్రలోపాన్ని వర్ణిస్తూ

"నీవు మనావునిచే నీచేత బొది
యా విధి బడితింక నేమన గలను
.............................................
రాముని నని గెల్వరాదనియంటి
నా మాట వినవైతి వామన్నిగొంటి
.............................................

నిన్ను జంప వచ్చిన నీపాలి మృత్యు
వనక రాముని చేతనాఁడి బడితి

కరకంఠ శ్రీపాద కమలంబు మీద
తెఱఁగొప్పన్‌మౌళి తేటమై వ్రాలి
నట్టి నీ మస్తకంబకట యిచ్చోట
వట్టి నేలను గూల వలెనేమందు
హృదమేశ నినుబాసి యే నిల్వజాల
కలసి నీవున్న లోకమునకు వత్తు
వేదన నీటమీఁద వేగబాలైతి
నాదిక్కు లేమికి నాకేమి వగవ"

- రంగనాథ రామాయణం. 205, 206 పేజీలు

అని కవి వివరించాడు. ఇది ఇంచుమించు గ్రామీణుల ఏడుపు లాంటిదే.

**2.4 ఎఱ్ఱన యుగం :**

భక్తికి, పౌరాణిక దృష్టికి, ప్రబంధ దృష్టికి, పేరుగన్న ఎఱ్ఱన తీసుకున్న ఇతివృత్తమంతా పౌరాణికమే. అందువల్ల సమకాలీనాంశాలకు ఈయన రచనల్లో చోటు చాలా తక్కువ. అయినప్పటికీ అక్కడ కూడా అలవోకగా కొద్దిపాటిగా మాత్రమే గ్రామీణ జీవితం చోటకు చేసుకుంది. ఈయన రచనల్లో వెల్లడయ్యేవి గృహం, ఆచారం, వినోద వర్ణనలు.

రేపల్లి గొల్లలు క్రొత్త ప్రాంతానికి వలస వెళ్లిన సందర్భంలో -

"గుడిసెలు ......... ఘననికుంజము విండులును గాగఁజొచ్చియున్
బెడగను జొంపము లలిగి పేర్చిన మ్రాకుల క్రింద నుండియున్

-హరివంశం, పూర్వభాగం . 6-26

అని గుడిసెలను పెద్ద పొదరిళ్లను చెట్ల గుబుర్లను నివాస మొగ్యాలుగా చేసుకున్నట్లు వివరించాడు. ఇది వలస వెళ్లేవారి వైనాన్ని తెలియ జేస్తుంది.

జాతర ఎడ్లబండ్ల ప్రాధాన్యన్ని వివరించే సందర్భంలో

"................. బండ్లను వలయు భగంగినిడి
యథోచిత జనము లింపెసగ నడువ
.......................... జాతర యొప్పు మిగిలె ................ "

- హరివంశం, పూర్వభాగం . 7-145

అని వారి ఆచారాన్ని వివరించాడు.

కుంభకుడు తన కూతురు నీలను కృష్ణునిచేతిలో పెట్టె సందర్భంలో

"............. నీ దయిన మేన మఱందలు నీకు చేరె నీ

కన్నె ! బరి గ్రహింపుమని కాంత కరంబు జేర్చినన్ " - హరివంశం . 6-170

అని మేరికపు వ్యవస్థను వివరించాడు.

శ్రీకృష్ణుని బాల్య జీవితాన్ని వర్ణించే సందర్భంలో

"పాలు పారఁగాఁ బోరగిలి పాన్పు నాలుగు మూలలకునువచ్చును మెలగి మెలగి

లవిఁగపోలంబులు గిలగింతలు పుచ్చి నవ్వించ గెలకల నవ్వినవ్వి

ముద్దులు దొలకాడ మ్రోకాల గేలను దడవుచు నెందును దారివారి

నిలుచుండ బెట్టి యంగుళులూత నూనగా భీతి దప్పడగులు వెట్టిపెట్టి

యన్నగంటి దండిని గంటి నయ్య గంటివిందురావయ్యా విందుల విందువనుచు

నర్థి దనుబిలువన నడియాడియాడియుల్ల పిల్లె గృష్ణుడు శైశవోత్సవముల "

- హరివంశం - పూర్వభాగం. 5-193

అని వివరించాడు. ఇది ఇంచుమించు పల్లెలో పెరిగే పిల్లల చేతలకు సరిపోతుంది.

కృష్ణునితో గోపికల సరస సల్లాపాల్లోని ఒక చర్యగా

"గాగురింతలు హరితోడనాడుదురు తర్వాత వీధులయందు గోపికల్ "

- హరివంశం - పూర్వభాగం. 8-35

డాగురింతల ఆటలను వివరించాడు.

కృష్ణుని అల్లరికి తట్టుకోలేని గొల్ల భామలు, యశోదనతో ఈ ఊళ్లో చెడుగా బ్రతికే కంటె పశువుల మంద ఉన్నపుడు ఈ ఊళ్లోనేకాదు ఎక్కడైనా బ్రతక గలమని ధీమాను వ్యక్తం చేసినట్లు వివరించాడు. ఇది గ్రామీణుల మనోభావంగా చెప్పుకోవచ్చు.

"మాపసులును గలిగిన నటు

నే పగిదిన బ్రతుకరాదే " - హరివంశం - పూర్వభాగం. 5-220

వానలేని కారణంవల్ల నేల బీడువారి పోయింది. నాలుగు చినుకులు పడగానే పచ్చని గడ్డి కనిపిస్తుంది. ఆ గడ్డిలో ఎర్రని తీగలు కనబడతాయి. అవి స్త్రీ వలెనే ఉన్నాయని ఎఱ్ఱన చెప్పాడు. అందుకు గల కారణం గొప్పదైన మూలికా రసాన్ని సేవించడమే.

"ఘన రసోపయోగంబున క్రమ్మఱంగ

బడసె ప్రాయంబు ............... " - హరివంశం - పూర్వభాగం. 6-111

అని వివరించాడు.

యక్షుడు ప్రశ్నలకు ధర్మరాజు సమాధానాలు తెలుపుతూ

" మొనసి నిద్రించియును కన్నుమూయదెద్ధి? " - అరణ్యాపర్వం . 7-437

"కన్ను మూయదు సుప్తమయ్యు మీను " - అరణ్యాపర్వం . 7-438

మొదలయిన యక్ష ప్రశ్నల విధానం పొడుపు కథలను తలపింపేటట్లు చెప్పాడు.

నృసింహ పురాణ కావ్యంలో

"మూడేండ్ల లేని సద్బుద్ధి ముప్పదేండ్ల లేదు " - నృసింహపురాణం. 3-151

అని సామేతను ప్రస్తావించాడు.

నవీన గుణసనాథుడైన నాచన సోమనాథుడు ప్రబంధ ప్రక్రియోన్ముఖంగా రచన సాగించాడు. తన పూర్వుల రచనల కన్నా భిన్నంగా విప్లవాత్మకంగా వ్రాయడానికి ప్రయత్నించాడు. అయితే పౌరాణిక ఇతి వృత్తాన్నే చేపట్టడం వల్ల ఒక పరిధికి లోబడి మాత్రమే ఈయన చేయి తిరుగ వలసి వచ్చింది. పర్యవసానంగా సమకాలీన జన జీవితాన్ని పట్టించుకునే అవకాశం లేక పోయింది. కాబట్టి నాచ సోముడు కూడా గ్రామీణ జీవితాన్ని నామ మాత్రంగా స్పృశించాడే గాని సమగ్రంగా చిత్రించలేదు. వీటిలో వృత్తి, వినోదం, నమ్మకాలు, సామేతలు మొదలైనవి కనిపిస్తాయి.

పౌండ్రక వాసుదేవుడు సాత్యకిని అధిక్షేపించే సందర్భంలో కుమ్మరావాల్ని ప్రస్తావించాడు.

"................... కుమ్మరావమున రాగి

ముంత లేఅంగ గలవె నీకింత యేల ............ "- ఉత్తర హరివంశం . 3-48

పౌండ్రకుని యుద్ధ పద్ధతిని తెలిపే సందర్భంలో

"ఒడిసెల జొన్నల కాచెడి

పడుపున బౌండ్రుడు బాలలై చెంబెలుచున్ " - ఉత్తర హరివంశం .3-103

అని వివరించాడు.

కృష్ణుడు హంస డిభకుడు మీదికి యుద్ధానికి వెళ్లి పాంచజన్యాన్ని పూరించే సందర్భంలో

"ఉయ్యాలలూఁగేడు నుదయాస్త గిరులలో వాకాస లక్ష్మి కోలాటమాడ ".

ఉత్తర హరివంశం .4-126

అని కోలాట ప్రసక్తివి చేశాడు.

హంసి డిభకులకు ప్రతి సందేశం పంపే సందర్భంలో కృష్ణుడు ఉప్పెన బట్టేలాటను పేర్కొన్నాడు.

"........................................................

ఉప్ప బట్టెలాడు నెడ నుప్పులు దెత్తురు గాక యాదవుల్ "- ఉత్తర హరివంశం .4-155

చిత్రరేఖ తన ప్రయత్నం తొందరగా సఫలం కాలేదని నొచ్చుకుంటూ విధి మీది నమ్మకాన్ని వెల్లడించింది.

" .................. ఏ నొకటి చేయు దలచిన తాసొకటి దలంచేవిధి "

- ఉత్తర హరివంశం .5-135

పుత్రశోకంతో కృష్ణుని దగ్గర భూదేవి విలపించినట్లు

"గత జల సేతుబంధ

నంబు చేసిన నాదట నవ్వుబాటు " - ఉత్తర హరివంశం .1-187

అని నాటి సామెతను ప్రస్తావించాడు

**2.5 శ్రీనాథ యుగం :**

శ్రీనాథుడు కవిసార్వభౌముడే గాక దేశ పర్యాటక సార్వభౌముడు కూడా. అతడు పలు ప్రాంతాలు సందర్శించాడు. అక్కడి జీవనాడులను పట్టుకున్నాడు. తన కావ్యాల్లోను, చాటు పద్యాల్లోను వాటి జన జీవనాన్ని యథాతథంగా హాస్య రసస్ఫోరకంగా చిత్రించడానికి పూనుకున్నాడు. రాజుల వైభవాన్నేగాక ప్రజల జీవనాన్ని కూడా సమానంగా చిత్రించిన తెలుగు కవి శ్రీనాథుడు. ఈయన రచనల్లో స్వచ్ఛమైన గ్రామీణ జీవితాన్ని దర్శించే అవకాశం విరివిగా ఉంది. వీటిలో ఆహారం, అలంకరణ, వృత్తి, విద్య, ఆచారాలు, పండగలు, వినోదాలు మొదలైనవి చెప్పుకోవచ్చు.

సిరియాళుని వండిన వంట తెలయ జేస్తూ -

"మిరియము నుల్లియున్ బసుపు మెంతియు నింగువ జేరకంబు శ

ర్కరయును జింతపండును గరాంబువు గమ్మని వేయి తైలమున్

బెరుగునుమేళవించి ....................................... " -హరవిలాసం . 2-121

అని ఆనాటి ఆహారాన్ని గూర్చి వివరించాడు.

ఆనాటి ప్రజలు ఆహారపు అలవాట్లు వివరించే సందర్భంలో

"జొన్న కలి, జొన్న యంబలి

జొన్నన్నము, జొన్న పిసరు, జొన్నలు తప్పన్

సన్నన్నము, సున్న సుమీ

పన్నుగఁబలనాటి సీమ ప్రజలందఱకున్" - చాటువులు . 87

అని జొన్న సంగటి కున్న ప్రాధాన్యత మరే ధాన్యానికి లేదని తెలియ జేశాడు.

బృహస్పతి లోపాముద్రకు పతివ్రతా ధర్మాలు చెప్పే సందర్భంలో పరుల శ్రేయస్సుకోసం పతివ్రతలు ధరించవలసిన వాటి గురించి చెప్పాడు. బహుశః ఇది ఆనాటి ఆచారం కావచ్చు.

"విసు వొక్కింతయు లేక తాల్పవలయున్ వీనిన్ సదాకాలమున్

ససి జక్కంగఁ బ్రియుండ వర్ధిలుటకై నాళీక పత్రాక్షికిన్ "- కాశీఖండం . 2-73

అని ఆనాటి అలంకారాన్ని గూర్చి వివరించాడు.

మంచనశర్మ వేషాన్ని వర్ణించిన సందర్భంలో -

"........నీర్కాపి మడుగు ధోవతి పింజే పిడిచి కట్టి " - క్రీడాభిరామం. 42

అని వస్త్రాన్ని గూర్చి చెప్పాడు.

"కొలుచును జేన వట్టి ....... నౌచికపల్లవుండు ..... " - క్రీడాభిరామం. 106

అని ఆనాటి దర్జీ వృత్తిన గూర్చి తెలియజేశాడు.

శ్రీనాధుడు సేద్యం గిట్టుబాటు గాక, పన్నులు కట్టలేక నానా అగచాట్లు పడుచున్న సందర్భంలో క్రింది పద్యాలు చెప్పాడిన ప్రతీతి.

"కవిరాజు కంఠంబు కౌగలించెను కదా,
పురవీధి నెదురెండ బొగుడ దండ
ఆంధ్ర నైషధ కర్త యంఘ్రి యుగ్మంబున
దగిలియుండెను కదా నిగళయుగము
వీరభద్రా రెడ్డి విద్వాంసు ముంజేత
వియ్యమందెను కదా వెదురుగొడియ
సార్వభౌముని భుజాస్తంభమెక్కెను గదా
నగరి వాకిట నుండు నల్ల గుండు "
కృష్ణవేణమ్మ కొనిపోయే నంత ఫలము
బిలా బిలాక్షులు నిపోయె(దిలలూబెనలు
బొడ్డు పల్లెను గొడ్డేరి మోసపోతి
నెట్లు చెల్లింతు(డంకంబు లేడు న్మార్లు " - చాటువులు . 78

పంటలు వరదల ముంపుకు గురికాగ రైతులు పడే ఆవేదన ఈ పద్యంలో స్పష్టమవుతుంది.

ఆనాటి ప్రజలు పంటల్ని పక్షుల బారి నుండి రక్షించే వైనాన్ని -

"వడిసెల చేత బట్టుకొని వాఫిరి చక్కని పైట జారగా
నడుము వడంకగా బిరుదు నాట్యము నేయగా గొప్పు వీడగా
దుడ దుడ మంచె యెక్కి దొడ్డ మిటారపు గమ్మకూతురున్
దొడదొడ మంచె యెక్కె నొక్క దొడ్డమిటారపు రెడ్డి కూతురున్- చాటువులు . 59

అని పద్యంలో చెప్పాడు శ్రీనాథుడు

యుద్ధ రంగానికి పోతానంటున్న బాలచంద్రుని పుత్ర మమకారంతో ఐతమ్మ వారించే సందర్భంలో

"తాడెక్కు పురుషుని తల్లయా సతిక
గడమీద నాడెడు కొంత తల్లికిని

4.3.7.15.

శూరుని తల్లికి సుఖమేమి లేదు "　　　　- పల్నాటివీర చరిత్ర . 338

అని గడెక్కి ఆడే దొమ్మరి వృత్తి వారిని గూర్చి తెలిపాడు.

సుకుమారుడు ఆచార్యుని గృహంలో సర్వ విద్యలు నేర్చుకున్న సందర్భంలో

"................... నాకళించెను విపుల వైద్య క్రమంబు "-శివరాత్రి మహాత్మ్యం. 2-82

అని వైద్య విద్యా ప్రాశస్త్యాన్ని వివరించాడు.

శివుని తరపున పార్వతి తండ్రి హిమవంతుని వద్దకు సప్తర్షులు వెళ్లే సందర్భంలో -

"అతఁడు శంభుండు విశ్వలోకైక సాక్షి
యడుగఁబుత్తెంచినాడు నీయనుఁగు సూఁతు
నిమ్ము పెండిలి పెద్దల మేము మీకు
దుహిని గిరిరాజ భాగ్య వంతుఁడవైతి "　　　　-హరవిలాసం . 4-64

అని పెళ్లి పెద్ద ప్రసక్తి చేశాడు.

అల్లుడైన నలునికి దమయంతి తండ్రి భీమమహారాజు కట్నకానుకలు ఇచ్చే సందర్భంలో

"పరిణయ దక్షిణార్థమయి "　　　　- శృంగార నైషధం . 6-100

"గీష్పతి యంత వానికిన్ వెన్నగ వశక్యము "　　　　- శృంగార నైషధం . 6-100

"సంతోషంబున ధరణీకాంతుడల్లును నిచ్చే "　　　　- శృంగార నైషధం . 6-93

అని వరునకు కట్న కానుకలు ఇచ్చే ఆచారాన్ని వివరించాడు.

అసురులు మాయా కల్పనతో వంచింపదలచి యోగాగ్నిని హరిస్తారు. అందుకు దివోదాసుడు ఇంతమాత్రం చేతనే నా యోగ సంపదకు భంగం వాటిల్లుతుందా అని

"సన్నికల్లాఁచిన పెండ్లి మానునొకొ "　　　　- కాశీఖండం . 5-311

అని సన్నెకల్ల ప్రస్తావన చేశాడు.

యజ్ఞ దత్తుని భార్య సుశీల. ఆమె సంతానాన్ని కాంక్షించి నియమాలను పాటించే సందర్భంలో

"కుమ్మరావంబు కడవలు కొల్ల పిడుచు
బాలురకుఁదియ్యపండులు పంచి యిచ్చు
జెలులు దామనురేలు పోచిళ్ల పోవు
దామరస నేత్ర సంతాన కాంక్ష "　　　　- శిరాత్రి మహాత్మ్యం . 2-40

అని సంతానం కోసం వివిధమైన నియమాలు పాటించేవారని కవి వివరించాడు.

వెలయాండ్రు వృత్తిలో ప్రవేశింపిమందు 'ముకురదీక్షా విధి'

పాటించేవారు. దాని ఆవశ్యకతను గాంధర్వ అనే వేశ్య టిట్టిన శెట్టికి తెలియజేసింది

"గోత్రము వారలెల్లగెడ
గూడిన వారు వ్రతంబొ, దేవతా
యాత్రయో, పండువో మన గృ
హంబున ................ " - క్రీడాభిరామం . 194

అని పండుగలు, జాతరలు మొదలైనవాటిని చెప్పాడు.

ఋతు సంబధమైన కాల ఆగమనాన్ని వివరించే సందర్భంలో

"చలి ప్రవేశించు నాగుల చవితినాడు
మొఱయు వేసవి రథ సప్తమీ దినమున
నచ్చ సీతు ప్రవేశించు పెచ్చు పెరిగి
మార్గశిర పౌష్యమాసాల మధ్యవేళ " - శివరాత్రి మహాత్మ్యం . 4-29

అని నాగుల చవితి ప్రసక్తి చేశాడు.

మకర సంక్రాంతి చలిని వర్ణించే సందర్భంలో

"మార్గశిర పౌష్యమాసాల మ్రధ్యవేళ
ఇండ్ల మొదలగు నీరెడ నీరికలను
ననుగ దమ్ముడు నన్నయు నాటలాడు
సత్యయును గోడలును గుమ్ములాడు గుమ్మ
గాచుచోటికి మకర సంక్రాన్తివేళ " - శివరాత్రి మహాత్మ్యం . 4-37

బాల చంద్రుడు బొంగరాలాట ఆడడానికి తల్లిని ప్రాధేయపడే వేళ

"పిన్నవారము గాన ప్రయమంది మాకు
ప్రొద్దు పోవుటకనై బొంగరాలాడ
సెలవిచ్చి పంపము చిత్తంబు లలర " - పల్నాటి వీర చరిత్ర . 358 పేజి

అని బొంగరాలాట ప్రసక్తి చేశాడు.

బాల చంద్రుడు తన స్నేహితులో కలిసి ఆడిన ఆటల వరుసలు చెప్పె సందర్భంలో -

"గచ్చకాయలు చాల కలిగిన యట్టి
తిత్తులు చిరుతులు తీరైన గోడెలు " - పల్నాటి వీర చరిత్ర . 368 పేజి

అని గచ్చకాయలాటను ప్రస్తావించాడు.

బాల చంద్రుడు సేవకులు ఆటాడే సాధనాలను వెంట తీసుకు వెళ్లే సందర్భంలో

"చిరుతులు తీరైన గోడెలు " - పల్నాటి వీర చరిత్ర . 368 పేజి

అని చిర్రగోనే ఆట ప్రసక్తి చేశాడు.

వసంత ఋతువును వర్ణించే సందర్భంలో అప్సర స్త్రీలు 'జజ్జర' గీతాలతో భీమేశ్వరుణ్ని పాడినట్లు -

"జాదుర జాదురంచు మృదు చర్చరి గీతులు వారుణీ రసా
స్వాద మదాతిరేకముల చంద్రిక నాయక రక్షవాటికన్
వీధుల వీధులన్ కనక వీణలు మీటుచు పాడిరచ్చరల్
మోదమోలర్పగా భువన మోహన విగ్రహు భీమనాధునిన్ "

- భీమేశ్వరపురాణం . 5-103

అని జాజర పాట ప్రసక్తి చేశాడు.

బవనీలు ఏక వీర మహాదేవి యెదుట నిలబడి పాడే వైనాన్ని

"ఏక వీరా మహాదేవి మెదట నిల్చి
పరశు రాముని కథలెల్ల బ్రౌఢీబ్రాడె
జారుతర కీర్తి బవనీల చక్రవర్తి " - క్రీడాభిరామం . 130 పద్యం

అని పద్యంలో వ్రాశాడు.

పోతన రైతే. గ్రామీణుడే. కాని ఈయన స్వీకరించిన వస్తువు భగవంత్సంబంధి. భాగవత సంబంది. కాబట్టి గ్రామీణ జీవితాన్ని ఆవిష్కరించే అవకాశం ఆయనకు కలుగలేదు. అయినా దానికి సంబంధించిన కొన్ని అంశాలు మాత్రము ఆయన రచనల్లో చోటు చేసుకున్నాయి. అవి - ఆహారం, అలంకారం, వృత్తి, ఆచార, వినోదాలు మొదలైనవి.

కృష్ణుడు గోప బాలురతో కలిసి చల్దిని సేవించే సందర్భంలో

"ఎండన్ గ్రుగ్గితి రాకటంబడితి రింకేలా విలంబింపగా
రండో బాలకులారా! చల్ది గుడువన్ ... '
.................. ఆమంద ప్రతీ భక్షంతమే " - భాగవతం దశమస్కంధం. 491

అని వివరించాడు.

శంబరాసురుడు ప్రద్యుమ్నుణ్ణి సముద్రంలో పడవేశాడు. అపుడు చేప ప్రద్యుముణ్ని మ్రింగింది. ఆ సందర్భంలో మత్స్యకారులు చేపలు పట్టడాన్ని పోతన చక్కగా వర్ణించాడు.

"జాలి బడి పాఱు జలచర
జాలంబుల బోవనీక చని రోషాగ్ని
జ్వాలలు నిగుడక నూరక
జాలంబులు వైచి పట్టు జాలరులంతన్ "- భాగవతం, దశమస్కంధం, ఉత్తర భాగం . 5

పోతన నరాంకితానికి ఇష్టపడని వ్యక్తి. తన అయిష్టతను వ్యక్తం చేస్తూ వ్యవసాయ వృత్తి గొప్పతనాన్ని చెప్పాడు.

"బాలరసాల నవ పల్లవ కోమల కావ్య కన్య కం
గూళల కిచ్చి యప్పడవు, గూడు భుజించుట కంటే సత్కవుల్
హాలికులైన నేమి? గహనాంతర సీమల కందమూల కౌ
ద్ధాలికులైన నేమి? నిజదార సుతోదర పోషణార్థమై "

తనకు దానమిచ్చిన గోవును పొరపాటుగా మరొక విప్రుడు దానంగా తీసుకు వెళుతున్నపుడు ఆ గోవు నాదేనని అంటూ కశ్యపుడు అతని వెంటవెళ్లాడు. అపుడు పోతన దోవతి ప్రస్తావన చేశాడు.

"మది రోష మొదవ దోవతి
వదలిన బిగియించు కొనుచు "- భాగవతం, దశమస్కంధం, ఉత్తర భాగం . 468

తనకు వధువుగా పార్వతిని స్థిర పరచుకు రమ్మని ఈశ్వరుడు సప్తర్షులను హిమాచలానికి పంపించాడు. అపుడు వారికి ఏమి చేయాలో చెప్పి పంపాడు. -

"మదిరాక్షి నాతండు మనకిచ్చునట్లుగా బంపార మంగ్రము
బెట్టిరండు పాలకుళ్ల గుడిచి బాలను మనసొమ్ము జేసిరండు "
-వీరభద్ర విజయం . 3-27

అని ఆనాటి పెళ్లి ఆచారాన్ని వ్యక్తం చేశాడు.

సర్వ రూపుడైన సుదర్శునుడే గంధర్వుని శాప విమోచన సందర్భంలో పోతన
"నందాదులైన గోపకులంబికా వనంబునకు శకటంబు లెక్కి జాతరకుం జని ........ "
- భాగవతం, దశమస్కంధం, ఉత్తర భాగం . 5

బండు జాతరకు వెళ్లె ఆనాటి ఆచారాన్ని ప్రస్తావించాడు.

విష్ణుమూర్తి వామనావాతారాన్ని ధరించే సందర్భంలో -
"అంత నవ్విభుండు సాయుధ సాలంకారంబుగు తన దివ్వరూపంబునుజ్జ
గించి రూపాంతరంబంగీకరించి, కపటవుని చందంబున
నుపనయువ వయస్కుండై ............ " - భాగవతం . 8-513

అని వడుగును గూర్చి పేర్కొన్నాడు.

రుక్మిణి దేవి చిన్ననాటి ఆటలను వర్ణిస్తూ
"వేర్వేర బొమ్మల పెండ్లిండ్లు సేయుచు, నబబలతోడ వియ్యంబులందు
గుజ్జెన గూళ్లను గొమరొప్పవండించి, చెలులకు, బెట్టించు జెలుపు మెఱసి
రమణీయ మందిరారామ దేశంబుల బువ్వు తీగెలకును బ్రొదికెట్టు
సదమలమణి మయ సౌధ భాగంబుల లీలతో భర్మడోలికల నూగు "
- భాగవతం, దశమస్కంధం, పూర్వ భాగం . 304

బొమ్మల పెండ్లి ఆడ, గుజ్జెన గూళ్ల ఆటలను ప్రస్తావన చేశాడు.

బలరాకృష్ణుల బాల్య క్రీడలు వివరించే సందర్భంలో

"నే సూత్రధారి మీరందఱు బహురూపులని చెలంగుచు
నాటలాడ బెట్టు .......................... "

- భాగవంత, దశమస్కంధం, పూర్వ భాగం . 304

అని బహు రూపులాట ప్రస్తావించాడు.

విప్రశీపాన్ని విని ప్రాయోపవిష్టుడైన పరీక్షిత్తు

" పాడుచు గోవింద మీది యాటలు " - భాగవతం, ప్రథమ స్కంధం, 505

అని తన కోరికను వెల్లడించిన విషయాన్ని పోతన చక్కగా వివరించాడు.

పైన పేర్కొన్న వారేగాక వీరి తరువాతి కవులు కూడా యథోచితంగా యథాశక్తి అవకాశాన్ని బట్టి గ్రామీణ అంశాల్ని రేఖా మాత్రంగా ప్రస్తావించారు.

పిల్లల మర్రి పినవీరభద్రుడు శకుంతలా పరిణయంలో :

దేవతకలు రాక్షసులకు జరిగిన యుద్ధాంలో దుష్యంతుడు రాక్షస సైనికులను సంహరించిన విధానాన్ని వర్ణిస్తూ -

"అఱ్ఱులు ద్రెంచి దానవుల వాహన భూమి విభుండు గూల్చినన్
గొఱ్ఱెల దెచ్చి జాతరకుఁగోసిన పోలిక నుండే " 3-130

అని జాతరలో ఉధృతంగా జరిగే జంతు బలిని గూర్చి పేర్కొన్నాడు.

**గౌరన నవనాథ చరిత్రలో :**

మంత్రి కుమారుడైన సుబుద్ధి సారంగ ధరునికి చేసిన హితోపదేశంలో వెలయాండ్ల ప్రసక్తి కనిపిస్తుంది.

"అలలకునున్ వెలయాండ్లకు మదిని
కలకాలములును నెక్కడిపి నిల్కడలు " - 1 అధ్యాయం, 40 పేజీ

జక్కన తన విక్రమార్క చరిత్ర కృత్యాదిలో విష్ణ్వేస్వరుణ్ణి స్మరిస్తూ బొంగరాన్ని ప్రస్తావించాడు.

"కనక నగంబు బొమ్మరముగా
భుజగేంద్రుడు జాలెగా సమర్చి " - విక్రమార్క చరిత్ర . 1-2

**కొరవి గోపరాజు సింహాసన ద్వాత్రింశికలో :**

వేసవి కాలాన్ని వర్ణిస్తూ చెప్పే సందర్భంలో

"పని చేసి గంజియైనను నంబలైనను

సెద చల్లగా త్రాగి ............. " 9-15

అని ఆనాటి ఆహారాల్లో ఒకటి అయిన అంబలిని పేర్కొన్నాడు.

ఇతర నీటి వసతులు తెలిపే సందర్భంలో

"............... ఏతములెత్తి కాల్వలుం

బాయు, గోళ్ళు నూతులును బావల రాట్నములున్ జలార్ధమై

చేయగనామే................................ " 6-70

అని నీటిని తోడే సాధనాలైన ఏతామును, రాట్నాన్ని పేర్కొన్నాడు.

"ఉజ్జయినీశ్వరుని చిన్నరాని గర్భాన్ని వర్ణిస్తూ

మూడు నెలల జెలులు ముద్దులు పెట్టిరి

యలరు గుడుము లైదు నెలల బెట్టి

రేడు నెలల మ్రొక్కి రెత్తు పోలేరమ్మకు

సతికి జాలు జరుపుకొనుచు " - సింహసన ద్వాత్రికంశిక . 3-33

అని గర్భిణికి సంబంధించిన నాటి ఆచారాన్ని తెలిపాడు.

మందిర సీమల్లో దొచబడ్డ పద్మరాగమణుల కాంతిని వర్ణిస్తూ

ఆ మ్మందిరసీమలందు గరిమంబున దాచిన పద్మరాగముల్

క్రందు కొనం బ్రదీపములకైవడి దివ్వెల పండుగోయనన్ "

- సింహసన ద్వాత్రికంశిక . 8-47

అని దీపావళి పండుగను ప్రస్తావించాడు.

ధనం లేకుండా వట్టి చేతులతో వచ్చిన బ్రాహ్మణుని ఆతని భార్యనిందిచే సందర్భంలో

"కడుపేట గాలంగ గంట కాటుక యేలా" - సింహసన ద్వాత్రికంశిక . 1-86

అనే సామెతను జోడించాడు.

**భాస్కర రామాయణం సుందరకాండలో మల్లిఖర్జున బట్టు :**

రావణుడు సీతాదేవితో తనను పరిగ్రహింపుమని తెల్పే సందర్భంలో -

"వెన్నెల దినములు నల్లో నేరేళ్లుగాక యావల గలవే "- సుందరకాండ 181 పద్యం

అని అల్లో నేరేళ్ల పాట ప్రసక్తి చేశాడు.

హయముఖి అనే రాక్షసి సీతాతో రావణుని వరించుమని చెప్పిన సందర్భంలో -

"వంటిల్లు చెప్పిన కుందేటిని నీకు బోక కలదే "

- భాస్కరరామయణం, సుందరకాండ 243 పద్యం

అనే సామెతను జోడించారు.

మడికి సింగ పద్మపురాణంలో :

రుక్మిణీ కృష్ణుల వివాహ సందర్భంగా
"తెరచీర వట్టి యిరవుర
నిరువంకల నిలువబెట్టి యింపుదలిర్పన్ " 10-40

అని పెళ్లిలో తెరచీర ఆచారాన్ని ప్రస్తావించాడు.

అన్నమయ్యకు పూర్వులైన ప్రాచీన కవులెందరో తమ గ్రాంథాల్లో గ్రామీణ జీవితానికి సంబంధించిన పలు అంశాలను నామమాత్రంగా ప్రస్తావించారు. వారు తీసుకున్న కథా ప్రణాళిక పరిధిలోనే ఆ అంశాలను చెప్పవలసి రావడం వల్ల సమగ్ర చిత్రణకు అవకాశంల లేక పోయింది. కాబట్టి ఇవి గ్రామీణ జీవితం పట్ల వారు విముఖులనో లేదా ఏ మాత్రం పరిజ్ఞానం లేని వారనో భావించడానికి వీలులేదు. గ్రామంలోనే పుట్టి, పెరిగి గ్రామీణులతో కలిసి జీవించా గ్రామీణుల కోసం గ్రామీణ భాషలో కీర్తనలు రచించినవాడు అన్నమయ్య. కాబట్టి ఈయన రచనల్లో గ్రామీన జీవితం కాస్త విస్తృతంగానే కనిపించే అవకాశం ఉంది. దాని స్వరూప స్వభావాలను తరువాతి అధ్యాయంలో పరిశీలిద్దాం.

" లక్షణములు పద కవితా
రక్షణములు వివిధ కుకవిరాజీమద స
మ్మోక్షణములు వేంకటపతి
వీక్షణములు తాళ్లపాక విభుసత్కృతిలల్ "

# మూడవ ప్రకరణం

# దైనందిన జీవనం

# 3. దైనందిన జీవనం

మనిషి మనుగడకు ఆహారం చాలా ముఖ్యం. ఈ ఆహారం తరువాత ఆభరణాలు, అలంకారాలు, ఆహార పాదార్థాలను భక్ష్యం, భోజ్యం, చోష్యం, లేహ్యం అని వర్గీకరించవచ్చు. స్వరూపం బట్టి ఘన, ద్రవ పదార్థములను వింగడించవచ్చు. పరిశరం దృష్టితో వృక్ష, ప్రాణి, పక్షి, జలచర, మిశ్రాహరాము లని విభాగం చేసుకోవచ్చు. ఇంతేగాకుండా ఆయా వేళల్లో తీసుకునే ఆహారాలని విశ్లేషించి చెప్పవచ్చు. పద కవులు తమ సంకీర్తనల్లో ఆహార పదార్థాలను ఆహార పదార్థాలుగా కొన్ని చోట్ల చెబుతారు. మరికొన్ని చోట్లు ఆధ్యాత్మికార్థంతో జోడిస్తారు. ఇంకా కొన్ని చోట్ల శృంగారంతో జతచేసి చెప్పి వూరుకుంటారు. మరికొన్నిటిని నైవేద్య పదార్థాలుగా వర్ణిస్తారు. అన్నమయ్య పదకవితలో ఈలాంటివి కోకొల్లలు.

### 3.1 కేవలం ఆహార పదార్థాలు :

కేవలం ఆహారాన్ని సామాన్యుల ఆహారం. తదితరుల ఆహారమని విడదీయవచ్చు. సామాన్యులంటే బీద, బిక్కి అని వ్యవహారం. వీరు చాలా వరకు ప్రాకృతికమైన వస్తువుల్ని యథాతథంగా స్వీకరిస్తారు. నాజూకు ఆహార పదార్థాల జోలికి పోరు. తాళ్లపాక అన్నమయ్య - 1. కూడు, 2. గంజి, 3. చద్ది, 4. చల్ల, 5. పెరుగు, 6. పాలు, 7. అంబలి, 8. పచ్చితేనె, 9. కెళంగులను వర్ణించాడు. ఇక అరుదుగా బియ్యాల్లో 1. దంగుడు బియ్యం, 2 నాన బియ్యం, 3 వెదురు బియ్యం మొదలయిన వాటిని స్పష్టం చేశాడు. ఇవేకాక మరీ బీద బిక్కీవాడే చింతపులుసు, ఊరగాయ మొదలయని వాటిని ప్రస్తావించాడు.

సామాన్యులు కానివారి ఆహారాన్ని విశేషాహారమని చెప్పవచ్చు. వీటిలో 1. తారిబియ్యం, 2 దివ్యాన్నం, 3. దుగ్ధాన్నం, 4. దధ్యన్నం, మొదలయినవి చేరతాయి. ఈ అన్నానికి తోడుగా చలివేడి కూరలు, ఓలుపు పప్పు మొదలయినవి చేరవచ్చు. ఆపై పచ్చళ్లు వాటితోబాటు గారెలు కూడా ఉండవచ్చు. ఇంకా నిప్పటి, చెఱకు మొదలైనవి ఉపాహార పదార్థాలు.

### 3.1.1 ఆధ్యాత్మిక అంశాలలో ఆహార పదార్థాలు :

ఆహార పదార్థాలను ఆధ్యాత్మిక అంశాలతో సమన్వయించడం ఇందులోని విషయం. భక్తి జ్ఞాన, వైరాగ్య అంశాలతో పరమాత్మ తత్వాన్ని చెప్పడం ఇందులో ప్రధానాంశం. వీటితోబాటు అయా అవతారాల వర్ణనలో ఆయా దేవతలకు ప్రియమైన ఆహార పదార్థములను చెప్పడం కూడా చెరుతుంది. అంబలి, అన్నం, కంచము కూడు, కారపువిడెము కూడు, కూర, గంజి, గుగ్గిళ్లు, చద్దికూడు, చింతకాయ కజ్జలు, చింతకాయ తొక్కు, దంగుడు బియ్యం, దుష్టాన్నాం, నూనేలు, వెన్న మొదలయినవి.

#### 3.1.1.1. అంబలి :

మనిషికి షడ్రసోపేత భోజనం దక్కవచ్చు. కాని ఆ భోజనం వేదనతో, బరువుతో, అప్రియింతో దక్కితే ఆరోగ్యం చెడుతుంది. ఏ చింతలేకుండా 'అంబలి ఆరగించినా అది ఆరోగ్యప్రదం.

పర సేవ వల్ల లభించే పాయసాన్నం కంటె స్వచ్ఛంద వృత్తిచే లభించే 'అంబలి' శ్రేయస్కరమని భావం. ఈ విషయాన్నే అన్నమయ్య -

" కంతలేసి గుడిశొక్క, గంపంతయినఁజాలు
చింతలేని యంబలొక్క చేరడే చాలు " 1-114

అని చెప్పాడు.

**3.1.1.2. అన్నం :**

శబ్ద బ్రహ్మం, నాద బ్రహ్మం, చిన్మయ బ్రహ్మం అని నాగరకుల భావనలో వినబడే మాటలు. బ్రహ్మ అనే మాట ఒక దేవతని సూచించేది కాక అ మూర్తమయిన ఒక స్వరూపాన్ని కూడా సూచిస్తుంది. కొందరికి సంగీతాభ్యసనం, మరికొందరికి వ్యాకరణ శాస్త్ర అధ్యనం, బ్రహ్మ సాదక మార్గమయినట్టే కొందరికి అన్నమే బ్రహ్మము. "ఆకలి రుచి ఎరుగదు. నిద్ర చోటెరగదు" అనే సామెత. "శుచి అయినా కాకపోయినా పక్వయినా, అపక్వమయినా, దొరికే చోటు బాగున్నా లేకపోయినా, ఆకలితోఅలమటించేవాడు కనబడిని వస్తువును అపురాపురమంటూ ఆరగిస్తాడు. అతనికి అన్నమే పరబ్రహ్మము. కర్మికి కాలము బ్రహ్మము. లోలునికి లోకమే బ్రహ్మము. ఈ విషయాన్నే అన్నమయ్య -

ఆ కటి వానికి నన్నమె బ్రహ్మము
లోకమే బ్రహ్మము లోలునికి " 5-282

అని వివరించాడు.

**3.1.1.3. కంచము కూడు :**

'కంచంలో తినడం మంచంలో పడుకోవడ' మన్నది వ్యవహారంలోని మాట. స్నేహానికి నిదర్శనగా ఈ సామేత వాడుకోవడం కూడా కద్దు. కంచంలోని అన్నం పెడతానంటే తనదయినది వదులుకొని యితరులకు పెడతాడని భావం. ఇలాగే భక్తుడు తనకున్న దానిని తనకోసం ఏమాత్రం దాచిపెట్టుకోకుండా భగవంతునికే సమర్పిస్తాడు. సర్వస్వం అర్పించే శరణాగతి తత్వం చెప్పడం అన్నమయ్య ఉద్దేశ్యం కనుకనే

" కంచము కూడర్పింతుఁగాదన నేర
యొంచఁగశ్రీ వేంకటేశ యిన్నిటా నీబంటనైతి
పంచలఁజూచితే నీపాలి వాడనయ్యా " 2-329

అని తెలియ జేశాడు.

**3.1.1.4. కారపు పిడెము :**

పిడెములు అనేక రకములు. కొన్ని తియ్యనివి. కొన్ని కారమయినవి. కొన్ని మత్తిచ్చేవి. కొన్ని ఆరగ్యో ప్రదమయినవి. కారపు పిడెము నమలే వేళ బాగానే వుంటాయి. కాని ఆ తరువాత వాటి వల్ల శరీరాంగాలలో కొన్ని దెబ్బతింటాయి. మత్తు కలిగిస్తాయి కూడా. ఆ విషయాన్నే అన్నమయ్య

"నగయించు నొక వేళ నలగించు నొక వేళ
పొగరు కారవు విడెముబ్బించినట్లు" 7-159

అని చెప్పాడు.

### 3.1.1.5 కూడు :

నిత్య జీవితంలో 'కూడు గుడ్డ' అని కలిపి చెప్పడం అలవాటు. కూటికోసమే కోటి విద్యలు. అంబలి లయినా కూడే. పంచ భక్ష్యాలతో కూడినదయినా అది కూడే. చేసుకున్న వారికి చేసుకొన్నంత. కలవాడు విందారగిస్తాడు. లేనివాడు ఉన్నదానితో సంతృప్తి పడతాడు. లేదా తన ఖర్మమని నచ్చచెప్పుకుంటాడు. ఇది లౌకిక సత్యం. ఈ విషయాన్నే అన్నమయ్య

"గతిలేని కూటికిఁగన్నదే ఖూడు" 6-63

అని చెప్పాడు.

### 3.1.1.6 కూఁ

అన్నం, కూరలు అని జతచేసి చెప్పడం అలవాటు. కొందరి భోజనాలలో అన్నం తక్కువ, కూర లెక్కువ. అందువల్లనే "అన్నం కంటే ఆదరవులు ఎక్కువ' అనే సామెత పుట్టింది. అన్నం కొంచెం వుండి వాటితో కూరలు తినడం సహజమే. కాని అన్నమే లేక కూరలు మాత్రమే ఆరగించడం వల్ల ఆకలి తీరదు. అలాగే మనిషి ప్రాపించిక విషయాలకు ప్రాధాన్యం కనబరచి అసలు విషయాల జోలికి పోకపోవడం తగదని భావన. ఈ విషయాన్నే అన్నమయ్య -

"కూడు లేక ఆకటికి కూర దిన్నట్టు
ఆడనీడ మోపి చిగురాకు తినేరయ్యా" 1-157

అని అన్నాడు.

### 3.1.1.7 గంజి :

గంజి వండిన అన్నం తినడం కొందరికిష్టం. గంజితో కూడిన అన్నం తినడం మరికొందరికిష్టం. గంజికోసం కూడు వండరు. రుచి కోసమే గంజివండడం సహజం. అలాగే గొప్ప ప్రయోజనాన్ని ఆశించి లోకంలో ఏ పనైనా చేస్తారు. కాని స్వల్ప ప్రయోజనాన్ని ఆశించి కాదు. ఈ విషయాన్ని అన్నమయ్య -

"కూడు వండుట గంజికొరకా, తనకు
వేడుకలు గల సుఖము వెదుకుటకుఁగాన" 11-3-49

అని తెలియజేశాడు.

### 3.1.1.8 గుగ్గిళ్లు :

రత్నాలు విలువయినవి. రత్నాలతో సొమ్ములు కొంటారు. విలువయిన వస్తువలు కొంటారు. కేవలం గుగ్గిళ్ల కోసం రత్నాలు మారుగ ఇవ్వరు. అన్నీ ఇచ్చే దైవం హరి. అలాంటి హరిని

తుచ్ఛమయిన శరీర భాగాలకోసం కోరడం న్యాయం కాదు. ఈ విషయాన్నే అన్నమయ్య

" గుఱుతు గల రత్నంబు గుగ్గిళ్ల గొనఁగవెల
పఱచుటే తన బుద్ధి పాడౌట గాదా
అఱిముఱి హరి నిన్ను నర్చించు ఫలమెల్ల
కఱకుఁదన దేహ భోగముల కనఁదగునా " 3-582

అని వివరించాడు.

**3.1.1.9 చద్దికూడు :**

రాయలసీమ కరువు ప్రాంతం. అందరి ఇండ్లలోను ముప్పూటల అన్నం ఉండడం కష్టం. పేదల ఇళ్లలో రాత్రిపూట కూడా సంగటి ఉంటుంది. మర్నాటి ఉదయం కూడా దాన్నే తింటారు. దీన్ని 'చద్ది సంగటి' అంటారు. మరి ఇండ్లలోను రాత్రి అన్నాన్నే మరుసటి రోజు ఉదయాన్నే తింటారు. దీన్నే చద్దికూడు అంటారు. ఇటువంటి కూటిమీద ఉమ్మేయడం భావ్యంకాదు. ఈ ఉమ్మేయడం అసహ్యంతో కావచ్చు, అనాదరణతో కావచ్చు. ఏమైనా అది ఆహారపదార్థమే. ఆహార పదార్థం మీద ఉమ్మేయడం తప్పు. అలాంటి వాన్ని అవివేకిగా పాపాత్మునిగా భావిస్తారు. అట్టివాడు నిందార్హుడు. అందేకే అన్నమయ్య -

" మించు చద్దికూటిమీఁద నుమిసినట్టు " 2-494

అని చెప్పాడు.

**3.1.1.10 చింతకాయ కజ్జము :**

అధరాలు మధురమయినవని ఒక భావన. కాని అది నిజం కాదు. ఒక వేళ వున్నా కాలం గడిచే కొద్ది కొంత కాలానికి మొగం మొత్తించేవే. సుఖము అనుకునేవన్నీ క్రమంగా దుఃఖానికి దారి తీస్తాయి. ఈ విషయాన్నే అన్నమయ్య ఔపమ్యంగా

" కడుమోవి తీవు చింతకాయ కజ్జము
బడినల మేలు మంగపతి శ్రీ వేంకటేశ్వరుఁ
డడరించిన మాయలు అద్దములో నీడలు " 2-268

అని తెలియ జేశాడు.

**3.1.1.11 చింతకాయ తొక్కు :**

పచ్చి చింతకాయలు తెచ్చి రోట్లో వేసి రోకటితో బాగా దంచుతారు. దీనికి ఉప్పుకారం కూడా చేరుస్తారు. దీన్నే చింతకాయ తొక్కు అంటారు. చింతకాయ తొక్కును చూడగానే దాని పుల్లని రుచి తలపుకు వస్తుంది. వెంటనే నోటిలో లాలాజలం ఊరుతుంది. ఇది అసంకల్పిత చర్య. అలాగే మగువలు దూరంగానే ఉన్నా మగవారికి చూడగానే కామోద్రేకం కలుగుతుంది. ఈ విషయాన్నే అన్నమయ్య -

" చింతకాయ తొక్కు చూచితేనే నోరూరు
యెంత కెంత దువ్వు యేడకేడ సూత్రము " 6-234

అని తెలిపాడు.

3.1.1.12 దంగుడు బియ్యం :

మోహ మన్నది రోకలి. తనువు లన్నవి దంపుడుకు సిద్ధముగానున్న ధాన్యం. మాయ అన్నది స్త్రీ. ఈ దంపుడు బియ్యం నలిగినట్టుగా తనువును నలిగిపోతున్నాయి. ఈ విషయాన్నే అన్నమయ్య

" కలికి దుర్మోహపు రోకలి వేసి
తలఁచి తనువులను దంచీ మాయ
చెంగలించి వెసెఁజేతులు విసరుచు
దంగుడు బియ్యముగా దంచీమయా" 1-130

అని వివరించాడు.

3.1.1.13 దుష్టాన్నం :

ధర్మబద్ధంగా సంపాదించింది శిష్టాన్నం. అధర్మంగా ఆర్జించేది దుష్టాన్నం. దుష్టాన్నం లభించినా, శిష్టాన్నం లభించినా ఆకలి మాత్రం ఒకటే. అన్నానికున్న భేదం ఆకలికి లేదు. అన్నమయ్య ఈ అభిప్రాయాన్నే

" కోరతి శిష్టాన్నములు గొనుఁనాఁకలొకటే
తిరుగు దుష్టాన్నములు తినునాఁకలొకటే " 7-151

అని వర్ణించాడు.

3.1.1.14 నూనెలు :

నిప్పుల మీద నూనె పడితే మంటలు రేగుతాయి. ఆ తరువాత పొగకమ్ముకుంటుంది. కాని నిప్పు తొందరగా ఆరే అవకాశం లేదు. తీరే కొద్దీ ఆశలు పెరుగుతాయే కాని తగ్గడం కష్టం. ఈ విషయాన్నే అన్నమయ్య

" నిప్పుల మీదఁజల్లిన నూనెలు నిగిడి తనిపి లేని యాసలు
దప్పికి నేయి దాగినట్లు తమకములోని తాలిమి
చెప్పగరాని మేలు గనుట శ్రీ వెంకటపతి గనుటలు
అప్పని కరుణ కలిగి మనుట అబ్బురమైన సుఖములు " 1-1

అని తెలియ జేశాడు.

**3.1.1.15 వెన్న :**

పెరుగు చిలికితే వెన్న వస్తుంది. నిప్పు సెగ తగలగానే వెన్న కరిగిపోతుంది. అది కరగడం ఎవ్వరికి తెలయిదు. అంత తొందరగాను కరిగి పోతుంది. ఇదేవిధంగానే తెలియకుండానే చింతలతో, వేదనలలతో జీవితం గడిచి పోతుంది. అందుకే అన్నమయ్య -

"ఇంతట:దీరేడి దుఃఖ మంతటఁదీరెడినవి
వింతవింత వగల చే వేఁగి వేఁగి
చింతయు వేదనలఁజిక్కు వడుచునగ్ని
పొంతనున్న వెన్నమై పోయఁగాలము" 1-48

అని వివరించాడు.

మహావిష్ణువు అవతారాల్లో కృష్ణావతారం ఒకటి. కొందరు కృష్ణుని పూర్ణావతారంగా భావిస్తారు. ఒక సామన్య యాదవకులంలో పెరిగిన బిడ్డ ప్రవర్తించే విధానాన్ని కృష్ణుని కాపాదిస్తూ మహాకవులు రచవలు చేశారు. కృష్ణుని దుడుకు తనానికి "బులిసిపోయినట్టు" వర్ణించారు. కృష్ణునికి ప్రియమయివ వస్తువుని ఏకరువు పెట్టారు. వీటిలో అటుకులు (1-256), ఆనవాలు (10-27), ఊరగాయలు (11-2-46), చక్కిలాలు (10-27), చక్కెర (1-256), మున్నని చిమ్మిలులు (1-256), చారపప్పు (1-256), నువ్వులు, నువ్వుటిడియునులు (1-256), నానబియ్యం (1-256) మొదలయినవి.

**3.1.2 మధుర భక్తి అంశాలలో ఆహార పదార్థాలు :**

అన్నమయ్య అధ్యాత్మి కీర్తనలు, శృంగార సంకీర్తనలు వ్రాశాడు. శృంగార సంకీర్తననలో మదుర భక్తి హృద్యమైనది. ఇందులో భక్తుడు మగవాడయినా మనసా స్త్రీ లాంటివాడే. భగవంతుడొకడే పురుషుడు. ఈ శృంగార సంకీర్తనల్లో ఆహార పదార్థాల వర్ణనలున్నాయి. (అంబళ్లు, అవపచ్చడి, ఉప్పు, కంది కుడుము, కజ్జాయము, కారం, చద్ది, చల్ల, చింతలపులుసులు, తారిబియ్యం, నిప్పటి, పెరుగు, విందు, వేడి కూరలు).

**3.1.2.1. అంబళ్లు :**

స్త్రీని భోగవస్తువుగా భావించడం నాటిలోక రీతి. వాంసారికలు విషయంలో భోగము, భోగ్యము అనునవి నామ మాత్రమే. నాయికపట్ల విముఖత కలిగిన నాయకులనిలోగొనడానికి చెలికత్తె లెంత ప్రయత్నం చేశారు. నాయిక చూపులు అంబల్లు నువ్వలు పచ్చళ్లు. గ్రామీణ జీవితంలో ముఖ్యంగా శ్రామిక జీవింతలో అంబలికి, పచ్చడికి దగ్గరి చుట్టరికం. పచ్చళ్ల రుచి చూస్తూ అంబలి త్రాగడం తెలసిన విషయం. నవ్వులతో, చూపుతలతో అలరించే నాయకను ఏలుకొమ్మని నాయిక కోరిక ఈ విషయాన్నే

"జంకినల కారాలు చవుల పాకములు
లంకెల విందుల వెట్టి లలన నీకు
పొంకపు జూపులంబళ్ల పారి నవ్వుల పచ్చుల్లు

అంకెలయనేడిట్టె ఆరగించవయ్యా" 14-166

అని అన్నమయ్య వర్ణించాడు.

అంకెలయనేడిట్టె ఆరగించవయ్యా" 14-166

అని అన్నమయ్య వర్ణించాడు.

**3.1.2.2 ఆవ పచ్చడి :**

ఆవాలు వేడి చేస్తాయి. 'పంతం' పట్టిన వాడు రుసరుసలాడుతాడు. అలాగే ఆవాలు కూడా వేడి చేయగా గడబిడ చేస్తుంది. నాయిక 'పంతం' పట్టింది, నాయకుడు తన దగ్గరకు వచ్చి ప్రాధేయపడాలని. అయితే నాయకుడు రాలేదు. పంతం పట్టిన స్త్రీని లోగొనడం కష్టమయినా ఒకవేళ సాధ్యమయితే ఆ పంతమంతా ఇబ్బడి వలపులకు పునాది అవుతుందని చెలికత్తె అభిప్రాయం. ఈ విషయాన్నే అన్నమయ్య

"పంతపు మాటలే ఆవపచ్చడి విందు " 27-529

అని చెప్పాడు.

**3.1.2.3. ఉప్పు :**

గృహస్థులలోని దాంపత్యం చిత్రమయినది. ఆలిని సర్వదా మెచ్చుకొనేవారు, ఆలిని సర్వదా బాధపెట్టేవారు, అవరసరం కొద్దీ తిట్టి ఆడి పోసుకొనేవారు ఈలాగ అనేక రకాలు భార్య ఎంత బాగా వంటకం చేసినా ఉప్పులేదని కసిరే వాదుంటారు.

చెలకత్తెలు నాయకను దెప్పి పొడుస్తూ నాయకుని మందలించారు. నాయక తియ్యగా మాట్లాడినా నాయకునికి కారంగానే అనిపించింది. 'స్త్రీల విషయంలో 'మగజాతి' ఆధిక్యమే యింత ' అనే స్త్రీల చిత్త ప్రవృత్తిల్ని అన్నమయ్య -

"తియ్యని మాటలేపో తెలవ మోపి నాడేదీ<br>
కయ్యమడిచి పూరకే కారమనేవు<br>
అయ్యరో నీవేకాదు ఆలి నొల్లని వారు<br>
పొయ్యనే యీలా కూరలకు వుప్పు చాలదందురు." 13-50

అని వివరించాడు.

**3.1.2.4 కంది కుడుము :**

నాయిక సుందరి. ఆమె అందానికి 'కుచాలు' మెరుగులు పడుతున్నాయి. నాయకుని దృష్టి ఆ వక్షోజాల మీదనే. నాయక సైట చెరంగులో తన అందాన్ని దాచుకుంటుంది. ఈలోగా ఏకారణం వల్లనో పయ్యెద తొలగింది. నాయకుడు అపుకోలేక పోయాడు. ఆకలితో ఆవురావురన్నట్లు కుచాలను ఒడిసి పట్టాడు. ఇదేమి వింతకాదు. విటుల వ్యవహారామే యింత. గయ్యాళితో రతి 'కంది కుడుము' లాంటిది. ఈ భావాన్నే అన్నమయ్య -

"పయ్యెద దొలఁగఁగానే పడ్డేవు కుచములు
నెయ్యపు విటుని కెల్ల నేర్పుగా యిది
గయ్యాళి రతిఁగన్నదే కందికుడుమన్న మాట
నియ్యందే శ్రీ వేంకటేశ నిజమా యనేడు " 13-26

అని వివరించాడు.

### 3.1.2.5 కజ్జాయము :

నాయిక నాయకునికోసం ఎదురు చూస్తుంది. నాయకుడు రానే వచ్చాడు. నాయక కల్లు విరిశాయి. ఇద్దరూ మురిసిపోయారు. చూపుతో కొరికి ఒకరు పలకరించుకున్నారు. కళ్లకు పండుగ కలసి వచ్చింది. నాయక పరవశంతో "చిమ్మ చెమటలు" పట్టాయి. అతనితో కోరిక చిగురు తొడిగింది. తీపు కజ్జయంతో నోరూరించింది. ఈ విషయాన్నే అన్నమయ్య।

"కన్నుల పండుగ సేసెఁగాంత నిన్నుఁ గనుగొని
సన్నపు మనుఁజెమట జలకాలతో
విన్ననైన తరి తీపు పిందుల కజ్జాయముతో
కన్నెలె (ల) ల్ల నీ నవ్వు కప్పురాలతోను " 30-145

అని తెలియ జేశాడు.

### 3.1.2.6 కారం :

మాటలు కప్పురం లాంటివి. చూపులు నేరం లాంటివి. పచ్చ కర్పూరాన్ని తాంభూలంలో కూడా వేయడం అలవాటే. 'కారం' కలిపిన కిల్లీ వేసుకోవడం కూడా నేడున్నదే. లవంగం లాంటివి కారంగా వుంటాయి. చూపులు కారంలాగా వున్నాయని, మండించే విధంగా వున్నాయని భావం. ఈ విషయాన్నే అన్నమయ్య

"కప్పురము వంటి మాట కారము వంటి చూపులు " 13-40

అని చెప్పాడు.

### 3.1.2.7 చద్ది

రాత్రి అన్నంలో నీరుపోసి ఉంచి మరుసటి రోజు ఉదయాన్నే తింటారు. దీన్ని చద్ది అంటారు. అన్నమయ్య వలపును చద్దిగా రూపించాడు.

రాత్రంతా నాయకుడు నాయక కోసం తపించాడు. తాళలేక పోయాడు. చివరకు ఉదయాన్నే అమె యింటికి దారితీశాడు. అతనిని చూసిన చెలికత్తె వలపు చద్ది గట్టుకొని వచ్చినట్లు పరిహాసం చేసింది. చద్దినానిన వస్తువు తలపోతలతో వలపు పెరిగిందని చిక్కనయిందని అభిప్రాయం ఈ విషయాన్నే అన్నమయ్య -

"తెల తెల వారఁగానే తెఱవ మొగము చూచి

వలపు చద్ది గట్టుక వచ్చితివి
చలోసనే నలిగితే జడివేవా నీనైమేనా
తలపోతనైనా గొంత తనువుగాక " 30-592

అని వివరించాడు.

**3.1.2.8 చల్ల :**

తన ఇంట్లో భోంచెయ్యమని అన్నమయ్య తిరుమలయ్యను అభ్యర్థించాడు. ఆనాడు తల్లి 'అనసూయ' పాలతో తృప్తి చెందినట్లు తన ఇంటిలో చేసిన దాన్ని తృప్తితో భోంచేయ్యమని తిరుమలయ్యకు అన్నమయ్య విజ్ఞప్తి. మజ్జిగన్నమైనా చాలు అని భుజించి మక్కువ తీర్చమని మనవి చేశాడు. అన్నమయ్య తన్ను అనసూయతో పోల్చుకోవడం ప్రత్యేకత. ఇక్కడ మాతృత్వ భావన కనిపిస్తుంది. ఈ విషయాన్నే అన్నమయ్య

"తొల్లియు రేపల్లి గోల్ల దొమటి దొడికి నట్టు
తల్లి అనసూయ పాలఁదనిసి నట్టు
చిల్లరైన మాయింటఁజేసిన పాటారగించు
చల్లతోడి బోనమైన చాలు ఁజాలదనక " 2-60

అని తెలియజేశాడు.

**3.1.2.9 చింతల పులుసులు :**

నాయకుడు అన్య స్త్రీలతో పొద్దు పుచ్చడం నాయికకు కంటగింపు. అందువల్ల నాయకుని రమ్మని చెప్పవలసిందిగా దూతికకు తెలియజేస్తుంది. చింతపులుసు నోరూరే విధంగానే అన్య స్త్రీల విషయంలో ఆశలు ఊరుతూ ఉంటాయి. కాబట్టి ఆ రమణుని ఇక్కడనే రమ్మని ఆదేశించింది. నాయక తన అనుమానాన్ని అక్కసును వెల్లబోసుకుంది.

ఈ విషయాన్నే అన్నమయ్య -
"ఏ పొద్దుఁగొలుపు నేసీ వింతులతోను
యేపున మేడలోనికి యిట్టె రమ్మనవే
వింత వారి మాటలైతే పిసవేడకలైయుండు
సంతవారిఁజూడనైతే జరుగమతి
చింతల పులుసులకు చెలరేగి నోరూరు
యెంతలేదు రమణుని నీడకు రమ్మనవే " 24-268

అని విరించాడు.

**3.1.2.10 తారి బియ్యం :**

నాయకుని అకృత్యాలు నాయికకు చెప్పినప్పుడు అవన్నీ నాకెందుకు చెబుతారు అని

అంగలార్చింది. నాయకుని గోర్లు, నఖక్షతాలుకు ఉపయోగించినందువ్ల అరిగి పోయాయి చూడు అని తమ ఫిర్యాదుకు సాక్ష్యంగా చెప్పారు. తారిబియ్యం దంచితే తవుడు పోకుండా ఉంటుందా అని నాయిక చమత్కరిస్తుంది.

నాయికా నాయకులు అనురక్తులు. అయితే కొందరు చెలికత్తెలు నాయకుని నాయకమందు దెప్పి పొడుస్తారు. నాయకి ఆ చాడీలు విన్నది. చెలికత్తెలు కదా అని వూరకుంది కాసేపు. మొతాదు ఎక్కువయితే నాతో చాడీలు చెబుతారెందుకు అని కసిరింది. బహుశః నేను నాయకుని తిట్టడం మీకు' ఇష్టమేమీ. దీనివల్ల మీకు ఒరిగేదేమిటి? నేను కలిసి వుండడం లేదని చెప్పడానికా, ఈ విషయాన్నే అన్నమయ్య -

"నా రమణునసైఁజాడి నాతోనేమి చెప్పేరే
తేరకొన నాచే నేల తిట్టించేరే
గోరు మేన నుండిదంటా గురుతులేమి చూపేరే
తారి బియ్యము దంచితే తవుడు వెల్లకుండునా!" 13-194

అని తెలిపాడు.

**3.1.2.11** నిప్పటి :

దంచిన బియ్యపు పిండిలో దంచిన వేరుసెనగలు, కొంచెం వెన్న, కారం, కలిపి ముద్దగా చేస్తారు. వాటిని నానబెడతారు. ఆ ముద్దని వర్తులాకారంగా అద్దుతారు. దానిని నూనెలో వేస్తారు. నిప్పట్లు గరగరలాడతాయి. పిండి ఎంత వుంటే నిప్పటి అంతే. పిండి పరిమాణం బట్టి నిప్పటి ఆకారంల కూడా, వలవు కూడా అంతే. నాయిక నాయకుని వలపుల కనుగుణంగా సయ్యాటలు. ఈ విషయాన్నే అన్నమయ్య -

"సారెనే నవ్విన నువ్వు చలువో వేఁడో
ఆ రీతి నీమతి ఁగలట్టానతీ వయ్యా
నీరు కొద్ది తామరనై నీతో బొందు నేనేను
పేర బెట్టితే వలపు పిండంతే నిప్పటి " 14-200

అని వివరించాడు.

**3.1.2.12** పెరుగు :

తిరుమలేశుడయిన వేంకటేశ్వరుడు నాయకకు దూరపు చుట్టం. అతడు నాయిక యింటికి వచ్చాడు. నాయకను చూడగానే మరులు గొన్నాడు. అతని కామం ఇబ్బడి ముబ్బడి అయింది. నాయకి కూడా నాయకుని పట్ల అనురక్తురాలే. నాయిక నాయకుని చూచింది. అతని తాపాన్ని గుర్తించింది. నాయకుడు నాయికను ఏలాడు. నాయిక నాయకుని కొసరింది. ఆలాగే నాయకుడు నాయికను కొసరుతున్నాడు. ఈ కొసరులతో 'వలపు' మొగ్గలు తొడుక్కుంటూ వుంది. పాలలో కొంచెం మజ్జిగ వేయగా పెరుగయినట్టు ఇరువురూ కలిసిపోయారు. ఈ విషయాన్నే అన్నమయ్య -

"ఊరఁజుట్టపు శ్రీ వేంకటోత్తముఁడైన వానికి
యే రీతిఁదమిరేగి నేమీ చెప్పవే
యీ రీతి నన్ను నెల యింకా గొసరితేను
పేర బెట్టితే పాలు పెరుగేకాదా " 13-241

అని తెలియ జేశాడు.

**3.1.2.13 విందు :**

మామూలు భోజనానికి విందు భోజనానికి తేడా వుంది. మామూలు భోజనంలో అదరువులు తక్కువ. పైగా భోంచేసేవేళ ఆదుర్దా కూడా వుండవచ్చు. ఇంటిల్లిపాదిని కసరడం కూడా సంభవిచంవచ్చు. విందు భోజనం అలాంటిది కాదు. ఒకరు పిలవగా వెళ్లేది. అందువల్ల మర్యాదలకు తక్కువ లేదు అంతేగాక రకరకాల పదార్థాలు వుంటాయి. నచ్చినవి తినవచ్చు. నచ్చనవి వదలవచ్చు. అప్పటి చూపు, మోవి, నవ్వులు, బెనకులు, మాటలు, వలపు సామ్రాజ్యంలో నిత్యనూతనంగా వుంటాయి. ఈ విషయాన్నే అన్నమయ్య -

"కలికి కెమ్మోవి తీపు కమ్మని తేనెల విందు,
చలువ చూపులు నీకుఁజక్కెర విందు
సెలవిలే నువ్వులే చిలుపాల తోడి విందు
అలమేలు మంగ సేసీ నారగించవయ్యా
కాంతగొరి వెనకులు కారపు కూరల విందు
పంతపు మాటే ఆవపచ్చడి విందు
వింత బొమ్మ జంకెనలే వేఁడి పడిదాల విందు
అంతసేసీనీ దేవి యారగించవయ్యా " 27-529

అని వివరించాడు.

**3.1.2.14 వేడి కూరలు :**

గర్వం అనేక రకాలు. వయసు గర్వం, ప్రాయపు గర్వం, కలిమి గర్వమని నాయికకు ఇవన్నీ వున్నవే. నాయకుడు ఎపుడూ దాసోహమ్మనాలని, తాను చెప్పనట్టు వినాలని, తనకను సైగలో మసలాలని కోరిక. వాటిలో ఏది తక్కువయినా పొలయలుక పడుతుంది. అవి కంచంలో వేడికూరలు లాంటవి. పొలయలుక కంచం 'నాయకుడు' వేడి కూర నాయక. పొలయలుకలు వేడి కూరలలాగే కాసేపయితే చప్పగా చల్లారిపోతాయి. ఈ విషయాన్నే అన్నమయ్య -

"కంచములోని వేడి కూరలు గురువంబుఁబొలయులుకలు
యెంచఁగ నెండలో నీడలు యెడనెడ కూటములు
తెంచగరాని వల్లె తాళ్లు తెలివి పడని లేఁత నవ్వులు

మంచితనములోని నొప్పులు మాటలలోని మాటలు "

అని తెలియజేశాడు.

### 3.1.3 కేవలం నైవేద్యాలు :

దేవాలయాల్లో నైవేద్యం అన్నది స్వామికి జరిగే షోడశోపచారాలకు ఒక ప్రకియ. ఈ నైవేద్యంల అనేక రకాలు కావచ్చు. తిరుమల శ్రీ వేంకటేశ్వరుడు అనాది దైవం. ఈ ప్రాంతాల్ని పాలించిన రాజులెందరో. ఆ రాజుల కైంకర్యం చేసిన భక్తులు. వారు వివిధ నైవేద్యాలను ప్రవేశ పెట్టారు. వాటిలో

| | |
|---|---|
| అంబాళపు గాయలు (4-4) | జున్ను (4-4) |
| అక్కాళ పాశాలు (1-22) | తెంకాయలు (4-4) |
| అట్టులు (4-52) | తేనె (1-256) |
| అప్పాలు వడలు (1-22) | దధ్యన్నం (4-4) |
| అరిసెలు (4-4) | దివ్యాన్నాలు (1-22) |
| ఇడ్డీనలు (9-10) | దుగ్ధాన్నం (5-80) |
| ఏలిక కాయలు (4-4) | నురుగులు (10-27) |
| ఓలుపు పప్పులు (5-80) | నూనె బూరెలు (4-4) |
| కజ్జికాయలు (12-14) | పచ్చళ్లు (3-299) |
| కూరలు (3-299) | పన్నీటి పానకములు (12-14) |
| కెళంగు (5-22) | పరమాన్నం (4-4) |
| గడ్డ పెరుగులు (14-52) | పిండివంటలు (1-22) |
| గారెలు (4-4) | పేణులును (1-22) |
| చక్కెర (1-22) | పేరిన నేతులు (4-4) |
| పులుగములు (5-80) | మీగడ (1-138) |
| పూర్ణ కుడుములు (4-4) | మెండైన పాశాలు (1-22) |
| పాలు (1-22) | రాజాన్నాలు (1-22) |
| పొడి బెల్లం (5-80) | వడలు(4-4) |
| మిరియపు కాయుల (4-4) | వడపప్పు (10-27) |
| మిరియపు తాళింపు కూరలు (4-4) | |

ఈలాగే అన్నమయ్య సంకీర్తనల్లో శ్రీకృష్ణుడు సంబంధించి ఉట్ల సంకీర్తనలెన్నో ఉన్నాయి.

### 3.2 ఆభరణాలు - అలంకారాలు :

మనిషికి ఆహారం తరువాత అలంకరణలు, ఆభరణాలు అవసరమవుతాయి. ఈ ఆభరణాలను అనేక రకాలుగా వర్గీకరించవచ్చు. ప్రాంతీయ భేదాల బట్టి రాయలసీమ, సాగర సీమ, తెలంగాణ సీమ అని స్త్రీ పురుష భేదం బట్టి కూడా ఆభరణాలు మారుతాయి. ఈలాగే అంతస్తులు, వయసు, వృత్తుల బట్టి మారుతాయి. సమయ సందర్భాల బట్టి కూడా ఆభరణాల ధారణలో మార్పు ఉంటాయి. అన్నమయ్య ఏడు వారాల (29-99) సొమ్ములు గూర్చి కూడా ప్రస్తావించాడు. ఆభరనాల్ని కేవలం ఆభరణాత్మకాలుగా మరికొన్ని చోట్ల శృంగారాత్మకంగా, స్వామి ఆభరణాలుగా వివరించాడు.

#### 3.2.1 కేవలం ఆభరణాలు :

కంచుటుంగరం (12-103), కంచుమట్టెలు (12-103) వెండి కుప్పె (12-103) మొదలయినవి. మరీ పేదవారుగా జీవనం గడిపేవారు ధరించే ఆభరణాలు.

కడియాలు (32-272), కమ్మలు (32-528), గజ్జెలు (12-303), గాజులు (26-309) మొదలయినవి.

మరీపేదవారు కానివారు, మధ్య తరగతి జీవనం గడిపేవారు ధరించే ఆభరణాలు.

అందెలు (32-123), ఉంగరాలు (12-4), కంకణ సూడిగాలు (33-528), కంకణాలు (28-212), కంఠమాల (12-184), కంటసరి (13-432), కనకపు మెట్టెలు (18-495), కుందనపు ముత్యాల కుచ్చులు (12-73), కుచ్చు ముత్యాలు (4-108), కుప్పెసవరము (33-528), కేయూర కంకణము (12-157), గురిగింజలు (12-121), చంద్రవంక (26-84), నూపురం (12-164), పదకం (33-528), పెండెం (33-528), పైడి గుదెలు (6-79), ముంజేతి సొమ్ములు(32-60), ముత్తెపు సరములు (12-164), ముత్తేల కమ్మలు (32-60), మువ్వల గంటలు (4-144), మువ్వలు (12-303), మురువులు (32-517), మొలగంటలు (13-12), రత్నాల కమ్మలు, (33-528), ఒడ్డాణం (32-123), బిల్లల మొలనూలు (33-528), సంకుటుంగరము (12-278), సందిదండలు (33-528), సన్నపు మణుల కుప్పెసవరం (12-278), సొమ్ములు (13-58) మొదలయినవి కలవారు తొడిగే ఆభరణాలు.

#### 3.2.2 శృంగారాత్మకత :

ఆహారాల వర్ణనలలో శృంగారపు స్పర్శ ఉన్నట్టే ఆబరణాల వర్ణనలలో కూడా శృంగారాత్మకత ఉంది. వాటిలో నీలమణిహారం, మాణికములపేరు మొదలయినవిగా చెప్పుకోవచ్చు.

##### 3.2.2.1 నీలమణిహారం :

నాయిక మెడలో నీలమణిహారాలు కనిపిస్తున్నాయి. హారం వల్ల మెడకు, మెడవల్ల హారానికి అందచందాలు సమకూరుతున్నాయి. ఈ దృశ్యాన్ని చెలికత్తెలు చూశారు. హారం ఎలా ఉందని ప్రశ్నించింది ఒక చెలికత్తె. వేంకట విభుడు కౌగిటిలో నిలిచినట్లుగా ఉందని మరొక చెలికత్తె జవాబు చెప్పింది. కావలించుకోవడం, మెడచుట్టు చేతులు వేయడం సమాన ధర్మాలు. అన్యోన్యాశ్రిత ధర్మం వల్ల కలిగే రమణీయ బావాన్ని చెప్పడం ఉద్దేశ్యం. ఈ విషయాన్నే అన్నమయ్య -

"నెలత కంఠము నందు నీలమని హారములు
అలరుటెట్టుండు కొనియాడరే చెలులు
లలితాంగి ప్రాణవల్లభుఁడు వేకంట విభుడు
నెలకొన్న కౌగిటనే నిలిచెనో కాని " 12-259

అని వివరించాడు.

**3.2.2.2 మాణికముల పేరు :**

నాయక మానికముల పేరు తొడిగింది. అది మెడ నుండి క్రింది వాలింది. ఈ దృశ్యాన్ని చెలికత్తెలు చూశారు. నీవు తొడుక్కున బంగారపు ఆభరణాలన్నీ పీతాంబరాన్ని తలపిస్తున్నాయి. మాణిక్యాల హరం కౌస్తుభాన్ని తలపిస్తుందని చెప్పారు. నాయికా నాయక రూప తాదాత్మ్యం చెప్పడం ఇందులోని విషయం. ఈ భావాన్నే అన్నమయ్య -

" కనకపు సొమ్ములెల్లా కాయముపై నించుకోవే
ఘనుని పీతాంబరపు కాంతులఁబోలు
పెనచి మాణికముల పేరు మెడవేసుకోవే
కనుగొంటే నాతని కౌస్తుభము జాతివి " 24-114

అని వివరించాడు.

**3.2.3 స్వామి ఆభరణాలు :**

తాళ్లపాక అన్నమయ్య దేవతల్ని కీర్తించినపుడు ఆ విగ్రహాలలోని ఆభరణాల్ని కూడా కీర్తించాడు. వీటిలో వేకంటేశరాభరణాలు, అలిమేలు మంగాభరణాలు, నారసింహాభరణాలు, పండరంగనాధుని ఆభరణాలు, హనుమంతుని ఆభరణాలు ప్రధానమయినవి.

**3.2.3.1 వేంకటేశ్వరుని ఆభరణాలు :**

కఠారు (1-133), కిరీటం (5-75), చక్రము (24-14), భుజకీర్తులు (5-75), ముత్తెపు సొమము (13-218),

**3.2.3.2 అలుమేలు మంగమ్మ ఆభరణాలు :**

"పెట్టిన వజ్రపు పెండెపు తళుకులు
అట్టిట్టు చిమ్ముచు నలమేల్ మంగ " 12-24

**3.2.3.3 నారసింహాభరణాలు :**

"చుక్కలు మొలపూసలు సూర్య చంద్రులు కన్నులు
దిక్కులు చేతు లెండలు దివ్యాయుధాలు
మిక్కుటపు వేదములు మించుఁ గొనవెంట్రుకలు

రక్కసుల జెండే విదారణ సింహమునకు " 7-9

3.2.3.4 పండరంగ నాథుని ఆభరణాలు :

" మద్ది కాయలు చెవుల మాణికాల పోగులు
పెద్ద పెద్ద ముత్యాలు పెంపు మీరగా
ముద్దుల వెన్నపాలు ముచ్చలించు సేతలవి
బద్దుల పనులైపోయ పండరంగిరాయ " 12-219

3.2.3.5 హనుమంతుని ఆభరణాలు :

" కనక కుండలాలతో కౌపీనముతోడ
జనియించినాఁడు యీ హనుమంతుడు " 6-207

3.3 అలంకరణలు :

అలంకరణలలో వస్త్రాలంకరణ, లేపనాలకంరణ, ఆభరణాలంకరణలు చేరుతాయి. అన్నమయ్య నాగరిక, అనాగరిక వ్యక్తుల అలంకరణల్ని కూడా వర్ణించాడు. కొన్న అలంకరణలలో మధుర భక్తికి ప్రాధాన్యం యిచ్చాడు.

మరికొన్నిటిలో కేవలం స్వామివారి అలంకరణల వర్ణనలకే ప్రాధాన్యం ఇచ్చాడు.

3.3.1 స్త్రీ, పురుషుల అలంకరణలు :

స్త్రీల దుస్తులలో పావడ (14-242), రవికె (18-355), కోక (10-242) లనే వాటిలో సామాన్య, ధనికి భేదం లేదు. అయితే పూవువంటి చీర (34-3), చెంగావి ఛీర (32-517), కట్టడం, బంగారు పూవుల చీర (28-212) కట్టడం, బంగారు చెరగుల పట్టుపుట్టము (12-353), మినుకుల పట్టుచీర (18-495), చంద్రగావి పుట్టము (33-528), మొదలయినవి కలవారి అబిలాషను సూచించే విషయాలు. దంచే స్త్రీలు కూడా బంగారు చెరగుల పట్టు పుట్టము (12-353) కట్టడం కలవాంటి వైభవం.

పట్టుచీర కట్టి పడుకోవడం ఆనాటి ధనికుల విలాస జీవితానికి గుర్తు. అలాగే పోకముడి కనబడేలా చీర కట్టడం, చెంగావి ముసుగు తొడగడం (13-58) మొదలయినవి. నార చీరలే పట్టు చీరలు, పించాలే గేదఁగిలు గురివిందలే ముత్యాలు, తెల్ల మన్నే కర్పూరం, అంటుకున్న దుమ్మే కుంకుమలని గరిజన స్త్రీలను అన్నమయ్య వర్ణించాడు. చీరలలో గెంజివేసి నేత చేసి తయారు చేసిన చీరలను కుచ్చులతో కట్టిన పట్టావళి బాదలను కూడా అన్నమయ్య ప్రస్తావించాడు. పువ్వు వంటి చీరగట్టి (34-3), అని అనడంలో ఆనాటి స్త్రీలు మృదువుగా, సన్నంగా ఉన్న చీరలు ధరించినట్లు కూడా కనిపిస్తుంది.

నెత్తి కొప్పు ధరించడం (35-80), పురుషుల అలంకరణ, రసికుడైన వ్యక్తి చేసుకొనే అలంకారానికి ఉదాహరాణగా అన్నమయ్య -

" వీడె మొకతె యొసఁగె పిరులొకతి ముడిచి ·

జాడతోడ వేరొకతె చల్లెఁబన్నీరు
పూడిగము సేసి గోర నూఁదె నిన్ను వేరొకతె
వాడికగా నివ్వతెకు వలచేలోకాని " 19-291

అని చెప్పాడు.

| | |
|---|---|
| జవ్వాది (26-145) | కస్తూరి బొట్టు (18-355) |
| మృగనాభి (12-91) | చుక్కబొట్టు (14-22) |
| మృగమదము (12-165) | కుంకుమ (13-109) |
| గంధం (33-416) | గోరంట (12-125) |
| పచ్చ కర్పూరం బొట్టు (34-234) | కొప్పు విరులు (34-76) |
| గంధం పొడి (35-106) | మకరికా పత్రరేఖలు (12-31) |
| అత్తుక రేకులు (29-6) | పూలదండలు (18-173) |

మొదలైనవి ఆనాటి మైపూతలకు శృంగార జీవితాలకు సంబంధించినవి. ఇది చాలా వరకు స్త్రీ పురుషులకు సమానము.

అలంకరణలో లేపనం తరువాత పూలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు చెప్పుకోవచ్చు. పూలలో గేదగలు, చేమంతి జాజులు, మొగలి, మొల్లలు మొదలయినవి తెలియ జేస్తూ అన్నమయ్య

" కొప్పున జేరినవి కొత్త గేదంగి రేకులు " 35-106

" చెంతనుండి వన్ను వేసీ సేమంతి పూవులనే
యెంత చెప్పినా మానడెవ్వ డే వీడు '2 12-104

" చక్కని మొగము వాడు జాజుల దండలవాడు " 35-2

"కప్పులోని మొగలిరేకుల తాపి దొలకగాను" (31-52)

"ముంగురులంటి యప్పటి మొల్లలు ముడవగాను" 34-120

అని పూలను తెలియజేశాడు. ఇవి ఆనాటి వ్యక్తులకు సంబంధించినవి.

### 3.3.2 ఆధ్యాత్మిక భావనలో అలంకరణాల ప్రసక్తి :

మనిషి పాప పుణ్యాల కారణంగా అనేక జన్మ లెత్తుతాడు. "పునరపి జననం పునరపి మరణం " అని పెద్దల వాక్యం. ప్రతి జన్మ ఒక చీర లాంటిది. ప్రతి దేహము అంతే చీరపై మమకారం తప్పుకాదు గాని అది స్థిరము కాదు. పరమార్థమూ కాదు. అలాగే మానవ జన్మకు కూడా ఒక స్థిరమయిన పరమార్థము ఉన్నదని గ్రహించవలసిన అవసరమున్నదని అన్నమయ్య భావం. ఈ విషయాన్నే అన్నమయ్య -

" పాత చీరిమ్మని కొత్త చీర కట్టినట్టు
ముదిమేను మాని దేహి మొగి కత్తెకుని మోచు " 7-135

అని తెలియజేశాడు.

3.3.3 మధుర భక్తి అంశాలలో అలంకరణాలు :

3.3.3.1 ముత్తెపు నామము :

స్వామి రకరకాల నామాలు వేసకుంటాడు. వీటిలో ముత్యాల నామం ఒకటి. ఇది స్వామికి సహజం. అయితే చెవి నవ్వి నగవులంతా నొసటితో ముత్తెపు నామంగా చిక్కుకొన్నదని భావించింది. దీన్నే అన్నమయ్య -

"చిక్కు కొనెనో నొసలఁజెలియ నగవు లెల్లా
అక్కర ముత్తెపు నామమై నీకున్నది" 13-218

అని వివరించాడు.

3.3.4 స్వామి అలంకరణ :

3.3.4.1 పుళుగు కాపు :

పుళుగు నల్లగా ఉంటుంది. ఇది సువాసన యుక్తం కూడా. దీనిని స్వామి విగ్రహానికి పూస్తారు. కర్పూరపు కాపు తరువాత పుళుగుకాపు పూయడం అభిషేకంలో ఒక కైంకర్యం. తెల్లటి చంద్రుని మీద మేఘాలు వాలినట్లుగా పుళుగుకాపు ఉన్నదని కవి భావన. దీనినే అన్నమయ్య -

"తిరమైన యాకాసమందు తెల్లని చంద్రుని మీద
వరుస నీల మేఘము వాలెనో కాక
సరసనే శశివర్ణమై నందు
పరిగొన నించిరిదే పుళుగుకాపు" 25-569

ఇవే గాకుండా కుంకుమ కాపు (25-569), కస్తూరి కాపు (25-569), చందనపు కాపు (25-569), పన్నీరు కాపు (25-569), మొదలయినవి కవి తెలియజేశాడు.

3.4 తాంబూలం :

రాసిక్యానికి గుర్తు తాంబూలం సేవనం. అన్నమయ్య సంకీర్తనలలో తాంబూలాన్ని ఔపమ్య రూపంలో వాడడం కూడా కనిపిస్తుంది.

ఆకు, వక్క, సుగంధ ద్రవ్యాలలో కొన్ని సున్నము కలిసిన తాంబూలాన్ని గృహస్థులు, కలు నాటికి, నేటికి సేవిస్తుంటారు. తాంబూల సేవనం వల్ల పెదవులకు ఒక క్రొత్త కాంతి సమకూరుతుంది. ఆ సందర్భంలో ఆడే మాటలు ఇతరుల్ని అలరిస్తాయి. ఆ సమయంలోని ముఖ కవళికలు వినూత్నంగా ఉంటాయి. ఆవీడెం హాస్యోద్దీపికం కావచ్చు. లేదా తాపోద్దీపకం కావచ్చు.

నాయక మనస్సును తెలుసుకొన్న నాయకుడు మిడిసి పడ్డ నాయిక పాదాక్రాంత మయిందనే భావనతో తాంబూల సేవన ముఖంగా నవ్వవచ్చు. ఆ తృప్తిని గాని అసహనాన్ని గాని ప్రదర్శించే విధంగా ప్రవర్తించవచ్చు. ఈ ధర్మాలు నాయికకు కూడా అన్వయించడానికి కూడా వీలుంది.

నవ్వించడం, నలగించడం రెండూ నెలతలకు పరిపాటే. ఈ విషయాన్నే అన్నమయ్య

" నగియించు నొకవేళ నలఁగించునొక వేళ
సొగరుఁగారవు విడెముబ్బించినట్లు " 7-189

అని చెప్పాడు.

వేద పురాణేతి హాసాలలో సోమ రస పాన చర్చ ఉంది. యాగాంతంలో సోమపానం చేయడం విధి కూడా. ఈ పానం వల్ల అజరామరత్వం సిద్ధిస్తుందని నమ్మకం. తాంబూల సేవనం, సోమరస పానంతో సమానం. కామయోగం చేసిన స్త్రీ తన ప్రేమనంతా దేవతా ప్రీత్యర్థం సోమరసపానం చేసినట్లుగా తాంబూల రసపానం చేసింది. ఈ విషయాన్నే అన్నమయ్య -

" పొలుపలర సురత తాంబూల రసపానంబు
నళినాక్షి సోమపానంబుగాను " 2-42

ఇవేగాక

" అంగన వొకతె నీకు ఆకు మడ (డి) చియ్యగా " 12-4

అని గార్హాస్థ్య దర్మాన్ని తెలియజేశాడు.

" విందులెట్టి ఆపె నీకు వీడెము చేతికియ్యఁగా
నందుకొని నేను నీకు నాకు మడిచిత్తునా " 33-76

అని ఆతిధ్య ధర్మాన్ని తెలియ జేశాడు.

**3.5 శయ్య :**

దైనందిన జీవితంలో చివరి ఘట్టం నిద్రించడం. పగలంతా పనిపాటలతో అలసి, సొలసి హాయిగా నిద్రించడం అందరికీ అలవాటే. దీనికి శయనించడం, శయ్య అనే పర్యాయ పదాలు కూడా కనిపిస్తాయి. అన్నమయ్య పడక అనే అర్థంతోనే శయ్య అనే శబ్దాన్ని ప్రయోగించాడు.

" చంగన దొబవ్వళించే శయ్య పై బొరలితే
రంగుగా గళలు దాకె రతినది చాలదా " 30-207

అలసిన శరీరానికి కావలసిన విశ్రాంతి, నిద్రలో లభిస్తుంది. అవసరమయినంత మేరకు అవిచ్ఛిన్నంగా నిద్రించే వారి మనసు శరీరము కూడా బాగా తేలిక పడతాయి. మరుసటి రోజు కార్యక్రమాలకు కావలసిన ఉత్సాహాన్ని తెచ్చిపెడతాయి. అందుకే నిద్ర అన్ని రకాల జీవులకు అత్యావశ్యకమయింది. నిద్రకు ఉపక్రమించేటపుడు ఉపకరించే సాధనాలు అనేకం ఉన్నాయి. అవి కాలాన్ని బట్టి వ్యక్తుల స్థాయిని బట్టి, అబిరుచులను బట్టి వేరు పడుతూ ఉంటాయి. మారుపడుతూ ఉంటాయి. అవిశ్రాంతంగా పరిశ్రమించి బాగా అలసిపోయే వారికి నిద్ర దానంతట అదే ముంచుకు వస్తుంది. అపుడు ఎటువంటి ఉపకరణాలు లేక పోయినా ఇబ్బంది ఉండదు. అందుకే కాబోలు "నిద్ర సుఖమెరుగదు " అనే మాట వాడుకలోకి వచ్చింది.

నిద్రకు ప్రధానంగా తోడ్పడే శయ్యకు సంబంధించిన ఉపకరణాలు అన్నమయ్య కాలంలోనూ అనేకం కనిపిస్తాయి.

### 3.5.1 ఆధ్యాత్మిక అంశాలలో శయ్య :

#### 3.5.1.1 చాప :

అన్నమయ్య కాలంలోనూ నేటి లాగే చాపల వాడకం విరివిగా ఉండేది. సామాన్యులు చాపలకే అలవాటు పడేవారు. అన్నమయ్య తన సంకీర్తనల్లో ఒక చోట 'చాప'ను గూర్చి ఆధ్యాత్మపరంగా ప్రస్తావించడం 'ఇక్కడ గమనింపదగి ఉంది. సంపారాన్ని చాపక్రింద నీరుగా అన్నమయ్య ప్రయోగించాడు.

" పాపముఁబుణ్యము పై పైఁగూడుకొని
చాపకింద నీరు సంసారము
రేపు మాపువలె రెట్టించి వున్నవి.
యే పొద్దు నీరెండు నేకమే " 3-105

#### 3.5.1.2 మంచం :

శయ్యా సామాగ్రిలో చాప తరువాత పేర్కొదగేది మంచం. కొంత శరీర పటుత్వం సడలినవారు, ధనికులు మంచాలకు ప్రాధాన్యం ఇస్తారు. అన్నమయ్య మంచం ప్రసక్తి చేయడమే గాక, ఆ కాలంలో ఉన్న వివిధ రకాల మంచాలను పేర్కొని ఉండడం గమనించ దగ్గ అంశం.

"బంతిగాఁగ నెల్లవారు పండేటి మంచము " 11-2-57

#### 3.5.1.3 కుక్కి మంచం :

"ఇల్లిదె నీ శరణంటి మిందరిని గావవే "

అని వేంకటేశ్వరుణ్ణి విజ్ఞప్తి చేస్తూ " కలది కుక్కి మంచము కన్న వారెల్లాఁబండేరు " (1-370) అని అన్నమయ్య ఫిర్యాదు చేశాడు.

### 3.5.2 మధుర భక్తి అంశాలతో 'శయ్య'ను చెప్పడం :

#### 3.5.2.1 పట్టె మంచం :

ఆ కాలపు ధనికుల శయ్యాగృహాల్లో కళాత్మకమయిన చెక్కడాలతో కూడిన పట్టెమంచాలుండేవి. అన్నమయ్య శృంగార పరంగానే పట్టె మంచాన్ని ప్రస్తావించాడు. ఒక నాయిక తన కిష్టం లేకపోయినా వద్దు మొర్రో అంటున్నా, పట్టించుకోక పట్టె మంచం మీద వేసుకొని 'పచ్చి' చేసిన వైనాన్ని వెచ్చగా చెలికి వినిపించింది.

" ఇట్టె సింగారించుకొని యింటికినే రాఁగాను
గుట్టుతోనే వచ్చితానాకొంగు పట్టేనేఁ

పొట్టు వెట్టి నేఁదున్న వద్దనఁగానే పెఁడి
పట్టెమంచ మెక్కించునే వచ్చి చేసెనే " 30-489

### 3.5.2.2 బంగారు పట్టె మంచం :

సంపన్నుల ఇళ్లలో బంగారు పట్టెమంచాలు కూడా ఉండేవని కూడా తెలుస్తూ ఉంది. శృంగార పరంగానే బంగారు పట్టెమంచాన్ని కూడా అన్నమయ్య ప్రస్తావించాడు. నాయిక నాయకునితో కూడి లేదు అన్నప్పుడు ఆమె సపత్ని లేదా ఆమె చెలికత్తె ఆమె గుట్టు రట్టు చేస్తూ దెప్పి పొడిచింది.

" పెట్టినది నాయకుని బిరుదు పెనుఁబెండెంబు
కట్టినది యతిని మెడ కంటమాల
యెట్టు బొంకెదవె చెలి యిందాక బంగారు
పట్టె మంచము మీఁదఁబవళించి నీవు " 12-184

### 3.5.2.3 తూగు మంచం :

వెళ్లి కూర్చోగానే మెల్లగా కదిలే మంచాన్ని తూగుమంచాలనవచ్చు. వీటిని గొలుసుల్తో పైకప్పుకి బంధించి ఉంటారు. గాలివల్ల గాని, కూర్చున్నవారి కదలిక వల్ల గాని ఇవి మెల్లగా కదులుతూ ఉంటాయి. ఇలాంటి తూగు మంచాలు కూడా అన్నమయ్య కాలంతో ఉన్నట్లు అతని రచనల వల్ల అవగతమవుతుంది. శృంగార పరంగానే అన్నమయ్య రచనల్లో తూగు మంచం ప్రసక్తి కనిపిస్తుంది. ఒక నాయక తూగు మంచం మీద నాయకునితో జరిపిన శృంగార క్రీడ ఇక్కడ వర్ణితం -

" తూఁగు మంచ మెక్కించుక తొడమీఁదఁదొడవేసి
మోగిన మోవి యిచ్చెఁగా మగువ నీకు
వేగ్గైన చన్నులు నీఁవీపు మీద వేసుకొని
కౌగిలించుకొనెగా కలికి నిన్ను " 19-290

### 3.5.2.4 ఉయ్యాల మంచం :

ఉయ్యాల మంచం కూడా గొలుసుతో పై కప్పుకు వ్రేలాడ దీయబడి ఉంటుంది. సేవకులు వెనుక చేరి కదలిస్తూఉంటే మంచం కదలికకు హాయిననుభవిస్తూ యజమానులు నిద్రపోతారు. ఇలాంటి ఊయల మంచాలు అన్నమయ్య కాలంలో అగుపిస్తాయి. ఊయల మంచం మీద కూర్చొని ఉపిదను రప్పించుకొమ్మని నాయకునికి అతని చెలికాడు చేసే సూచన ఇక్కడ ప్రస్ఫుటం అవుతుంది.

" ఉయ్యాల మంచము మీఁద నుండి నట్టి నీ దిక్కు
తొయ్యలి మేడలో నుండి తొంగి చూచీన
చెయ్యెత్తి సన్న చేసి చేకొని పిలువవయ్య
సయ్యాటపు సిగ్గులనే జాము పోయి నిపుడు " 19-414

3.5.2.5 పరుపు :

మంచం మీదికి ఉపయోగపడే మరో ఉపకరణం పరుపు. పరచడం వల్ల దీనికి పరుపు అని పేరు వచ్చింది. అన్నమయ్య శృంగార పరంగా ఈ శబ్దాన్ని ప్రయోగించాడు.

" పరపుపై బవళించి పచ్చిగానే నిన్ను గూడి
సరుసమోములు చూసి సారెకు నవ్వి " 28-88

పడుకునేందుకు మెత్తగా ఉండేదుకు బట్టలు, దూది, పూవులు, కుంకుమ పూవు, బొండుమల్లెలు మొదలయిన వాటిని పరుస్తారు. వనవిహారానికి వెళ్లనపుడు విరహినులు చిగురాకు పరపుమీద కూడా పడుకోవడం పరిపాటి. అన్నమయ్య వాఙ్మయంలోను, అనంతర ప్రబంధ వాఙ్మయంలోనూ వీటికి సంబంధించిన దాఖలాలు కోకొల్లలు.

" మెఱయు శశికాంతపు మేడలోపలను
అఱి మురికప్రపుటరుగుమీఁద
తఱుచు వాసనల గంధపుఁగోళ్ల మంచమున
పఱచిఁగుం (చి కుం?) కుమపువ్వు పరపుమీఁద " 13-444

" కోమలపు దరితీపు కోరకిఁగుమ్మరించి
భామకు పూఁబానుపు పళ్లెము పెట్టినది " 12-25

" చండి వెట్టి నోపుదుపు సారించనే రుతువు
బొండుమల్లె పానుపదే భోగించరాదా " 32-435

రకరకాల పానుపులకు సంబంధించిన పై ప్రయోగాలన్నీ శృంగార పరంగానే అన్నమయ్య రచనల్లో చోటు చేసుకొని ఉండడం గమనించదగి ఉంది.

3.5.2.6 తలగడ :

నిద్రకు ఉపకరించే మరో ఉపకరణం తలగడ. దీని ఉపయోగం సర్వత్రా ఉంటుంది. పాన్పుల మీద కాస్త హెచ్చు. శృంగార జీవనంలో దీనిపాత్ర ప్రశస్తం. అన్నమయ్య కాలంలో తలగడల ఉపయోగం కూడా విరివిగా ఉండేదని ఆయన రచనలు చెబుతున్నాయి. పచ్చి శృంగారానికి పరాకాష్టగా అన్నమయ్య తలగడ ప్రయోగం అమరి ఉండడం గమనార్హం.

"పట్టగునీ కౌఁగిటఁబానుప పరచవే
గట్టి నీ చన్నులఁదలగడ పెట్టవే
యిట్టె శ్రీ వేంకటేశుఁడిన్నిటా నిన్నుఁగూడె
జట్టి గొన్నరతి సుపచారాలు సేయవే " 24-39

3.5.2.7 దోమతెర :

దోమల నుంచి రక్షణ పొందేందుకు దోమ తెరల వాడకం అన్నమయ్య కాలంలోను

అగుపిస్తూ ఉంది. శృంగార పరమయిన అన్నమయ్య ప్రయోగం ఇందుకు నిదర్శనం.

"చేరి దోమతెరలోని శ్రీ వేంకటేశ నిన్ను
గోరనూది కౌగిలించి కొసరీ నాపె
గారవించి యేలితివి గక్కన మోపియ్యవయ్య
సారెకు నొడబాట్లు జాము వోయనిపుడు" 19-419

ఇక అన్నమయ్య సంకీర్తనలలో ఆర్థిక జీవన విధానాన్ని పరిశీలిద్దాం.

"పావనములు హరిభక్తి పి
భావనములు సర్వ మంత్రపరమ రహస్యో
ద్భావనములు గాయక సిక
రావనములు తాళ్లపాక యన్నయ పదముల్"

LIBRARY & RESEARCH CENTRE
TIRUPATI.

# నాల్గవ ప్రకరణం

# ఆర్థిక జీవనం

# 4. ఆర్థిక జీవనం

నేడు వాహనాలు నడపడానికి ఇంధనం ఎంత ముఖ్యమో, మానవ జీవన రథం సాగడానికి డబ్బు అంత ముఖ్యం. నేడు ప్రాపంచిక జీవనాన్ని సాగించే ప్రతి మానవుని కదలిక అతని దగ్గరున్న లేదా అతని అందుబాటులో ఉన్న డబ్బును బట్టే సాగుతుంది. అంటే సగటు మనిషి కదలికకు ఊపిరి అతని డబ్బు అంటే అతిశయోక్తి కాదు. ఆహార సముపార్జనయితేనేమి, గృహ నిర్మాణానికి అయితే నేమి, వస్త్ర లేపన భూషణాలులు సమకూర్చుకోవడంలో నయితే నేమి, అన్నీ డబ్బు పైనే ఆధారపడి ఉన్నాయి. తనకు కావలసిన పనులు సవ్యంగా జరగాలి అంటే అనేక చోట్ల డబ్బు ఎరచూపించవలసిందే. అన్ని కాలాల్లోను అజ్ఞాతంగా సాగే ఈ సామాజిక ధర్మాన్ని ఎంతో నాజూకుగా తెలియజేసిన సుమతీ శతకం కర్త అభిప్రాయాన్ని ఇక్కడ స్మరించవలసి ఉంది.

" కరణముల ననుసరింపక
విరసంబునఁదిన్న తిండి వికటించుఁజూమీ
యిరుసునఁగందెన బెట్టక
పరమేశ్వరుడు బండియైనఁబొఅదు సమతీ " - సుమతీ శతకం 30

అక్కడ, ఇక్కడ అని గాకుండా అన్నిచోట్ల అత్యంత ప్రాముఖ్యం కలిగి తాను లేనిదే ప్రపంచమే లేదనిపిస్తుంది ధనం. అందుకే మన పూర్వులు "ధనమూల మిదమ్ జగత్" అన్నారు. అతిప్రాచీనుడుగా పరిగనింపబడే సుప్రసిద్ధ తిమిళకవి తిరువళ్లువర్ కూడా తన తిరుక్కురల్ గ్రంథంలో "పొరు పిలార్కు ఇవ్వుల గమిల్లై" (డబ్బు లేని వారికి ఈ ప్రపంచం లేదు) అని అసందిగ్ధంగా సుస్పష్టంగా తెలియ జేశారు.

ధనం, డబ్బు, ద్రవ్యం మొదలయిన వాటికి పర్యాపదంగా అర్థం కనిపిస్తాంది. అయితే ఇది ఇపుడు సాంకేతిక పరంగా కూడా స్థిరపడి రూఢీ కెక్కింది. అందువల్లనే డబ్బుకు సంబంధించి సాగుతున్న, సాగవలసిన కార్య కలాపాలు చర్చించే శాస్త్రాన్ని ఆర్థిక శాస్త్రమని వ్యవహరించడం జరుగుతూవుంది. మానవ జీవనాన్ని సౌలభ్యంకోసం అనేక అధ్యాయాలుగా విభజించుకొని అధ్యాయంన చేస్తే అతని ఆర్థిక కార్యకలాపాలను చర్చించే ఆధ్యాయాన్ని ఆర్థిక జీవనమని వ్యవహరించడం అత్యంత సమంజసంగా వుంటుంది.

ఒక కాలానికి చెందిన వారిని గూర్చి అధ్యయనం చేసేటపుడు వారి జీవనానికి కీలకమయిన వారి ఆర్థిక కార్యకలాపాలను ఆధ్యయనం చేస్తేనే ఆ అధ్యయనం సమగ్ర మవుతుంది. ఆర్థిక కార్యకలాపాల అధ్యయనం లేని మనవ జీవన అధ్యయనం సంఖ్యను ముందు వేయకుండా ఎన్నో సున్నలు " 00000 " చుట్టి నట్లుంటుంది. జీవిక కోసం వారు సాగించే కృషి, చేసే వృత్తులు, వర్తకాలు ఈ అధ్యయనంలో చేరుతాయి. రకరకాల పనుల కోసం సమకూర్చుకొనే ఉపకరణాలు, ఉండటానికి నిర్మించుకునే ఇల్లు కూడా ఆర్థిక స్థితి గతులపైనే ఆధారపడి వుంటాయి. కాబట్టి వాటిని పరిశీలించడం కూడా ఈ అధ్యయనంలోని భాగమే. ఇవగాక ఆర్థిక వ్యవహారాలకు

సంబంధించిన ఇతర అంశాలు కూడా ఇక్కడే పరిశీలించడం సమంజసం

'అర్థం' అనే మాటకు సంపద అని కూడా అర్థం. డబ్బు బట్టే సౌకర్యాలు. ఆర్థిక ప్రాతిపదిక మీదనే ఇండ్లు కట్టుకోవడం, ఇండ్లలో వస్తువులను సమకూర్చుకోవడం ఆధారపడి వుంది. అలాగే ఆర్థిక పరిస్థితి బట్టి వృత్తులో వ్యాపరాల్లో హీన ఔన్నత్య భేదాలు కూడా కనిపిస్తాయి. వీటన్నిటి మీద ఆర్థిక ప్రభావం తప్పక ఉంటుంది. తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనల్లో ఈ ఆర్థిక జీవనం కొన్ని చోట్ల ఆర్థిక జీవనంగా, మరికొన్ని చోట్ల శృంగారాత్మకంగా ఇంకా కొన్ని చోట్ల ఆధ్యాత్మకంగా కనిపిస్తుంది. ముందు 'నివాసానికి' సంబంధించిన వ్యవహారంలో ఆర్థిక జీవనాన్ని పరిశీలిద్దాం.

**4.1 నివాస స్థితి :**

**4.1.1. సామాన్య నివేశనం :**

ఆహారం తరువాత ఆచ్ఛాదన మనిషికి అవసరం. ఆ తరువాత నివాసం ముఖ్యమైనది. వీటిలో ఇల్లు, గుడిశ, మేడ, కొంప మొదలయినవి గ్రామీణ జీవితంలో కనిపించే నివేశన స్థాలాలు.

అవతారాలను మత్స్య, కూర్మ, వరహావతారాలని చెప్పడం పరిపాటి. మొదటి దానిలో మత్స్యావతారంలో సోమకాసుర సంహారం, వేద రక్షణ ప్రధాన కర్తవ్యం రెండవ దానిలోఅమృత మధనం, మూడవ దానిలో భూ ఉద్ధరణ ముఖ్యాంశాలు. మూడవ దానినే ' ఇల్లు కట్టడం ' అనే అర్థంలో అన్నమయ్య భావించాడు.

జారకుండా ఇల్లు కట్టడం, పై కప్పు జారకుండా కట్టడం ఇంటి నిర్మాణానికి సంబంధించింది. ఇందులో అవతారాలు చెప్పడం ప్రధానమయినా, సగటు మానవుని జీవితం చెప్పడం కూడా అన్నమయ్య ఉద్దేశ్యం. ఈ విషయాన్నే అన్నమయ్య

**4.1.1.1 ఇల్లు :**

" తానేకాకెవ్వరు మాకు దాతయు దైవము తన
లోనఁబెట్టుకొని మాకు లోనైన వాఁడు
చదివించి కూడు పెట్టి జారకుండ నిల్లు గట్టి
బెదరులేని బుద్ధి పిన్న నాడే చెప్పి
యెదిరి నడిగి ద్రవ్యమిడి గొమ్మనుచు నిచ్చి
పదిలమై తమ్ము బాలించువాఁడు " 1-192

అని వివరించాడు.

**4.1.1.2 కొట్టం :**

విశాలమైన పాకను 'కొట్టం' గా వ్యవహరిస్తారు. గ్రామాల్లో పశువుల పాకలికు కూడా కొట్టాలు అని పేరు. ఈ కొట్టాల పైకప్పును గడ్డి, బోద పెంకులతో కప్పుతారు. వీది నాటకము, తోలుబొమ్మలాట వంటి జానపద కళారూపాల్ని కూడా ఇటువంటి కొట్టాల్లో అప్పుడప్పుడు ప్రదర్శించడం

పరిపాటి. ఈ ప్రపంచమే ఒక కొట్టం. భగవంతుడే సూత్రధారుడు. అతడు ఆడించే తోలుబొమ్మలాట జీవితం. మాయ తెరలాంటిది ఆధ్యాత్మికంగా అన్నమయ్య చేసిన ఈ As you like it నాటకం William Shakespear చేసిన వర్ణనను తలపిస్తూ ఉంది. మనోహరమయిన ఈ అన్నమయ్య వర్ణన ప్రపంచ సాహిత్యంలో ఎవరికీ తీసిపోని విధంగా దీటులేని విధంగా ఉండడం గమనార్హం. ఈ విషయాన్నే అన్నమయ్య -

"ఆట వారిఁగూడితౌరా
ఆటవారిఁగూడి అన్నచోట్ల బొమ్మ
లాట లాడించనధికుండ నైతివి
గురుతరమగు పెద్ద కొట్టాము లోపల
తిరమైన పెను మాయఁదెర గట్టి
అరయు నజ్ఞానములవి యడ్డముగఁజేసి
పరగ సుజ్ఞాన దీపములు ముట్టించి" 5-105

అని వివరించాడు.

### 4.1.1.3 గుడిశ :

పూరి గుడిశలేని గ్రామం ఉండడం అసంభవం. అంటే అతిశయోక్తి కాదు. పేదరికపు ఏలుబడినే నోచుకున్న ఆనాటి గ్రామాల్లోను హరిజన వాడల్లోను గుడిశలదే అధిక సంఖ్య. పెద్ద ఎత్తున పక్కాఇళ్లు నిర్మించుకునే తాహతులేనివారు, కొన్ని రాళ్ళు సేకరించి, చిన్న చుట్టు గోడ నిర్మించుకొని వెదురు బొంగులతో దూలాలతో పైకప్పు నిలిచేందుకు ఆధారం ఏర్పరచు కుంటారు. తాటి ఆకులు కుట్టి దాని మీద గడ్డితో మూస్తారు. ఇదే పై కప్పు తాటి ఆకులు కుట్టకుండా కూడా గడ్డి వేసే ఆనవాయితి ఉంది. హరిజన గృహాల్లో గడ్డికి బదులు తోలు కప్పుతారు చోటు చేసుకోవడం కూడా కనిపిస్తుంది. "మాల ఇంటి తోలు కప్పు" (1-189) అన్న అన్నమయ్య ప్రయోగం దీనికి ప్రబల సాక్షం. "కంతలేని గుడిశొక్క గంపంతయిన జాలు" అన్న అన్నమయ్య ప్రయోగం ఆనాటి గుడిశల ఉనికిని సూచిస్తుంది. ఈ విషయాన్నే అన్నమయ్య -

"కంత లేని గుడిశొక్క గంపంతయినఁజాలు
చింత లేని యంబలొక్క చేరెడే చాలు
జంత గాని తరుణి యే జాతైనదే చాలు
వింత లేని సంపదొక్క వీసమె చాలు" 1-114

అని తెలియ జేశాడు.

### 4.1.1.4 తలుపులు

లోకంలో ఇష్టాఇష్టాలు వేరే వేరేగా ఉంటాయి. ఇష్టమయిన వ్యక్తులు వచ్చె వేళ, తలుపులు తెరచి ఆహ్వానించడం నాటకి నేటికీ మామూలే. పల్లెటూళ్లో అయితే ఇంటికి 'తలుపులేయడ' మన్నది ఏ అర్ధరాత్రి పూటనో తప్ప మరెపుడూ కనిపించని దృశ్యం. తలుపు మూయడం అనాదరణకు గుర్తు,

అశుభానికి కూడా గుర్తు. ప్రియుడో లేదా భర్తనో కాని పనులు చేసేటపుడు ప్రియురాలు లేదా భార్య తమ కోపాన్ని రకరకాలుగా ప్రదర్శిస్తుంటారు. కృష్ణుడు తొందరగా రుక్మిణి ఇంటకి వస్తానని చెప్పాడు. అయితే సమయానికి రాలేదు. రుక్మిణి చేసుకున్న అలంకరణంతా వ్యర్థమయింది. ఆదుర్దా పెరిగింది. విసుగు మొలకెత్తింది. అసహనం కోసం పెనవేసుకుంది. చెలికత్తెల ముందు అవమానం భరించడం రుక్మిణికి దుస్సాధ్యమయింది. అందువల్ల తలుపు మూసింది. నాయకుడు రానే వచ్చాడు. చెలికత్తెలు సలహాలు చెప్పడం మొదలెట్టారు. ఆ సమయంలో పెద్ద మనుష్యులో, సాటి వారో నచ్చ చెప్పడం వగయిరాదులు ప్రతిపల్లెటూర్లోనూ కనిపించే దృశ్యాలు. ఈ కుటుంబ సంబంధి వాతావరణాన్ని తాళ్లపాక అన్నమయ్య -

" లకిమమ్మ కేమైనా లంచము లిమ్మరో
శుకవాణి తలుపు మూసుక తియ్యదు " 12-8

అని వివరించాడు.

**4.1.1.5 పెద్ద చావడి :**

గ్రామాలలో ఒక 'ఉమ్మడి కట్టడం ' ఉంటుంది. దీన్ని చావడి అని వ్యవహరిస్తారు. గ్రామాధికారి అయిన కరణాలకు కార్యాలయంగానూ, గ్రామంలోని తగవులు తీర్చె న్యాయాలయం గానూ అది ఉపయోగపడుతుంది. గ్రామం తరపున జరిగే అనేక కార్య క్రమాలు అందులోనే జరుగుతాయి.

గ్రామాధికారి రోజూ అందులో 'కొలువు' సాగిస్తాడు. తోటి, తలారి, ఆశ్రిత వర్గం వంటి అతని పరివారం కూడా అక్కడ అతని కనుసన్నల కోసం నిరిక్షిస్తూ ఉంటుంది.

దేహం పెద్ద చావడి. దేహి దానిలో కొలువుండే అధికారి. ఎపుడూ జీవిని వెంటనే ఉండు విషయేంద్రియాలను అధికారి పరివారం. ఈ విషయాన్నే అన్నమయ్య -

" ఉప్పడమయి దేహమనే వూరఁబెద్ద చావడి
ఉప్పతిల్లి దేహి కొలువున్నపుడు
చప్పుడుతో నింద్రియ విషయ పరివారము
అప్పుడు పొరాడుదురు ఆహా మేలు " 6-124

అని తెలియ జేశాడు.

**4.1.1.6 మేడ :**

చూపులు అనేక రకాలు. నిడుచూపు. వాలుచూపు, వెక్కసపు చూపు మొదలయినవి. ఇచట నాయకుడు ఉయ్యాల మంచాన ఉన్నాడు. ఉయ్యాలలో వూగుతున్నాడు. ఆ వూగడం నాయకుని మనశ్చాంచల్యాన్ని కూడా సూచిస్తుంది. నాయిక వరిస్తుందో లేదో అని అనుమానం. నాయికకు తనపట్ల అనురాగం ఉందో లేదో అని సంశయం. నాయికను చూడడాని కోసం నాయకుడు పడే పాట్లెన్నో. అందువల్ల నాయకడు అటూ ఇటూ ఊగుతున్నాడు. నాయిక ఈ వైనమంతా పసిగడుతుంది.

ఆ నాయిక మేడ పంచ నుండి చూస్తుంది. నాయకుని తాపాన్ని గుర్తిస్తున్నది. పాత కాలం ఇండ్లలో మేడ, మేడకు కిటికీలుండేవి. కిటికీల గుండా చూస్తే మధ్య వచ్చే మంచం మొదలయినవి అన్నీ కనిపిస్తాయి. ఈ విషయాన్నే అన్నమయ్య -

" ఉయ్యాల మంచము మీఁద నుండి నట్టి నీ దిక్కు
తొయ్యలి మేడలో నుండి తొంగి చూచీని
చెయ్యెత్తి సన్న చేసి చేకొని పిలువ వయ్యె
చయ్యాటపు సిగ్గులనే జాము వోయనిపుడు " 19-414

అని వివరించాడు.

### 4.1.1.7 వాకిలి :

'ఇల్లూ వాకిలి ' అని చెప్పడం అలవాటు. వాకిలి వల్ల ఇంటికి, ఇంటి వల్ల వాకిలికి భద్రత. వాకిలి లేని ఇంటిలో కుక్కలు జొరబడతాయి. నానారాకాల మనుష్యులకు, అరాచక వ్యవహారాలకు నిలయం అవుతుంది. మొన్న మొన్నటి వరకు ఇంటి ముందు అరుగు ఉండడం మనకు తెలిసిందే. అరుగుల మీద కూర్చొని పిచ్చాపాటీ మాట్లుడు కోవడం, న్యాయ నిర్ణయం చేయడం, వైద్య సలహాలు చెప్పడం, మంచి చెడ్డలు నిర్ధారించడం మొదలయినవి తెలిసిన విషయాలు. పలు వ్యాపకాలు కారణంగా జనం వాకిట్లో తచ్చాడుతారు. ఇంతమంది ఉండగా లోపలికి పోవడం అసాధ్యం. పైగా ఒక స్త్రీ అందరి దృష్టిలో పడుతూ పోవడం వీలుకాని పని. పెద్దలు కనిపిస్తే చాటుగా మాటుగా ఆడవారు వెళుతుంటారు. ఈ అలవాటు గ్రామీణులలో ఇప్పటికీ లేకపోలేదు. ఈ విషయాన్నే అన్నమయ్య -

" వాకిట నందరుండ కావడిగా లోనికి నేఁగి
యేకతాన నున్న పతి నెట్టు చెలకితివే " 31-175

అని తెలియ జేశాడు.

### 4.1.2. మధుర భక్తి అంశాలలో నివేశనం :

### 4.1.2.1 ఇంటి పంచ :

' ఇంటిపంచపాలు' అంటే వరండా అని అభిప్రాయం. ఇంటికి ముందు భాగం ఇంటి పంచ కావచ్చు. ఇంటికి వెనుక భాగంలో కూడా కొంత ఆచ్ఛాదన వున్న ప్రదేశాన్ని కూడా 'ఇంటి పంచ' అనవచ్చు. వచ్చిన వారిలో మగవారికి మాట్లాడడానికి ముందు భాగం, ఆడవారికి ఇంటి పనులు చేసుకోవడానికి వెనుక భాగం పనికి వస్తుంది. 'గాలి ఆడనివేళ' ఆడవారు వెనుక వైపు భాగంలో పడుకోవడం మనకు తెలిసిందే. ఒక్కొక్క సారి యిది సంకేత స్థలం కూడా కావచ్చు. కొందరికి గడ్డివాము, పనుల కొట్టారం, బడ్డి మొదలయినవి సంకేత స్థలాలు. ఈ వాతావరణ కేంద్రంగా ఒక రసవత్తరమయిన సన్నివేశాన్ని అన్నమయ్య తెలియజేశాడు.

ఒక స్త్రీ ప్రియునికోసం ఎదురు చూస్తుంది. అయినా వారికి అనుకున్న స్థలం దొరకలేదు. చివరకు ఒక స్త్రీకి 'ఇంటి పంచ' సంకేత స్థలమయింది. నాయకడు రానే వచ్చాడు. అతనిదేమో

ఉరుకులు వేసే వయసు. ఆమే కేమో తాలుకోలేని యౌవనం అంచేత వారేకమయ్యారు. ఈలాంటివి నాయకునికి మామూలే. ఈ నాయకుని ప్రవర్తన అసలు నాయికకు గిట్టలేదు. ఈ నాయకుని చేతల్ని ఇబ్బడి ముబ్బడిగా వూహించుకుంది. తన చెలికత్తెలతో తన సోది విన్నవించుకుంది. ఈ విషయాన్నే అన్నమయ్య -

" మెండుగా నీకు నిట్టె మీఁదెత్తిన వయసు
బండునేసి యెవ్వతింటిపంచపాలు సేసునో " 17-285

అని వివరణ చేశాడు.

### 4.1.2.2 కొంపలు :

ఇల్లు పదానికి పర్యాయంగా 'కొంప' అనే పదం వాడబడుతూ వుంది. ఆ కాలపు పేదవారి ఇళ్లలోనే, శిధిలమైన ఇళ్లలోనూ, బయటా కనిపించేలా కంతలుండేవి. వాటిని పూడ్చుకొనే తాహత్తూ, వీలు లేనివాళ్లు అలాగే వదిలేస్తారు. "వెలి గంతల కొంప" అనే ప్రయోగం వల్ల ఈ విషయం బోధపడుతూ వుంది.

దేహాన్ని గృహమని, దేహిని గృహస్థుడని, ఆధ్యాత్మ విదులు అభిప్రాయపడతారు. నవ ద్వారాలు కలిగిన ఈ దేహాన్నే వెలిగంతల కొంప అని అన్నమయ్య పేర్కొనవచ్చు. ఈ విషయాన్నే అన్నమయ్య -

" వెలిగంతల కొంపలు వీఁడు బఁట్లు చూపేరు
తలవరులెందులోనాఁదప్పు వెదకేరు " 1-370

అని వివరించాడు.

### 4.1.2.3 తల వాకిలి :

ఒక వ్యక్తి ఆరోగ్యంగా వున్నపుడు ఇబ్బంది లేదు. జబ్బుపడితే వైద్యాలు తప్పవు. ఒకప్పుడు వైద్యం పనిచేయకను పోవచ్చు. ఆ సందర్భంలో అయిన వారికి చెప్పి పంపడం ఆనవాయితీ. ఇంటిలోను వుంచిన వ్యక్తిని క్రమంగా ముందు భాగంలో చేరుస్తారు. అంటే చివరి ప్రయాణానికి దగ్గర వున్నట్టు నిర్ధారణ మయిందని తెలియడం తెలియ జెప్పడం. ఈ విధంగానే నాయిక, నాయకుని తలంచుకుంది. మన్మథ బాధలకు లోనయింది. దశావస్థల్లో చివరికి మరణావస్థ చేరుకుంది. ఆలాంటి వ్యక్తి కడచూపులు అనేక రకాలు. ఆ సమయంలో నాయకునికి కబురంపడం, ఏలుకొమ్మని కోరడం సహజం. ఈ విషయాన్నే అన్నమయ్య -

" తెపి గన్నున చూపు దీ చేతల నెపో
తల వాకిటికి దచ్చె తరుణి ప్రాణములు " 4-133

అని వివరించాడు.

అన్నమయ్య సంకీర్తనలలో కనిపించే

| | |
|---|---|
| కడవాకిలి (26-203) | పసుల దొడ్డి (17-505) |
| గడప (10-285) | బంగారు మేడ (29-330) |
| గాదెలు (15-116) | మేడలు (13-223) |
| గోడ (13-226) | వాడలు (25-349) |
| చేగడియ (17-476) | వాకిలి (6-84) |
| జాలి (10-166) | వీధులు (12-57) |

మొదలయినవి నేటికి గ్రామాదులలో కనిపించేవే. అలాగే

| | |
|---|---|
| అడ్డదూలం (11-3-1) | గోడ మఱుగు (2-211) |
| వెచ్చని ఇండ్లు (11-30) | గోడమీది సున్నం (2-268) |
| కప్రపుటరుగు (13-444) | దంతపు తలుపులు (2-84) |
| ముత్యాల మేడ (12-185) | వెలిగంతల కొంప (1-370) |
| దూలం (3-97) | |

మొదలయినవి కూడా అన్నమయ్య సంకీర్తనల్లో చోటు చేసుకున్నాయి.

### 4.2 గృహోపకరణాలు :

మనిషికి గుండెకాయలాగా ఇంటికంతా వంటశాల ముఖ్యమయినది. "కూటికోసం కోటి విద్యలన్నట్లు " ఎన్ని గదులున్నా వంటగది లేకపోతే అది అన్ని హంగులతో ఉండక పోతే దానికొక అందం, చందం రెండూ లేవు. వంట ఇంట్లో కడవలు, కుండలు, ముంతలు, మూకుళ్లు, బానలు, బిందెలు మొదలయినవి వుంటాయి. అలాగే వస్తువుల్ని భద్రంగా ఉంచుకోవడం కోసం పెట్టుకొనే వస్తువులు కూడా వుంటాయి. ఇంకా జల్లెడ, కవ్వం, అబక, రోకలి, రోలు, పీట, చాట మొదలయినవి ఉపకరనాలు, ఇవన్నీ సామాన్యుల ఇంటిలోను, కలవారి ఇంటిలోను తప్పక ఉంటాయి. అన్నమయ్య గృహోపకరణాల్ని ఆధ్యాత్మిక, శృంగార సంబంధిగా అన్వయించి కీర్తనలు వ్రాశాడు.

### 4.2.1 సామాన్యుల గృహోపకరణాలు :

#### 4.2.1.1 వంటశాల :

నాట్యం చేసే స్థలం నాట్యశాల. గంటలు కట్టిన స్థలం ఘంటశాల. అలాగే వంటకోసం ఉపయోగించుకునే ప్రదేశం వంటశాల. వంటశాలలో రకరకాల ఆహార పదార్థాలు వండుతూ ఉంటారు. కలవారి కోసం వండే వేళల్లో రుచి కోసమో లేదా పెద్దవారి మెహార్బాని కోసంమో వంటగాళ్లు ముందు జాగ్రత్తలు తీసుకుంటారు. వాటిలో రుచి చూడడం ఒకటి. అసలు తినేవారికంటే వంట వాళ్లే ముందు విందారగిస్తారు.

పెళ్లి కోసం వచ్చిన వారో లేదా ఏదో ఇంటి కార్యక్రమం కోసం వచ్చిన వారో ఒక సారి ఇల్లంతా కళ్లతోనే కొలత వేసి, చివరకు వంటింటికేసి ప్రత్యేకంగా చూస్తారు. విందుకు, వినోదానికి

వంటశాల ప్రధాన కేంద్రమవుతుంది. అలాగే దేవుడు మూలల్లో ఉన్నాడు. అంటే గర్భాలయంలో ఉన్నాడన్నమాట. ఆ గర్భాలయాల్లో స్వామిని చూడడానికి ఎగబడేవారు కొందరు. నింపాదిగా దర్శించాలని మరికొందరు. ఆపాద కేశాంతం దర్శించి అద్వితీయ అనుభూతిని పొందాలని కొందరు. ఇంటికి వంటశాల లాగ ఆలయంలో ఉన్న స్వామి ప్రధాన కేంద్రం. ఈ విషయాన్నే అన్నమయ్య -

" వాచవిచవులు చూచే వంటశాల చోటేదో
ఆ చాయనే వుండు నాది మూలము " 7-184

అని వివరించాడు.

### 4.2.1.2 అట్టుగ :

వస్తువుల్ని అమర్చుకోవడానికి భద్రపరుచుకోవడానికి అలమరాలు, బీరువాలు ఈనాడున్నాయి. పాత కాలంలో రవాణా సౌకర్యం లేని కారణంగా తెచ్చిన వస్తువుల్ని పండిన పంటల్ని అనేక రకాలుగా దాచుకుంటారు. అరుదుగా అవసరమయ్యే పాత్రల్ని లేదా పారవేయడానికి ఇష్టపడని వస్తువుల్ని అటకల్లో దాస్తారు. సహజంగా ఆ ప్రదేశంలో చీకటిగానే ఉంటుంది. పిల్లల కోసం తయారు చేసిన వస్తువుల్ని కూడా అటకల్లో దాస్తారు. పసి పిల్లలు చీకటి కారణంగానో లేదా పైకి ఎక్కలేరనే భావనతోనో తిను బండారాల్ని దాస్తుంటారు. ఇలాంటి అటకలు ఈ నాటికీ అక్కడక్కడ లేకపోలేదు. యశోద పసి పిల్లలకోసం లేదా కృష్ణుని కోసం అటక మీద తినుబండారాలు దాచిందట. ఈ విషయాన్నే అన్నమయ్య -

" చారపప్పుఁదేనెలు సనఁగలు చెఱకులు
అరగించి బాలులతో నట్టుగ లెక్కి
కోరియల మేలు మంగఁగూడి శ్రీ వేంకటేశుఁడై
మేరమీరి యేగీ వీఁడే మేటి కాఁడు కృష్ణుడు " 28-240

అని తెలియ జేశాడు

### 4.2.1.3 అబక :

వేడి అయిన ఆహార పదార్థాల్లో అబక పెడితే వేడెక్కుతుంది. కాని అబకను పట్టిన చేయి వేడెక్కదు. కర్మలు దేహానికి గాని దేహికి కావు. వేడి కారణంగా అబక అనే పరివర్తనలకు లోను కావచ్చు. దేహం కూడా పుణ్య పాపాల కారణంగా రోగాలకు నిలయంగా మారవచ్చు. రూపు చెడనూ వచ్చు. దేహానికి పట్టిన గతి ఆతమ్మకు లేదు. దేహం అనిత్యం. ఆత్మ నిత్యం. అబకను వాడుతున్నంత కాలం దానికి శీతోష్ణ బాధలు తప్పవు. అలాగే దేహము మోచినంత కాలం బాధలు తప్పవు. ఈ విషయాన్నే అన్నమయ్య -

" చేతులారఁజేసేటి చేకొన్న కర్మానకు
ఘాతలఁగర్తఁగా నంటే కట్టు వడఁడు
ఆతల నబక ముంచి నట్టి వేడి చెయ్యంటదు

జాతి దేహము మోచిన సహజ మింతే " 7-54

అని చెప్పాడు.

**4.2.1.4 ఉట్టి :**

బాల నాయకత్వం బహు నాయకత్వం. పనికి రాదని పెద్దలంటారు. బాల నాయకత్వం అనుభవ రాహిత్యాన్ని, బహు నాయకత్వం అనైక్యతకు దారి తీస్తాయి. భారత దేశంలో కూడా ఎన్నో ప్రభుత్వాలు మహునాయకత్వం వల్లనే నాశన మయ్యాయి. దీనివల్ల స్థిరమయిన నిర్ణయానికి అవకాశం ఉండదు. ఎవ్వరూ మరి ఒకరిని ఏమీ అనలేరు. నిర్ణయాల్లో పట్టు చాలా తక్కువ. దీనినే అన్నమయ్య -

"ఎంత సేసినా నెడయకే పోయ

ఉట్టిపై చెరలాట మూరఁబొత్తుల కూడు

పట్టు చాలని కొమ్మ (మ్మ?) బహునాయకము " 1-71

అని చెప్పాడు.

**4.2.1.5 కుండ :**

ఇళ్లలో దొంతులు దొంతులుగా కుండలు పెడతారు. దొంతుల్లో ధాన్యం ఉండవచ్చు. ఇంటి కవసరమయిన పప్పు, మిరప మొదలయినవి కావచ్చు. పెద్ద కుండపై చిన్న కుండ, ఆపై చిన్నకుండ, వరుసలో కుండ లుంటాయి. అలాగే జన్మలు కూడా. ఒక జన్మలో ఏనుగులాంటి స్థూల జన్మ, మరో జన్మలో చీమలాంటి సూక్ష్మ జన్మం. మనిషి పుణ్య పాపాల కనుగుణంగా రకరకాల జన్మలు అనుభవిస్తూ ఉంటాడు. ఈ విషయాన్నే అన్నమయ్య

" ఇంతయూ నీమాయా మయమేగతిఁదెలియగఁవచ్చును

దొంతఁబెట్టిన కుండలు తొడరిన జన్మములు" 2-133

అని తెలియ జేశాడు

**4.2.1.6 కూటి కుండ :**

కుండలనేక రకాలు. వాటిలో అన్నం వండే కుండ పెద్ద. పైగా గట్టిది. దానినే జాగ్రత్తగా దాస్తారు. ఆ కుండ పగిలితే అశుభంగా భావిస్తారు. భోజనాలయ్యాక జాగ్రత్తగా కడిగి దొంతుల కడవ మీద పెడతారు. కలవారిండ్లలో ఇది కంచు పాత్ర కావచ్చు. దానిని కూడా అపహరించే వారుంటారు. దేహమనేది కుండలాంటిది. మనిషి మనుగడ అవసరం లేదన్నపుడు భగవంతుడు తొలగిస్తాడు. తనలో చేర్చుకుంటాడు. ఆ సందర్భంలో ఇంటిల్లిపాది గావుకేకలు పెడతారు. పదిమందికి అవసరమయిన కుండ పరుల సొత్తయితే ఎంతో బాధగా ఉంటుది. అలాగే అసలు వ్యక్త అసువులు బాపితే అంతే వేదన.

"బంతిగాఁగ నెల్లవారు పండేటి మంచ మూర

గుంతలో విరుగఁదోసెఁగూళఁడెవ్వఁడో

దొంతుల కడవలోన తొరవి దాఁచిన పెద్ద

పొంత కూటి కుండఁగొంట బోయెనెవ్వడో " 12-155

అని తెలియ జేశాడు.

### 4.2.1.7 చిల్లుల కడవ :

జాతర సమయాల్లో చిల్లుల కడవలో దీపముంచి ప్రజలు గుడికి తీసుకెళతారు. తిరుపతిలో గంగజాతర వేడుకల్లో ఇప్పటికీ ఈ సాంప్రదాయం నిలిచి ఉంది. మామూలు కడవయితే గాలి తక్కువై దీపం ఆరిపోతుంది. దాని వల్ల ప్రయోజనం తక్కువ. పెద్ద చిల్లుల కడవయితే దీపం ఆరి పోతుంది. దాని వల్ల ప్రయోజనం తక్కువ. చిన్న చిల్లుల కడవయితే దీపానికవసరమయిన 'ఆక్సిజన్' అందుతూ ఉంటుంది. ఆ దీపం ఆరదు. దీపం వెలుతురు కూడా బయటి వారికి దారి చూపిస్తుంది. మాయ కూడా అలాంటిదే. ఆ మాయ వెలుతుర్లో చీకటిలాగ, చీకటిలో వెలుతురులాగా కప్పిస్తుంది. ఒకే దీపమయినా ఖిల్లుల కారణంగా అనేక దీపాలుగా భ్రమ కనిపిస్తుంది. ఈ విషయాన్నే అన్నమయ్య -

" తలఁపు నొకటే తాను నొకటే దైవమొకటే పో
కలిసి పెక్కుముఖంబులై లోకంబు దోచెనే(చీ)నీ
తెలియఁజిల్లుల కడవలోపలి దీపము వలెనే
అలరా వెలిగెడి చూడఁజూడఁగ హరి ప్రపంచపు మాయా" 10-115

అని వివరించాడు.

### 4.2.1.8 చెంబు :

కుమ్మరింటిలో కుండలే ఉంటాయి. అక్కడ చెంబు వెతకడం అర్థరాహిత్యం. చెంబు అనే మాటకు కంచులోహంతో చేసిన ఒక పాత్ర అని అర్థం. మట్టితో చేసిన వస్తువులు చేయి జారితే పగిలి పోతాయి. చెంబయితే గట్టిగా ఉంటుంది. లేనపుడు కుండలయినా వాడుకుంటారు. గాని తరువాత గట్టిగా ఉండే పాత్రలకోసం ప్రయత్నం చేస్తారు. దేవతలకు నమస్కారం చేస్తే తప్పు లేదుగా ఆ చిల్లర దేవతల్ని శాసించే ఆ దేవ దేవుడ్ని సేవించడం మరిచిపోరాదు. దీనినే అన్నమయ్య అర్థాంతరంగా -

" కుమ్మరావమున చెంబు కోరి వెదక నేల
నమ్మిన శ్రీ పతి గొల్చి బ్రదుకురో ప్రజలు " 10-135

అని తెలియ జేశాడు. ఇంచుమించు ఇదేరకంగా దేహం అస్థిరత్వాన్ని

" గుంతలో విరుగఁదోసిఁగూళఁడెవ్వడో
దొంతుల కడవలోన తొరలి దాఁచిన పెద్ద
పొంత కూట కుండఁగొంట బోయే నెవ్వడో " 12-155

అని చెప్పాడు.

**4.1.2.9 తెడ్డు :**

కలియబెట్టడానికి, తోడుకోవడానికి, వడ్డించడానికి వాడే ఉపకరణాల్లో తెడ్డ ఒకటి. వంట రుచి తెడ్డుకు తెలియదు. తినే వ్యక్తికి తెలుస్తుంది. ఆ తెడ్డు గురించి భాస్కర శతకంలో చదువుకు పోలుస్తూ చెప్పిన "చదువది యెంత గల్గిన" అనే పద్యం హృద్యం. భటునికి యజమాని రహస్యాలు తెలుస్తాయి. కాని కొందరి భటులకు (యజమాని) రహస్యాలు ఎంత కాలమున్నా తెలియవు. తెలుసుకోవడానికి వారు ప్రయత్నించరు. ప్రయత్నించినా కొన్ని వేళల్లో అవి వ్యర్థం. అలాగే ఆనంతమయినది. అది మర్త్యులు తెలియడానికి వీలు లేనిది. అనూహ్యమయిన స్వామి తత్త్వం గురించి భక్తుడు తెలుసుకున్నది ఆవగింజంతే. కూరల రుచి తెడ్డుకి తెలియనట్టుగా, భటునిగా తెలుసుకోలేక పోతున్నారు. ఈ భావాన్నే అన్నమయ్య -

" పని లేదేమియు నాకు పంపుడు నీ బంటనింతే
యెనపిన తెడ్డు (చవు?) లెరుఁగునటవయ్యా " 11-1-101

అని చెప్పాడు.

**4.1.2.10 మూకుడు :**

కుండకో, బానకో, చట్లకో పైన మూత పెడతారు. అదే మూకుడు. మూకుడు నానారకాలు. కొన్ని చిన్నవి. కొన్ని పెద్దవి. కాని చెఱువుకు మూకుడు పెద్దడం సాధ్యమయిన విషయం కాదు. అలాగే మంచి వారిని ఉద్దేశించి కొందరు చేసే ప్రసంగాలు, వేసే నీలాపనిందలు పట్టించుకోవలసినవి కావు. వీటిని మూకుడుతో పోల్చి అన్నమయ్య -

" ఏమైన నాడే వారి నే మందును
మేము చూపితే చెరువు ముయ్య మూకుడున్నదా? " 25-275

అని తెలియ జేశాడు. అన్నమయ్య తన సంకీర్తనలలో వాడిన కుందెన (1-130) గంప (6-167), గుల్ల సంకు దుబ్బ (13-474), జల్లెడ (2-494), నిలువుటద్దం (26-7), ముంత (1-71), రోలు (3-4) మొదలయినవి గ్రామాదులలో కనిపించేవి.

**4.2.2 మధుర భక్తి అంశాలు :**

**4.2.2.1 గొడుగు :**

గొడుగు ఒక తొడుగు. గొడుగుకు సంస్కృతంలో వర్షత్రం, ఆతపత్రం అనే రెండు పదాలున్నాయి. వర్షత్రం అంటే వర్షం నుండి కాపాడేది, ఆతపత్రము అంటే ఎండ నుండి కాపాడేది. కృష్ణుడు గోవర్ధనగిరి ఎత్తాడు. ఆ కొండ గొడుగులో గోవులు, గోపకులు, గోపికలు విశ్రమించారు. ఆశ్రయమిచ్చినవారు సహజంగా ఇతరుల మీద తమకు అధికారామున్నట్టు నటిస్తారు. ఆశ్రితులు ఎదుట వ్యక్తిని ఉపకారం చేసిన వాడుగా గుర్తించి వెనకడుగు వేస్తారు.

కృష్ణుడు చల్లలమ్మే వారితో కాసంత మోతాదు దాటి పరిహసించాడు. ఆశ్రయ ధర్మాల్ని దృష్టిలో ఉంచుకొని యాదవాంగనలు కృష్ణునితో మాట్లాడిన వైఖరిని అన్నమయ్య -

" చల్లమ్మే వారితోడ జాణతనాలో
చెల్లిబోకుండ గొడుగు చేసి యెత్తానీవు " 26-140

అని చెప్పాడు.

**4.2.2.2 పెరుగు చిప్ప :**

బాగా కాగబెట్టి ఆరబెట్టిన పాలలో కాసంత మజ్జిగ వేస్తే పెరుగవుతుంది. ఎండ ఎక్కువయినపుడు లేదా మరీ పుల్లని మజ్జిగ వేసినపుడో పెరుగు మరింత పులుపెక్కడం సహజం. కొన్ని వంటకాలకు పులుపు పెరుగు చాలా అవసరం. వలపు కూడా కాసంత వ్యవధికారణంగా చిక్కబడుతుంది. తమ వలపుల్ని యాదవాంగనలు తమ సహజ ధోరణిలా శ్రీకృష్ణునితో చెప్పుకున్నారు. ఈ విషయాన్ని అన్నమయ్య -

" నేయమ్మె వారము నవ్వ నేరము పోసేమిదే
చేయి చాఁచు పెర్గు చిప్పఁదేసి వలపు " 31-232

అని తెలియ జేశాడు.

**4.2.2.3 రోకలి :**

రోలు, రోకలి అని వాడుక. మొన్న మొన్నటి వరకు గ్రామీణ జీవితంలో రోలు రోకటికి ఎంతో ప్రాధాన్యం. రోళ్లు ఉండవచ్చు. గాని రోకళ్లు అందరిళ్లలో ఉండవు. అరువు తెపచ్చుకొనేవారు కొందరు. వాడుకొని ఇచ్చేవారు కొందరు. పెండ్లి పేరంటాళ్లకు ఊరి వారందరూ కలిసి పసుపు దంచడం, మిరప దంచడం వగైరాలు చేసేవారు. ఆగమ క్రియల్లో కూడా పసుపు దంచడం ఒక భాగమే. కాకపోతే పురోహితులు మంత్రాలతో చేస్తారు.

కన్నెపిల్లలు దంచడం ఒక రమణీయ దృశ్యం. వారి ప్రతి కదలిక శృంగారమయం. వారి మనసులు కూడా కలలో విహరిస్తుంటాయి. తమ భవిష్యత్తుకోసం కమ్మని కలలు గంటారు. మనసే కుందెన, కనుసన్నలే రోకళ్లు, రోకలి చివరి భాగం ఇనుప 'పన్ను'తో బిగిస్తారు. అలాగే కాటుక పెట్టిన స్త్రీల కళ్ళు రోకళ్లలాగా ఉన్నాయని భావన. రోకళ్లు ధాన్యాలు దంచితే కనుసన్నలు యువకుల్ని తాపానికి గురిచేస్తాయి. ఈ విషయాన్నే అన్నమయ్య -

"సువ్వి సువ్వి సువ్వని
సుదతులు దంచెదరోలాల
వనితల మనసులు కుందెన చేసిటు
వలపుల తగనించోలాల
కను సన్నెలనెడు రోకండ్లను
కన్నెలు దంచెదరోలాల " 12-353

అని వివరించాడు.

**4.2.2.4 సురటి :**

సురటి అంటే విసన కఱ్ఱ. అలసిన వేళ, నిద్ర పట్టని వేళ, దోమలు, ఈగలు వాలే వేళ, తినే అన్నం వేడిగా వున్నపుడు విసురుకోవడం అలవాటు. దేశంలో పంకాలు వచ్చిన తరువాత చాలా వరకు సురటులు మారి పోయియి.

నాయకుడు అలసి వచ్చాడు. మంచంపై పడుకున్నాడు. నాయిక అతని స్థితిని గుర్తించింది. ఎక్కడెక్కడకి తిరిగి వచ్చాడో అని పాదాలు వత్తింది. అలసట తీరేల విసన కఱ్ఱతో విసురుతూ వచ్చింది. నాయకునికి కునుకు పట్టింది. నాయక బయటకు వచ్చింది. ఈ దృశ్యాన్ని చూచినవారు వెంటనే కథ అల్లారు. నాయక అలిగిందని చెప్పారు. నాయకుడు కసిరినాడేమో అని చిలవలు, వలవలు చేర్చారు. ఒకరి అన్యోన్యతను చూచి సహించలేని వ్యక్తులను చూచి నాయిక మందలించింది. ఈ సాంసారిక దృశ్యాన్ని అన్నమయ్య -

" ఒట్టి పతికిఁబాదము లొత్తి వచ్చితి నిందాఁకా
యిట్టె యలిగితి నంటా నేల పొరేరే
పెట్టి దీరఁగ సురటి విసరితి నాతనికి
చిట్టి కాన కింకా నేమి సేయు మనేరే " 17-314

అని తెలియ జేశాడు.

**4.2.3 శ్రీకృష్ణునికి సంబంధించినవి :**

పెద్దవారు పనుల కెళ్లినపుడు ఇంట్లో ఏమి తోచక ఆడుకోవడం సహజం. అల్లరి పనులు చేయడం వారికి అలవాటైన విద్య. ఈ చేష్టల్నే కృష్ణునికి ఆపాదిస్తూ కవులు కీర్తించారు. అన్నమయ్య వీటిని రసవత్తరంగా పేర్కొన్నాడు. కృష్ణుని, వినోద క్రీడల వర్ణనల్లో ఉట్లు (3-149), కవ్వము (1-22), కాగు (4-114), చట్టి (1-122), చల్లకడవ (12-162), బిందె (5-159), బాన (12-226), బుడిగె (30-267), నేతి కడవ (12-14) మొదలయిన పదాలు వాడబడ్డాయి.

**4.2.4 ఆధ్యాత్మికాంశాలలో గృహోపకరణాలు :**

**4.2.4.1 గడ్డపార :**

ఏదైన మొక్కలు నాటడానికో లేదా చెలిలో తీయడానికి వీలుకాని రాతిని తీయడానికో కఱ్ఱను నాటడానికో గడ్డపారను వడతారు. ఆకలయితే ఏది వడితే అది తిన్నాడనడం వాడుక. ఆకలికి మనిషి ఆవురావురమన్నపుడు గడ్డపారమింగడం వల్ల ఆకలి తీరదు. అది అసంభవం కూడా. అలాగే కేవలం పుట్టుక వలన జన్మ సార్థక్యం లేదు. పుట్టుకను సార్థకం చేసుకోవడం వల్లనే జన్మ సార్థక్యం. ఈ విషయాన్నే అన్నమయ్య

" గడ్డపార మింగితే నాకలి దీరీనా యీ
వొడ్డిన భవము దన్ను వాడకమ్ముగాక " 5-119

అని తెలియ జేశాడు. అంటే కాయగూరలు, దుంపలు, గడ్డలు మొదలయినవి తినడం, కరువు కాటకాల్లో ప్రతిజీవి అవస్థ యింతే.

**4.2.4.2. గొడ్డలి :**

కఱ్ఱలు చీల్చడానికి, చెట్లు కొట్టడానికి ఉపకరించే సాధనం గొడ్డలి. ఇనుముతో చేయబడే ఉపకరణం గొడ్డలి. ఆ గొడ్డలిని నీటిలో ఎంత కాలం పెట్టినా మొత్తబడదు. అలాగే నిరర్థకమయిన జీవి జీవితం వల్ల సార్థక్యం ఏమాత్రం లేదు. ఈ విషయాన్నే అన్నమయ్య -

" ముంచి ముంచి నీటిలోన మూలదానబెట్టుకొన్నా
మించిన గొడ్డలి నేడు మెత్తనయ్యీనా " 5-190

అని చెప్పడు.

**4.2.4.3. చేట :**

ధాన్యం చెరగడానికి, ధాన్యంలో రాళ్లు, పొట్టు తీయడానికి వాడేఉపకరణాల్లో చేట ఒకటి. 'చేటంత గోళ్లు శూర్పణఖ దయితే, చేటంత కాళ్లు సింహానికున్నాయి " అన్నమయ్య స్వామిని ఒక భూతంగా భావించి దశావతారాల్ని అనుసంధానిస్తూ కీర్తనలు వ్రాశాడు. స్వామి కాళ్లను దృష్టిలో పెట్టుకొని అన్నమయ్య

" చేట కాళ్ల మించిన భూతము
పోటు దారల పెద్ద భూతము
గాఁటపు జడల బింకపు భూతము
జాటరి నల్ల ముసుగు భూతము " 1-109

అని వివరించాడు.

**4.2.4.4 దాలి :**

దీనినే 'దాయి' అని కూడా అంటారు. సంస్కృతంలో 'నిఘాతిక' అని పేరు. కాచి సాగ గొట్టెడు ఇనుము, బంగారము ఊచగా క్రింద నుంచెడి ఇనుపముద్ద. పాలు కాచడానికికోసం పేర్చిన పిడకల పోగును దాలి అంటారు. దాలి కారణంగా పిడకలు బాగా రాజుకుంటాయి. పాలు బాగా వేడెక్కుతాయి. పొంగుతాయి కూడా. మంట ఎక్కువ కానుకాను క్రమంగా పిడకలు దృఢత్వం కోల్పోయి మసయిపోతాయి. పైన పెట్టిన పాత్ర వాలిపోవచ్చు పాత్రలోని వస్తువు క్రింద పడిపోవునూ వచ్చు. దేహం కూడా అలాంటిదే. ఇందులో తోలు ఎముకలు తప్ప మరేమి లేవు. రోగాదుల వలన గాని, వయసు ముదిమి తనము వల్లగాని దేహం శిథిలం కావచ్చు. దృఢత్వం పోతే దేహం జారి పోతుంది. దాలికి దేహానికి సమన్వయం చెబుతూ అన్నమయ్య -

" తోలు నెముకల చేత దొడ్డైన యీ దేహము గాలి చేత దాలి మీఁదఁగాగీని
కీలు గీలు నెప్పుడేడ కింద విడి పడునో
మేలుఁడీడు లేని చోట మేటి జేసి పెట్టరే " 5-208

అని చెప్పాడు.

**4.3 వృత్తులు, జాతులు :**

వర్ణం, కులం, జాతి అనే మాటల్ని నేడు సమానార్థంలో వాడుతున్నాం. కానీ ఈ మాటల మూలార్థాలు వేరు. నిఘంటువుల్లో వీటి అర్థాలిలా ఉన్నాయి.

వర్ణం :

అక్షరం, బంగారరు, రూపం, బ్రాహ్మణాది (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర) స్తుతి, యశం, గుణం.

కులం :

వంశం, తెగ, జల్లు, ఊరు, శరీరం.

జాతి :

కులం, పుట్టుక, సామాన్యం, ఒక అర్థాలంకారం, పద భేదం, 19 జాతులు, బ్రాహ్మ, క్షత్రియ, వైశ్య శూద్ర, వ్యావహారిక, గోరక్షణక శిల్పక, పంచాణ, కుంభకార, తంతువాయ, క్షౌరక, రజక, వస్త్ర చ్ఛేదక, చర్మకార, తిలఘాతలుబ్ధక, చండాల, మాతంగా జాతులు.

ఈ వర్ణ, కుల, జాతులనేవి ప్రారంభంలో వ్యక్తులు చేసే వృత్తులు మూలాన ఏర్పడ్డవే గాని, వ్యక్తుల్ని బట్టి ఏర్పడినవి కావు. "చాతుర్వర్ణ్యం మయా సృష్టమ్ గుణకర్మ విభాగశ :" అని సర్వసృష్టికి మూలమైన గీతాచార్యుడే పేర్నొడం ఇక్కడ గమనించదగి ఉంది.

ఒకప్పుడు మానవ సమాజాన్ని వారి వారి రంగుల బట్టి గుర్తించే పద్ధతి ఉండేది. తెల్లవారు, నల్లవారనే వ్యవహారం ఇలాంటిదే. ఇలాగే ఆర్యులంటే పసిమిరంగు కలవారని, ద్రావిడులంటే నల్లవారని, వర్గీకరించడం జరిగింది. సజాతీయమైన ప్రాణులు గుంపుజాతి, అలాగే ఒక సాంఘీక ప్రమాణాంశం కులం అవుతుంది.

ఒక వర్ణం, ఒక కులం, ఒక జాతి మరొక వర్ణ, కుల, జాతులను అణచడంతో సమాజంలో హెచ్చు, తగ్గు లేర్పడ్డాయి. బౌద్ధులు, వీర శైవులు ఈ అడ్డు గోడల్ని తొలగించడానికి ఎంతో కృషి చేశారు. కానీ విష వృక్షంలాగ ఇది మరల చివురులు తొడుగుతూనే ఉంది. ఈ భేదాన్ని రూపుమాపడం కోసం ఆళ్వార్లు, వైష్ణవ భక్తులు కొంత కృషి చేశారు. ప్రత్యేకించి వాగ్గేయకారులు ప్రజల మధ్య తిరుగుతూ ప్రజల బాణీలో పరమార్థం విశదీకరిస్తూ వచ్చారు.

ఈ కారణం వల్లనే తాళ్లపాక అన్నమయ్య తన సంకీర్తనల్లో వర్ణ, కుల, జాతులను పేర్కొన్నా, వాటిలోని పరమార్థాన్నే ప్రచారం చేశాడు. వర్ణాలకు సంబంధించి అన్నమయ్య అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.

" అనాది జీవుడన్నియు గన్నవే
వినోద మిందలి నిరతే వలయు
సహజపు వర్ణాశ్రయము లివెల్లా
యిహమున దా ధరించినవే " 10-10

"వట్టి నటరాజసాలు వర్ణాశ్రమములు " 10-235

"వర్ణాశ్రమములాల వడి జిత్ర గుప్త లాల
వర్ణించి సుమ్మిక దడవకురో మీరు " 10-229

వర్ణాల నెపంతో విర్రవీగే వారిని, జాతి ఆసరాతో అహంకరించే వారికి 'మతం' పేరుతో లేని ఆర్భాటాలు చేసే వారిని, కులం పేరుతో నిందించే వారిని అన్నమయ్య తిరస్కరించాడు.

కొన్ని గ్రామాల్లో ఒకే కులానికి చెందిన వారే ఆదిక సంఖ్యాకులుగా ఉంటారు. వారిలో ఒకడు చేయరాని తప్పు చేసినపుడు అతన్ని కులం చెడిన వానిగా పరిగణించడం పరిపాటి. కులం నుండి వెలివేసి ఆ కులానికి చెందిన వారు ఎవరూ అతనికి సహకరించకుండా ఏకాకిని చేసి ఏడిపించడం అనవాయితీ. దానివల్ల చేసిన తప్పుకు పశ్చాత్తాప పడి మళ్లీ చేయకుండా ఉంటాడని అలాంటి శిక్షకు తాము కూడా గురి కాగలనన్న భయంతో తక్కినవాళ్లు ఎవరూ ఆలాంటి దోషాలు చేయరని విశ్వాసం. ఈ విషయాన్నే అన్నమయ్య -

"కొఱ మాలి వున్న వేళ కులము చెడిన వేళ
చెఱ వడి వొరులచేజిక్కిన వేళ " 1-158

అని తెలియ జేశాడు.

అదే విధంగా ఒకే కులానికి చెందినవారు ఆత్మీయులతో, అభిమానంతో పరస్పరం సహకరించుకోవడం పాత రోజుల్లో పరిపాటి. ఆపదకు ఆదుకునే వారిని లేదా సంబంధ బాంధవ్యాలు కలిగి ఉన్న వారిని చుట్టాలని వ్యవహరిస్తారు. ఈ అంశాలనే అన్నమయ్య -

"కులమున జుట్టాలు కోటాన కోట్లు
కలిమి లేమి కొక్కడనే గుఱి
పలు లంపటముల ప్రజలే యుందురు
నిలిచిన చోటికి నొక్కడనే " 6-99

అని వివరించాడు.

ఇలాగే అన్నమయ్య సంకీర్తనల్లో కులానికి సంబంధించిన ప్రయోగాల అసంఖ్యాకంగా కనిపిస్తాయి.

జాతికి సంబంధించిన అన్నమయ్య అభిప్రాయాలు :

విష్ణువు సర్వాంతర్యామి. మనుష్యులంతా విష్ణువు సంతతి. విష్ణువు సర్వత్రా సంపూర్ణుడు. ఇటువంటప్పుడు జాతుల గురించి చర్చించుకోవడం వ్యర్థం. అగ్రజాతి అని అంత్య జాతి అనే ఆలోచన హాస్యాస్పదం. 'అంటుముట్టు' అనే భావనలు అజ్ఞాన జన్యాలు. ఇదే అన్నమయ్య అభిప్రాయం. అన్నిటా సర్వాత్మకుడైన విష్ణువునే దర్శించాలని అన్నమయ్య ఉద్దేశ్యం. దీనినే అన్నమయ్య -

"జాతి యుందే దంత్యజాతి యుందేది
జాతులన్నిటా నాత్మ సర్వేవుడు

అతలను అంటు ముట్టనెడి భావన లెల్ల
బాతివవి యెఱఁగనోపని వెలతే తనది " 2-136

దీన్ని బట్టి అన్నమయ్య కాలంలో జాతి వివక్షత బలంగా ఉండేదని అంత్య జాతుల వారుగా ముద్ర వేయబడిన కొందరు అస్పృశ్యులుగా పరిగణింపబడేవారని అభివ్యక్తమవుతుంది.

అదే విధంగా ఏ జాతి వారైనా ఇతర జాతుల కంటే తమ జాతే గొప్పదని భావిస్తారు దానికి కారణం వారు తమ జాతిపట్ల పెంచుకున్న అర్థరహితమయిన అభిమానం. అందువల్లనే 'ఎవరి జాతి వారికింపు' అనే విషయాన్ని అన్నమయ్య -

"తగిన జన్మములింపు తమ చక్కదనాలింపు
జగతి వారికి వారి జాతులింపు " 11-1-178

అని తెలియ జేశాడు.

ఇలాగే జాతి శబ్దపు ప్రయోగాలు పలు తావుల్లో చోటు చేసుకున్నాయి.

**4.3.1. బ్రాహ్మణ :**

చాతుర్వర్ణ్య విధానంలో బ్రాహ్మణులను మొదట చెప్పడం అలవాటు. పురోహితులు, అధ్యాపకులు, అధ్వర్యులు, తాపసులు, ఈకులంలోనివారే కావడం నాటికీ నేటికి సమానం. అనాదికాలం నుండి నేటి దాక ఈ కులం ఇతరుల మీద ఆధిక్యత ప్రదర్శిస్తూ ఉందని కొందరభిప్రాయం. దేవాలయాన్ని తమ గుప్పెల్లో పెట్టుకొని, రాజుల్ని కీలు బొమ్మలుగా జేసి ప్రజల్ని అమాయకులుగా భావించుకొని ఈ కులం పెత్తనం సాగించిందని కొందరభిప్రాయం. ఇందులో సత్యాంశం కొంత లేదని చెప్పలేం గాని, ఆరోపణ మాత్రం కొండంత అనడంలో సందేహం లేదు. గ్రామాల్లో వీరిశాతం చాలా తక్కువ. చాలా గ్రామల్లో వీరి ఉనికి లేనే లేదు. మంచికి, చెడ్డకు సలహాలడగడానికి కష్ట సుఖాలు చెప్పుకోవడానికి ఈ కులం ప్రజలకి సన్నిహితంగా ఉండేది. అయితే క్రమంగా ఈ జాతిలో కూడా ఇతర వర్ణాలలో లాగే ఆధిక్యత ప్రబలడం, అంతరార్థం మరిచి పోవడం, పరమార్థాన్ని విస్మరించడం మొదలయిన కారణాల వల్ల విమర్శకు లోనయింది.

స్మార్త బ్రాహ్మణులలో నియోగి, వైదీకి అనే రెండు ప్రధాన శాఖలున్నాయి. వైదికులు కర్మ నిష్ఠులు. నియోగులు రాజాశ్రయంలోని వారు. అన్నమయ్య పూర్వీకులు నియోగులు. పైగా తాళ్లపాక స్థానిక అధికారులు. అన్నమయ్య కూడా కొంతకాలం సాళ్వ నరసింహరాయల కొలువులోనివాడే.

అన్నమయ్య బ్రాహ్మణులలోని సోమయాజి (11-3-187) పురోహిత (5-324), యాచకుల్ని (8-12) కీర్తనలలో ప్రస్తావించాడు. అలాగే బ్రాహ్మ లెవరో చెప్పాడు కూడా.

" అణు రేణు పరిపూర్ణుడైన శ్రీ వల్లభుని
బ్రణతించువారు వో బ్రాహ్మలు
హరి నామములనే సంధ్యాలి విధులారచించు

పరిపూర్ణమతుల వో బ్రాహ్మలు
హరి మంత్ర వేద పారాయణులుహరి భక్తి
పరులైన వారు వో బ్రాహ్మలు
యేలి చూచినను హరి యిన్నిటా గలడనుచు
భావించువారు వో బ్రాహ్మలు
దేవకీ నందునుండే దేవుడని మతి దెలియు
పావనలు వో బ్రాహ్మలు
ఆది నారాయణుని ననయంబు యాత్మ
బాదుకొలిపిన వారు బ్రాహ్మలు
వేద రక్షకుడైన వెంకట గిరీశ్వరుని
పాద సేవకులు వో బ్రాహ్మలు " 1-365

అని పై కీర్తన బట్టి దైవ బక్తి, స్వామి సేవ మాత్రమే వారి కర్తవ్యమని నిర్దేశించినట్లుయింది. ఆనాటి కుహనా బ్రాహ్మణుల్ని అన్నమయ్య దూషించాడు. కులం చేత బ్రతికే బ్రాహ్మణుడు బ్రాహ్మణుడు కాడని నిలదీశాడు. బ్రాహ్మణుడు ఎలా ఉండాలో నిర్దేశించాడు. ఏలాంటి వారో నిర్వచించాడు.

జన్మరీత్యా బ్రాహ్మణుడై, ఆచార్య రీత్యా బిన్నంగా ప్రవర్తించేవాడని అన్నమయ్య సహించడు.

" ఆ రీతి బ్రాహ్మణుడ ననుటే కాని దేహము
కోరి యాచారమునకు గాలు పడు
పేరు వైష్ణవుడననే పెద్దరికమే కాని
సారమైన మనసులో జ్ఞానమే లేదు " 7-21

అని వివరించాడు.

### 4.3.2 కోమటి /వైశ్య :

చతుర్వర్ణాలలో వైశ్యులది తృతీయ స్థానం. ఒకప్పుడు వీరు వ్యవసాయం, గోపాలనంలో వుండేవారు. క్రమంగా వ్యాపారంలో స్థిర పడ్డారు. వైశ్యులు ఆర్జనాపరులై గొప్ప ధనికులుగా అన్నమయ్య కాలంలో కనిపిస్తారు. వారిది బేర సారాల ప్రవృత్తి. ఈ విషయాన్నే అన్నమయ్య

"కొలది పుణ్య పాపాలే కొంగు రొక్కములు వెట్టి
వెలదెంచి బేరమాడ వేగిరమే రారో " 8-170

అని చెప్పాడు.

పెద్దన వర్ణించిన అరునాస్పదపురంలో వీరి స్థితి ఆదర్శప్రాయంగా ఉంది. "అచట మేటి కిరాటుడు అలకాధిపతి నైన మునిసంచిమొదలిచ్చి మనుప గలరు".

అన్నమయ్య కాలం నాడు వ్యాపారాలకు సంఘాలు కూడా ఉండేవి. అంతరంగిక వ్యవహారాలలో వీరు స్వతంత్రులు. వీరిని నగరమువారు, పట్టణ స్వాములు అని కూడా చెప్పేవారు. వీరు దేశ విదేశాల వానిజ్యం కూడా చేసేవారు. (9-35) వారిలో కోటీశ్వరులు కూడా ఉండేవారు. వీరినే అన్నమయ్య 'కోటిక పడగెత్తు" (5-202) అని చెప్పాడు.

అన్నమయ్య వర్తకం చేసే వారిని కోమటి (15-28) బచ్చు (1-130) అంగడివారు (9-34) మొదలయిన పదాలతో వ్యవహరించాడు.

అన్నమయ్య " అంగడి వీది" (6-6) అని కూడా ప్రస్తావించాడు. ఆనాడు రాత్రిపూట కూడా వ్యాపారాలు సాగేవి. దీనినే అన్నమయ్య " అంగడి కెత్తిన దివ్వెలు " (1-1) అని కూడా చెప్పాడు.

వర్తకులు తమ వ్యాపారం కోసం రక్షక దళాన్ని కూడా పెట్టుకొనేవారు (11-135). వారిని అవసరమయితే రాజుకు సహయంగా పంపేవారు (15-29).

ఆచార సంప్రదాయాల పట్ల మక్కువ చూపే బ్రాహ్మణ వైశ్య కుటుంబాలలో నీరుల్లి, వెల్లుల్లి మొదలయిన వానిని వంటకాల్లో కాని, ఇతరత్రా గాని వాడరు. కాని ఆ వస్తువులు ఏలా ఉంటాయో చూద్దామనిగాని లేదా బలవంతంగానో సేవించిన వ్యక్తులు బాహటంగా తాము తిన్నామని చెప్పుకోవడానికి ఇష్ట పడరు. కాని ఈ వస్తువుల వాసనలు ఎదుటి వ్యక్తికి సులభంగా పట్టిస్తాయి. కనుక ఆయా వస్తువులు సేవించిన వారు నోరు మెదపక ఉండడం సహజం. ఆ విషయాన్నే అన్నమయ్య -

" ఉల్లి దిన్న కోమటూరక వున్నట్టు
జల్లెడ నావాలు జారి పోయినట్లు " 2-494

అని వివరించాడు.

**4.3.3 రెడ్డి / కాపు :**

ఆంధ్రప్రదేశంలో ప్రాబల్యం, ప్రాచుర్యం కలిగిన అగ్ర కులాల్లో రెడ్డి కులం ఒకటి. వ్యవసాయంపై ఆధారపడిన కులం. మద్రాసు ప్రెసిడెన్సీలో రెండు మిలియన్లు పైగా రెడ్లున్నట్లు 'థర్స్టన్' అంచనా. అనంతపురం గెజిటీర్‌లో రెడ్లు అధిక భూమి కలిగిన వారుగా, బ్రాహ్మణుల తర్వాత సమాజికాధికారులుగా పేర్కొనబడినారు. రెడ్డి పదానిక ప్రాచీణాంధ్ర శాసనాల్లో లభించే రూపాంతరాలు రటడ్లు, రట్టడి, రడి, రడ్డి , రెడ్డి అని ఉన్నాయి.

నేడు రెడ్డి-కాపు సమానార్థకాలు. పూర్వం రెడ్డి - కాపు పదాలు విభిన్న అర్థాలలో వాడబడినాయి. కోస్తా ప్రాంతంలో మాత్రం రెడ్లు, కాపులు వేర్వేరు కులాలు. ఒరిస్సాలో పట్నాయిక్‌లు, కర్ణాటకలో గౌడులు, ఆంధ్రదేశంలో గ్రామాల్లో రెడ్లది మీరేమికులమని ప్రశ్నిస్తే సాధారణంగా 'కాపోళ్లం' అనే సమాధానం లభిస్తుంది.

కాపు శబ్దానికి కాచి రక్షించువాడు అని అర్థం. నాయకుడై తన అండ చేరిన వారిని

రక్షించువాడు కాపు. వ్యవసాయాన్ని దొంగలబారి నుండి పశుల నుండి కాపుడువాడు కాపు. కొస్తా ప్రాంతంలో మాత్రం రెడ్లు, కాపులు వేర్వేరు కులాలు.

రెడ్లలో తెగలకూ, వడ్లలో తెగలకూ లెక్కలేదనే సామెత ఉంది. అయినా 'మున్నూట రెడ్లు' అనే మూకుమ్మడి లేక్క ఒకటుంది. ఆంధ్రదేశాన్ని పరిపాలించిన రెడ్డి రాజులు ప్రసిద్ధులు. రాయలసీమలో ఈ కులం వారిదే పై చేయి.

దేవుని పేరును తమ కులం పేరుతో జోడించుకొన వ్యవహరించడం నాటికీ నేటికీ అలవాటే. కానీ ఆ పేర్లతోనే స్వామిని సంబోధించడం అన్నమయ్య కీర్తనల్లో ప్రత్యేకత.

"తిమ్మరెడ్డి మాకు నిచ్చే దిష్టమైన పొలము
బొమ్మిరెడ్డి కప్పగించిపోదిసేసే పొలము" 10-52

"బొడ్లచెర్ల బొమ్మిరెడ్డి పొలమెల్ల జీడ వెట్టి
గడ్డ నుండి పైరు విత్తి కాచుకుండగా" 11-1-41

అని తెలియ జేశాడు.

తక్కువ కులం వారు అధికారంలోకి వస్తే ఎక్కువ జాతివారు సహించలేరు. ఈ విషయాన్నే అన్నమయ్య -

" కాపుటూరి మంగలోజు గడి మీదిరాజు కాగా
కాపులెల్లా పనిమాని కందినయట్లు " 11-2-31

అని చెప్పాడు.

పై పాటల్లో తిమ్మిరెడ్డి, తిమ్మడు, హనుమంతుడు, బొమ్మిరెడ్డి, బ్రహ్మరెడ్డి మొదలయిన ప్రయోగాలు స్వామినే ఉద్దేశిస్తున్నాయని వేరుగా చెప్పనవసరం లేదు.

**4.3.4. బోయ / నాయడు:**

అనంతపురం మండలంలో 'బోయలు' ఎక్కువ వారు కృష్ణదేవరాయలకు యుద్ధాలలో చాలా సహాయం చేసినట్లు ఆధారాలున్నాయి. పైగా అన్నమయ్య కాలం నాటికి 'బోయల' ఆధిక్యం అన్ని రంగాలలో ఉన్నట్లు ఉంది. మంకుతనం, మోటునివాసం, పగ సాధించే గుణం సిగ్గు బిడియం లేక పోవడం, అనేవి వారి గుణాలకు సబంధించినవి. అన్నమయ్య బోయితల సౌందర్యాన్ని, బోయిల ఆకారాన్ని తన ఆధ్యాత్మ శృంగార సంకీర్తనల్లో వివరించాడు.

"భోగేంద్ర శయమని బోయతి దివ్య
భోగాల మరిగిన బోయతి
పొదిగొన్న పెనుగొప్పు బోయతి మించు
బొదలిన గుబ్బల బోయతి
పొదల బూవుల చూచి బోయతి యంప
పొదిసలి చెరచెను బోయతి

పొడల గందపు మేని బోయతి పట్టి
పొడి కప్పురపు బూత బోయతి
పొడనైన హరి జూచి బోయతి నెడు
వుడుకు వేదురు గొన్న బోయతి
పొందైన రచనల బోయతి పతి
బొందక పొందిన బోయతి
పొందు లెరగని బోయతి రతి
బొందె వెంకట పతి బోయతి " 12-175

" మందబోయి రాండ్ల మనముపై దిట్టు కొంటూ
అంది పోక ముడి పిడినాడు కొంటాను
కిన్నెర కులుకుల కెరవి జారెడి గుబ్బ
చన్నుల మూయదు బోయ జవరాలు " 4-116

అని అన్నమయ్య బోయతల సౌదర్యాన్ని వర్ణించాడు. బోయ జవరాలి సౌందర్యాన్ని వర్ణిస్తూ ఆమె కిన్నెర వాయిస్తూ తన్మయత్వంతో తన పయ్యెదను కూడా సర్దుకోవడం లేదని ఒక భావనను ప్రకటించాడు.

అలాగే అన్నమయ్య బోయ నాయకుల వేష గుణాల్ని వర్ణించాడు.

" పొలసి మీసాల పెద్ద బోయ నాయకుడు
మలిగి వీపున గట్టీ మంకు బోయనాయకుడు
పొలము రాజై తిరిగే బోయ నాయడు
వెలయు మోటున నుండే వేట బోయనాయడు " 1-410

అన్నమయ్య బోయనాయకుని పేర రచించిన ఈ కీర్తన విష్ణుదేవుని దశావతార భావాన్ని వినోదంగా వర్ణిస్తూ ఉంది. బోయల యుద్ధాలలో మాత్రం లేరు. పొలం పనులు కూడా చేసేవారు.

**4.3.5 యాదవులు / గొల్ల :**

యాదవ శబ్ద వ్యుత్పత్తిన బట్టి, యాదవులను గోశాలల్లో పని చేసే శూద్రులుగా లేదా వైశ్యులుగా పండితులు పరిగణించారు. కాని వారు దివ్వ వంశ సంప్రదాయాన్ని బట్టి క్షత్రియులను, తెలుస్తూంది. యాదవులూ, నందులూ, గోపకులూ, చంద్రవంశ సంతతికి చెందినవారు. గొల్ల శబ్దానికి వ్యుత్పత్తి గోవులను మేపి పాలు, పెరుగు అమ్మి జీవించే వారుగా శబ్ద రత్నాకరంలో చెప్పబడింది.

గొల్లలకు శ్రీకృష్ణుడు కుల దైవం. వీరు తమ కులంలోనే శ్రీకృష్ణుడు పుట్టినట్లు నమ్ముతారు. శ్రీకృష్ణునికి భార్యలోనే కాకుండా గోపికలతో కూడా శాస్త్రోక్తంగా పెళ్లి జరిగిందనీ అట్లా గోపికలకు కృష్ణుడు వల్ల పుట్టిన బిడ్డలే గోవయాదవులని పిలువబడ్డారు. ఈ గోప యాదవులే ఎన్నో కులాలకు తెగలకు మూలపురుషులయ్యారు. గొల్ల వారిలో ఎర్ర గొల్లలు, ఆలలేక మేకల గొల్లలు, పూనలేక పూజ గొల్లలు, గంగిరెద్దుల గొల్లలు, గౌడ, కర్ల గొల్లలు, పాకనాటి గొల్లలు, రాచ గొల్లలు, పెద్దెటి

గొల్లలు, అని విభజించుకోవచ్చు. వీరిలో పూన లేక పూజ గొల్లలు శ్రేష్ఠమైనవాళ్లు. జానపద కథలలోని యాదవ రాజులలో సింహాద్రి రాజు సంతతివారు. వీరిలో దయ్యాల కులం, పెరికె లేక ముష్టి గొల్లలు, పాదపోతులగావాది, వదుగాయనులు అని మరలా ఉప కులాలుగా విభజించ వచ్చు.

గొల్లలు వెనుకబడిన తరగతుల వర్గానికి చెందినా సాంఘికంగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య కులాల తర్వాత వీరే అధికులు, రెడ్డి, వెలమ వంటి జాతులతో కలిసి అన్నం తింటారు. గొల్ల కులానికి ఇతర కొన్ని కులాలకు సంబంధాలు ఉన్నాయి. అవి: 1. యాదవ, బోయ, 2. గొల్ల, కురబ, 3. గొల్ల, దేశూరు.

తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనల్లో యాదవకుల ప్రశంస చాలా చోట్ల కనిపిస్తుంది.

కృష్ణుడు యాదవ కులంలో పెరగడం యాదవ స్త్రీలు మధుర భక్తి తన్మయులై మాధవుని వెంట పడడం దీనికి ప్రధాన కారణాలు.

యాదవులు పశు పోషణ వృత్తిలో కొనసాగినట్టు కూడా అన్నమయ్య సంకీర్తనలలో కనిపించే దాఖలాలు తెలియ జేస్తాయి. ఆంధ్ర దేశంలో యాదువులు ఒక కులంగా స్థిరపడి ప్రసిద్ధి వహించిడాన్ని "కులమున మొదలనే గొల్ల వారము " (3-310) అనే అన్నమయ్య ప్రయోగం సుస్పష్టం చేస్తుంది.

" వనము బెట్టినవాడు వాడకుండా నీరు పోసి
వెనచి కలుపు దీసిపెంచిన యట్లు
పసిడి గొల్లవాడు పచ్చిక పట్టున బసుల
తనియగ నిల్వ నిల్వి తానే మేపినట్టు " 7-109

పై కీర్తనలో యాదవులు చేసే పశుపోషణ విదిత మవుతుంది. తమ వృత్తికి వారు ఎంతగా న్యాయం చేసేవారో కూడా బోధపడుతుంది.

ఈలాగే అన్నమయ్య సంకీర్తనల్లో గొల్లవారికి సంబంధించి ఎన్నో వందల సంకీర్తనలున్నాయి. గొల్లెత (3-489) మంకుగొల్లది (26-593) అనే ప్రయోగాలు కనిపిస్తాయి.

**4.3.6 పంచములు :**

మన సమాజ వ్యవస్థలో చతుర్వర్ణాలు ప్రధానంగా పేర్కొనబడ్డాయి. వాటి కదనంగా మరో వర్ణం పేర్కోబడింది. వీరు ఈ నాలుగు వర్ణాల కన్నా భిన్నంగా ఉంటూ వీరిచేత నీచంగా చూడబడేవారు. పురబాహ్యులుగా, అస్పృశ్యులుగా పరిగణింపబడేవారు. సామాజిక చైతన్యము విశ్వరూపం ధరించే వరకు మొన్న మొన్నటి దాక వీరి దుస్థితి యథాపూర్వకంగా కొనసాగింది. సామాజకి చైతన్యం ఉన్న ఈ రోజుల్లో కూడా వీరి పూర్వ స్థితి ఛాయలు అక్కడక్కడ కనిపిస్తూనే ఉన్నాయి. మాల, మాదిగ వంటి జాతులు ఈ కోవకు జేరుతారు. అన్నమయ్య కాలంలో వీరి దుస్థితి మరీ దారుణంగా ఉండినట్టు తెలుస్తుంది.

"మెండైన బ్రాహ్మణుడు మెట్ట భూమి యొకటే
చండాలు డుంటేటి సరిభూమి యొకటే " 7-151

అని బ్రాహ్మణ, చండాలుర మధ్య అధిక న్యూనతలున్న నేపథ్యంలో అన్నమయ్య ఇటువంటి

సమానత్వాన్ని ప్రతిపాదించడం సాహసం. అలాగే

" మాల లేపము వంటిది మతి దగులు గామము

అలరి ముట్టు వంటిది అంటు గ్రోధము " 2-211

అని అన్నమయ్య కామ క్రోధాలను అధఃకరించి చెప్పడము, వాటిని హరిజనులతో సంబంధంపరచి చెప్పడం పరికిస్తే వారి దుస్థితి తేట తెల్లమవుతుంది.

పంచముల్ని చండాల (4-118), కసాయి (2-394), బోయ (13-149), మాల (5-9) మొదలగువదాలతో అన్నమయ్య వ్యవహరించాడు. వీరు నీచ కర్మలు చేస్తేవారు. వీరిలో కొందరు చోరులుగా ఉంటూ వేట గాల్లగా కూడా లూటీలు చేసేవారు. వీరిలో ఎవరయినా సకర్మలచే ప్రశస్తి కెక్కిన వేళ ఇతరులు కూడా గౌరవిస్తారు. తిరుమంగై ఆళ్వారు (11-3-146) ఈలాంటివాడే.

**4.3.7 ఎరుక / సోది :**

సోది అనే మాటకు శబ్దరత్నాకరం "రాగల మేలు, కీడులను గూర్చి చేసే ప్రసంగం" అని వివరించింది. సోది శోధన శబ్ద భవం కావచ్చు. శోధనమంటే అన్వేషించి సత్యాన్ని తెలుసుకోవడం. సోది చెప్పేవారు ఎరుకలు. ఎరుక అంటే జ్ఞానం. ఈ జ్ఞానం కలవరు సోదెలు. ఈ ఎరుకలు సంచార జీవులు. గ్రామాల్లో, వీధుల్లో, వాడల్లో తిరుగుతూ సోదె చెబుతుంటారు. వీరు భగవంతుని అనుగ్రహం వల్లనో లేదా ఎదుటివారి మనస్తత్వాన్ని బాగా ఆకళించుకొన్నవారు కావడం వల్లనో భూత భవిష్యత్ వర్తమానాలు చెబుతారు.

ఎరుకులు గుంటూరు, కృష్ణా, కడప, అనంతపురం జిల్లాల్లో ప్రధానంగా ఉన్నారు. వీరు ఎక్కువగా సంచారులు. వీరిని మద్రాసు ప్రాంతమందు కొరవలు, కొరబలు అంటున్నారు. ఎరుక చెప్పి ఈ జాతి స్త్రీలు బ్రతుకు తుంటారు. ఊరు ఎరుకలు, ఉప్పు ఎరుకలు, డబ్బా ఎరుకలు అని మూడు తెగలు. తమిళ, కన్నా, తెలుగు భాషల మిశ్రమ సంకర భాష వీరిది. వెంకటేశ్వరుడు లక్ష్మీదేవి వీరి ఆరాధ్య దైవాలు. తాళి బదులు నల్లపూసలు ధరిస్తారు. మిగతా తెగల వారికి వలె ఆటపాటలు, సంగీతం, తిరునాళ్ల వంటివి వీరికి లేవు.

సాధారణంగా లోకంలో ఎవరయినా తప్పిపోయినపుడు, సోదెలు చెప్పించుకోవడం అలవాటు. ఎరుకల వాళ్లు అంతఃపురాల్లో ప్రవేశించి సోదె చెబుతారు. శ్రీనివాస కళ్యాణంలో శ్రీ వేంకటేశ్వరుడు ఎరుకల సాని వేషం ధరించి అంతఃపురంలో ఉన్న ధరణీదేవికి సోదె చెప్పాడని ప్రసిద్ధి.

శ్రీనివాస కళ్యాణంలో ఎరుక కత్తె దగ్గర పద్మావతి జోస్యం చెప్పించు కోవడం ప్రసిద్ధిమైన విషయం. ఒక నాయిక వేంకటేశ్వరుని వలచింది. ఈ సోదెలో నాయిక స్వామివారి దివ్య మంగళాకారాన్ని పరిశీలించి సోదె చెప్పడం విశేషం. గోపికల్ని ప్రేమించాడని, పూతనను సంహరించాడని కాళియ సర్పాన్ని మర్దించాడని మొదలయిన జరిగిన అవతార ఘట్టాలను వివరించడం విశేషం ఈ విషయాన్నే అన్నమయ్య -

" ఎరుక చెప్పే నీ యిచ్చె యెల్లా నెరుగుదు

మెరుగైన హములిచ్చి మెచ్చవయ్య నన్ను

చేతికి కలపలము చెప్పే రావయ్య నీకు
ఘాతల బరాంగనల గాగిలింతువు
ఈతల గన్నుల మేలిటు చెప్పే రావయ్య
సూతకపు మానముల (?) చూడగల దికను
మోపి లక్షణాలు నీకు మోవ జేప్పేరావయ్య
చావనొక్కి రాకాసీ చను దాగితి
వావిరి నీ పాదముల వ్రాతల జయము చెప్పే
బాపి మడుగున నొక్క పాము దొక్కితివి
ఇంగితా కారపు భాగ్యమిటు చెప్పే నీవు రాన
సంగన మోహించి పాయక యున్నది
తంగన శ్రీ వేంకటేశ తలపు చెప్పే నన్ను
బొంగు గూడి యిట్టి పోవనేవయ్యా " 13-312

అని వివరించాడు.

అలాగే ఎరుక చెప్పించుకుంటే వారి గుట్టు రట్టవుతుందనే భావన (13-250) ఎరుకసైన నమ్మకం, విశ్వాసం (17-489) ఉన్నట్టు చెప్పాడు. వీరు నెమలీకలు తలకు కడతారు. తలపాగా ధరిస్తారు. ముఖానికి చుక్కలు చుక్కలుగా బొట్టులు పెట్టుకుంటారు.

**4.3.8 చెంచు :**

వీరిని నాలుగు రకాలుగా విభజించుకోవచ్చు. 1. అడవి చెంచులు, 2. దేవ చెంచులు, 3. బొంత చెంచులు, 4. కృష్ణ చెంచులు.

అడవి చెంచులు అడవిలోని తేనె, బంక, సారపప్పు, అడ్డాకులు మొదలైన అటవి ఉత్పత్తుల్ని సేకరించి అమ్మడమే కాక వాటిని ప్రధాన వృత్తిగా భావిస్తారు. దేవ చెంచులు ఆలయ సేవకులుగా విధి నిర్వహణ చేస్తారు. బొంత చెంచులు మందులు, మాకులు, మూలికలు సేకరించి అమ్ముకొని బ్రతుకు తుండేవారు. కృష్ణ చెంచులు వెదురు బుట్టలు అల్లి అమ్ముకోవడం చేతి పనులు ద్వారా జీవితం కొనసాగిస్తారు.

ఒకప్పుడు శ్రీశైలం కొండ మార్గం దుర్గమంగ ఉండడం మూలంగా వచ్చి వెళ్లే యాత్రికులను ఉయ్యాలలు కట్టి, దేవాలయ ప్రాంతానికి చేర్చి తిరిగి తీసికొని వెళ్లేవారే చెంచులు.

నెల్లూరు జిల్లాలో బెంట చెంచులు అనుజాతి వుంది. వీరికి తమిళనాడు లోని ఆర్కాటులోని 'ఇరుల' జాతి నెల్లూరు జిల్లాలోనే ఏనాది జాతి సన్నిహితులు. పొడవైన వెంట్రుకలు కలిగి ఆకులతో అల్లిన టోపీలను ధరించి, మోటు కత్తులు, అంబులు పిల్లులు ధరించి, కొండ గృహాల్లో నివసిస్తారు. శ్రీశైల ప్రాంత అడవులలో అహోబల, నల్లమల గిరి ప్రాంతాలలో వీరు కలదరు. ఆకులను నడుముకు చుట్టుకుంటారు. వెదురు బియ్యం వీరి ఆహారం. నల్లగా పొడవుగా సన్నగా ఉంగరాలు తిరిగిన

చింపిరి జుట్లు, మేక గడ్డాలు, బాగా మొలవని మీసాలు కలిగి ఉంటారు. చుంచు అనగా ఉంగరాలు తిరిగిన జుట్టు అని అర్థం.

వీరు అసత్యమాడరు. అతిథి సత్కారం చేస్తారు. ప్రతి గ్రామంలో అతిది గృహాలు కడతారు. పలుగు రాళ్లతో నిప్పును పుట్టిస్తారు. కుక్కలపై మక్కువ ఎక్కువ. ఎంతటి బరువు మూటనైనా నెత్తిపై పెట్టుకొని కొండలపై వేగంగా నడుస్తారు. ఆకలికి బాగా ఓర్చుకుంటారు. కొందరు స్త్రీలు పచ్చబొట్లను పొడిపించుకుంటారు. వీరి గ్రామాన్ని గూడెం అంటారు. ఒక్కొక్క గూడెంలో పది గుడిసులకు మించి ఉండవు. గుడిసెలు గుండ్రంగా ఉంటాయి. తేనెలు, మైనాలు, జింకకొమ్ములు, కృష్ణాజినాలు, చింతపండు మున్నగు వస్తువులను సేకరిస్తారు. వస్తు మార్పిడి పద్ధతిలో సరుకులను కొంటారు. ఎంత ఎత్తైన కొండలను గాని, చెట్లనుగాని, త్రాడు సహాయంతో అవలీలగా ఎగ బ్రాక గలరు. తేనెలను సేకరించెటపుడు త్రాటిని లాగుటకు బావ మరదులను తప్ప వేరెవరికి నమ్మరు. వీరిలో గోత్రాలు కలవు. అవి గుర్రం, అరటి, తోట, మేకల, గుండు ఇత్యాదులు. వీరి భాష తెలుగే. మట్టి పాత్రలు, కోళ్లు, మేకలు, పిల్లంబులు, గడ్డలు త్రవ్వే కర్రలు, చాప, బుట్టలు వీరి ఆస్తులు.

చెంచులు అడవులలో జీవించే ఒకానొక జాతి. వీరు నివసించే ప్రదేశాలకు చెంచు పల్లె, చెంచు గూడెం అని పేర్లు. ఈ జాతివారు ప్రధానంగా రాయలసీమలో కొంత భాగం, తెలంగాణా సీమల్లో కొంతభాగం వ్యాపించి ఉన్నారు.

చెంచులకు సంబంధించి ప్రధానంగా రెండు కథలున్నాయి. వేన చక్రవర్తి కుడికాలు నుండి విరూపిగా సృష్టింపబడిన నిషాదునికి పుట్టిన అడవి జాతులలో వీరొకకరు. ఇక రెండవది చెంచులకు అహోబలేశ్వరునికి ప్రగాఢ సంబంధం కలదని చెప్పడం. ఈ కథనం ప్రకారం ఓబలేశ్వరుడు ఎర్రగొల్ల జాతి కన్యను చెంచితగా భావించి వివాహ మాడాడు. చెంచెతలలో కురూపులుండడానికి ఓబలేశ్వరుని పెళ్లాడిన ఛెంచితయే కారణమని కొందరి కథనం. బలవంతంగా తనను వివాహ మాడినందుకు నిరసనగా చెంచితలలో అందగాళ్లు పుట్టుకూడదని శపించినట్లు కథం.

నిఘంటువుల్లో చెంచిత, చెంచెత, అనే పదాలకు ఒకనొక బోయ జాతిస్త్రీ, చెంచెత బోయలలో ఒక తెగ, చెంచు అంటే చెంచు జాతి మనిషి, కొండనగం, ఒక రకమైన చెట్టు అని అర్థాలు. చెంచుమల అంటే చెంచుకొండ, శ్రీశైలం, అహోబలం.

అన్నమయ్య సంకీర్తనల్లో ఈ చెంచుల ప్రసక్తి చాలా చోట్ల కనిపిస్తుంది. దీనికి ప్రధానంగా రెండు కారణాలున్నాయి. మొదటిది గ్రామీణుల విశ్వాసాన్ని గేయస్థం చేయడం. ఇక రెండవది అన్నమయ్య అహోబలంలో ఆదివన్ శఠగోప యతీంద్రుల వద్ద విద్యాభ్యాసం చేయడం వల్ల ఆ పరిసరాలలోనే, ఆ కథలలోనే, పరిచయం కలిగినవాడుకావడం. అందువల్లనే చెంచుల అలంకరణలు, మనోభావాలు అన్నమయ్య కీర్తనల్లో చోటు చేసుకున్నాయి.

నాయకుడు నాయిక దగ్గరకు దూతికను పంపాడు. పూవులు కానుకగా పంపాడు. నాయకుని పురాంగనాసక్తి నాయికకు కంటగింపు. నాయకుడు తన్ను కించపరచి నిర్లక్ష్యం చేశాడనే భావన దుర్భరమయింది. తాను చెంచు దాన్నని, అతని పూవులు తీసుకునే అర్హత లేనిదాన్నని తనకొప్పు సహజ పరిమళ భరిత మయింది కాబట్టి ఆ పూవులు ముడుచుకోవలసిన అవసరం లేదని

నాయకుడ్నే ముడుచుకొమ్మని చెప్పమని నాయక దూతికతో నిష్ఠూరంగా మాట్లాడింది. ఈ విషయాన్నే అన్నమయ్య -

"మొల్ల లేలె నాకు తన్నె ముడుచుకొమ్మనవెనే
జెల్ల పూవు కొప్పు తాపి చెంచుదానను" 4-108

అని వివరించాడు.

చెంచు జాతికి చెందిన ఒక నాయిక తన్ను నిష్ఠురగా పరిహాసిని, చెడ్డ మనసు కలిగిన దానిగా కించపరచుకుంటుంది. నాయకుణ్ణి నువు కూడా గొప్పవాడవనుకుంటున్నావా! ఆల దొడ్డి వాడవే అని దెప్ప పొడుస్తుంది. దాదాపు ఇద్దరమూ సమానమే అని విషయాన్నే అన్నమయ్య -

"చెడ్డ చెడ్డ మనసుల చెంచు వారము ఆల
దొడ్డి వాడ పోవయ్య దూళి కాళ్లరాక " 12-58

అని తెలియ జేశాడు.

చెంచుల వస్త్రాలు, మైపూతలు, ఆహారపుటలవాట్లు ఈ అన్నమయ్య

"కొంచెము మా కులము గుణము చెంచలము
చెంచెతతో నీకు నేల చెప్పువయ్య చలము
గదరు కస్తూరి మన్ను కమ్మని మైపూత
చెదరిన పట్టు నారచీరపాత
వదిలమైన పండు ఫలము మా మేత
ఇదివోనే యెవ్వరికి నేలయ్య రోత " 12-150

అనే కీర్తనలో తెలియ పరచాడు.

గిరిజనులలో చెంచులు పేర్కొనదిగినవారు. పారిటాకులను అచ్ఛాదనంగా ధరించేవారు. ఈకలతో అలంకరించుకునేవారు. జేగురుబొట్టు పెట్టు కొనేవారు. వెదురు బియ్యం, తారిబియ్యం వారి ఆహారం.

"అడవి చెంచెతలము అంతేసి నేరము
నడుమ నీ గోపికను నవ్వకుండేరా
పచ్చి కస్తూరి గమ్మెట్టు పారిటాకు చీరపట్టు
బచ్చెన పసిఁడి కాకి పైఁడి బొట్టు
వచ్చితివి వలచి మావాకిటికి నీవు నేఁడు
నచ్చులఁబురసతులు నవ్వకుండేరా
చిన్న పొదల మేడలు చిగురాకు గోడలు
మన్ను మొకములలోని మావాడలు

వున్నాఁడవు మా ఎద్ద నొంటి చుట్టరికమూఁ
నన్నే మెచ్చి నీన్నిందరు నవ్వకుండేఁ
జుంటి తేనె మా కూఁడు పొంపు-మాఁకులు మా తోడ
పంట కోవిల పాట మా ఫలుకు లీడు
పొంటరి శ్రీ వేంకటేశ కూడితివి నన్ను నేఁడు
నంటున గొల్ల సతులు వవ్వకుండేరా" 33-249

పై కీర్తన బట్టి చెంచులు అడవిలో ఉంటారని, పారిటాకులు వస్త్రాల్లుగా ధరిస్తారని తెలుస్తూంది. "చిన్ని పొదల మేడలు చిగురాకు గోడలు" అని అనడం వల్ల వారి ఇంటి పరిసరముకూడ అర్థమౌతుంది. వీరు జుంటు తేనెను ఎక్కువగా సేకరిస్తారు.

### 4.4 వృత్తి వ్యవస్థ :

వృత్తి అనే పదానికి నిఘంటువుల్లో జీవనోపాయం, బ్రతుకు, అసు ధారణ, ఉచ్ఛ్వాసం ఉజ్జీవనం, కాయకం, జీవనం, జీవం, జీవ వృత్తి, ప్రవర్తనం, ప్రవృత్తి, వర్తనం అనే అర్థాలున్నాయి.

మన దేశంలో గ్రామీణ ప్రజలకు జీవనాధారంగా ఉండే వృత్తులు అనేకం ఉన్నాయి. ఈ వృత్తులు మన దేశంలో అనేక శతాబ్దాలుగా పుట్టి పెరుగుతునాయి. ప్రజల్ల చాలా మంది కుల వృత్తుల్నే ఆదారంగా చేసుకొని బ్రతుకుతున్నారు.

### 4.4.1 అన్నమయ్య సంకీర్తనలలో వృత్తి :

అన్నమయ్య పాటలన్నీ స్థూలంగా ముఖ్యాత్మకాలు. అయితే నాటిల్లో వృత్త్యాత్మక సంకీర్తనలు కూడా ఉన్నాయి. అన్నమయ్య పండిత పామరుల వాగ్గేయకారుడు. పైగా భక్తి మత ప్రచారానికి కంకణం కట్టుకొన్నాడు. ఆకారణం వల్లనే తంబూరా చేత బట్టుకొని వాడ వాడలా తిరుగుతూ వారిని ఆకర్షించేటట్లు, అనురక్తి పెంచేటట్లు విషయాల్ని విధానాల్ని మలచుకొని రచనలు చేశాడు. అందువల అన్నమయ్య సంకీర్తనలో వృత్త్యాత్మక సంకీర్తనల కింత ప్రాధాన్యం కనిపిస్తుంది. వీటిలో ప్రధానంగా నేత, వైద్యం, వ్యవసాయ వృత్తులు చెరుతాయి.

అన్నమయ్య వృత్తులు ప్రధానంగా రెండు రకాలుగా విభజించుకోవచ్చు అవి - 1. స్థిర వృత్తులు, 2. చర వృత్తులు.

### 4.4.2 స్థిర వృత్తి :

ఒక్క చోట ఉండి వారి వారి వృత్తుల్ని సాగించేవర్గాన్ని స్థిర వృత్తులు అంటారు.

సంచరించి తమ వృత్తుల్ని సాగించి జీవనం గడుపుకొనే వార్నిని చరవృత్తి వారంటారు.

### 4.4.2.1 క్షేత్ర వృత్తి :

మనిషి జీవించడానికి కావలసిన్న అత్యవసరమయిన వృత్తులలో వ్యవసాయం క్షేత్రాత్మ ప్రధానమయిందే నేత వృత్తి. ఈ వృత్తికి ఈనాడే కాకుండా ఆనాడు కూడా కడప జిల్లాల్లోని పులంపేట

మొదలయ్యిన మండలాలు ప్రసిద్ధం. అంతే గాకుండా సంచార భక్తుడయిన అన్నమయ్య వివిధ ప్రదేశాలలో నేత వృత్తిని పరిశీలించి ఉండవచ్చు. అందువల్ల భక్తి మత ప్రచారానికి నేత వృత్తిని ఆసరా చేసుకొన్నాడు.

"వాడ వాడల వెంట పాడివో వాడివో
నీడ నుండి చీరలమ్మే నేత బేహారి
పంచ భూతములనెడి పలు వన్నె నూలు
చెంచలపు గంజివోసి చరి సేసి
కొంచెపు కండెల నూలి గణముల నేసి
మంచి మంచి చీరలమ్మే మారు బేహారి
మట మాయముల దనమగువ పసిడి నీరు
చిటి పొటి యలుకల జిలికించగా
కుటిలంపుఁజేతలు కుచ్చులుగా గట్టి
పటవాళి చీరలమ్మే బలు బేహారి
మచ్చిక కర్మమనేటి మైలు సంతలలోన
వెచ్చపు కర్మ ధనము వెలువ చేసి
పచ్చడాలుగాఁగుట్టిఁబలు వేంకటపతి
ఇచ్చకొలదుల నమ్మే ఇంటి బేహరి" 1-275

వన్నెనూలే, గంజిపోయడం, కొంచెపు కండెలు, పసిడి నీరు, పిలికించడం, కుచ్చులుగా కట్టడం, మైల సంతుల, వెలవ చేయడం, పచ్చడాలు కుట్టడం, మొదలయినవి నేత వృత్తికి సంబంధించిన అంశాలు. అన్నమయ్య పంచభూతాలు అనబడే పలు వన్నెనూలు వంటి వాటితో ఆరోపణ చేసి పచ్చడాలమ్మే నేత బేహారిగా వేంకటేశ్వరుని వర్ణించాడు. అలాగే రాట్నాలు గురించి "వమ్ముల రాట్నము నిలువక గుండ్రలు విల్చువా" (2-130) అని వివరించాడు.

### 4.4.2.2. వైద్య వృత్తి :

శరీరస్థ మర్మ ధర్మాల్ని (రోగాల) తెలిపే శాస్త్ర వైద్య శాస్త్రం. రోగాల్ని నివారించడానికి ఔషధాలు, అనుపానాలు, ఉపశాంతి కర పదార్థాలు ఆయుర్వేదంలో వున్నాయి. ఆయుర్వేదంలో భస్మాలు, లేహ్యాలు, చూర్ణాలు, రసాయనాలు, కషాయాలనేవి రోగ నివారకాలయిన మందులు. వేర్వేరు పదార్థాల్ని కలిపి నూరడం ద్వారా తయారు చేసేవి చూర్ణాలు. ఇది కారంగా వుంటుంది. పంచదార మొదలయిన పాకంతో కలిపి చేసేవి లేహ్యాలు. వృక్ష మూలాలు, తీగెలు మొదలయిన వాటిని నీటితో కలిపి మరిగించి చేసేవి కసాయలు. అన్నమయ్య సంకీర్తనల్లో వైద్య శాస్త్ర విషయాలెన్నో ఉన్నాయి. వాటికి ప్రధానంగా నాలుగు కారణాలు ఊహించడానికి వీలుంది. మొదటిది అన్నమయ్యకు ఆయుర్వేదానికి సంబంధించి పరిజ్ఞానం ఉండడం. రెండవది ప్రజలందరు గ్రాసవాసాల తరువాత

ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం. లోకంలో ఎవరి మాటలైనైనా వినకపోవచ్చు గాని వైద్యుని సలహాలు పాటించడం నాటికి, నేటికీ సమానం. వైద్యంలో ప్రధానంగా రెండు అంశాలున్నాయి. మొదటిది వైద్యుని మీద నమ్మకం లేకపోతే రోగం నయం కాదు. సరికదా ఇంకా కృంగిపోవడం సహజం. అందువల్ల అన్నమయ్య భవరోగ వైద్యుని గురించి విస్తరించి చెప్పాడు.

"వేద వేద్యులు వెదకేటి మందు
ఆది నంత్యము లేని మందు " 5-2

"సకల జీవుల కెల్లా సంజీవి యీ మందు
వెకలులై యిందరు సేవించరో యీ మందు" 1-468

"అన్నిటికి నిది పరమౌషధము
వెన్నుని నాయమే విషతౌషధము
చిత్త శాంతికిని శ్రీపతి నామమే
హత్తిన నిజ దివ్యౌషధము
మొత్తపు బంధ విమోచనంబునకు
చిత్తజగురుడే సిద్ధౌషధము " 11-1-63

"వేద మంత్రమిక నేల వేరు వెల్లంకులు నేల
పుడమి ధరుడు మాకు భోవ నౌషధము " 5-286

గ్రామీణులు ప్రకృతిలో సులభంగా దొరికే వస్తువుల్నే వైద్యంగా వాడతారు. అవి వేర్లు కావచ్చు, వెల్లంకులు కావచ్చు.

రెండవది వైద్యుడిచ్చే చూర్ణం, కాషాయాలకు సంబంధించింది :

దీనినే ఆయుర్వేదంలో వస్తు గుణ ప్రదీపకం అంటారు. వైద్యుడిచ్చే మందు పట్ల నమ్మకం కలిగి ఉండడం. ఇందులో భాగంగా అన్నమయ్య రకరకాల మందుల్ని ప్రస్తావించాడు.

"ఆడవి మందులు గషాయము నెల్ల వారు
కడగానక కొనగాను
లలిత రసములు తైలములు నెల్ల వారు
కలవారము గొనకును" 1-2

మూడవది విస్తరించి శ్రీహరి పాద తీర్థ మహిమ కీర్తించడం :

"శ్రీహరి పాద తీర్థమే చెడని మందు
మోహ పాశాల గోసి మోక్ష మిచ్చే మందు
కారమై కంటగించని కడు జల్లని మందు
నూరని కాచని యట్టి నున్నని మందు " అ.చరిత్ర : పీ. పుట. 35

నాల్గవది మందుకు సంబంధించి లోకంలో వుండే కొన్ని ప్రగాఢ విశ్వాసాల్ని చెప్పడం.

"పెల్లి (పెరటి?) చెట్టు మందుగాదు పెరిగి యెంత వుండినా పల్లదాననే నీకు బొత్తైతి నివుడా" 31-231

"మనసులోని నెప్పికి మందు లేదు" 13-196

వైద్యుడు పల్లెల్లో పట్టణాల్లో, సందులలో, గొందులలో, వీధులలో, పాడలలో తిరుగుతూ మందులమ్మినట్టు -

"కానరో కావరో మీరు కూరిమి మందు
పునికి మనికి కెల్ల కొక్కటే మందు" 5-140

అని తెలియ జేశాడు.

4.4.2.3 వ్యవసాయం :

భారత-దేశంలో ముఖ్య వృత్తి వ్యవసాయం. ఈ దేశంలోని అధిక జనాభా దీని మీదనే ఆదారపడి వుంది. గ్రామీణ జీవనానికి వ్యవసాయమే ఉపిరి అంటే అతిశయోక్తి కాదు. చరిత్రకు అందని కాలం మంచే భారత దేశంలో వ్యవసాయం కొనసాగుతుండడం సత్య దూరం కాదు. అందువల్ల మన ప్రాచీన కవులు కూడా తమ రచనల్లో అప్పుడప్పుడు అక్కడక్కడ సందర్భోచితంగా వ్యవసాయాన్ని ప్రస్తావించారు. తొలి తెలుగు వాగ్గేయకారుడైన అన్నమయ్య సంకీర్తనల్లో కూడా వ్యవసాయానికి సంబంధించిన సంగతులు విస్తృతంగా కనిపిస్తాయి.

అన్నమయ్య గ్రామం తాళ్లపాక. అక్కడి ప్రజల వృత్తి కూడా వ్యవసాయమే. అతడు పర్యటించిన పలు వైష్ణవ క్షేత్రాలు గ్రామాలు కావడం, అక్కడ కూడా వ్యవసాయమే జీవనోపాధిగా వుండడం నిర్లక్షించేందుకు వీలుకాని వాస్తవం. ఈ కారణాలు వల్ల అన్నమయ్యకు, వ్యవసాయానికి సంబంధించి కొద్దిగానో, గొప్పగానో శ్రవణమాత్రం పరిజ్ఞానం ఉండి తీరాలి. ఇది అతని సంకీర్తనల్లో అనేక చోట్ల రేఖామాత్రంగా గోచరిస్తూ ఉంది.

అన్నమయ్య తన కాలం నాటి వ్యవసాయం గురించి సవిస్తరంగా పూసగ్రుచ్చినట్లు తెలియ జేయలేదు. తను చెప్పదలచుకున్న విషయాలు గ్రహించవలసినవారు గ్రామీణులే కాబట్టి వారికి సులభంగా అర్థమయ్యే విధంగా చెప్పాలనుకున్నాడు. వారికి బాగా పరిచయమున్న ఉదాహరణలు చెప్పి బోధపరిస్తే చెప్పే విషయాలు సులభంగా వారిలోకి చొచ్చుకుపోతాయనుకున్నాడు. అందువల్ల వారు బాగా తాదాత్మ్యం చెందిన, వ్యవసాయానికి సంబంధించిన ఉదాహరణలు ఎంపిక చేసుకున్నాడు. వాటిని సందర్భోచితంగా వాడాడు. అంటే అన్నమయ్య చెప్పిన వ్యాసాయిక విషయాలు ప్రధాన విషయాన్ని బోధపరిచేందుకు వుద్దేశింపబడినవే కాని ప్రధాన విషయాలు కావు అని అభిప్రాయం. మచ్చుకు ఈ క్రింది కీర్తన పరిశీల్యం -

"పంటల భాగ్యులు వీరాబాహు వ్యవసాయులు
అంటి ముట్టి యుట్లఁగా పాడుదురు ఘనులు
పొత్తుల పాప మనేటి పొడు నతికి వేసి

చిత్తమని యెడు చేను చేనుగా దున్ని
మత్తిలి శాంతమనే వాన పదనుగా
విత్తుదురు హరి భక్తి వివేకులు
కామ క్రోధాదులనే కలుపు దవ్వివేసి
వేమరు వైరాగ్యమనే వెలుఁగు వెట్టి
దోమటి నాచార విధుల మెరువుల వేసి
వోము చున్నారు జ్ఞానపుఁబైరుద్యోగ జనులు
యెందు చూచిన శ్రీ వేంకటేశుఁడున్నాఁడనియెడి
అందిన చేసి పంటలనుభవించి
సందడించి తమ వంటి శరణాగతులుఁదాము
గొంది నిముడు కొందరు గురుకృపజనులు " 9-70

కృషి జీవనానికి సంబంధించిన అన్నమయ్య ప్రయోగాలను ఆధారం చేసుకొని నాటి వ్యవసాయ స్వరూప చిత్రాన్ని ఊహించేందుకు వీలుంది.

అన్నమయ్య పొలము శబ్దాన్ని విరివిగా ప్రయోగించడం వల్ల ఆనాడు సాగుకు కావలసినంత పొలము అందుబాటులో ఉండేదని తెలుస్తూ వుంది.

" తిమ్మిరెడ్డి మాకు నిచ్చె దిష్టమైన పొలము
బొమ్మిరెడ్డి కప్పగించి పోది సేసెఁబొలము " 10-52

" ఉండనుండ మోహములు వూటనీట చెలములు " 33-324

" భజన నిలిచితి భూపతి చెరువు కాడను " 4-40

అని అన్నమయ్య ప్రయోగించడం వల్ల ఊట నీటి చెలమలు, చెరువులు నాటి చెప్పుకోదగ్గ నీటి వనరులు అని తెలుస్తూ ఉంది.

" పొత్తుల పాపమనేటి పోడునఱకి వేసి
చిత్తమనియెడు చేను చేనుగా దున్ని " 9-70

అని

" దుక్కిగా మరుఁడు గోళ్ల దున్నించెననగా " 4-122

అని

" మత్తిలి శాంతమనే మంచి వానపదనున " 9-70

అని తెలయి జేయడంతో పొలంలో ఉండే పోడును నరికి వేసి చదరం చేసే వారని, దున్ని దుక్కి చేసేవారని, వర్షం పదును పడిన వెంటనే విత్తనాలు విత్తేవారని తెలుస్తూ వుంది. ఇలా విత్తడం

చేను సాగుకు సంబంధించింది. నీటి యెద్దడి పరిస్థితిలో మడిసాగులో కూడా కొన్ని ప్రాంతాల్లో ఇలా విత్తడం కనిపిస్తుంది. పల్లపు ప్రాంతంలోని మల్లను సిద్ధం చేసి నారు పోస్తారు. అది తగిన ఎత్తు ఎదిగేక దాన్ని తీసుక వెళ్లి వేరు మళ్లలో నాటుతారు. ఇది అన్నమయ్య కాలంలో కూడా జరిగేది అనడానికి -

"లావుగా విప్రసాద తులసి నారు పోసున్నది " 6-102

అనే అన్నమయ్య ప్రయోగమే నిదర్శనం.

"పేనచి కలుపు దీసి పెంచినయట్లు " 7-109

బాగా పండిన పంటను కోసి కుప్పలు పెట్టడం పరిపాటి. అయితే అన్నమయ్య సంకీర్తనల్లో దీనికి సంబంధించిన ప్రయోగం నా చూపు కందలేదు. అలాంటి పదజాలాన్ని ప్రయోగించే అవసరం, అవకాశం ఆయనకు తారసిల్లి ఉండక పోవచ్చు.

"నుటిపిరి పాపములన్నియు నుగ్గుగ నిటుతూర్పెత్తిరి " 3-368

అనడం వలన ఆనాటి కుప్ప నూర్పిడ్ల ధాన్యాల్ని తూర్పెత్తడం గోచరమైతాయి.

"ఎద్దు బండి కంటి సంది సీఁగేము " 1-73

అనే ప్రయోగం వల్ల ధాన్యం రవాణాకు ఎరువు మొదలయిన వాటిని పొలానికి తోలేందుకు ఎద్దు బండ్లనుపయోగించే వారని స్పష్టమౌతుంది.

ధాన్యాన్ని భద్రపరచేందుకు గాదులుపయోగించేవారనేందుకు -

"పంచమహా పాతకాలఁ బైరు విత్తు దేహాల
కంచపు గోలచులుగా గాదెలుఁబోసి " 11-2-10

అనే ప్రయోగమే ఆధారం

'గోనెల కొత్తలు ' (10-60) అనే ప్రయోగం వల్ల నాటి గోనెల ఉపయోగం తెలయవస్తూ ఉంది.

"సంతలే చొచ్చితి గాని సరుకు గానైతి" 2-27

అనడం సంతలే నాటి ధాన్య విక్రయ కేంద్రాలని తెలుస్తూవుంది.

ఆనాడు ఏఏ పంటలు పండేవో తులుసకునేందుకు కూడా అన్నమయ్య కీర్తనల్లో ఆధారాలు కనిపిస్తాయి.

"గంపెఁడుముక దినఁగా సొక్క వరిగింజ
తెంపునఁగలసితే తెలియ నెట్టు వచ్చు " 2-494
చ్ఛట్టి వరి గురుమతో జొన్న గింజ సరిదూఁగు " 3-14
దొంటి పైసలు గొలిచినటి దాపమెల పాయను " 4-171
[illegible] 1-256

"గయ్యాళి రతి గన్నదె కంది కుదుమన్న మాట " 13-261
"నువ్వులు జిటి బెల్లాలు నున్నని చిమ్మిలులు " 1-256
"చెక్కని మెత్తని తూఁట చెఱకులును " 1-256
"ఆయనాయ నీమాట లల్లములు బెల్లములు " 15-73
"జల్లెడ నావాలు జారిపోయినట్టు " 2-494
"ఉల్లి దిన్న కోమటూరక వున్నట్టు " 2-494

వీటిని బట్టి వరి, జొన్న, పెసర, శనగ, కంది, నువ్వు, చెఱకు, అల్లం, ఆవాలు, ఉల్లి మొదలైన పంటలు పండించేవారని తెలుస్తూ వుంది. మిరియాలు, ఏలకులు, చారపప్పు వంటివి కూడా వాడకంలో ఉండేట్టు తెలుస్తాంది. టెంకాయలు, నిమ్మకాయలు కూడా ఆనాడు బాగా దొరికేవి. నాటి గ్రామాల్లో పాడి పుష్కలంగా ఉండేదని

"వని వడి గొల్లవాఁడు పచ్చిక పట్టునఁబసుల
తనియఁగ నిల్పి నిల్పి తానే మేపినట్టు
కన్నతల్లి బిడ్డలకు కాచుక వెన్నయుఁబాలు
నన్నముసిడి రక్షించి నటు వలెను " 7-109

అనడం వల్ల తెలుస్తూంది.

" మేటికుఁటుచువాఁడు మెడమీఁది గొడ్డలి " 12-182
"గడ్డ పార మింగితే నాఁకలి దీరీనా " 1-177

అనే ప్రయోగాల వల్ల గొడ్డలి, గడ్డపార, వంటి కొరముట్టు వాడకంలో ఉండేవని స్పష్టమౌతుంది.

ఈ విధంగా అన్నమయ్య సంకీర్తనల్లో అగుపించే కృషి జీవన పరమైన అంశాలను ఒకటిగా కలుపుకొని చూస్తే నాటి వ్యవసాయం సాగుపద్ధతి పండించిన పంటలు, వాడిన పనిముట్ల ఊహించుకోడానికి వీలౌతుంది. పరిశీలిస్తే నాటి వ్యవసాయానికి నేటి వ్యవసాయానికి మౌళికమైన మార్పేదీ కనిపించదు.

వైజ్ఞానిక సాంకేతిక అభివృద్ధి వల్ల సాగు పద్ధతిలో గణనీయమైన మార్పులు వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. అన్నమయ్య కేవల పారమార్థిక చింతనా పరుడైన సమకాలీన అంశాలకు స్పందించి తన కాలం నాటి కృషి జీవన విశేషాలను భద్రపరచి మనకందించిన మహనీయుడనడం నిర్వివాదాంశం.

**4.4.2.4 ఊడిగం / వెట్టి / సాకిరి :**

పొట్టకు పట్టెడు కూడు కూడా నోచుకోని పరిస్థితిలో అన్నం కోసం అన్యులను ఆశ్రయించడం జరగుతుంది. వారు చెప్పిన పనులను భయ భక్తులతో చేసి పెట్టడం తప్పదు. చెప్పిందల్లా చేస్తూ ఇచ్చిన దానితో తృప్తిపడడం ఊడిగ మనిపించుకుంటుంది. ఇది ప్రధాన వృత్తుల్లో చేరక పోయినా అన్నిచోట్ల అన్ని కాలాల్లోనూ కనిపిస్తూంది. అన్నమయ్య సంకీర్తనల్లో ఊడిగానికి సంబంధించి అనేక పద ప్రయోగా కనబడతాయి.

ఊడిగం లనే మాట శృంగార సంకీర్తనలలోనే కనబడుతుంది. అలాగే 'వెట్టి' అనేది ఆధ్యాత్మ సంకీర్తనలతోనే కనబడుతుంది. సాకిరి అనే పదం అధ్యాత్మ శృంగార సంకీర్తనలు రెండింటిలోనూ కనబడుతుంది.

" వూడిగపు వారి మేను లొరసే నిన్నంటాను
యేడలేని యానలు నీవేల పెట్టేవు
యీడనే శ్రీ వేంకటేశ యేలితివి నన్ను నేఁడు
జాడదప్పకుండా నాతో సరసమాడేవు " 30-215

అని వూడిగపువారి ప్రసక్తి చేశాడు. సేవచేయడమే యిందులోని విశేషం. అలాగే ఊడిగం వారిని గూర్చి

"పూని పూడిగేల వారు పొంచి వాకిట నుండిరి " 15-278
"మేర మీర పూడిగపు వారి మీద నింద గట్టి " 31-289
" అమరఁగ నూడిగపు అంగన వాయీడను " 13-397
"పూడిగపు వారి మేనులొరసి నిన్నంటాను " 30-215

అని వివరించాడు.

వెట్టిబంట్లు గూర్చి అన్నమయ్య
"పుట్టగందరి కొకటే భూమిలో యేలికలును
వెట్టి బంట్లుఁ గొందరై వీఁగు దురింతే " 3-14

అని తెలియ జేశాడు. తిండి తింటూ పన్నిని చేయనివారు వెట్టిబంట్లు కావచ్చు. లేదా వెట్టి చాకిరి చేసే 'బంటులు' కావచ్చు.

ఇచ్చిన దానిలో తృప్తిపడి ఊరకే పనిచేస్తూంటారు. వారికి మరీ పనులు ఎక్కువయినవుడు ఆచట నుండి తప్పించుకొని పారిపోవటం సహజం. ఈ విషయాన్నే అన్నమయ్య -

" ఒట్టిన మోపులు మోవ నోవక వూరు విడిచి
వెట్టివాడు పారిపోగా వెదకినట్టు " 11-2-31

అని తెలియ జేశాడు.

అలాగే 'సాకిరి' గురించి ఈ క్రింది కీర్తన పరిశీల్యం -
" బలువుడ నందు మీద పనిగొని నోపుదుపు
చలివాసి మమ్మేల సాకిరి పెట్టేవు " 15-223

**4.4.2.5 కమ్మరి / కంసాలి :**

కంసాలి అంటే బంగారు పనిచేసే ఒక తెగ. స్వర్ణగార జాతి, కమసాలి, కంసాలి, కంసాల అంటే బంగారు పనిచేసేవాడు. స్వర్ణకారుడు అని అర్థం. కాని కోస్తా విజయనగరం, శ్రీకాకుళం

ప్రాంతమున ఎఱ్ఱంగిని కూడా కంసాలి అనే పిలుస్తారు.

" ఇక లేక యెదరికి యినుమడి చేవారికి
తన తగర మడున దడవయ్యీనా " 8-61

అని అన్నమయ్య తెలియ జేశాడు.

**4.4.2.6** కుమ్మరం :

అనాగరిక జాతి నాగరిక జాతిగా స్థిరపడిన రోజుల్లో సమకూర్చుకోన్న వస్తు సంపదలో కుండ ఒకటి. కుండలు తయారు చేయడం వల్ల వీరిని కుమ్మర వారంటారు. ఇప్పటికి కూడా పల్లెల్లో కుండల్ని గంపల్లో తీసుకొని పోయి అమ్ముతుంటారు. వచ్చిన బెత్తంతో ఆపూట పొట్ట పోషణ చేసుకుంటారు.

చిన్నతనంలో పిల్లలు ఆడుకోవడానికి చేసే మట్టి బొమ్మలు, పెళ్లిళ్లలో అయిరేణి కుండలు, మరణానంతరం అపర క్రియలు చేయడానికి కుండలే అవసరం. ప్రత్యేకించి తిరుమలలో రోజా ప్రసాదాలకు కొత్త కుండల్ని వాడడం, ప్రసాదం 'ఓటు' లో ఇవ్వడం ఆనవాయితీ. అన్నమయ్య సంకీర్తనల్లో కుమ్మరి వారి ప్రసక్తి చాలా చోట్ల కనిపిస్తుంది.

తిరుమలకు వెళ్లె కాలినడక దారిలో తలయేరుగుండు దాటిన తరువాత కుమ్మర మండపము ఒకటి ఉంది. అది నేడు పాడయినది. అక్కడి రాళ్లు మెట్లకు, ప్రక్క గోడ రాళ్లుగా మారాయి. ఆ రాళ్ల మీద 'కురువరతినంబి ' కథా శిల్పాలున్నాయి.

ఒక కుమ్మరి స్వామికి ప్రతిరోజూ వంట కుండలు చేసి అర్పించి, వచ్చిన బత్తెంతో జీవించేవాడు. ప్రతి రోజు పని ఎక్కువయినందువల్ల అతనికి స్వామి దర్శనము తరచుగా లభించేది కాదు. కొయ్యతో శ్రీనివాస మూర్తిని చేయించి అతడు కుండలు చేయగా మిగిలిన మట్టితో పూవులుగా తయారుచేసి స్వామిని పూజించేవాడు. తొండమానుడనే రాజు ప్రతిరోజు స్వామికి బంగారు పూలతో మొదట పూజ జరుపుతుండేవాడు. ఒకనాడు రాజు స్వామి పాదాలపై అర్పించిన బంగారు పూవులు ఒక ప్రక్కగా జారి వున్నాయి. అంతే గాకుండా మట్టిపూలు శ్రీపాదములపై ఉన్నాయి. రాజు చూచి విచారించాగా కుమ్మరి తనయుడు అర్పించిన పూలుగా తెలిసింది. రాజు 'కురువరతి నంబి' ని దర్శించి తనకట్టి యోగ్యత ప్రసాదించమని అర్థించాడు. రాజు అనే అహంకారం తొలగించుకొన్నాడు. స్వామి సాన్నిధ్యం చేరుకున్నాయి. ఈ కరువరతినంబిని గూర్చి అన్నయ్య ఒక కీర్తనలో -

" కుమ్మర దాసుడైన కురువరతి నంబి
యిమ్మన్న వరములెల్లా యిచ్చినవాడు " 5-93

అని కీర్తించాడు.

గ్రామీణుల మనస్తత్వ స్వభావాన్ని తలపించే ఈ క్రింది కీర్తన పరిశీలించతగింది.

"కుమ్మరి వాడు లేక కుండ దాబుట్టునా
నెమ్మి నీవు వుట్టించకనే నేనే పుట్టితినా " 2-130

అలాగే

"కుమ్మరికి నాక యేడు గుదియ కొకనాడవును " 1-64

రాజ్యానికి రాజే అయినా కులం మాత్రం కుమ్మరే కదా అనే విషయాన్ని అన్నమయ్య

"ధర జక్రి వైతే గుమ్మర వాడవా కాదే " 27-487

అని తెలియ జేశాడు. ఇందులో చక్రం తిప్పేవారి ప్రసక్తి వుంది. చక్రం తిప్పడమంటే రాజనీతి చాతుర్యాలు తెలిసిన వాడన్నమాట. పైగా ఇదొక సంవాద గీతం. చక్రం ధరించిన వాడనని శౌరి చెబితే, కుమ్మరివాడవా అని దెప్పి పొడుపు.

**4.4.2.7 చాకలి :**

మానవుడు అనాగరిక జాతి నుండి నాగరిక జాతిగా స్థిరపడిన రోజుల్లో సమకూర్చుకొన్న నిత్యావసర వస్తువుల్లో వస్త్రాలు ప్రధానమయినవి. ప్రాచీన కాలం నుండి బట్టలు ఉతకడానికి ప్రత్యేకంగా ఒక వృత్తి వాళ్లున్నారు. వీరిని వృత్తిరీత్యా చాకలి వాళ్లు అంటారు. వీరు ప్రతిదినం ఇంటింటికి పోయి మైల బట్టలు మూటలో కుట్టకొని 'రేవు' కు వెళ్లి ఉతికి, అక్కడే ఆర వేస్తారు. మరల ఎవరి బట్టలు వారికి అప్పగిస్తారు. ఈ విధంగా ఒక్కొక్క చాకలి కుటుంబానికి ఊర్లో వాళ్ల ఎన్నో ఇళ్లు వృత్తిపరంగా ఉంటాయి. కొన్ని వందల బట్టలను ప్రతిరోజూ ఉతకడం మరల ఎవరివి వారికి మూటగా కట్టి ఒకటి కూడా అటు ఇటు పోకుండా అప్పగించడమనేది జ్ఞాపక శక్తికి సంబంధించిన అంశం. అందుకే "చదువుకున్నవాని కన్న చాకలోడు నయం" అనే మాట సామెతగా వ్యాపించింది.

నిఘంటువుల్లో 'చాకల' అనే మాటకు చాకి, బట్టలు ఉతికి జీవించే జాతి, చాకలత, చాకిత, రజక, దూలికల్లో ఒకటి, చాకలిది, చాకలస్త్రీ, చాకలి చాకి, చాకలవాడు, చాకలివాడు, రజకుడు అనే అర్థాలున్నాయి. వీరిని రజకులని కూడా అంటారు.

ఒక చోట వస్తువు వేసి మరచిపోయి మరొక చోట వెతికే ప్రయత్నాన్ని అన్నమయ్య -

"కోక చాకి యింట వేసి కొక్కి రాల వెంటబోతే
ఆకడ పురుషార్ధ మందీనా జీవుడు " 8-175

అని చెప్పాడు. అలాగే వృత్తిరీత్యా చెప్పే సంకీర్తనలో

"పైకొని నేఁబిలువగ పులుకఁగ వచ్చేవు
చాకలివాఁడవు ముంచ వద్దా నీవు (?) " 27-20

అని తెలియ జేశాడు.

**4.4.2.8 తలారులు :**

ప్రాచీన కాలంలో గ్రమాల్లో వీరికి ప్రాధాన్యం ఉండేది. ప్రతి గ్రామానికి ఒక తోటి, తలార్లు అనే వాళ్లుంటారు. దొంగతనాలు మొదలయిన నేరాలు జరుగకుండా రాత్రులలో వీధుల్లో తిరుగుతూ కావలి కాచే వాళ్లను 'తలారులు' అంటారు. వీరిని కొన్ని ప్రాంతాల్లో 'బారికి' అని కూడా అంటారు. ఊరి పెద్దలు చిన్న చిన్న సభలు ఏర్పాటు చేసుకోవాలన్నా, పండగ చేయాలన్నా గ్రామ ప్రజలందరూ

ఒక చోటికి రావాలి అని తలారి దండోరా వేస్తాడు.

నిఘంటువుల్లో తలారి అంటే తలవరి, అరెకుడు, అరక్షకుడు, తలయారి, కావాలి కచేవాడు అనే అర్థాలు ఉన్నాయి. 'స్థలవారః తలారో తలారి' అని సంస్కృత వాక్యం. ముఖ్యంగా వీరి వృత్తి గ్రామ రక్షణ. ఈ తలారుల గురించి అన్నమయ్య

"కాయమనే వూరికి గంతలు తొమ్మిది యాయ
పాయక తిరుగాడేరు పాపపు తలారులు" 1-487

అని తెలియ జేవాడు.

**4.4.2.9 మంగలి :**

ఇది ప్రాచీన కాలం నుండి ఉన్న వృత్తి. వీరినే నాయీ బ్రాహ్మణులని కూడా అంటారు. వృత్తి పరంగా గ్రామంలోని ఇళ్లను పంచుకొని వృత్తి జనులు క్షురకర్మ (క్షౌరం) నిర్వర్తించేవారు మంగలివారు. క్షురకర్మకాకుండా వాయిద్యాలు కూడా వాయిస్తారు. మంగళ వారాన్ని క్షురకర్మకు పనికి రాని రోజుగా నేటికి పాటిస్తున్నారు. మంగళ వారాన్ని క్షురకర్మకు పనికి రాని రోజుగా నేటికీ పాటిస్తున్నారు.

తమ వృత్తికి సంబంధించిన కత్తెర, దువ్వెన, అద్దం, గోరుగల్లు, (గోర్లు తీసుకొనే సాధనం) (కత్తి, సల్పు) (సానబట్టే నునుపయిన చిన్నరాయి) మొదలయిన పరికరాలను మంగలివారు తోలు పెట్టెలో అమర్చుకుంటారు. దీన్ని వారు మంగలి పెట్టె (Barbers Kit) గా పేర్కొంటారు. ఈ పెట్టెను గ్రామాల్లో చర్మకారులయిన మాదిగలు తయారు చేసి ఇస్తారు. ఈ పెట్టెను పట్టుకొని గ్రమాల్లో తమ ఆసాముల ఇళ్లకే మంగలివారు వెళ్లి క్షురకర్మ చేసి వస్తారు. తాళ్లపాక అన్నమయ్య మంగలి వృత్తిని ఉద్దేశించి

" కావుటూరి మంగలోజుగడి మీఁద రాజు గాఁగ
కాపులెల్లాఁబనిమాని కందిన యట్టు
ఆడు లేక నేఁబోయి హరిఁగొలువఁగనా
పాపము లెవ్వరి పంచ పాలయ్యానో తాము " 11-2-31

అని చెప్పాడు.

**4.4.2.10 విప్ర వినోది :**

విప్రవినోది అనే మాటకు విప్ర గృహాలలో వినోదం కలిగించేవాడు లేదా విప్రులలో వినోదం కలింగచే ప్రవృత్తి కలిగినవాడని చెప్పడానికి వీలుంది. ప్రాచీన కాలంలో మంత్రి సైన్యాధి పత్యం లాగే సంభలో వినోదం కలిగించేవాడు కూడా తరతరాలుగా రాజును ఆశ్రయిస్తూ బ్రతుకుతూ ఉన్నందువల్ల వీరు ఒక ప్రత్యేక కులంగా పేర్కొనబడ్డారు. ఏమయినా వినోదం కలిగిస్తూ అందరినీ సంతోషపెట్టడం వీరి వంతయింది.

సదాశివరాయల కాలం నాటి క్రీ.శ. 1547 సంవత్సరం శాసనంలో మొట్టమొదటి 'విప్రవినోది'

అనేమాట కనిపిస్తుంది. విప్రవినోది వల్లభయ్య క్రీ.శ. 1500 విప్రవినోది మల్ల క్రీ.శ. 1552, విప్రవినోది పెదకేశవయ్య క్రీ.శ 1552, పేర్లు ఆనాటి శాసనాలలో ఉన్నాయి. ఇవే గాక క్రీ.వ 1554, 1555, 1556, 1558, 1559 కాలం నాటి శాసనాలోను విప్రవినోది అనే మాట విరివిగా వాడడం జరిగింది. రాజులు విప్రవినోదుల్ని బాగా సత్కరించే వారనడానికి ఇవన్ని సాక్ష్యాలు. సదాశివరాయలకు పూర్వుడయిన అన్నమయ్య -

"అంచెల విప్రవినోధియై తిరిగేటివాడ " 30-112

అని విప్రవినోదుల్ని తెలియ జేశాడు.

**4.4.2.11 పశువుల కాపరి :**

వ్యవసాయానికి ముఖ్యంగా తోడ్పడేవి పశువులు. నాగలకీ, మోటకూ, బండికే గాక, వ్యవసాయంలోని అడుగడుగునా పశువుల అవసరం ఏర్పడుతుంది. ఈ పశువుల పోషించడం కూడా గ్రామాలకు సంబంధించి నంత వరకు ఒక వృత్తి పరమయిన విషయమే . ఈ వృత్తి పోషకులు ఒకరకంగా 'గొల్లలు' అని వ్యవహరింపబడే యాదవ జాతివారు అవి చెప్పుకోవచ్చు. ఆవులు, ఎద్దులు, దున్నపోతులతోపాటు గొర్రెలు, మేకలను కూడా వీరు పోషించి పాలు, పెరుగులను అమ్మి, పాడి పరిశ్రమలో పాలుపంచుకుంటారు. వీరిని అన్నమయ్య -

"మందలోని నున్న నేము మాపటంతఁగానిరాము
విందుపడఁగొంగు వట్టి తియ్యకు వయ్యి
పొంది ఆవులు దూడలుఁబొలానఁగలసుఁజేసు
అందాఁకా నీవు మా యింటి యాడనుండవయ్య" 17-273

అని చెప్పాడు.

అలాగే

" కాఁగెడు పెరుగు చాడెకవ్వముతోఁబొడిచి
లేఁగల దోలుకొని అలిగి పోయీని " 1-122
పాల వారి పిన్న దాని బలిమిఁపెండ్లి సేయఁగ
నాలఁగాచే శ్రీకృష్ణునికే నడిగేరు" 18-61

పై కీర్తనలో లేగలు దోలుకని, అలగాచుట అనే పదాలు కనిపిస్తాయి.

**4.4.2.12 వడ్డివారు :**

వీరు శ్రమైక జీవనంలో ఒకరు. ప్రతిరోజు కాయకష్టంతో పొట్ట పోషించుకొనేవారు. వీరు ఎక్కువగా రాళ్లను కొడతారు. బావులు కూడా త్రవ్వుతారు. రాయలసీమ ప్రాంతంలో వీరు ఎక్కువగా నివసిస్తున్నారు. వీరికి రాతిపనివారు, మట్టిపనివారు అని మరొక పేరు ఉంది.

వడ్డె అనే మాటకు రాతిపనివాడు, అశ్మకుట్టకుడు, కాసీడు, కాసె, కాసేవాడు, కటుడు,

అనే అర్థాలు పర్యాయపద నిఘంటువులో చెప్పబడ్డాయి. వడ్డె వారిని గూర్చి అన్నమయ్య

"మొదల జీవుఁడొక్కడే మోపులొయ్యఁదగులు
వదలని బంధములు వడ్డి వారెఁదగులు" 1-471

అని తెలియ జేశాడు.

**4.4.3. చర వృత్తులు :**

**4.4.3.1. ఉప్పర / ఉప్పమ్మేవాడు :**

షడ్రసాలలో లవనం ఒకటి. రుచికి చాల ముఖ్యమయినది ఉప్పు. రకరకాల ఆహార పదార్థాల్ని తయారు చేయడానికి ఉప్పు అవసరం. ప్రతి మానవుని మనుగుడకు ఆహారం అవసరం. మానవుని ఆహార పదార్థాల్లో ఉప్పు తప్పనిసరిగా ఉండి తీరవలసిందే. "ఉప్పు లేని తిండి ఊనంబు రుచులకు" అని వేమన కూడా అన్నాడు. "లక్షాధికారైన లవణ మన్నమొ గాని మెరుగు బంగారంబు మ్రింగబోడు" అని నరసింహ శతకకారుడు పేర్కొనాడు. "ఉప్పిల్లా పండమ్ కుప్పయిలే" అని తమిళంలో నానుడి ఉంది. (ఉప్పు లేని పదార్థం కుప్పలో) దీన్ని బట్టి మన ఆహారంలో ఉప్పు స్థానం విస్పష్టమౌతుంది. ఇటువంటి ప్రాధాన్యం ఉండబట్టే షడ్రసాలలోను ఇది చోటు సంపాదించుకుంది.

సముద్ర తీరంలో 'మడులు' తయారు చేసి దానిలోకి సముద్ర లవణ జలాన్ని పంపి ఇగిరేట్టు చేస్తారు. అందువల్ల ఉప్పు తయారవుతుంది. ఈ ఉప్పు మళ్లను ఉప్పలాలు లేదా ఉప్పుకొటార్లు అని కూడా వ్యవహరిస్తారు. రాయలసీమ ప్రాంతంలో సముద్ర తీరం లేక పోవడం వల్ల ఇక్కడ ఉప్పు ఉత్పత్తి చేసే అవకాశం లేదు. కాని కొందరు వ్యాపారులు గాడిదల మీదనో, బండ్ల మీదనో ఉప్పు బస్తాలు తీసుకొని వచ్చి ఊరూరా తిరిగి విక్రయిస్తారు. రాయలసీమ ఉప్పు అవసరాన్ని తీరుస్తారు. ఇలా ఉప్పును విక్రయించే వారిని ఉప్పు బలిజ అని, ఉప్పరి అని పిలుస్తారు. అన్నమయ్య సంకీర్తనల్లో ఉప్పమ్మేవారి ప్రసక్తి చాలా చోట్లు కనిపిస్తుంది.

"చేరి వుప్పమ్మేవాడు చిట్లు వేగనడట
పూరకే శ్రీ వేంకటేశ వోపిక తోడ" 2-39

"చేరి వుప్పమ్మేవాడు నొకదరి చేరిచి
కూడిన యర్థము గాచు కొనీనట" 6-39

అని చెప్పడం వల్ల ఉప్పును ఒక దగ్గర నిల్వ చేసి తరువాత దాన్ని అమ్మినట్లుగా తెలుస్తోంది.

**4.4.3.2 చల్ల లమ్మడం :**

పట్టణ ప్రజలకు అవసరమయిన పాలు మొదలయినవి పల్లెల నుండి తెచ్చి అమ్ముతారు. కొందరికి పొట్టపోషణ కేవలం పెరుగు, ఆలు అమ్మడంపైనే ఆధారపడి ఉంటుంది. వీరికి ప్రజలతో,

ప్రతి ఇంటి వ్యవహారంలోనే సన్నిహిత సంబంధం ఉంటుంది.

అన్నమయ్య సంకీర్తనల్లో చల్లలమ్మే వారి ప్రస్తావన పలుచోట్లు కనిస్తుంది.

" మూల మూల నమ్ముడు చల్ల ఇది
రేలు బగలు గొనరే చల్ల
వడ చల్లమేని జవ్వని వాకతి కడు
జడియించు జిలికిన చల్ల
తడబడు కమ్మని తావులది మీ
రెడయ కిపుడు గొనరే చల్ల" 3-297

దీన్ని బట్టి చల్లమ్మేవారు వీధి వీధినా మూల మూల్లో కూడా తిరుగుతూ పెరుగమ్మేవారు ఉన్నట్టు తెలుస్తుంది. అలాగే

"పసి చల్లమ్మే గొల్లపడుచా నీవె
పసి వడి తిరిగేవు బడినాయక
పసిబాలవడె గొల్ల పడుచా కురుఁ
బసల వేంకట గిరిపతి నన్నేలితిని " 12-197

అని చెప్పాడు. అలాగే ఎడయకిపుడు గొనరే చల్ల (3-297) జల్లలమ్మే వనిత (4-109) అని మొదలయిన ప్రయోగాలు అన్నమయ్య సంకీర్తనల్లో కనిపిస్తాయి.

**4.4.3.3** దొమ్మరులు / దిమ్మరులు :

వీరు ఆదిమ వాస జాతివారు. బందిపోటు దొంగతనం, హత్య మొదలయిన నేరాలకు పేరు పొందినవారు. వీరు సంచార జీవనులు. అందువల్లే వీరిని దేశ దిమ్మరులు అంటారు. వీరు మైసూరు, ఉత్తర ఆర్కాడు, మధుర, ఒరిస్సా మొదలయిన ఇతర ప్రాంతాల్లోనే గాకుండా ఆంధ్రప్రదేశంలో శ్రీకాకుళం, విజయనగరం, నెల్లూరు, కడప జిల్లాల్లో కనబడతారు. వీరు దొమ్మరి విద్యలు, తాడుపై నడవడం, మొగ్గలు వేయడం గడపై తిరగడం వంటివి ప్రదర్శించి జీవనం గడుపుకుంటారు. కొంతమంది బుట్టలల్లి ఈత చాపలు నేసి జీవిస్తారు.

అన్నమయ్య కీర్తనల్లో వీరి ప్రసక్తి చాలా చోట్ల కనబడుతుంది. అన్నమయ్య కాలం నాటికి వీరు దేశ దిమ్మరులుగా ఉంటూ, ఊరూరా దొమ్మరి విద్యలు ప్రదర్శిస్తూ ఉండినట్లు కనిపిస్తుంది. వీరు సామాన్యులకు వినోదాలు కలిగించేవారు.

" బీరపు సాములు మాని పెద్ద గడ సాము నేర్చి
తోరపుఁబగతులెల్ల దొమ్మరులైరి " 2-246

అని చెప్పాడు. అలాగే దిమ్మరుల గూర్చి అన్నమయ్య

" దిమ్మర జన్మము లేదు తెగనీ కొరిక లేదు" 2-86

" దిమ్మర మాటలనే యాపె దిక్కల నీసుద్దివింటే" 31-13

" దిమ్మరి వలె సిటులందిరుగుదవే " 3-339

అని చెప్పడం వల్ల దిమ్మరులు ఎక్కువగా తిరుగుతారని, వారి మాటలు నిలకడగా ఉండవని మొదలయిన విషయాలు తెలియ వస్తున్నాయి.

**4.4.3.4 దొంగతనం :**

కళల్లో చౌర్యం అనేది ఒకటి. నైపుణ్యంతో చౌర్యం చేయడం మృచ్ఛకటికంలో ప్రస్తావితం. ప్రజలకు ప్రాణ, మాన, ధన రక్షణ లేని రోజులలో చోరులకు భయపడడం నాటికీ నేటికీ సమానం. ఈ దొంగతనం పండిన పంట కావచ్చు, ఇంటిలో వస్తువులు దొంగిలించడం కావచ్చు. లేదు మనిషిని ఎదిరించి తీసుకునే విత్తం కావచ్చు. భగవంతుని చోరుడుగా చిత్రీకరించడం భాగవతంలో కనబడుతుంది. ఈ ఛాయలతోనే అన్నమయ్య శ్రీ కృష్ణుని లీలా విశేషాల్ని చెప్పాడు.

"వీడి వోయి దె వింత దొంగ
వేడి పాలు వెన్న వెరజిన దొంగ
తలగాన నీకు దాగు దొంగ " 1-322

అలాగే

"ఇటువెన్న దొంగలటకేమందును " 2-31
"అతడితడా వెన్నలందట దొంగిలునాడు" 10-6
"పెంట పెరుగుల దొంగ పెండ్లి కొడుకు భూమి" 12-186
"దొంగి దొంగి తిరిగేసి తోలరమ్మా " 12-257
"దొంగిలి మాగుట్టు లెల్లా దోవ వేసి మరుచారా " 11-3-37
"తొలుత పంచేంద్రియపు దొంగవద్దనున్నాడ" 2-5
"దొంగల గూడిన ద్రోహులను " 1-241
"ఎందరోకో రాజుల చోరుల హింసలకు లోనయినవారు" 2-138
"తోడైన వారు గారు దొంగలగారు" 11-3-22
"తోటకూర దొంగలాల కొయ్యలులాల " 11-3-53

అని ఆనాటి రకరకాల దొంగతనాల్ని అన్నమయ్య ప్రస్తావించాడు.

**4.4.3.5 పూత, పూస, బొమ్మల పని:**

అనాగరిక మానవుడు నాగరికుడుగా స్థిరపడిన రోజుల్లో పూత, పైన, బొమ్మలపని నేర్చుకున్నాడు. కొన్ని వస్తువులకు పూత పూయనిదే నిండుగా, హుందాగా, అందంగా కనిపించవు. నేడు చాలా వరకు మెడలో ఒక వస్తువుగా పూసల్నే ధరిస్తున్నారు.

బొమ్మలపనివారు సంచార జీవులే. ఎక్కువగా అమ్ముడు పోయే స్థలంలో వీరు గుడారాలేసుకుంటూ బొమ్మలు తయారు చేసి అమ్ముకుంటారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, రాష్ట్రాలలో

ఎక్కువగా ఉన్నార. సాధారణంగా మానవుడు చేసే వృత్తుల్నే కాకుండా హస్త కళా విశేషాలను కూడా తన సంకీర్తల్లో స్థానం కల్పించాడు అనడానికి

" పూతపనిని గూర్చి 'బెంబు మీద కనకపు బూత" 7-1

" పూత పనిని గూర్చి 'అక్క పూసకపురులు ' 7-34

అని ప్రస్తావించాడు. అదే మోస్తరుగా బొమ్మల వృత్తికి సంబంధించిన ప్రసక్తి వాటిలో రాతి బొమ్మ, మాని బొమ్మ, తోలు బొమ్మ (5-189) మొదలయినవి కనిపిస్తాయి.

**4.4.3.6 బొమ్మలాట :**

మానవుడెరిగిన మొట్టమొదటి రూపకం బొమ్మలాట. ఇది చాలా ప్రాచీనమైన కళారూపం. సామాన్య మానవుని సహజమయిన కథా శ్రవణత్వమే క్రమంగా గాన రూపం, కథా కాలక్షేపాలకు, బొమ్మలాటకలుకు, నాటకాలకు దారి తీసింది. క్రీ.పూ. 3వ శతాబ్దంలోనే తోలుబొమ్మలాట ప్రచారంలో ఉన్నట్లు కనబడుతుంది. పూర్వం వినోదాలతో బాటు విజ్ఞానాన్ని వార్తా పత్రికలు, ఆకాశవాణి లేని రోజుల్లో వార్తా ప్రసారాల్ని ప్రజలకు అందించి బొమ్మలాట మానవుని ఆది వినోదం. పండిత పామర జనరంజకమై అరుబయట చీర మరుగున ప్రదర్శింపబడే ఈ తోలుబొమ్మల కళ తెలుగువారి ప్రాచీన కళా ఖండాలలో మొదటిదిగా ప్రసిద్ధి కెక్కింది. బొమ్మలాడిస్తూ ప్రజానీకానికి పరమార్థం బోధించే వారు బొమ్మలాటవారు.

బొమ్మలాటలోని ఆట బొమ్మలదైతే, బొమ్మకు గొంతు నిచ్చేది మాత్రం మనిషే. ఇది అపురూప కళా విశేషం. నేర్పంతా ఆడించే వాడి చేతిలో ఉంటుంది. మానవుడు విధి చేతిలో కీలుబొమ్మ. అనే వేదాంత తత్త్వం మనిషిని బొమ్మలాడించే సూత్రధారి అయిన విధిని గూర్చి తెలియ జేస్తుంది. ఇప్పుడు కూడా ఏ మారు మూలా గ్రామాల్లో బొమ్మలాట కనిపిస్తుంది.

తాళ్లపాక అన్నమయ్య బొమ్మలాటను వేదాంతంలో జోడించి చెబుతూ విశాల ప్రదేశంలో తెరగట్టడం, దీపములు పెట్టడం, తోలుబొమ్మల్ని గాలిచేత కదిలించడం వగైరాలు చెప్పాడు. ఈ బొమ్మలాట చూచి ఆనందిస్తారుగాని వారికి దానం చేసేవారు తక్కువ అనే విషయాన్ని అన్నమయ్య -

" ఆటవారి గూడితైరా
ఆటవారి గూడి అన్నిచోట్ల బొమ్మ
లాటలాడించ నధికుండ వైతివి
గురుతరమగు పెద్ద కొట్టాము లోపల
తిరుమైన పెనుమాయ దెరగట్టి
అరయ నజ్ఞానములవి యడ్డములుగా జేసి
పరగ సుజ్ఞాన దీపములు ముట్టించి
తోలు బొమ్మలు దొరకొని గడియించి
గాలి చేత వాని గదలించి

తూలేటి రసములు తొమ్మిది గడియించి
నాలుగు ముఖముల నలువున నాడించ
నిన్నే మెత్తురు గాని నీకేమి నీలేరు
మిన్నించు దాతలు మరి లేరు
యొన్నగ తిరువేంకటేశ్వర దిదాసు
లున్నతులై నిన్ను నుబ్బించి పొగడః " 1-163

అని వివరించాడు. నీరు సంచారులు అనే విషయాన్ని

"ఊరులేని పొలమేర వోడలు మోచుకొనేము
తెరదేహ ముక్కు- కొని తిరిగేము " 11-3-7

అని తెలియ జేశాడు. అలాగే బొమ్మలాట ప్రసక్తిని చాలా చోట్ల

"తోలు బొమ్మలము లోడరె యాడించుగాక " 31-253
"బొమ్మలాట నిజమంటా బూచిబూచి మెచ్చినట్టు " 2-37
"ఆడే బొమ్మలవారు ఆడించే సూత్రము నివు " 26-392

అని వివరించాడు.

**4.4.3.7** మేదరి :

వెదురు బద్దలను చీరి వాటితో గృహానికి, వ్యవసాయానికీ సబంధించిన వస్తువులను తయారు చేస్తారు. ఈ జాతినే ' మేదర' లేదా మహేంద్ర అనే పేరుతో పిలుస్తారు.

మేదరి (మేదర + ఇ ) మేదరివాడు, కటకారుడు అనే అర్థాలున్నాయి. వీరినే వేడుకలు అని అంటారు. ఎరుకలతోఎరుక చెప్పడం, ఆయుర్వేద మందులు అమ్మడం వంటి వివిధ వృత్తులున్నాయి. ఈ మేదర వృత్తివారు కూడా ఎరుకలే

మేదరులు, దొమ్మర జాతి స్త్రీలలో విశృంఖలత్వం ఉండడం, రసికులు వారి వెంటబడడం అన్నమయ్య కాలం నాటికే ఉందనడానికి ఈ క్రింది కీర్తనే నిదర్శనం.

" మేదరింటి లంజవోయి మేదినీశుదగులః
గోదిలకు విటులెల్ల గుల్లినయట్ల " 11-2-31

**4.4.3.8** ఆటది :

ఆంధ్రప్రదేశ్ లో వినోదాలు అనేక రాకలు. వేడుక కోసం రకరాకల నాటకాలు వేస్తారు. అందులో ప్రత్యేకించి భోగం జాలి ఒకటి. వీరు వేదికపైన వారి హావ భావాలతో నటన సాగిస్తూ ప్రజలను ఆనంద పరచడమే వీరి వృత్తి అని చెప్పు కోవచ్చు. వీరు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఎక్కువగా ఉన్నారు.

తాళ్లపాక అన్నమయ్య భోగం వారినే 'ఆటది' గా చెప్పాడు

"సూటి దప్పదింతలోనే చూచిన మాత్రమున " 17-151

" ఆటది యింత కోవునూ అంటి మోసువంటిది " 34-38

తన తన కీర్తనా రాశితో కీర్తించాడు. అరటిని కొట్టినా మరల చిగురు వస్తుంది. ఆడే కాలు, పాడే నోరు ఊరుకోవు. అలాగే ఆటగాళ్ల

**4.4.3.9 పాముల వారు :**

మానవునికి హని కల్గించే విష జంతువుల్లో పాము ఒకటి. ఇటువంటి విష జంతువులను వీరు మచ్చిక చేసుకుంటారు. ఎంతటి మహా సర్పాన్నైనా సరే మంత్రాలతో కదలకుండా ఉంచ గలిగే సమర్థత వీరికి ఉంది. పాముల వారికి ప్రధానంగా చెప్పుకోవలసిన సంపద పాములే. ఈ పాములను తీసికొని పోయి ప్రతి గ్రామంలో ఆడిస్తూ 'బూర' ఊదుతూ ఉంటారు. గ్రామీణులు ఆనందంతో ఆ సన్నివేశాన్ని చూచి బియ్యంగాని, డబ్బులుగాని ఇస్తారు. దానితో వీరు జీవితం సాగిస్తారు. ఈ విషయాన్నే అన్నమయ్య

"పాము నాడించిన యట్టి బాలి జోగి పిన్నవాడు
వాముల వెన్నలు దినే వలువకాడుఁ
చేముంచి కొండ లెత్తే సిద్ధ విద్యలవాడు
కామినులాల వచ్చెఁగా నంటే మీరు " 30-112

అని వివరించాడు.

**4.4.3.10 సూదులమ్ముట :**

సూదుల కుట్టుకోవడం కోసం, కూర్చుకోవడానిక కోసం ఉపయోగిస్తారు. ఇప్పుడయితే ఇవి యంత్రాల దార్వా ఉత్పన్నమవుతున్నాయి. కాని పూర్వ కాలంలలో కమ్మరులే వీటిని తయారు చేసేవారు. ఇనుప లోహాన్ని చిన్నచిన్న ముక్కలుగా తయారు చేసుకొని కొలిమిలో బాగ కాల్చి సూది ఆకారంలో వచ్చేలా కమ్మరుల తయారు చేసేవారు. వాటిని వారి దగ్గర నుంచి తీసుకొని దానికి బదులుగా ధాన్యాది వస్తువులను గ్రామీణుల వారికి ముట్టజెప్పేవారు. ఈ విషయాన్నే అన్నమయ్య

" కొమ్మ చూడలే కొలిమి గూటిలో
నమ్మెడి సూదులె యదె వీడు " 12-124

అని చెప్పాడు. అన్నమయ్య వేంకటేశ్వరుణ్ణి 'ఇరుమొన సూదిని' అన్నాడు. భార్య భర్తలిద్దరి మధ్య మెలగే వ్యక్తి చిత్రణ యిందులో కనిపిస్తుంది. అలాగే సంసారాన్ని 'సూదులమూట' గా భావించాడు.

**4.4.3.11 వేశ్యా వృత్తి :**

సాధారణంగా ధర్మం లేక ఆచార నియతికి విరుద్ధంగా చరించడం వ్యభిచారం లేక వేశ్యావృత్తి అవుతుంది. మనుషుల అజ్ఞానానికి మూర్ఖత్వానికి నిదర్శనంగా మతం పేరుతో దేవుళ్ల కొరకు సృష్టింపబడిన దేవదాసీ వ్యవస్థ వేశ్యా వృత్తి. ఇది భారత దేశంలో శాశ్వతమయిన ప్రతిపాదకగా

నిలిచింది. స్త్రీని భగవంతునికి సమర్పించి భోగ భాగ్యాలను మోక్ష ప్రాప్తిని పొందవచ్చుననే నమ్మకం భారతదేశంలో క్రీ.పూ. 3 వ శతాబ్దంలో బలంగా ఉండేది. దేవుళ్లకు దేవతలకు అంకితం చేయబడిన కన్నె పిల్లలు దైవ సేవలో మునిగి తేలుతూ దేవదాసీలనే పేరుతో పిలువబడినారు. కాల క్రమంలో వీరే వేశ్యలుగా భ్రష్టులైనారు. మానవుడు తనకు తగని పొందుకోసం ఆలోచించడం, పరితపించడం మనో వ్యభిచారం. అలా కాకుండా ఒకరికి ఇష్టమున్నా లేక పోయినా తన కోరిక తీర్చుకోవడమే పరమావధిగా ఏకైక లక్ష్యంగా భావిస్తూ నీతి నియమాలు లేకుండా వ్యభిచరించడం కొందరు చేస్తారు. మనస్సును చంపుకుని స్త్రీలు ధనార్జనకోసం చేసే వృత్తిని పడుపు వృత్తి లేక అంటారు.

"ఆనాటి ప్రజల మనస్తత్వాన్ని అన్నమయ్య

"చేసుకొన్న యిల్లాలుచేరువనే వుండగాను
వేసరక వెలయాలి వెతకినట్టు" 6-5

"సంత పాక లంజ దెచ్చి సన్యాసి జేసె" 1-282

" సంతపాక లంజ వలె చల్లు జూపు లేటికి" 4-30

అని వివరించాడు.

ఆనాటి సామాజిక స్థితిని తెలియ జేస్తూ అన్నమయ్య

"మేదరింటి లంజవోయి మేదినీశుదగులంగ" 11-2-31

"కని వెలయాండ్ల సంగతి వద్దుగాని" 18-251

అని తెలియ జేశాడు.

## 4.5 వ్యాపారం :

ఏ దేశపు ఆర్థిక జీవితానికైనా వ్యాపారమే జీవనాడి. వ్యాపారానికి పని, వ్యవహారము, కార్యము అనే అర్థాలను సూర్యరాయాంధ్ర నిఘంటు కారుడు పేర్కొన్నాడు. వ్యాపారి అనే మాటకు ఆ నిఘంటువులోనే వ్యాపారము చేయువాడు, వర్తకుడు, వణిజుడు, అభ్యసించువాడు, అలవఱచుకొనవాడు అనే అర్థాలు కనిపిస్తాయి.

కార్యము, కృత్యము, కెలసము, క్రియ, చక్కటి, చర్య చెయివు, చేష్ట, జోలి, వ్యాసంగము అనేవి వ్యాపారానికి పర్యాయ పదాలుగా ఆచార్య జి.యన్.రెడ్డి గారు తమ పార్యయద నిఘంటువులో పేర్కొన్నారు. వ్యాపార శబ్దానికి క్రయ విక్రయకుడు, బుచ్చు, బేహారి, వనిక్కు వణిజుడు, వ్యాపారస్థుడు అనే పర్యాయ పదాలు సూచింప బడ్డాయి. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఆలోచిస్తే క్రయ విక్రయాలు సాగించే వృత్తిని వ్యాపారమని నిర్ధారించుకోవచ్చు. వాపారాన్ని రెండు రకాలుగా వర్గీకరించుకోవచ్చు. 1. స్వదేశ వాణిజ్యం, 2. విదేశీ వాణిజ్యం. నేటి కాలంలోలాగే నాడు కూడా ఈ రెండు విధాల వాణిజ్యాలు సాగేవి. వాణిజ్యాలు సాగేవి. వాణిజ్యాం ఒకప్పుడు వైశ్యుల కులవృత్తి. ఇతర కులాల వారికి కూడా వాణిజ్యంలో ప్రమేయం ఉన్నప్పటికీ అంతగా ఆ రోజుల్లో లక్షంపదిగినది కాదు.

### 4.5.1 స్వదేశ వాణిజ్యం

దేశం లోపల మాత్రమే జరిగే వాణిజ్యాన్ని స్వదేశ వాణిజ్యమని చెపపకోవచ్చు. విదేశ వాణిజ్యం కంటే కూడా నాడు స్వదేశ వాణిజ్యానిదే పైచేయి. నగరాల్లో క్రయ విక్రయాలు జరిపేటందుకే 'విపని' వీధులు ఉండేవి. సరకులను ఉత్పత్తి చేసేవారు తమ ఉత్పత్తులను అక్కడికి తీసుకువ ఇచ్చి అమ్ము కొనే వారు. కావలసిన ఇతర సరుకులను కొనుక్కొని వెళ్లేవారు. విఫణి వీధుల్లోను, విక్రయ స్థానాలను అంగళ్లు అని వ్యవహరించేవారు. రాత్రి వేళల్లో కూడా దివ్వెలు సహాయంతో వ్యాపారం సాగేది. అన్నమయ్య రచనల్లోని ఒక అంశం ఈ విషయాన్నే తెలియ జేస్తుంది.

**4.5.1.1** అంగడి :

" అంగడి కెత్తి నట్టి దివ్వెలంగన ముఖాంబుజములు " 1-1

ఇది ఒక నాయిక నుద్దేశించి చేసిన శృంగార పరమైన వర్ణన. నాయిక ఉత్సాహము, ఆమే ముఖంలో వెలుగుగా బహిర్గతమవుతుంది. అంగడి కెత్తిన దివ్వె వెలుగోల అంగడంతా అందంగా కనిపించినట్టే అంగన ముఖము లోని వెలుగులో ఆమే సౌందర్యమంతా ఇనుమండించినట్టు గోచరిస్తుంది.

**4.5.1.2** అంగడి సరుకు :

అంగళ్లు అనేకం ఉన్నప్పటికీ వాటిలోని సరుకు ఒకే వెలలో విక్రయింప బడేదని అన్నమయ్య ప్రయోగం స్ఫురింపజేస్తుంది. నాయక లిద్దరూ వారి వలపు సమానమని ఒక నాయిక తెలియ జేసే సందర్భంలో ఈ క్రింది వాక్యం ప్రయుక్తమయింది. ఒక వస్తువు భిన్న ప్రదేశాలలోను ఒక వెలకు అమ్మడం ఆనాటి ప్రత్యేకత

" ఆడ నీడా నొక్కవెలే అంగడి సరుకు" 13-515

**4.5.1.3.** అంగడి బేహారి :

కొన్ని అంగళ్లలో నిత్యమూ సంబంధం పెట్టుకొని వాటి నుంచి సరకు తీసుకొని వెళ్లి గ్రామ ప్రాంతాల్లోను, మారు మూల ప్రాంతాల్లోనూ కొందరు విక్రయించేవారు. ఇలా అంగళ్లలో నిత్యమూ వ్యాపారం సాగించే వారిని అంగడి బేహారి అని వ్యహరించేవారు. వీరు గ్రామలనుండి సరకులు తెచ్చి అంగళ్లకు చేరవేయడంలో కూడా ప్రముఖ పాత్ర వహిస్తారు. ఒక చెలికత్త నాయకునితో నాయికను పలుకరించవలసినిందిగా ప్రార్ధించే సమయంలో అన్నమయ్య " ముత్యాల వ్యాపారాన్ని సూచించాడు. నాయకుడు మంచివాడే. కాని ఎందువల్లనో నాయిక పలుపరాకు. ఆమె ఈ ఎడబాటును భరించలేక పోయింది. బాధను అణచుకోలేక పోయింది. గుండె బరువెక్కింది. ముఖం మీద చిరుచెమటలు పట్టాయి. అవి ముత్యాలుగాగా ఉన్నాయి. ముత్యం విలువ తెలసినవాడు బెహారి. అలాగే చిరుచెమటలు పట్టడానికి కారణమేమిటో, ఆ చెమటలు పట్టడానికి కారకులెవరో తెలుసుకోవలసిందని చెలికత్తె భంగ్యతరంగా ఆదేశించింది. ఇది శృంగార సరమయిన అన్నమయ్య వర్ణన -

" ముంగిట చెమటల ముత్యపుఁబూసలు
అంగనలోలో నమ్మినది

ఇంగితంపు వెలెరుఁగు దునటవో
యంగడి బేహరి యవి గొనవయ్యా " 30-49

**4.5.1.4 బేరగాడు :**

ఆనాటి వ్యాపారస్థులు కూడా పెద్ద పెద్ద లాభాలను ఉద్దేశించి వ్యాపారం సాగించేవారు. శృంగారపరంగా వెంకటేశ్వరుణ్ణి వర్ణిస్తూ "పెద్ద పెద్ద లాబాల బేరగాడు" అని పేర్కొనడం ఈ అంశాన్ని తెలియ జేస్తూంది.

" పెద్దరికపు లాబాల బేరగాఁడు " 24-105

బేరగాడు వస్తువు పైనాన్ని గోరంత కొండంతగా వర్ణిస్తాడు. ఆకర్షిస్తాడు. కొనడానికి వచ్చిన వారిని మురిపిస్తాడు. ఆలాగే స్వామి భక్తుల కోరికలు తీరుస్తాడు. కోరికలు కట్టిస్తాడు. ఇచ్చేది కొంత అయినా తీసుకునేది ఎక్కువ.

**4.5.1.5 సంతలు :**

పూర్వ కాలంలో ఇన్ని రవానా సాధనాలు లేవు. సరకులు రవానా అన్ని ప్రాంతాలకు సవ్యంగా జరిగేది కాదు. కాబట్టి కొన్ని గ్రామాలు సముదాయానికి కేంద్ర స్థానాన్ని వాణిజ్య కేంద్రంగా ఏర్పరచుకొనేవారు. ఆ ప్రాంతంలో ఉన్నవారు అక్కడకు వెళ్లి క్రయ విక్రయాలు జరుపుకోనేవారు. ఇలా వెలసిన వాణిజ్య కేంద్రాలను సంతలు అని వ్యవహరిస్తారు. ఈ సంతల్లో తమ సరకులను లేదా తమ వస్తువులను లేదా తమ పశుగనాల్ని అమ్ముకొని తమకు కావలసిన సరుకులను కొనుక్కొని వెళ్లడం ప్రజలకు పరిపాటి.

**4.5.1.6 సంత కూటమి :**

సంతలు జరిగేటపుడు ఎప్పటి కప్పుడు గుమిగూడి అప్పటికప్పుడు విడిపోవడం జరగుతుంది. దీనిని సంత కూటమి అంటారు. సంత కూటమిలాగ క్షణిక మయిన బ్రతుకు చవులూరించినా భయంతో కూడుకొని ఉంటుందని అధ్యాత్మపరంగా అన్నమయ్య సంతకూటమి శబ్దాన్ని ప్రయోగించాడు.

" సంత కూటములే చవులయిన బ్రతుకు
దొంతి భయముల తోడి బ్రదుకు" 11-3-136

అద్యాత్మ ప్రబోధ కీర్తనలో అన్నమయ్య సంతలు గూర్చి అనేక చోట్ల ప్రస్తావించాడు.

" సంతలే చొచ్చితిఁగాని సరకుఁగాన నైతి
యింతట శ్రీహరి నీవేయిటు దయఁజూడవే " 2-27

అని చెప్పాడు.

కేవల ధనార్జన కోసం సంతలో తిరిగి వ్యాపారం చేసుకోనే వారిని గూర్చి అన్నమయ్య సూచ్యాతి సూచ్యంగా వివరించాడు. వేంకటేశ్వరునికన్న అన్యమైనదంతా అనావశ్యమని, హేయమయనదని భావించిన అన్నమయ్య ఆధ్యాత్మపరంగానే సంతలు గూర్చి ప్రస్తావించాడు.

" చాలా దనము గల్గి సంతలు దిరియనేల
నాలుక నీపేరు గల్గ నానా జపము లేల
కాలము నేరు గుడిచి కాలువ పొగడనేల
పాలించ నీవుండఁగానుపరచింతలేల " 3-413

శృంగారాత్మకం :

### 4.5.1.7 సంత వేడుకలు :

సంత్లో పలురకాల జనం గుమిగూడుతారు. వారికి ఆహ్లాదం కలిగించేదుకు, తద్వారా ధనార్జన చేసేందుకు వేడుకలు ప్రదర్శించేవారు కూడా అక్కడకు వస్తారు. పాములవారు, గంగిరెద్దలవారు, పగటివేషంవారు, తోలు బొమ్మలవారు మొదలయినవారు ఇలాంటి వేడుకలు ప్రదర్శించేవరిలో కొందరు. అన్నమయ్య ఒక శృంగార సంకీర్తలో నామమాత్రమంగానే సంత వేడుకలను ప్రస్తావించడం గమనార్హం.

" సంత వేడుకలు నీకు చవి చూచి (పి) పిలువఁగ
పంతమా మాకేమి పైపైనిట్టే
కాంతకు నీవపుడే వుంగరము పెట్టితివట
మంతనానఁదెలుసుక మన్నించవయ్యా " 19-445

### 4.5.1.8 సంతపాక :

సంత్లో తాత్కాలికంగా పాకలు వేసుకొని సానులు కొందరు జార వృత్తిని కూడా కొనసాగిస్తూ ఉండేవరాని అన్నమయ్య ఆధ్యాత్మ సంకీర్తన వల్ల వెలుస్తుంది. సంతపాకలోని వేశ్య అన్నిటా అధమురాలుగా పరిగణించబడేది. అన్నిటా దిగజారిన ఆమెను వైరాగ్యాత్మకమయిన పరివ్రాజక వృత్తికి తీసుకరావడం దుస్సాధ్యం -

" ఇంత సేసెఁవో దైవ మింతలోనే అయో
సంత పాకలంజ దెచ్చిసన్యాసిఁజేసి" 1-282

### 4.5.2 విదేశీ వాణిజ్యం :

దేశము వెలపల ఇతర దేశాలలో జరిగే వాణిజ్యాన్ని విదేశ వాణిజ్యమని చెప్పుకోవచ్చు. అతి ప్రాచీన కాలంలో మన దేశంలోని తమిళ ప్రాంతీయులకు ప్రాచీన రోమన్ సామ్రాజ్య వాసులకు వర్తక సంబంధాలుండేవని చరిత్రకారులు ఉహ. మన దేశంలోని రాజులు తమ రాజ్యాల్లో తయారయ్యే సరకులను పంపి, వాటికి బదులు సుగంధ ద్రవ్యాలు తెప్పించుకొనేవారు. పారశాకము మొదలైన దేశాల నుండి ఉత్తమాశ్వాలు తెపించుకొనేవారు. అందువల్ల అన్నమయ్య కాలంలో కూడా కొద్దిగానో, గొప్పగానో విదేశీ వ్యాపారం సాగుతూ ఉండేది. ఇందుకు జలమార్గం తప్పనిసరి కాబట్టి ఓడల వాడకం విరివిగా ఉండేది. సముద్ర మార్గంగా విదేశాలకు సరకులు రవానా జరిగేది. ఇదిగాక మన దేశంలో ఉన్న జీవనదుల ద్వారా కూడా స్వదేశీ వ్యాపారం జరిగేది. దీనికి కూడా ఓడల్ని ఉపయోగించేవారు. అన్నమయ్య సంకీర్తనల్లో ఓడ ప్రసక్తి అనేక చోట్ల కనిపిస్తుంది.

అధ్యాత్మికం :

4.5.2.1 ఓడ బేరం:

తనను ఆదుకొమ్మని అంతర్యామి వీడిన అన్నమయ్య ఓడబేరమాడే వానిని గూర్చి ప్రస్తావించాడు.

" ఓడ బేరమాడేవాఁడు వొకదరి చేరితి
కూడిన యర్థము గాచు కొనీనట
యీడనే ప్రపంచములో నిట్టె నన్ను దరిచేర్చి
వోడక కాచుకోరాదా వోయంతర్యామి " 2-39

శృంగారాత్మకం :

4.5.2.2 పెద్ద ఓడ :

ఒక నాయికను శృంగారంగా అబివర్ణిస్తూ మరుడి పెద్ద ఓడ దిగినట్టు పేర్కొన్నాడు.

" కన్నులఁగెంపుల రేరెగా కల ముత్యాలు రాలె
వున్నతి మరుని పెద్దఓడ దిగెను
మున్ను మోపిఁబగడాల మునిగేవు నీలాల
కన్నెరో నీవేడనైనా గనిగంటివో " 27-496

4.5.2.3 సుంకం :

ప్రభుత్వ యంత్రాంగం రాజ్య వ్యవస్థ సవ్యంగా సాగెందుకు ఆర్థికమయిన రాబడి అవసరం. పన్నులు అనేక రకాలు. వాణిజ్యపు పన్నులు అందులో ఒక రకం. దీన్ని సుంకం అంటారు. అన్నమయ్య తన శృంగార సంకీర్తనల్లో సుంకం ప్రసక్తి తీసుకవచ్చాడు.

" అంకెల జెక్కు నొక్కితే నట్టే తలవంచేవు
సుంకము వచ్చీనా చూచితేను
పంకించ కెవ్వతే నిన్ను బమ్మచారిఁజేసెనో
సంకెదేరిచేఁగాని ఆసతిఁజూపరాదా " 13-104

4.6 కొలమానం :

భూమిని, ధాన్యాల్ని, ద్రవాన్ని కొలవడానికి రకరకాల కొలతుల వాడడం నాగరికత పెరిగిన కాలం నుండి ఉంది. గణిత గ్రంథాలలోనూ ఆంధ్రుల కొలమానాలు తెలుస్తున్నాయి. కాకతీయుల శాసనాలలో కనిపించే భూమి కొలతలు, ధాన్య, ద్రవ్యమానాలు ఇంచుమించు రెడ్డి రాజుల, విజయనగర చక్రవర్తుల కాలంలో కూడా కనిపిస్తాయి.

సాళువ నరశింగరాయులు కాలానికి చెందిన అన్నమయ్య రచనల్లో గణితానికి

సంబంధించిన అనేకాంశాలు కూడా కనిపిస్తాయి. ఈనాడు వాడుకలో ఉన్న సంఖ్యలే ఆనాడు కూడా అమల్లో ఉన్నాయి.

ఒకటి అనే అర్థంలో 'ఒండు' శబ్దం వాడకం కనిపిస్తుంది. రెండు సంఖ్య కూడా ప్రయుకత్తం. ఈ రెండు సంఖ్యలు శృంగారపరంగానే ఇక్కడ వాడబడ్డాయి.

"పంతమే కావలె నొండె పతితో నిప్పటివేళ " 26-271

"యింతలో రెండూనైతే యెడ చొచ్చెదే " 26-271

ఆలాగే నాలుగు కూడా శృంగార సంకీర్తనల్లో వాడినట్టు ఉన్నాయి.

"చిరుతనై నాలుగు నాళ్లు చేసి యున్నవేళఁజూచి " 26-147

నవ అనే మాట అహోబిల నృసింహస్వామిని ఉద్దేశించి అధ్యాత్మపరంగా వాడాడు.

"చిత్తగించి నవ నారసింహములై వుంటివాడ " 27-472

ఆలాగే పది, నూరు, వేలు, పది వేలు అనే పదాలు శృంగారపరంగా అన్నమయ్య వాడాడు.

"పట్టితే పదిరూపులై పాయుఁడు నాపొద్దుదాగు " 26-82

" పొక్కట నూరు దిట్ల కోరిచిన నీకు " 26-269

"వేవేలు విధాల జెల్లు వేడుక లెల్లా " 26-578

"నీవేపాటి మన్నించినా నేఁడు నాకుఁబదివేలు " 18-315

లక్షలు అనే మాట ఆధ్యాత్మ కీర్తనలో అన్నమయ్య వాడాడు.

"తనివోని యాగ తంత్రములు లక్షల సంఖ్య " 1-144

కోటి, కోటనఁగోట్లు అనే పదాలు శృంగారాత్మకంగా గేయాలలో కనిపిస్తాయి.

"కోటి చంద్ర వంకలకు గుణుతింతే కాక" 26-268

"గుండెలో నీయాసలైతే కోటానకోట్లు" 26-530

నాటి కొలమానానికి సంబంధించిన అడ్డెడు పద ప్రయోగం అన్నమయ్య రచనల్లో కనిపిస్తుంది. దీన్నిబట్టి సోల, తవ్వ, మానిక, అడ్డ (అడ) కుంచం, ఇరస, తూము, ఇద్దుము, నలుతుము, ఎందుము, పందుము, పుట్టి, వాడుకలో ఉన్నట్టు తెలుస్తోంది. అడ్డెడుకు బదులుగా అడ్డెడు కూడా కనిపిస్తుంది. అడ్డడు, మానెడు అనేవి శృంగార కీర్తనలలోనే ప్రయోగింపబడ్డాయి.

"నగవులు మానెఁడైతే ననువు లడ్డెఁడేశాయ " 13-107

కుంచం కూడా ఆధ్యాత్మ కీర్తనలలో వాడాడు.

"చేరి కొల్చిన వారికి ఁజేపట్టుఁగుంచమవు" 2-173

ఇవిగాక కొలమానానికి సంబంధించి జనపదులువాడుకునే చారడు, గంపడు, దుత్తెడు, తెడ్డెడు (గరిటెడు) చిప్పెడు, దుబ్బెడు, కాగెడు మొదలగునవి కూడా అన్నమయ్య ప్రయోగాల్లో కనిపిస్తాయి.

"ఎన్నికె గంపత కొప్పు ఇది చాలదా" 26-276

"జిడ్డు దేరి దుత్తెఁడు చిత్తలోని రతులు" 13-209

"తెడ్డెఁడేసి మోపి తీపు తెలుసుకోవయ్యా" 13-209

"దొడ్డ గంపలప్పెడు తొలుపాలు చిప్పెడు" 13-209

"చల్ల దుబ్బ దుబ్బెడు సాదించితే వలపుల " 13-209

ఆలాగే జేరడు, కాగెడు, బారెడు, లనే పదాలను ఒక శృంగార సంకీర్తనలలో చమత్కారంగా చెప్పాడు.

"చెప్పఁబోతేఁదనతోను సిగ్గయ్యీనాకు
యిప్పుడు వద్దనున్నాడు యెచ్చరించరే
చూడఁగానే కన్నులు సొరిదిఁజేరఁడేసాయ
యీడఁదన చక్కఁదనమెంతో కాని
దాడితో నెడ తెగదు తనమీది తలపోత
వేడుకకు వెలలేదు విన్నవించరే
కదిరితే నా చన్నులు కాఁగె డేసి కాఁచెరిగె
యిదివో తన భారము యెంతోకాని
పొదగాయఁదనమీఁద మదుడైన తమకము
యెదుట నామోహమెల్ల నెరగించరే
పైకొనఁగ నాతురుము బారెఁడేసి కొనసాగె
యీ కొలఁది తన నేర్పు యిటు నేసెను
దాకొని శ్రీ వేంకటేశు తగు నైన కూటమి
మేకొని నామారు మీరు మెచ్చఁగదరే" 17-117

వీసము అనే ప్రయోగాన్ని బట్టి నాటి కొలతల్లో వీసము, పరక, పాతిక, అరద్ధ, ముప్పాతిక, కూడా ఉన్నట్టు ద్యోతకమవుతుంది. వీసం శబ్ద ప్రయోగం శృంగార పరంగానే కనిపిస్తుంది.

"ఆసలకు ఓటు గుద్దు అంతరంగాన నెంతానై
వీసమంతా ఓటు లేదు పిరబికిని " 5-292

ధైర్యమానానికి సంబందించి జానపదుల కొలతలు మూరెడు అనే మాట అన్నయ్య కీర్తనల్లో కనిపిస్తుంది.

"కమ్మక మూరెడు గొప్పు కలికి " 18-78

అంగుళాల ప్రయోగాన్ని బట్టి అంగుళాలు, అగుగుల, గజాలు, ఫర్లాంగులు, మైల్లు,

క్రోసులు, ఆమడలు, యోజనాలు, నాటి దైర్ఘ్యమానాంశాలుగా వాడుకలో ఉండేవని తెలుస్తుంది.

"లచ్చన పదారంగుళాల ప్రాణమింతే
కుచ్చికాలపు దినాలు గాల చీది" 7-193

లోతుకు సంబంధించి కూడా గ్రామీణులు కొన్ని కొలతల్ని ఏర్పరచుకోవడం పరిపాటి. వాటికి సంబంధించి మొలబంటి, చన్నులబంటి మనకు తెలుసు, కాని అన్నమయ్య వాడాడు.

"కలిసి నివద్ద నేను గట్టి పీటపై గూచుండి
మొల బంటె యాయరా యిముశల వలపు" 14-190

"కన్నుల నీ చూపు కరగి గుండెలు మోవి
చన్నుల బంటె (టా) యారా సరివలపు" 14-190

4.7 ధనమానం:

నాడు అమల్లో ఉన్న ధనమానానికి సంబంధించి రూకలు, మాడలు, కాసులు మాత్రమే అన్నమయ్య ప్రయోగంలో కనిపిస్తాయి.

"రూకలై మాడలై రువ్వలై తిరిగీని
దాకొని వున్నచోట దానుండి దవివో" 1-458

"కాసు సేయక పోయో గతి కాలమా" 11-2-77

స్వర్ణ టంకం :

స్వర్ణటంకం అనే ప్రయోగం వల్ల ఆనాడు బంగారు నాణేలు కూడా ఉండేవని తెలుస్తూ ఉంది. దీన్ని బట్టి ఆనాటి ఆర్థిక పిరిస్థితి ఎంత ఉచ్ఛదశలో ఉందో ద్యోతక మవుతుంది. బారువడ్డీ, లావాదేవీ అనే ప్రయోగాన్ని బట్టి ఆనాడు కూడా అప్పులిచ్చి పుచ్చుకోవడాలు ఆచరణలో ఉన్నట్టు తెలుస్తూ ఉంది. చక్రవడ్డీ శబ్ద ప్రయోగం కనిపించకపోవడం వల్ల బారువడ్డీ అనే ప్రయోగం కనిపిచండం వల్లనూ వడ్డీ రేట్లు ఎక్కువగా ఉండేవికావని బోధపడుతూ వుంది.

"ఎన్నఁగ సొర్లటంక మింతటానఁజెల్లినట్లు" 2-170

"ముందటి జన్మము లెల్లా ముంచె బారువడ్డి" 1-469

"అప్పులు దీర్ప వచ్చినట్టి ఆయుపు సంసారము"
అప్పు దీర్చుకోకుమంటే నదియే మిటికి మాను
అప్పువేయ వచ్చి నన్నుఁదగిలే నీకర్మములు
తప్పులు వేయక సారెఁదా మేలమాను" 10-18

ఇనుము, కంచు, ఇత్తడి, తగరం, వెండి, బంగారు మొదలయని లోహాలు వాడకంలో ఉండేవని సంబంధిత ప్రయోగాల్ని బట్టి బోధపడుతూ వుంది.

"ఇక లేక యెదరికి యినుమడి చేవారికి

తనతగర మడుప తడవయ్యాను " 8-61

"కంచు వంటది మనసు కలిమి గలదింతయును " 11-3461

"ఆరయు నిత్తడిఁదెచ్చి యపరంజి జేసి " 1-282

"వెండి వలెఁదేహ మెల్లా వెల్ల బారి మానెనంటే"

వెండి కంటెఁదెల్ల నాయఁవెలదికి కన్నులు " 31-193

"సరుగ బంగారు పాడి చల్లీ నీ మీఁద " 27-403

అలాగే గరుడ పచ్చపూస, మాణికము, గాజు, ముత్యపు పూసలు, ముత్యాలు మొదలయినవి కూడా అన్నమయ్య సంకీర్తనల్లో చోటు చేసుకున్నాయి.

"కాంతల మూఁడు లోకాల గరుడ పచ్చఁబూస

అంతనింత గొల్లెతల అరచేతి మానికము " 3-577

"ముందు నీవు నావా డలె మొక్కేఁగాని గాజు దెచ్చి" 17-214

"ముంగిట చెమటల ముత్యపుఁబూసలు " 30-49

"నవ్వుల ముత్యాలు రాలీనలినాక్షి చేఁతలను " 34 -3

అన్నమయ్య సంకీర్తనల్లో నవరత్నాలు కూడా చోటు చేసుకున్నాయి.

వజ్రాలు (12-208), కెంపులు (12-208), పగడాలు (12-208), పచ్చలు (13-314), పద్మరాగాలు (13-314), పుష్యరాగాలు (13-314), వైడూర్యం (13-314), గోమేధికం (12-208), మాణికాలు (12-208), రత్నము (9-288), పగడము (9-288), గరుడపచ్చ (9-288), ఇంద్రనీలము (9-288) కనిపిస్తాయి.

ఇక అన్నమయ్య సంకీర్తనల్లోని సాంస్కృతిక జీవన విధానాన్ని పరిశీలిద్దాం.

"సారంబులుహరి కరుణా

సారంబులువిబుధ నికర సంపూర్ణ సుధా

హారంబులు బహు దేశ వి

హారంబులు తాళ్లపాక యన్నయ పదముల్ "

# ఐదవ ప్రకరణం

# సాంస్కృతిక జీవనం

# 5. సాంస్కృతిక జీవనం

ఒక జాతి జీవన స్థాయిని గ్రహించడానికి ఆ జాతి సంస్కృతి ఎంతగానో తోడ్పడుతుంది. సంస్కృతి అంటే ఏమిటి? అనే ప్రశ్నకు ఖండవల్లి లక్ష్మీ రంజనంగారి రచనలో మనకు లభించే సమాధానాలు రెండు - 1. ఒకజాతి అభివృద్ధి మార్గము నడచిన రీతిని సంస్కృతి అనుచున్నారు. 2. జాతి కాని సంఘములు కాని భౌతికముగను, మానసికముగను ఉచ్చ దశనొందుటకై చేయు నిరంతర యత్నము వారి సంస్కృతి యని చెప్పనగును[2].

సంస్కృతి ప్రయోజనాన్ని తెలియచేస్తూ ఖండవల్లి వారే ఇలా అన్నారు. నిజమయిన సంస్కృతి మానవాభ్యుదయమునకును, కళ్యాణమునకును దారి తీయవలెను [3]. మానవ సంమైక్యతకు తోడ్పడునదియే సంస్కృతి. సంస్కృతికి సహనమే ప్రధాన లక్షనమని సర్వేపల్లి రాధాకృష్ణ తెలియ జేసినట్టు ఖండవల్లివారు ఉటంకించారు [4].

సంస్కారం ప్రాతిపాదికగానే సంస్కృతి ఏర్పడుతుంది. అంటే ఒక జాతి జనులు సంస్కారాన్ని ఆధారం చేసుకొన ఆజాతి సంస్కృతి ఏర్పడుతుందని అభిప్రాయం. పురిటింటి నుంచి శ్మశానం దాక జరిగే అన్ని రకాల కర్మకాండలు ఆహార విహారాలు, వేష భాషలు, ఆచార వ్యవహారాలు, అభిరుచులు, ఆలోచనా పద్ధతులు అన్నీ కూడా ఈ సంస్కృతిలోనే చేరుతాయి. ఒక జాతి సంస్కృతిని అధ్యయనం చేయడం ఆ జాతి నాడీ స్పందనను అధ్యయనం చేయడం అంటే అతిశయోక్తి కాదు. ఒక గ్రంథయిలిను ఆతని కాల పరిస్థితులను అధ్యయనం చేసేటపుడు ఆ కాంలో వెలసిన సంస్కృతిని అధ్యయనం చేయడం పరిపాటి. అలా చేసినప్పుడు ఆనాటి ప్రజల అలవాట్లును, ఆలోచనా విధానాలను తెలుసుకొనేందుకు వీలౌతుంది. అన్నమయ్య కాలంనాటి సాంస్కృతిక జీవనం ఎలా ఉండేదో పరిశీలించడానికి ఈ అధ్యాయం ఉద్దేశింపబడింది.

## 5.1 శైశవం :

శిశువుగా ఉండే స్థితిని శైశవం అని వ్యవహరిస్తారు. "లాలయేత్ పంచవర్షాభ్యామ్" అనే ఆర్యోక్తిని అనుసరించి శైశవము 5 సంవత్సరాల వరకు ఉంటుందని అభిప్రాయము. ఈ దశలో చోటుచేసుకొనే అన్నిటిని శైశవాలు అని పేర్కోవచ్చు. శిశువు పుట్టిన 12వ రోజు ఊయల కట్టి, దానిలో పడుకోబెట్టి స్త్రీలు లాలిపాటలు పాడేవారు. దీనిని గుర్తు చేసేవిధంగా ఉయ్యాలతొట్టె అనే పదాన్ని అన్నమయ్య తన కీర్తనల్లో ఆధ్యాత్మపరంగా ప్రయోగించి ఉండడం గమనార్హం.

### 5.1.1 ఉయ్యాల తొట్టె :

ధరఁబశు పక్షి మృగాదుల తగతోఁబుట్టుగులు
పురుటగు మాదేహంబులు వుయ్యాల తొట్టిలలు
మరిగిన సంసారము బొమ్మరిండ్ల యాటలివి

నిరతి మాయజ్ఞానంబునీకే నవ్వులయ్యా 5-270

దేహాలను ఊయల తొట్టెలుగా అభివర్ణించిన అన్నమయ్య భావుకత అద్వితీయం.

### 5.1.2 ఊయ్యాల :

అడ్డ దూలానికి తాళ్లు కట్టి వాటికి గుడ్డను కట్టి ఆ గుడ్డలో బిడ్డని పడుకోబెట్టి ఊచుతూ, జోల పాడుతూ నిద్రపుచ్చే అలవాటు కూడా ఆ రోజుల్లో ఉండేది అనడానికి అన్నమయ్య అధ్యాత్మపరంగా రచించిన ఊయల పాటే సాక్ష్యం.

" అదన నాకాశపదమడ్డ యాలంబైన
అఖిలంబునిండే నీ-ఉయ్యాల " 11-3-1

అన్నమయ్య కాలంలో ఉవిదలు ఊయెల లూపుతూ శిశువుకు లాలిపాడేవారు. ఈ వైనాన్ని దృష్టిలో ఉంచుకొని కృష్ణుని శైశవ ప్రాయంలో గోపికలు ఊయెల ఊపుతూ లాలిపాడిన దృశ్యాన్ని అన్నమయ్య మనోదృగ్గోచరం చేశాడు.

"ఉయ్యాలా బాలునూఁచెదరు కడు
నొయ్య నొయ్య నొయ్యనుచు
బాలయవ్వనలు పసిఁడి వుయ్యాల
బాలుని వద్దఁబాడేరు
లాలి లాలి లాలి లాలెమ్మయెల్ల
లాలి లాలి లాల లాలనుచు " 12-240

### 5.1.3 జోల :

శిశువులకోసం కట్టే గుడ్డ ఊయెలని జోలి అని కూడా వ్యవహరిస్తారు. బిడ్డను నిద్రపుచ్చడానికి జో జో అని జోకొడుతూ పాడే పాటను జోల అంటారు. ఇప్పటికీ పల్లె ప్రాంతాల్లో మనం వింటున్న జోల పాట అన్నమయ్య నాటిదే అంటే అతిశయోక్తి కాదు. ఆనాటి పాటను పల్లవిగా తీసుకొని తాను కృష్ణుని శిశువుగా భావిస్తూ రచించిన అన్నమయ్య జోలపాట తెలుగు తనపు తేనె ఊట.

"జోవచ్యుతానంద జోజో ముకుంద
రావె పరమానంద రామ గోవింద
నందు నింటను జేరి నయము మీఱంగ
చంద్ర వదనలు నీకు సేవ చేయంగ " అన్న. చిత్ర.పీఠి. పుట 61

### 5.1.4 ఉగ్గు :

శిశువులకు ఉగ్గుపెట్టే వాడుక ఆనాడు కూడా ఉండేది. బిడ్డలకు కలిపి పోసే చనుబాలాముదాన్ని ఉగ్గు అంటారు. తన కాలపు ఆచారాన్ని రేపల్లెకు కూడా జతచేసి గోపికలు చేత

కృష్ణునికి ఉగ్గు పెట్టించిన అన్నమయ్య వాత్సల్య భక్తి అపారం.

" ఉగ్గు పెట్టరే వోయమ్మా చే
యొగ్గీనిదే శిశువోయమ్మా " 12-97

ఆరోజుల్లో మాస నక్షత్రాలనుసరించి నామకరణం చేసేవారు. జాత కర్మాదులు నిర్వహించేవారు. గంధాక్షతలు, తాంబూలం, శిశువు తండ్రికివ్వడంతో పుత్రోత్సవం పూర్తయ్యేది. కృష్ణ జనన కాలంలో జరిగిన జాతక కర్మాదులను ఊహించి ఆ దృశ్యాన్ని అన్నమయ్య మన ఊహకందించాడు.

" అదె చంద్రోదయ మాయ హరి అవతారమందె
మొదల జాత కర్మంబులు సేయరో
అదనపు పుత్రోత్సవమట ప్రణాహము చేసి
కదిసి యిట్టి నామకరణము జేయరో
కాయము దేవకిచ్చి గక్కన వాసుదేవుని
కీయరో గంధాక్షతలిటు వీడేలు " 9-172

పురుడు వెళ్లిన తర్వాత పుణ్యాహవచనం చేసుకునే ఆచారం ఉంది.

### 5.2 బాల్యం - క్రీడలు :

శైశవాన్ని అనుసరించి వచ్చేది బాల్యం. ఈ దశనే ఊహ తెలిసీతెలియని వయసు అంటారు. స్వచ్ఛంగా ఉన్న మానవ హృదయంలో మంచీ, చెడులు చేదే కాలమిదే. ఈ కాలంలో హృదయం మీద పడిన ముద్ర చివరి దాకా పెరగదని మనస్తత్వవేత్తలంటారు. అందువల్లనే బాల్యంలో మంచి విషయాలు, మంచి ఆలోచనలు హృదయానికంటించాలని, మంచి అలవాట్లు నేర్పించాలని చెబుతారు. సంస్కారానికి కూడా పునాది ఈ దశలోనే పడుతుంది. బాల్యంలోనే ఉపనయనాది విధుల్ని పూర్తి చేస్తారు. తద్వారా బ్రహ్మ విద్యకు అర్హుల్ని చేస్తారు.

అన్నమయ్య కాలంలోనూ బ్రాహ్మణక్షత్రియ, వైశ్య వర్ణాలలోనే శూద్రులలో కొన్ని వర్గాలలోను ఉపనయనం, యజ్ఞోపవీత ధారణ వాడుకలో ఉండేవి. అన్నమయ్యకు కూడా ఉపనయనం జరిగినట్టు ఆయన మనుమడు తాళ్లపాక చిన్నన్న అన్నమయ్య చరిత్రలో వ్రాసి ఉండడం ఇక్కడ గమనించదగి ఉంది.

" నింతయై యంతయై యూదేఁజీబుద్ధి
మందుడై పంచసమంబులైనంద
నియతినై గురుఁడుపనీతుఁగావించి
నయవేది నధ్యయంబు సేయంచే " అన్న. చరి. పుట 11

బాలురు సమ వయస్కులతో వీధుల వెంబడి తిరిగేవారు. బాల కృష్ణునికి సంబంధించిన అన్నమయ్య పాట దీన్ని తెలియ జేస్తుంది -

"దిట్ట బాలులతోఁదిరిగి వీధుల
గొట్టీ నట్లు గోవిందుఁడు
పట్టిన కోలలు పై పైఁజూపుచు
కుట్టీఁదూంట్లుగా గోవిందుఁడు " 3-142

బాలురు ఇసుకలో గూళ్లు నిర్మించుకొని అవి తమ ఇళ్లు అని ఆడుకొనేవారు. ఆధ్యాత్మపరంగా రచింపబడ్డ అన్నమయ్య పాటే దీనికి సాక్ష్యం

"బాలులు యిసుక గుళ్లు పసఁగట్టుకాడినట్టు
వీలి వెఱ్ఱి వాఁడు గంతు లేసినయట్టు
మేలిమి శ్రీ వేంకటేశ మిమ్ముఁగొలువకనేము
కామూరకేయున్నాళ్లఁగడిపితిమయ్యా " 2-37

ఇసుక గూళ్లు కట్టుకొని ఆడుకొనే పిల్లాల్లాగ తాను కూడా వ్యర్థంగా కాలం గడిపినట్లు అన్నమయ్య పశ్చాత్తాపపడడం ఈ పాటలో కనిపిస్తుంది.

పిల్లలు ఆడుకొంటూ గుజ్జన గూళ్లు వండుకోవడం తమ పెద్దలయినట్టు సంబరపడి పోవడం సహజం. ఆనాటి పిల్లలు గుజ్జనగూళ్లు వండుకోవడాన్ని ఈ పాటలో గమనించవచ్చు. -

"కూరిమి వెసరు వెట్టి గుజ్జన గూళ్లు వండి
వేరులేని మాలనే విందువెట్టేవే
నేరకే కాయింతేసి నీపాలఁజిక్కితినేను
యీరీతి చేఁతల మమునేల భ్రమయించేవే " 20-363

నయగారాలతోనే నాయకుడ్ని అలయించే నాయిక నుద్దేశించి నాయకుడాడే నిష్ఠురోక్తులతో ఈ పాట శృంగారపరంగా అమరి ఉంది.

బాలికలు బొమ్మల పెళ్లిళ్లు చేయడం పరిపాటి. ఇంచుమించు అన్నమయ్య కాలానికి చెందిన పోతన కూడా రుక్మిణీదేవి చేత బొమ్మల పెళ్లి చేయించడం శ్రీమదాంధ్ర భాగవతంలో కనిపిస్తుంది. అన్నమయ్య కూడా బాలికలు చేసే బొమ్మల పెళ్లిని అభివర్ణించాడు. బొమ్మల పెళ్లి చేసేటపుడు నాయిక ప్రదర్శించిన వైఖరిని విమర్శిస్తూ చెలికత్తె చేసిన ఆరోపణ ఒక పాటగా అన్నమయ్య నోట వెలువడడం గమనార్హం. ఇందులో బొమ్మల పెళ్లివైనం ఉంది.

"చెలులాల యీ కన్నెకుఁజెప్పరే బుద్ధి
చెలఁగి పయ్యెద మాఁటు
పెంచి యిద్దరము బొమ్మ పెండ్డిండు సేత మంతటే
కొంచి నాతో తానేల సిగ్గులు వడీనే
పొంచి నాచేతికి పెద్ద పూజె కుండలిమ్మంటేను

వంచనతోసిట్టే యాలవంచినే శిరసు
నినచేనేడే పెండ్లి నాగవల్లి సేతమంటే
యెనలేని తలపోత నేల నవ్వీనే
తనియ కిట్టే కంకణదారాలు గట్టదమంటే
పెనఁగుచు నిప్పుడెంత బిగిసీనే యీకె
కూడ మంచి వేళ కొంగులు ముళ్లు వేతమంటే
జాడలో బొమ్మల నేల జంకించీనే
యీడై శ్రీ వేంకటేశుఁడీపె మాటలు నేనాడ గా
జోడాయ సోబన మేమించూచీనే నన్నును " 18-243

బొమ్మరిళ్లు కట్టడం, బొమ్మల పెళ్లి చేయడం వంటి క్రీడల్లో బాల కృష్ణుడు కూడా పాల్గొన్నట్టు అన్నమయ్య వర్ణించడం కూడా గమనించదగి ఉంది.

"బాలుండై రేపల్లె లోపల
నాలరి యాటలె యాడేనే యితఁడు
నెలఁతలసన్నపు నెన్నుదుళ్లపై
నెల యింతల రతి నిల్లు గట్టి
కెలవుల నునుజంకె నలనే కలయుచు
నలరి బొమ్మ పెండ్లాడెనే యితఁడు
గుబ్బల మెఱుఁగుల గురుగుగల లోపల
నుబ్బునానఁబాలొగి నించిఒబ్బిడిగాఁచెదవులనే నమలుచు
నబ్బిన యాటలె యాడెనే యితఁడు
ఎప్పుడు నిటువలె సిండ్లు గట్టక
కప్పుర గందులఁగలయుచునూ
తెప్పల దేలుచుఁదిరువేకంటగిరి
యప్పుడు మహిమల నాడెనే యితఁడు " శృంగార సంకీర్తనలు 4-63

కృష్ణునికి వేంకటేశ్వరునికి అభేదం చెబుతూ శ్రీ కృష్ణుని బాల్య క్రీడలను అన్నమయ్య చక్కగా వర్ణించాడు తన కాలం నాటి క్రీడల్ని భాగవత కాలం నాటి క్రీడలుగా భావించి వర్ణించడం బహురమ్యంగా ఉంది

"విచ్చన విడినె యాడీ వీడె కృష్ణుఁడు.
పొచ్చములేనివాఁడు వుద్దగిరి కృష్ణుఁడు
గల్లు గల్లు మనఁగాను గజ్జలు నందెలు తోడ

బిల్లఁగొట్లాడీని పిన్న కృష్ణుడు
కెల్ల రేఁగి వీధులనుఁగేరి పుట్ట చెండులాడీ
బల్లిదుఁడు గదవమ్మ బాల కృష్ణుడు
తమితోడ గోపాలులు తానుఁగూడి ముంగిటను
సముద్ర బిల్లాలాడీ సాధు కృష్ణుడు
చెమటలుగార సిరిసింగన వత్తియాడీ
గుమితాన వీడేయమ్మా గోపాల కృష్ణుఁడు
వుదుటునఁబారిపారి వుడ్డ గచ్చకాయలాడీ
ముదము దొలకఁగ్రామ ముద్దు కృష్ణుడు
అదివో శ్రీ వేంకటేశుఁడాటలెల్లాఁదానెయాడీ
పదివేలు చందాలు శ్రీపతియైన కృష్ణుఁడు " 10-172

పై పాటలో బిల్లఁగొట్టాట, పుట్ట చెండ్లాట, సముద్రపు బల్లాట, సిరిసింగణ వత్తియాట, ఉడ్డ గచ్చకాయలాట పేర్కొన బడ్డాయి.

ఒక ప్రౌఢ నాయిక అయిన గోపికి బాలకృష్ణుడు తనతో క్రీడించిన విధానాన్ని అభివర్ణించినట్లు అన్నమయ్య కీర్తన రచించాడు. బాలకృష్ణుని క్రీడలను తననాటి క్రీడా విశేషాలతో ముడిపెట్టి చమత్కారంగా రచించడం మనోల్లాస దాయకంగా ఉంది.

"ఇంతేసి కాకునేసి నేమి సేతునె
కొంతలఁదమిరించిన కడుసాదా వీడు
కొచ్చిన బొడ్డు దమ్మిని గుంత పొంక లాడెనటా
పచారి వేడుకొనన బాలుండా వీడు
రచ్చనా చన్నులు బొమ్మరాలు తానాడినంట
పెచ్చు రేగి కొంగుపట్టి పిన్నవాడా వీడు
అరసి నా పేరుందిది ఆడే చక్రపు బిల్లంట
పరుసంబట్టి నిమ్మని సన్నామా వీడు
గరిమందొడలు ముట్టి కంబాలాటలాడెనంట
పరగి నొడంబరచి పడుచావీడు
అలరి నాకొంగిట నప్పలప్పలాడెనంట
పిలిచి కూడిన పిన్న బిడ్డడావీడు
అలమి శ్రీ వేంకటేశుండాలిమగనాటలంట
చెలరేగి మోవడిగేచిరుతా వీడు" 3-114

బొమమ్మరాలాట, చక్రపు బిల్లాట, కంబాలాట, అప్పలప్పలాట, ఆలిమగనాట మొదలయిన క్రీడా విశేషాలు పై కీర్తనలో ప్రస్తావించడం గమనించదగి ఉంది.

లే యౌవనపు ప్రాయంలో ఉండే వాళ్లు ఆడుకునే ఆటలు కూడా అన్నమయ్య ప్రస్తావించాడు. వేంకటేశ్వరుణ్ణి ఉద్దేశించి ఒక ఎల జవ్వని చెప్పినట్లు శృంగార పరంగా రచింపబడ్డ కీర్తనలో కొన్ని ఆటలు ప్రసక్తి కనిపిస్తుంది

"ఎగ సక్కేలు నేర్చి యింతులము
తగ వెరిఁగిన మంచి తనమే మేలును
పందేలకు నీవు నాతో పగడసాలాడ గాను
మందే మేళాన నేమైనా మాటాడుదుము
అందుకుగా నీవప్పుడారిడి బెట్టగ వద్దు
ముందు ముందే దొరతనముననుంటే మేలును
తెగడి నీతో బిల్ల దీవులాడఁబిలిచేవు
జిగి మించనైనైనా జేతుము నిన్ను
వెగటుగా నీవప్పుడు వాసాలు సేయవద్దు
వొగి గుట్టతోడ నూరకుంటే మేలును
వడి సరసా నాతో వానగుంటలాడ గాను
బెడిదమై చేయివట్టి పెన గుదుము
కడగి శ్రీ వేంకటేశ కలిసితిపి మాటకే
పిడువక మాతోడి వేడుకలే మేలును" 13-201

పై పాటలో పగడసాలు, బిల్లదీవులాట, వామనగుంటలు పేర్కొనబడ్డాయి.

నాయికా నాయకుల కలయికను వర్ణిస్తూ చదరంగాన్ని, పులి జూదాన్ని, దోబూచిన అన్నమయ్య పేర్కొన్నాడు

"చదరంగమాడగాను జంటా జిగురింటించి" 3-139

"వొలసి పులిజూదము పాడిగట్టుకొని రాఁగా" 13-167

"బండి పిరిచి పిన్న పాపలతోనాడి
దుండగీడు వచ్చె దోబూచి" 3-295

కోతి కొమ్మలాటలో ఉపయోగించే 'కూగూగు' పదాన్ని మకుటంగా తీసుకొని వ్రాయబడ్డ కీర్తనలో-

"గుఱు తెఱిగిన దొంగ కూగూగు వీడె
గుడిలోన దాగీన గూగూగు" 4-56

అనడం గమనించదగి ఉంది

ఒక నాయిక నాయకుణ్ణి ఉద్దేశించి చేసే శృంగారపరమయిన వ్యాజస్తుతిలో దాగిలి ముచ్చులాట ప్రసక్తి కనిపిస్తుంది.

"కొలని దోపరికి గొబ్బిళ్లో యదు
కులము స్వామికి గొబ్బిళ్లో" 12-98

అన్న పాట ద్వారా గొబ్బిళ్ల ఆట ఆనాటి ఆటల్లో కనిపిస్తుంది.

ఆటలను ఆటలుగా పేర్కొనడం, ఆటలను మధుర భక్తి సంప్రదాయంలో భాగంగా చేసి చెప్పడం, ఆటల పేర్లతో జానపద గేయ వరుసలతో భక్తి మతాన్ని ప్రచారం చేయడం అన్నమయ్య ప్రత్యేకత.

5.3 వివాహం :

" ధర్మార్థ కామ మోక్షాణాం యస్యైకోపి నవిద్యతే అజాగళస్తనస్యేవ తస్యజన్మ నిరర్థకమ్". పుట్టిన ప్రతివారు పురుషార్థ చతుష్టాన్ని పొందితీరాలని అభిప్రాయం. పురుషార్థ చతుష్టమయమనబడే ధర్మార్థకామ మోక్షాల్లో 'కామంది తృతీయస్థానం. ఆవశ్యకము శాస్త్ర విహితము అయిన కామాన్ని పొందడానికి వివాహం సాధనం. అందువల్లనే జీవితంలో వివాహానికి ప్రాధాన్యం. ఇది మానవ జీవితంలో ఒక మలుపు. పరిపూర్ణతకు సింహద్వారం. పెళ్లి అనేది ఇరువురు స్త్రీ, పురుషులను ఒకటిగా చేసే సాధనమే అయినా, దాని వెనుక ఉన్న పరమార్థం వద్ద అది ఒక పెద్ద తతంగం అయింది. దానికి కారణం పెళ్లికి మనవాళ్లిచ్చే ప్రాధాన్యం. ఒకసారి కలిసిన జంటలు ఏడు జన్మల వరకూ ఉంటాయనేది మనవారి నమ్మకం. అందుకే దీని వెనుక ఇన్ని ఆచారాలు, ఇంత ఆర్భాటం.

ఒక వ్యక్తి తన పుట్టుక వల్ల భౌగోళికి ప్రపంచంలోకి శిశువుగా అడుగుపెడితే, వివాహం వల్ల లౌకిక ప్రపంచలోకి జ్ఞానవంతుడుగా ప్రవేశిస్తున్నాడు. ఈ వివాహం జీవితాన్ని క్రమబద్ధం చేసి సక్రమ మార్గంలో నడిపిస్తుంది. కాబట్టే ఇది షోడశ సంస్కారాల్లో ఒకటై జీవితంలో నెరవేర్చవలసిన ధర్మాల్లో ముఖ్యమయింది.

స్త్రీ పురుషుల సంసారం అనేది సక్రమమయిన జీవిత పరిధిని ఏర్పరచుకొని, సంస్కారాన్ని పెంపొందింప జేసుకొని, తాము తమతోబాటు తమవారిని పోషిస్తూ ఒక ఉత్తమయిన ధర్మ మార్గంలో నడిచేందుకు ఈ వివాహమే తోడ్పడుతుంది. వివాహ కార్యక్రమంలో కొన్ని పద్ధతులు ఆచారాలు కనిపిస్తాయి. ఇవి ఎప్పుడు ఏర్పడ్డాయో ఎవరి చేత నిర్దేశింపబడ్డాయో ఇదమిద్ధంగా తేల్చి చెప్పడం కష్టం. వధూవరుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని విశేషజ్ఞులైన పూర్వులేర్పరచినవిగా వీటిని పరిగణించవచ్చు. కాలానుగుణంగా వీటిలోనూ మార్పులు వచ్చినప్పటికీ వివాహ వ్యవస్థ ప్రాతిపదిక మాత్రం అన్ని కాలాల్లోనూ ఒకేలా ఉండడం గమనార్హం. అన్నమయ్య కాలంలో పెళ్లి ఆచారాలు వేడుకలు ఎలా ఉండేవో తెలుసుకొనేందుకు ఆయన రచనలు ఉపకరిస్తాయి.

ఆంధ్రులకు మేనరికం అంటే ఎంతో ఇష్టం. ఆనాటి పెళ్లి సంబంధాలు ఎక్కువగా మేనరికంలోనే సాగేవి. వెంకటేశ్వరుణ్ణి ఉద్దేశించి ఒక నాయిక చెప్పినట్లుగా రచింపబడిన అన్నమయ్య పాటలో కనిపించే మేనరిక శబ్ద ప్రయోగం ఇందుకు నిదర్శనం.

"పానుపు పై నాపె చేత బాదాలొత్తించు కొనేవు
అ(ఆ) నుకొని బువ్వము పొత్తచ్చెనా నీకు
పూని శ్రీ వేంకటేశ్వర పొంచి నన్ను నేలితివి
మేనరికాలిద్దరికి మెరసెనా ఇపుడు" 30-394

కాబోయే వధూవరులకు పొంతనాలు చూసి అవి సరిపడితే కళ్యాణం నిశ్చయించడం పరిపాటి. అన్నమయ్య కాలంలోనూ ఈలాంటి పొంతనాలు చేసే ఆచారం ఆయన కీర్తనల వల్ల తెలుస్తూంది. దేవతలకు కూడా ఈ ఆచారాన్ని ఆపాదించి చందమామ తోబుత్వట్టువుకు నందనందునినికి పొంతనాలు చూచినట్లు అన్నమయ్య వ్రాశాడు.

"చందమామ తోబుట్టుగు సరి నంద గోవుని
నందనునికిని బొంతనాలు చూచిరి" 18-61

పెళ్లికి లగ్నాలు నిశ్చయించుకోవడం, వధూవరులకు ఈడుజోడు పాటించడం శృంగారపరమయిన అన్నమయ్య కీర్తనలో కనిపిస్తుంది.

"కుల శీలము గలది గుణవంతురాలు యీకె
నలినాక్షి నీకు మేనమఱదలు
తలపునఁబెట్టవయ్య తగులు వాయకువయ్య
ఇలువరుసగలది యీడు జోడైనది" 34-95

"బెదరక వూరకే నీచెంత నిలుచుండితే
యెదురేది నీకు నాకు వీ (నీ)డు జోడౌనేవు" 35-259

వివాహానికి ముందే వరుని తరపున వధువుకు కానుకలు పంపడం ఆచారం. వధువు తరపునుంచి కూడా వరునికి కానుకలందేవని బోధపడుతూ వుంది. ఈలాంటి కానుకల్లో ముఖ్యంగా పేర్కోదగ్గవి ఉంగరాలే. అన్నమయ్య శృంగార సంకీర్తనలే ఇందుకు దాఖలాలు -

"ఆపేకులోగే వాఁడు అనుమానించే వాఁడు
చెపట్టి నాఁడేల నాకు సేస పెట్టనే
పైపై సన్న సేనే వాఁడు పరాకు చూచేవాఁడు
వోపికతోఁదన వేలి వుంగరమేలంపేనే" 18-367

"వెలలేని మాణికాల వింతమైన వుంగరము
అలనీవేల నున్నది ఆపె నీ కొసగెనా" 18-436

"అంది వుగరమంపఁగా నాసతోడ నున్నదాన
ఇందు ముఖులాలపతికిదే విన్నవించెరే" 18-199

వివాహ సందర్భంలో వరుని తరపవారు వధువు తల్లిదండ్రులకు కొంత సొమ్ము ముట్ట

జెపుతారు. దీన్నే 'కన్యాశుల్కమ'ని 'ఓలి' అని అంటారు. దాదాపు యాభై ఏండ్ల ముందు వరకు 'ఓలి' ఆచారం ఉండేదని, దీనివల్ల ఎందరో అమాయక స్త్రీలు బలి అయిపోయే వారని చరిత్ర చెబుతూ ఉంది. ఇపుడు ఓలి స్థావంలో ' వరకట్నము ' నిలిచి అమాయక స్త్రీలనే బలి పెడుతూ ఉండడం గమనార్హం. అన్నమయ్య కాలంలో కూడా 'ఓలి' ఆచారం ఉండేదని ఆయన పాటలోని 'ఓలి' ప్రయోగం తెలియ జేస్తుంది.

"పాలవారి పిన్నదాని బలిమిఁ పెండ్లి సేయగ
నాలఁగాచే శ్రీకృష్ణునికే నడిగేరు
వోలి వెట్టి అంతలోనే వుంగరముఁబెట్టినారు
నీల వర్ణ సోబనము నేడే సుండి" 18-61

వివాహ వేదిక దగ్గర పచ్చని తోరణాలు కట్టడం పరిపాటి. ఒక నాయికను వర్ణిస్తూ అన్నమయ్య ఈ విషయాన్ని సూచించాడు.

"పచ్చదోరణముఁబలుకు లింటికిని
పచ్చిముత్యాలనే కట్టు బాసికము
ముచ్చటలే నగవుల ముంగిట ముగ్గులు పెట్టి
నిచ్చ కళ్యాణము లాడీనే నెలఁత " 12-189

మాంగల్య ధారణ జరిగేటపుడు వధూవరులు ప్రత్యేకంగా ఉండడానికి ఒక వేదికను నిర్మిస్తారు. దీన్నే పెళ్లి అరుగు, పెళ్లి చవిక అని వ్యవహరిస్తారు. అలివేలు మంగ, వేంకటేశ్వరుల వివాహాన్ని వర్ణిస్తూ అన్నమయ్య పెళ్లి చవిక ప్రస్తావన కూడా చేశాడు.

"అలమి శ్రీ వేంకటేశుడలమేలు మంగఁగూడె
వెలసేరు పెండ్లి చవికెలో నదివో " 18-4

పెళ్లి అరుగు మీద వధూవరులు కూర్చోవడానికి ఒక పీటను వేస్తారు. దీన్నే పెళ్లిపీట అంటారు. అన్నమయ్య శృంగార సంకీర్తన ఒక దానిలో పెళ్లిపీట ప్రసక్తి కనిపిస్తుంది.

"పెలుచుఁదమకమున పెండ్లి పీఁట పెట్టుకొని
నెలవి నువ్వుల వించే సేసపాలు " 14-259

వివాహ సంరద్భంలో వధూవరులకు కంకణ దారాలు కట్టడం ఆచారం. అలివేలు మంగ వేంకటేశ్వరుల వివాహం ప్రస్తావిస్తూ అన్నమయ్య 'కంకణ దారాలు' ప్రస్తావించాడు.

"కంకణ దారములను కట్టరో యిద్దరికిని
సుంకులఁబెండ్లి పీఁటగూచుండఁబెట్టరో
లంకెశ్రీ వేంకటేశు నలమేల్ మంగను దీవించి
అంకెలఁబానుపుమీఁద నమరించరో " 20-365

పెళ్లి పీటల మీద వధూవరులకు మధ్య తెర వేసి తరువాత తొలగించడం ఆచారం. అన్నమయ్య శృంగార సంకీర్తనలో ఈ తెర కూడా చోటుచేసుకొని ఉండడం గమనించదగ్గ అంశం.

"కాంతకుని నీకును కనురెప్పలె తెర
దంపునవ్వులే మీకు తలంబ్రాలు
రంతుల వూరువులే రవలి సోబనాలు
చెంతల మీకే పెండ్లి చెల్లెఁగా నేఁడు" 15-129

వివాహ సందర్భంలో వరుని నుదుట బాసికాలు కట్టే ఆచారం అన్నమయ్య కాలంలో కనిపిస్తుంది. ఒక నాయిక హావ భావాలు వర్ణిస్తూ అన్నమయ్య బాసికాలు గర్చి ప్రస్తావించాడు.

"పచ్చఁదోరణముఁబలుకు లింటికిని
పచ్చి ముత్యాలనే కట్టె బాసికము
ముచ్చటలే నగవుల ముంగిట ముగ్గులు పెట్టి
నిచ్చ కల్యాణములాడీనే నెలఁత" 12-189

వధువుకు బాసికాలు కట్టినట్టు కూడా ఆయన రచన తెలియజేయడం గమనార్హం.

"ఇద్దరు పెండ్లి కూఁతులకితఁడు గట్టె బాసిక
మొద్దికఁగప్పుర వీడేలొడిఁబెట్టెను" 19-100

పెళ్లిలో అయిరేణి నిలపడం, పూజకుండలు ఉంచడం. సహజమే. నాయిక శృంగారాన్ని వర్ణించిన అన్నమయ్య అయిరేణి, పూజకుండలు ప్రస్తావించాడు.

"బచ్చెనల మెఱుఁగు గుబ్బల అయిరేణి దెచ్చి
కుచ్చుఁబులకల (!) బూజ గుండలాయను
దిచ్చరి మరునిఁదెచ్చి తెర మరంఁగెడవించి
హెచ్చిన పెండ్లి కూఁతురురే నెలఁత" 12-189

మాంగల్య ధారణానికి ముందు పురోహితుడు మంగళాష్టకాన్ని చదివే ఆచారం ఆనాడు కూడా ఉండేది. నూతన వధూవరులకు మంగళం కలగాలని చదివే ఎనిమిది శ్లోకాలను మంగళాష్టకాలని పేరు. ఇందులో లక్ష్మీ నారాయణులు, పార్వతీ పరమేశ్వరులు, వాణీ పద్మభవులు, కొత్తగా వివాహం చేసుకున్న ఈ దంపతులకు ఆయురారోగ్య భోగ భాగ్యాలను ఇచ్చి కాపాడాలనే శుభాకాంక్ష కనపడుతుంది.

ప్రత్యేకంగా సీతారాములుగాని, రుక్మిణీ కృష్ణులు గాని, లేక దశావతార మూర్తులుగాని వధూవరులను అనుగ్రహించాలని కోరే మంగళ శ్లోకాలు కూడా ఈ సందర్భంలో చదవడం సంప్రదాయం.

"మునులు మంగళాష్టకములు చదువు చుండఁగ

పెనుగుచు సేసలు పెట్టెరదే
ఘనగుచు సేసలు పెట్టేరదే
ఘనులు బ్రహ్మాదులు కట్నములు చదువగ
వొనరి పెండ్లి పీఁటపై నున్నారదిలో " 20-110

వరుడు వధువు కాలు తొక్కి మంగళ సూత్రం కట్టడం ఆచారం. ఇందుకు భిన్నంగా కాలు తొక్కుమని పెళ్లి కూతురికి సూచిస్తున్నాట్టు అన్నమయ్య వ్రాయడం ఆయన కాలపు ఆచారాన్ని తెలియ జేస్తుంది.

"పీడెము చేతికిత్తువు వెరవులు వావుదువు
తోడఁబెండ్లి కూతురవై తొక్కవే కాలు " 13-187

మాంగల్య ధారణకు ముందే కాబోయే వధువరులు ఒకర్ని మెడలో ఒకరు దండలు వేసుకుంటారు. దానితో ఒకరి కొకరు అంకితం అని అభిప్రాయం. అన్నమయ్య కాలంలోనూ ఈ ఆచారం ఉన్నట్టు ఆయన పాట తేటపరుస్తూ ఉంది.

"కలికి నీ చూపల కలువ దండలు దెచ్చి
తలఁక కాతని మెడఁదగులు వేసి
మొలక నగవులు నీ ముత్యపు సేసలు చల్లి
లొలగని పెండ్లి దొరకెఁగానీకు " 12-120

వరుడు వధువు మెడలో మంగళ సూత్రం కట్టడం అందరిలోనూ, అన్ని కాలాల్లోనూ ఉన్న ఆచారం. సకల మంగళాలకు ఆలవాలమయిన సూత్రం మంగళ సూత్రం. బంగారుతో వాళ్ల వాళ్ల వంశాచారానికి తగినట్లు తయారు చేసిన మాంగల్యాలను పసుపు త్రాటితో వేసి వాటిలో మంగళ దేవత, లక్ష్మీదేవిని ఆవాహన చేసి పూజిస్తాడు వరుడు. కళ్యాణ వేదికపై నున్న బ్రాహ్మణులు, పెద్దలు, ముత్తయిదువలు దాన్ని మంచి హృదయంతో ముట్టుకుంటారు. వధువు మెడలో ఆ సూత్రాన్ని రెండు ముళ్లు గట్టిగా ఒక ముడి వదులుగా మొత్తం మూడు ముళ్ల వేస్తాడు వరుడు. అప్పుడీ మంత్రాన్ని చెబుతాడు.

"మాంగల్యం తంతునా నేన మమ జీవన హేతునా
కంఠే బధ్నామి సుభగేత్వ జీవ శరదాంశతమ్ "

నా సుఖ జీవనానికి హేతువులైన ఈ సూత్రంతో మాంగల్యాన్ని నీ మెడలో కడుతున్నాను. నీవు నూరేళ్లు వర్ధిల్లు.

వివాహిత అయిన భారతీయ స్త్రీకి మంగళ సూత్రం ప్రానాలకంటే ముఖ్యమయింది. పరమ పవిత్రమయిన పరిణయ బంధానికి చిహ్నం ఈ సూత్రం.

అన్నమయ్య కాలంలో కూడా దీనికి మినహాయింపేమీ లేదు. అన్నమయ్య ఆధ్యాత్మ పరంగా రచించిన ఒక కీర్తనలో ఇందుకు సంబంధించిన ప్రస్తావన ఉండడమే దీనికి నిదర్శనం.

"మంగళ సూత్రమొక్కటే మగనాలికిఁగట్టేది
అంగలించే మీఁది పన్నులన్నియు విభునివే " 3-197

మాంగల్య ధారణ అయిన వెంటనే వచ్చినవారు వధూవరుల మీద 'అక్షింతలు' చల్లుతారు. అన్నమయ్య కాలంలోను ఇది కనిపిస్తుంది.

"పొత్తుల విందులు దెచ్చి బువ్వమున నిడరే
హత్తి గంధాక్షతలీరె అందరు నేఁడు " 15-55

మాంగల్య ధరాణానంతరం వధూవరులు పరస్పరము తలంబ్రాలు పోసుకుంటారు. వధూవరులు ఒకరి తలపై మరొకరు పసుపుతో అక్షతలను దోసిళ్లతో పోసుకోవడాన్ని తలంబ్రాలు పోసుకోవడం అంటారు. దీన్నే అక్షతా రోపణమని పిలుస్తారు. ఇది చూడటానికి చాలా వేడుకగా కనపడుతుంది. పెండ్లికి వచ్చిన బంధుమిత్రులంతా వివాహంలో ఏ ఘట్టాన్ని చూసినా చూడక పోయినా దీన్ని మాత్రం చూడకుండా ఉండరు. తెలుగు దేశంలో ఈ సందర్భంలో ప్రత్యేక మయిన పొన్నాయి వాయిద్యం కూడా వినబడుతుంది [7].

వరుడు, వదువు దోసిట్లో ఎండు కొబ్బర చిప్పతో రెండు సార్లు అక్షతలను పోసి, వాటిని రెండు సార్లు నేతిలో ప్రోక్షిస్తారు. తరువాత పురోహితుడు వరుని దోసిట్లో అదే మాదిరి అక్షతలను ఓసి నేతితో ప్రోక్షించి, పెండ్లి కూతురు దోసిలిపైన ఇతని దోసిలి పెడతాడు. తరువాత మంత్రాలను చదువుతారు. వధూవరులు ఇరువురిచేత కూడా కొన్ని మంత్రాలు పురోహితుడు చెప్పిస్తాడు. ఆ తరువాత ఒకరిపైన ఒకరు తలంబ్రాలు పోసుకుంటారు.

ఈ ఆచారం అన్నమయ్య నాడు కూడా ఉందనడానికి ఆయన రచనల్లో ఆదారాలు కనిపిస్తున్నాయి.

"కందర్ప జనకునికిఁగమలాదేవికిఁబెండ్లి
పందిరిలోపలఁదలఁబ్రాలు నేడు " 3-194

వివాహానికి వచ్చిన వారిలో ఎంపిక చేయబడిన కొందరు వధూవరులకు సేసప్రాలు పెడతారు. ఒక నాయికనుద్దేశించి రచింపబడిన శృంగార సంకీర్తనలో సేసల ప్రసక్తి ఉండడం గమనార్హం.

"మొలక నగవుల నీముత్యపు సేసలు చల్లి
తొలఁగని పెండ్లి దొరకెఁగానీకు " 12-120

కొత్త దంపతులకు కొంగు ముడి వేసి ఆచారం కూడా ఉంది. వధువు చీర అంచును వరుని ఉత్తరీయం అంచును కలిపి ముడివేయడన్నే 'బ్రహ్మముడి' లేదా 'కొంగుముడి' అంటారు. తెలుగువాళ్ళు దీన్ని 'కొంగుముడి' అంటారు. తరువాత పురోహితుడు మంత్రాలను చదువుతాడు. కొంగుముడి వేంకటేశ్వరుని ఉద్దేశించి రచింపబడిన అన్నమయ్య శృంగార సంకీర్తనలో కనిపిస్తుంది.

"కొమ్మా నీవుంగూర్చుండగా కొంగులు ముళ్లు వేసి
నెమ్మది నీకె చెయి వట్టి నిన్నుం దీనిని

దొమ్మి నాకె వెంట వచ్చి తోడంబెడ్లి కూతురై
చిమ్మి రేగిలో దానిసిగ్గులు వడిని " 3-139

కొందరు పానిగ్రహణమే వివాహంలో ముఖ్యమయిందని చెబుతారు. అందుకే వివాహానికి పాణిగ్రహణం పర్యాయపదమయింది. ఇంతకు పూర్వం వరుడు వధువు చేతిని పట్టుకొని అగ్నిహోత్రుని ఉదగ్గరకు ఆమెను తీసుకొని వెళతాడు. కాని ఇపుడు వధువు వరుని హస్తాన్ని పట్టుకొని జీవితాంతం అతణ్ణే అనుసరించి సంతానాన్ని సౌభాగ్యాన్ని పొంది తన స్త్రీత్వాన్ని సార్థకం చేసుకుంటుంది. ఈ పాణిగ్రహన ప్రస్తావన అన్నమయ్య కీర్తనల్లో చోటుచేసుకుంది.

"గరిమెలఁబాణిగ్రహనము చేసిన
సిరుల చెలులఁగలసే నంటే
తరుణుల గురుతులు తలఁపున మరచితి
పరగిన బహు కల్పంబులయందు " 11-1-19

పెళ్లిలో పురోహితుని మంత్రపఠనము తప్పనిసరి అవుతుంది. సీతా కళ్యాణం వర్ణిస్తూ అన్నమయ్య రచించిన పాటలో ఈ ఆచారానికి కూడా చోటు కల్పించబడింది.

"సిగ్గరి పెండ్లి కూతర సీతమ్మ
దగ్గరి సింగార బొమ్మ తల వంచకమ్మా
అదె పెండ్లి తెర యెత్తి దండనే వశిష్ఠుడుండి
చదివీ మంత్రాలు సేసచల్లవమ్మా 32-40

పెళ్లికి వచ్చినవారు తమ శక్తి కొలది వధూవరులకు కానుక లిస్తారు. ఈ ఆచారాన్నే చదివంపులని, కట్నాలని కూడా వ్యవహరిస్తారు. అన్నమయ్య కాలంలో కూడా ఈ పద్ధతి ఉన్నట్లు ఆయన రచన తెలియ జేస్తుంది.

"జాడతో వాయించరే పంచమహా వాయిద్యాలు
యీడనె పెండ్లి కట్నాలియ్యరెయిద్దరికి " 15-55

వివాహ ముహూర్తమయ్యాకా వాహనాలమీదగాని, పెళ్లి తేరుల మీదగాని కన్నుల పండువుగా ఊరేగే ఆనవాయితీ ఉంది. అన్నమయ్య సంకీర్తన ఆవిష్కరించే పెళ్లి తేరు ఇక్కడ గమనించదగి ఉంది.

"పసిడి కుండయదే పట్టు కుచ్చులవే
పెసనడుమ వాడే శ్రీ వేంకటేశ్వరుడు
యెసగి యురములను యిదేయలమేల్మంగ
వసుధ పెండ్లి తేరు వచ్చీనిదవో " 18-402

వివాహ మహోత్సవం వచిర నాగవల్లి జరిపే ఆచారం ఉంది. దీన్నే 'నాగేలి', నాగేలి ముహూర్తం అంటారు. ఇది కూడా మాంగల్య ధారణ ముహూర్తం లాంటిదే. వధూవరులకు చదివింపులు

లేదా కట్నాలిచ్చుకోవడం ఇక్కడ కూడా జరుగుతుంది. అన్నమయ్య పాటలోని మాట ఈ అంశాన్ని ధృవీకరిస్తుంది.

"చందన కాపుల నీకు సరి గట్టనంపెనమ్మ
యిందు నాగవెల్లి కట్నాలింతలోనే వచ్చెనా " 13-55

నాగవెల్లి నాటి రాత్రి వధూవరులకు తొలిరాత్రి. మనువు కలిపిన మనసులతో బాటు తనువులు కూడా కలిసి తన్మయత్వమందే శుభఘడియ అది. యువతీ యువకులు ఎంతో ఆతురతగా ఎదురు చూచే జీవన మలుపు అది. దీన్నే శోభనం అని, నిషేక ముహూర్తమని, శాంతి ముహూర్తమని రకరకాల పేర్లతో వ్యవహరిస్తారు. జానపదుల పదాల్లో శోభనపు పాటలు కూడా ఉండడం దీని ప్రాదాన్యతను వెల్లడి చేస్తుంది. క్రొత్త దంపతులను శయనానికి పంపేటపుడు ముత్తైదువలు 'సోబనపు పాట' పాడడం పరిపాటి. ఈ అంశాన్ని తలపించే అన్నమయ్య పాట -

"పాలవారి పిన్నదాని బలిమిఁపెండ్లి సేయఁగ
నాలఁగాచే శ్రీకృష్ణునికే నడిగేరు
వోలి వెట్టి అంతలోనె వుంగరముఁబెట్టినారు
నీల వర్ణు సోబనమునేఁడే నుండి " 18-61

వధూవరులు గదిలోకి వెళ్లే ముందు పెళ్లి అయిన పేరంటాండ్లు అక్షింతలు వేసి ఆశీర్వదించడం ఆనవాయితీ. వీటినే 'సోబనపు అక్షింతలు' అంటారు. ఈ అంశాన్ని తెలయ జేసే అన్నమయ్య పాట గమనించదగి ఉంది.

"సుదతి నీకు సొసఁగే సోబన పక్షంతలు
అదన నీవు మీఁజేత నందుకొంటివి
అదె పెండ్లి పేరటాన నాపె నీవుఁబెనఁగగ
పదిలపు మీ గుట్టు బట్టబయలాయను" 14-19

వివాహం చివరి ఘట్టంలో వధూవరులు పరస్పరం వసంతమాడతారు. అంటే పసుపు నీల్లను ఒకరిపై ఒకరు చల్లుకుంటారు. వారితోబాటు వరుస ఉన్న స్త్రీలు పురుషులు కూడా పరస్పరం చల్లుకుంటారు. పెళ్లి తంతులో ఉన్న పేర్కొదగ్గ వినోదమది. అన్నమయ్య కాలంలోనూ వధూవరుల వసంతానికి ఆయన రచనల్లో దాఖలాలున్నాయి.

మచ్చుకు -

"సందడి నెవ్వతె తోనె సరసమాడ వలసి
అందరి వసంతాలాడుమనేవు నీవు
ఇందే శ్రీ వేంకటేశనే నెఱిగతేఁగూడితివి
విందు చెప్పి కొందరైతే వేడుకఁగూడేరు " 31-1

వివాహానానికి వచ్చినవాళ్లకు వివాహం చేసుకునే వధూవరులకు వియ్యాల ఇరువర్గాలవారికి విందులు ఏర్పాటు చేయడం ప్రతి పెళ్లిలోను జరుగుతుంది. అందుకే "కన్యావరయతేరూపం... మృష్టాన్న మితరేజనాః " అనే ఆభాణకం వచ్చి ఉంటుంది. అన్నమయ్య కాలంలోను ఇలాంటి వివాహ విందులు జరిగేవని తెలుసుకునేందుకు ఆయన రచనల్లో ఆధారాలు కనిపిస్తున్నాయి. మచ్చుకు -

"వంతు వాసులు పుట్టించి వవితల రప్పించి
సంత వలపులు రేఁచి జాజరాడేవు
బంతి కూటి వామింతే సందేలు వేసినేమంత
దొంతుల పొందులు చేసి తోడు చూపగలమా " 29-287

## 5.4. కుటుంబ వ్యవస్థ :

సమాజంలో కుటుంబం కీలకమయినది. సామాజిక శాస్త్రాల ప్రకారం ఇది ప్రప్రథమ ప్రాథమిక సమూహం. దాని పరిమాణం చిన్నది. నిశ్చలమయినది. రక్త సంబంధం, శారీరక సంబంధం, అన్యోన్య ఆశ్రమం. నిరంతర సంబంధాలు సమానోద్దేశ్యాలు మొదలయినవి కుటుంబ జీవన ఉపలక్షణాలు. వ్యక్తి మొదట కుటుంబానికి చెందిన వాడు. అది అతని వ్యక్తిత్వాన్ని తీర్చి దిద్దే చిన్న సంస్థ. అనాది నుండి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని తీర్చి దిద్దడంలోను. వారిని సామాజీకరించడంలోను, కుటుంబం ప్రముఖ పాత్ర వహిస్తూ వచ్చింది. ఈ కటుంబంలో సరిగా సామాజీకరణ పొందిన నాడే సమాజంలో ఇతర సామాజిక సంస్థల్లో తన విధుల్ని సరిగా నిర్వహించగలడు. సంప్రదాయంతోబాటు సంస్కృతిని కూడా చవి చూపేది కుటుంబమే. కీర్తన సాహిత్యంలో ఎక్కడా వర్ణించని పద్ధతిలో అన్నమయ్య తన కీర్తలలో సామాన్య కుటుంబ చిత్రణ కనిపిస్తుంది. అన్నమయ్య సాంసారిక చిత్రణకే ప్రాదాన్యం ఇచ్చాడు.

### 5.4.1 మగవాడు - మగువ :

ప్రకృతి పురుషుల సంయోగమే సృష్టి. ప్రకృతిని స్త్రీగా భావించడం భారతీయ సంప్రదాయం. మానవ జీవితంలో మగవాడు, మగువలకు ప్రాధాన్యం ఉంది. స్త్రీ పుంస యోగోద్భవాల అని నన్నయ భారతాది ప్రార్ధనలలో విశదీకరించాడు.

శారీరకంగా మగవాడు దృఢమయినవాడు. మగువ శారీరకంగా, మానసికంగా అబల. అందువల్ల స్త్రీలపై అత్యాచారాలు జరగడం, మగవాడు మోసగించడం, స్త్రీలు ప్రలోభపడడం, వంటివి అనాదిగా జరుగుతున్న సంఘటనలే. అయితే సాంసారిక ఓన్నత్యానికి, మత విశ్వాసాలకు స్త్రీలే కట్టుగొమ్మలు కావడం కూడా ఒక విశేషం. అన్నమయ్య ఈ మగువ లక్షణాల్ని చాలా చోట్లు స్పష్టం చేశాడు.

సామాజిక వ్యవస్థలో అనాదిగా మగవారిదే పైచేయి. స్త్రీలు చేసే పనులు ఒక కోణం , పురుషులు చేసే పని మరొక కోణం నుండి చూచే అలవాటు లోకంలో సహజంగా కనబడుతుంది. ఈ సాంఘిక న్యాయాల్ని కూడా అన్నమయ్య తన కీర్తనల్లో సూచించాడు.

అన్నమయ్య ఆకారం బట్టి పురుషుడయినా మనసా అతడు స్త్రీ జన పక్షపాతి. పైగా

మధుర భక్తి సిద్ధాంత ప్రకారం భగవంతుడొకడే పురుషుడు. జీవరాసులు స్త్రీలు. ఈ రెండు కారణాలవల్ల అన్నమయ్య తన సంకీర్తనలలో 'మగ' జాతిపై అనేక విసురులు విసిరాడు. తుమ్మెద అనేక పుష్పాలపై వ్రాలి మకరందాన్ని స్వీకరిస్తుంది. అలాగే భార్య ఉన్నప్పటికీ అనేక మగువలతో కాలం గడుపుతాడని మగువ ఉద్దేశ్యం. ఈ విషయాన్నే అన్నమయ్య ఈ క్రింది కీర్తనలో విశదీకరించాడు.

" మగవాడెంత చక్కని మగువ కలిగినను
మిగుల వేరొకతెతో మేలమాడును
తొగరుందా మెరలతో తుమ్మెద వంటివాడు
వెగటు నీవేల వెంగము లాడేవే " 2-96

మగువను గురించి అన్నమయ్య చక్కని అభిప్రాయాన్ని స్పష్టం చేశాడు. సమాజంలో మగువ ఏవిధంగా ఉండాలి అనే విషయాల్ని వివరించాడు. వారి మానసిక ప్రవృత్తుల్ని కూడా చెప్పాడు. స్త్రీల నడవడి మగడు దగ్గర ఏవిధంగా ఉండాలో తెలియ జేశాడు.

"మగని చిత్తమెఱఁగి మట్టుతో సేవ చేయవే
వెగటుగా కూడితేనే వేడుకలు మించును " 35-540

"పతతోడ సతికి పంతములాడందగదు
మితిమీరి గర్వమున మించంగ దగదు
తతితోడంగా తరించి తప్పులు చేయందగదు
చతురత సారె సారె సాధించందగదు " 2-200

"చిప్పలలోలోనే యెంత సిగ్గులు వడేరే మీరు
దప్పి దేర మగని పాదాలొత్తుతా " 31-48

భర్త తనను ఆదరించలేదని, తనకు ఏమాత్రమూ విలువ నీయలేదని ఒక నాయిక చెలకత్తెతో అంటుంది. ఈ విషయాన్నే అన్నమయ్య ఈ క్రింది పాటల తెలియ జేశాడు.

"వలచిన యాడువారు వాదులాటకు వచ్చేన
చలము సాదించువాడు జానండొవాడు
కొలయు నీకాకతోఢ కమ్మటి ప్రియుండా వాడు
పిలిచి మాటాడకున్న ప్రియుండావాడు " 2-505

**5.4.2. భార్య – భర్త :**

భారత దేశంలో కుటుంబ వ్యవస్థకు స్త్రీ మూల స్థంభం. సంసార శకటానికి స్త్రీ, పురుషులు రెండు చక్రాలు. సంసారంలో స్త్రీకే ప్రాధాన్యం. " ఇల్లు చూచి ఇల్లాలును చూడు " అని సామెత. ఇల్లాలు తెలివి గలదయితే ఆ ఇల్లు ఆరద్మప్రాయంగా, తీర్చి దిద్దే మాతృమూర్తిగా, ఇంటి అధికారాన్ని చేపట్టిన అత్తగా, చెల్లిగా, అక్కగా, ఆడపడుచు, వదిన, మరదలు, తోడికోడలు వంటి బంధు వర్గానికి

చెందుతూ కటుంబ జీవంలో స్త్రీ అనేక విధాల సమున్నత స్థానం అలంకరించుకొంది. అలాంటి స్త్రీకి కొన్ని ప్రత్యేక బాధ్యతలు కూడా ఉన్నాయి [8]. మగవారు భార్య ఉన్నప్పటికీ ఇతర మగువల పొందుకోసం ఆశిస్తారు. అలాగే భార్య ఉండగా వేశ్యను వెదకటం ఎందుకు అని అన్నమయ్య కీర్తన ద్వారా తెలియ జేశాడు.

" చేసుకొన్న యిల్లాలు చేరువనే వుండఁగాను
వేసరక వెలయాలి వెతకినట్లు " 2-103

లోకంలో ఉత్తమ భార్యకు ఉండవలసిన సతీ ధర్మాలను అన్నమయ్య ఈ క్రింది కీర్తనలో వివరించాడు -

"కూరిమి గలుగు కొంతకోపగించదు
ఓరుపుతో గుట్ట చేసుకుండుగాని
ఈ రీతివోజలదే మాయిగురుబోడి
సారెనలుకలు గడించకు వయ్యాయపెకు
మంచిగుణాల మగువ మంకు చూపదు
వంచనతోనే మెలగి వసమైగాని
ఎంచి చూడ నేరుపరి యిదే మాచెలి
అంచెల వట్టి సడిసేయగు వయ్యాయిపెను " 18-257

ఇలాగే అనేక కీర్తనల్లో సతీ ధర్మాలను కవి వివరించాడు.

తల్లి అంటే ప్రతీకొడుకుకీ అభిమానమే. అయినప్పటికీ కుమారుడికి పెళ్లి చేసిన తరువాత భార్యపై చూపించే అనురాగం తల్లిపై చూపించడు. ఈ విషయాన్నే అన్నమయ్య

"తల్లీ మీదఁగల భక్తి తనకే కొన్నాళ్లకు
యిల్లాలు మీఁద వలె నింత వుండదు " 2-92

అని తెలియజేశాడు.

### 5.4.3 సపత్నీత్వం :

ధర్మార్థ కామాలను సాధించడానికోసం పురుషుడు స్త్రీతో సంసార జీవితం గడపడం ఆనాది సంప్రదాయం. కాని పురుషునికి ఎందరు సతులుండాలో అనడం గురించి అభిప్రయా భేదాలున్నాయి. దేవతలలో చాల మందికి దేవేరులున్నారు. కాని శ్రీరామచంద్రుడు "ఏకపత్నీత్వం" సాగించాడు. అంటే సమాజంలో ఆకాలం దాకా ఉన్న వ్యవస్థకు భిన్నంగా ఆరద్శ జీవితం గిపాడని భావం. ఒక పురుషుడు పెక్కు స్త్రీలను వివాహ మాడడం అనేది రాసిక్యానికి ఆలనా పాలనా చూసుకోగల అర్హతకు నిదర్శనాలు. భారత దేవంలో మొన్న మొన్నటి వరకు ఒక పురుషుడు ఒకరి కంటె ఎక్కువ మందని వివాహమాడడం తప్పుకాదు. అన్నమయ్య గ్రామీణ వాతావరణంలో పుట్టి పెరిగాడు. తన చుట్టూ ఉన్న సమాజంలోని సపత్నీత్వాన్ని తన సంకీర్తనల్లో స్పష్టం చేశాడు. భర్త అనురాగం, ప్రేమ

పంకజముఖీ నీవు పలు దొడ్డ వారిండ్ల
అంకెల దిరిగేవు అత్తయ్యా
ఈడాడ నలుగురు నేగురు మొగులతో
కూడి సిగ్గు లేని కోడల
వాడకు బదుగురి వలపించుకొని నీవు
ఆడాడ దిరిగేవు అత్తయ్యా " 12-313

**5.4.5 బావ-మరదలు :**

బావా మరదళ్ల శృంగారపు మాటలతో ఒకరినొకరు ఎత్తి పొడుపు మాటల్ని ఈ క్రింది కీర్తనలో గమనార్హం

అంగడిబెట్టెవు మమ్ము నైవోయి బావ నీ
ఇంగితములెల్లా గంటి మింకాను భావా 22-305
ఏలేమేలే మరదలా చాలుఁజాలు చాలుమ
చాలునీ నీతోడి సరసంబు బావ 12-163

ఒక నాయిక గుణవంతురాలని, అందగత్తె అని, మంచి ఈడు జోడు కుదిరింని ఒక చెలికత్తె నాయకునితో విరించినట్లుగా ఈ క్రింది కీర్తనలో స్పష్టమైతుంది.

కులశీలము గలది గుణవంతురాలు యీకె
నలినాక్షి నీకు మేనమఱఁదలు
తలపునఁబెట్టవయ్య తగులు వాయకువయ్య
ఇలువరస గలది యీడు జోడైనది 34-95

**5.4.6 వదిన -మరిది :**

వదిన మరిదికి సంబంధించి కీర్తనలు కూడా కొన్ని చోట్ల కనిపిస్తాయి.

" వదినంటా బలిచేవూ వద్దు సుమ్మీ యెవ్వరోయి
వదినెలు వాడవారి మరిది " 12-323

**5.4.7 తల్లిదండ్రులు - బిడ్డ :**

సమాజంలో తల్లి ప్రేమ అత్యంత ప్రీతికరమైనంది. తనయుడు తప్పు చేసినా తల్లి మనస్సుకు అది తప్పు అనిపించదు. తప్పు చేసిన కుమారుని చేష్టలు ఆ తల్లి హృదయానికి క్షంతవ్యాలై తోచడం అత్యంత సహజం. కుమారుని తప్పులను పరులు ఎత్తి చూడడం ఆమె సహించదు. తన బిడ్డ చేసిన పని మంచిదే అంటూ తప్పంతా ఆతనిపై కోపగించిన వారిదే అని నిశితంగా విమర్శించడం ఆమేకు సహజ లక్షణం. అవ్యాజమయినట్టి ఇలాంటి మాతృప్రేమను అన్నమయ్య ఈ క్రింది కీర్తనలో వివరించాడు.

"కానరటె పెంచరటె కటకటా బిడ్డలను
నేను మీ వలెనే కంటి నెయ్యమైన బిడ్డను
బయటం బారవేసిన పాలు వెన్నలును
చియి పెట్టకుందురా చిన్న బిడ్డలు" 2-321

అలాగే అన్నమయ్య తల్లిదండ్రులకు సంబంధించిన ప్రస్తావన అనేక కీర్తనల్లో కనిపిస్తుంది.

"కోపిగంచి చంక బిడ్డ గోరి తల్లడించితేను
పై పై నేపడుగాక పాసిపోయీని" 2-400

"ఆలు బిడ్డలు గనియటుదని మగనికి
నీలాన సమర్పణ చేయవలెనటవయ్యా" 2-444

### 5.4.8 తోడబుట్టినవారు :

అక్కలు, చెల్లెళ్లు, అన్నలు, తమ్ములు తోబుట్టువులుగా చెబుతాం. "పితృసమో జ్యేష్ఠః) అని లోకోక్తి. పెద్దకోడుకు తండ్రితో సమానుడు అని అభిప్రాయం. అన్నీ సవ్యంగా సాగినపుడు ఈ విధానం మంచిదే. కాని ఆస్తికోసం, అధికారంకోసం, పెత్తనం చలాయించినపుడు ఒకరి వల్ల మరొకరికి అనర్థం జరిగినపుడు ఈ సిద్ధాంతం వికటం కావడం తప్పనిసరి. అన్నమయ్య బాల్యంలో తిరుమలకు ఒంటరిగా ప్రయాణం కావడానికి కూడా అన్నా వదినలు కసరు విసురులే కారణాలు. అన్నమయ్య ఈ తోడబుట్టివారి స్వభావాన్ని చాలా చోట్లు స్పష్టం చేశాడు.

"అంత హితులా తనకు నన్నలు దమ్ములును
వంతు వానికి బెనగువారే కాక" అ.చ.పీఠిక, పుట. 23

"అన్నలంటా దమ్ములంటా బ్దిలంటా
వన్నెల సప్పుల గొన్నవారు పోనీరు" 1-224

"అక్క చెల్లెండ్ల మిద్దరమైన నైతిమి గాక
చక్కగా జాణతనాలు సరిదీూచవచ్చునా" 31-138

### 5.4.9 చుట్టాలు - బంధువులు :

మానవుడు సంఘ జీవి. సంఘంలో వ్యక్తి ఒక యంత్రంలోని మర వంటివాడు. ఆ వ్యక్తులు రెండు రకాలు. చుట్టరికం కరాణంగా ఒకరికొకరు దగ్గరయినవారు, రెండవ వారు కారణ బంధువులు. అన్నమయ్య రక్త సంబంధీకలు గురించి చాలా చెప్పాడు. తాను వాగ్గేయకారుడు కావడం వల్ల తన జీవితంలో కొన్ని సంఘటనలు స్వయంగా అనుభవించాడు. వాటిని విరక్తికరంగా తిరస్కరించాడు.

"చుట్టంబులా తనకు సుతులుగాంతలు జెలులు
వట్టి యాసల బెట్టువారే కాక

తగు బంధులా తనకు దల్లులను తండ్రులను
వగల బెట్టుచు దిరుగువారే కాక
అంత హితులా తనకు నన్నలును దమ్ములును
వంతువానికి బెనగు వారేకాక " 1-179

ఈలాగే అన్నమయ్య సాహిత్యంలో అనేక చోట్ల చుట్టం, బంధువులు ప్రసక్తి కనిపిస్తుంది.

**5.5 ప్రాణిజాలం :**

నేటిలాగే అన్నమయ్య నాడు కూడా అన్నిరకాల ప్రాణులు జీవనం సాగిస్తూండేవి. వాటిలో జంతువులు ఇతర జీవరాసులు పేర్కొందగినవి. జంతువులు కూడా పెంపుడు జంతువులు, ఇతర జంతువులు అనే విభాగం కన్పిస్తూంది. ఆనాటి పెంపుడు జంతువులు ఆ కాలపు వారి అభిరుచులను తెలుసుకోవడానికి ఉపయోగపడతాయి. జంతువుల వల్ల నిర్మానాత్మకమైన ప్రయోజనాన్ని పొందే ఉద్దేశ్యంతోనే గాక, కాలయాపనానికి కూడా జంతువుల్ని పెంచుకోవడం పరిపాటి. కొందరు విలాస జీవన స్థాయి సూచకంగా జంతువుల్ని పెంచడం కన్పిస్తుంది.

**5.5.1 పెంపుడు జంతువులు :**

**5.5.1.1 ఎద్దు :**

ప్రౌఢత్వానికి, అహంకారానికి ఎద్దు ప్రతీక. ఎద్దులు లేని వ్యవసాయ దారుడుండడు. వాహనానికి ఇంజను ఎంత ముఖ్యమో, అలాగే వ్యవసాయానికి ఎద్దు అంత ముఖ్యం. ఎద్దులు ఎక్కువగా పల్లెల్లోనే కన్పిస్తాయి. "కవి వృషభుల్" అనడంలోను వృషభం ఉపమావాచాకమైంది. ఎద్దుల్నికవితా వస్తువుగా తీసుకొని కొన్ని కీర్తనలు అన్నమయ్య రచించాడు.

"కొల్ల యెద్దు లెప్పటివే గొనెలే కొత్తలైనట్టు
చల్లని నేనొకఁడనే జన్మములే వేరు " 2-518

ఎత్తు పల్లాలుగా వుండే మట్టి గడ్డలు పొలంలో దున్నడం ఎద్దుకు చాలా కష్టం. అలా కష్టపడే ఎద్దుకు బండిలాగే పని బెట్టినా గాని అహంకారం విడువదు. కొన్ని మారు మూల గ్ర మాల్లో ఎనుబోతుల్ని కూడా వ్యవసాయినాకి ఉపయోగిస్తున్నారు. ఎద్దుల్లా బరువు లాగడం చాలా కష్టం. అలాగే కష్టాల్లో సతమతమవుతున్న మానవుని భగవంతుడు కడతేర్చి సుఖ జీవిని చేసినాగాని గర్వంతో ప్రవర్తిస్తాడని సమన్వయించాడు. అలాంకారికంగా వాడిన ఈ పల్లవి పరికింపదగింది -

"ఎనుబోతుతో నెద్దు నేరుగట్టిన యట్టు
యెనసి ముందర సాగదేఁటి బ్రతుకు " 1-156

**5.5.1.2. కోడి :**

కోడి ప్రతి గ్రామంలోనూ ఉంటుంది. కొంత మంది కోళ్ళను బాగా పెంచి సంతల్లో అమ్ముకుంటూ కుటుంబ పోషణ చేసుకుంటారు. కోళ్ల పరిశ్రమ ప్రస్తుతం పెద్ద వ్యాపారంగా తయారయిందటే అతిశయోక్తికాదు.

అన్నమయ్య సంకీర్తనల్లో కోడికి సంబంధించిన ప్రస్తావన కూడా కనిపిస్తుంది. వేంకటేశ్వరుడు ప్రత్యక్షమై ఎదుట నిలుచున్నాగాని మూర్ఖుడు చిల్లర దైవాలపై ఆసక్తి వదలడు. ఈ విషయాన్నే అన్నమయ్య ఈ క్రింది పాటలో తెలియ జేశాడు.

" మక్కువ నింతా నమృతమయమైనఁగోడికి
తెక్కుల దవ్వఁబొయ్యేది తిప్పు పెంటలే " 6-33

**5.5.1.3 కుక్క :**

" కుక్కకు ఉన్న విశ్వాసం మనిషికి కూడా ఉండదు" అన్నది ఆర్యోక్తి. కుక్క తననుపెంచే మనిషిని మనస్ఫూర్తిగా నమ్ముతుంది. అయితే లోకంలో వక్రబుద్ధితో ప్రవర్తించే మనుషుల్ని గూర్చి చెప్పేటప్పుడు 'కుక్క తోక వంకర' అంటుంటారు. బుద్ధి ఋజుత్వం పుట్టుకతో రావాలి గాని ప్రయత్న పూర్వకంగా మార్చడం దుర్లభం. ఇందుకు ఉదాహరణగా ఈ క్రింది కీర్తన గమనించదగి ఉంది.

" పాయ దీసి కుక్కతోక బద్దలు వెట్టి బిగిసి
చాయకెంత గట్టినాను చక్క నుండీనా " 5-190

ఈలాగే అన్నమయ్య సంకీర్తనల్లో కుక్క ప్రసక్తి కలిగిన కీర్తనలు చాలా ఉన్నాయి.

**5.5.1.4 కోడెలు :**

కోడెలు అంటే గిత్తలు అని అర్థం. రెండు కోడెల్ని జతగా చేసేటపుడు, ఆ రెండూ ఒకే వయసులో ఉన్నవాటినే ఒక జతగా చేస్తారు. యైవనంలో ఉన్న వాటిని కోడెలు అంటారు.

" సుఖమును దుఃఖమును జోడు కోడెలు
అఖిలము గన్నవారు అడ్డమాడరెపుడు " 4-114

అనే కీర్తనలో జోడు కోడెలు నడచి పోయే పద్ధతుల్ని (సుఖ దుఃఖాల్లో ఒకసారి సుఖం మరోసారి దుఃఖం, ఒకసారి రెండూ సమంగా సాగే జీవన ప్రవృత్తిని) అన్నమయ్య తెలియ జేశాడు.

**5.5.1.5 గుఱ్ఱం**

వాహనాలు లేని రోజుల్లో గుఱ్ఱాలే వాహనాలుగా ఉపయోగించు కొనేవారు. ఇప్పటికీ ప్రయాణ సౌకర్యంలేని పల్లెటూళ్లలో గుఱ్ఱపు బండ్లు కనిపిస్తాయి. పూర్వం రాజులు గుఱ్ఱాలను వాహనాలుగా చేసుకుని యుద్ధం చేసేవారు. గుఱ్ఱం దూకుడు స్వభావం కలది. కదం తొక్కేది. అలాగే మనసు కూడా రగులు తుంది. పొగులు తుంది. సెగలు క్రక్కుతుంది. ఉరక లేస్తుంది. డాబు దర్పం రెండూ గుఱ్ఱం స్వభావాలే. చిత్తమనే గుఱ్ఱానికి భగవంతుడు రౌతు వంటివాడని ఈ క్రింది కీర్తనలో పోల్చి చెప్పాడు.

" దిట్టమైన చిత్తమనే తేజ గుఱ్ఱమునకు
పొట్టక రేవంతుడవు వుపమింప నీవు " 7-40

వాహనాలలో 'అశ్వవాహనం' కూడా ఒకటి. అలాగే వేంకటేశ్వరస్వామిని ఉత్సవంలో ఊరేగించేటప్పుడు బంగారు గుఱ్ఱాలతో ఊరేగడనీ ఈ క్రింది కీర్తనలో చెప్పాడు అన్నమయ్య -

"గరుడధ్వజముతోడ కనకపు గుజ్జాలతో
పరమై యష్ట దిక్కు బండి కండ్లతో
నరతితో పట్టునూలి నిడుప పగ్గాలతోడ
యిరవై శ్రీపతి తేరుయేఁగీ వీధులను " 3-510

### 5.5.1.6 ఆవు :

ఆవును గోమాతగా పూజిస్తారు. ఆవు పేడ శ్రేష్టమైనదివి నేటి గ్రామీణులు నమ్మకం. ఎనుముల కంటె అవులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఆవులు ప్రతి ఇండ్లలోనూ ఉంటాయి.

"ఆవుల చేయల నందిరి యండ్ల
వావిరిఁగాచిన వా'డా వీఁడు
వావు లొక్కటిగా వనితలఁదూడి
వేవేలు నేర్చిన ఎటుడా వీఁడు " 10-289

### 5.5.1.7 దూడ :

జీవ దూడలాంటి వాడు. దూడ మన్నుతినడానికి ఇష్టపడుతుంది. అది దూడకు మంచిది కాదు. అదలించినా దూడ వినదు. అందువల్ల కళ్లకు కట్టవచ్చు. అయినా ఎంతకాలం ఇలా చేయగల్గడమో చెప్పలేము. అలాగే జీవికి తనంతగా గునం రావాలి గాని బోధించడం వల్ల ఫలితం వుండదు. ఈ విషయాన్నే అన్నమయ్య ఈ క్రింది కీర్తనలో తెలిపాడు

"మన్నుదిని మేటి దూడ మానుమంటామెత్తిమెత్తి
కన్నుగట్టి యెదాకఁగాయగ వచ్చును " 2-197

### 5.5.1.8 పొట్టేలు :

ప్రియుడు పరకాంత దగ్గర వున్నాడని తెలుసుకొని ప్రేయసి సహించలేక పోయింది. వారిద్దరు ఏకాంతంలో వున్నాగాని లెక్కజేయక రౌద్రరూపియై వెళుతున్న ప్రేయసిని పొట్టేలుతో ఈ క్రింది కీర్తలో పోల్చాడు -

"నిగిడి శ్రీ వేంకటేశ నీవు న్నుఁగూడితేను
తగునని పొగడఁగఁదనకేమి
మొగము చూచుకొని ముచ్చట నీతో నాడఁగా
తగిలి పొట్టేలు వలె తానెల వచ్చీనె " 13-237

### 5.5.1.9 మేక :

ప్రతి జీవాత్మలోనూ భగవంతుడున్నాడు. అట్టి భగవంతుని తన దగ్గరే వుంచుకొన ఎక్కడెక్కడో వెదకడం అజ్ఞానమే. ఈ భావాన్నే అన్నమయ్య ఈ క్రింది పాటలో తెలియ జేశాడు.

"సరసు మేక పిల్లఁజంకబెట్టుక నూఁత
నరయు గొల్లని రీతి నజ్ఞాని నైతి " 5-19

5.5.1.10 చిలుక :

పెంపుడు జీవరాశిలో చిలుక ఒకటి. ఆకారం పక్షే అయినా, మనిషిలాగా మాట్లాడే శక్తి దీనికి ఉంది. చిలుకల్ని పెంచడం అనేది ప్రాచీన కాలం నుంచీ కనిపిస్తుంది. భగవంతుడు తన కధీనుడయిన భక్తుని ఎప్పుడూ రక్షిస్తూ వుండాలి గాని శిక్షించకూడదనే భావాన్ని ఈ క్రింది కీర్తలో స్పష్టం చేశాడు.

"వేడుక కాఁడు చిల్కకు వింత మాట లెల్లా నేర్పి
ఆడినట్టే యాడితేను అదలించవచ్చునా " 6-214

"చేవదలితే పెంచిన చిలుకైనా మేడలెక్కు
రావించి గూటఁబెట్టితే రామాయనును " 7-107

5.5.1.11 నెమలి :

నెమలి కూడా పెంపుడు జంతువుల్లో ఒకటి. ఎంతటి సామునైనా అవలీలగా చంపే శక్తి దీనికి ఉంది. ఆనాటి ప్రజలు నెమళ్లను కూడా పెంచినట్టు తెలుస్తొంది. అందుకు ఉదాహరణగా అన్నమయ్య కీర్తనే సాక్షం.

" కొండ పడమేడలలోఁగూరుసుండ మనవే
నిండు నెమలి గురులు నెత్తి కక్కను
దిండు మావెలగ పండ్లు తీపు లెక్కిననవే
అండనెవుందాన తన కప్పగించేననవే " 17-93

5.5.1.12 హంస :

హంస కూడా అన్నమయ్య సంకీర్తనా రాశిలో కనిపిస్తుంది.

"అలర ముంగిటను రాయంచల నాడింతువు
యెలమి నంగన లిచ్చీ నట్టె రావయ్య " 13-11

5.5.2. ఇతర జీవరాశి :

పెంపుడు జంతువులుగాక ఇతర జంతువులు కూడా అన్నమయ్య రచనల్లో కనిపిస్తాయి

5.5.2.1 ఎలుక :

ఇది పెంపడు జంతువు కాకపోయినా, ప్రతి ఇంట్లోనూ తిరుగాడు తుంది. ఇంట్లో ఎలుకలు ఎంత ఎక్కువగా ఉంటే అంత పంటలబిస్తుందని గ్రామీణుల నమ్మకం.

మానవ జీవిత యాత్ర దుర్భరమయింది. ఎటు చూచినా బాధలు, ఇక్కట్లే తప్ప మనశ్శాంతి

శూన్యం. ఇది తెలిసి కూడా సంసార బంధాల్లో సౌఖ్యం ఉంటుదని శ్రమించడం వెఱ్ఱి. ఈ విషయాన్నే అన్నమయ్య ఈ క్రింది కీర్తనలో తెలియ జేశాడు.

"ఎంత వెఱ్ఱిఁగొండ దవ్వి యెలుకఁబెట్టెదనేను
పంతపు శ్రీహరి నాభ్రమ వాపలే " 11-3-109

### 5.5.2.2 చీమ :

జీవరాసుల్లో స్వల్పమయిన చీమ కూడా ముందు జాగ్రత్తతో రాబోవు కాలానికి కావలసిన ఆమారాన్ని సమకూర్చుకుంటుంది. ఇలాంటి చీమకే తిప్పలు తప్పనప్పుడు మనావుడు పడే సంసార లంపటాలు చెప్పనలవి గావనే భావాన్ని ఈ క్రింది కీర్తనలో సమన్వయించాడు.

"తానెంత బ్రదుకెంత దైవమా నీమయ యెంత
మానవుల లంపటాలు మరి చెప్ప గలదా
చెలగి నేలఁబారేటి చీమ సయితమును
కలసి వూరకే పారుగమ్మర నెందోమరలు
తలమోఁచి కాపురము ధాన్యములు గూడపెట్టు
యిల సంసారము దనకిక నెంత గలదో " 9-179

### 5.5.2.3 తేలు :

దుఃఖానికి హేతువు కోరిక. ఈ కోరికల్లో చిక్కుకొన్న మనసు హాని తప్ప మేలు చేయదనే భావాన్ని సరిపోల్చి చెప్పడం ఇక్కడ గమనించదగింది.

"కూరిమితోఁదేలు దెచ్చి కోకలోన బెట్టుకొన్నా
పారి పారి గుట్టుగాక చక్క నుండీనా " 5-190

### 5.5.2.4 ఏనుగు :

వినాశనానికి రెండు కారణాలు. మొదటిది అజ్ఞానం. రెండవది అహంకారం. అజ్ఞానమే మదం. మన్మధుడు మావటివాడు అని ఈ క్రింది కీర్తనలో అన్నమయ్య కీర్తించాడు.

"మరిగియజ్ఞానమనే మదమెత్తి తిరిగిఇ
మరుఁడనె మావటీని మాయఁజిక్కితి " 10-227

ఇలాగే అన్నమయ్య సంకీర్తనరాశిలో ఏనుగుకు సంబంధించిన ప్రస్తావన పలు తావుల్లో చోటుచేసుకుంది.

### 5.5.2.5 జింక :

అడవి క్రూర మృగాలకు నిలయం. జింక సాదువయిన ప్రాణి. కల్లాకపటం తెలియనిది. అమాయక స్వభావం కలిగింది. అలాంటి జింక అడవిలో పడితే క్రూర మృగాలు పాలు కావడం తధ్యం. అని పాప కర్మల్లో చిక్కుఉన్న మనసును ఈ క్రింది కీర్తనలో వర్ణించాడు.

యేపున మనసని యెటి మాపెంపుడులేడి
పాపమనే అడవి బడిశీది 5-337

### 5.5.2.6 సింహం :

సింహం మృగారాజు. అలాగే దేవాదిదేవుడు వేంకటేశ్వరుడు. ఇట్టి దైవం ఆత్మలో నెలకొన్నప్పుడు చిల్లర దైవాలకు తావుండదని అంటాడు. అలాగే సింహముండే గుహలో ఇతర జంతువులకు స్థానం లేదని కవి ఈ క్రింది కీర్తనలో తెలియ జేస్తున్నాడు.

" కొంచక సింహముండేటి గుహనుండవచ్చునా
పొంచి నక్కలనే బొక్కలే కాకా " 6-17

ఇలాగే అన్నమయ్య ప్రతి చిన్న విషయాన్ని సూక్ష్మంగా పరిశీలించాడు. దానికి కారణం అన్నమయ్య గ్రామీణుడు కావడమే.

| | |
|---|---|
| పాము (22-425) | మిడుత (10-66) |
| ఇసుళ్లు (9-51) | కోవిలలు (13-11) |
| ఈగ (6-29) | పులి (1-64) |
| దోమ (5-185) | చేప (6-139) |
| తుమ్మెద (7-52) | జలగ (8-203) |
| పిచ్చుక (9-285) | తాబేలు (15-130) |

మొదలయినవి అన్నమయ్య సంకీర్తనల్లో చోటు చేసుకున్నాయి.

## 5.6 పండుగలు :

పండుగలు చాలా వరకు సామాజిక ప్రయోజనం కోసం ఏర్పడినవే. వాటిలో (మత) దృష్టి కూడా లేక పోలేదు. ఆధ్యాత్మిక చింతనకు అవకాశం కల్పించేది కూడా పండుగలు కావచ్చు. ఏమయినా అవి జాతి సంస్కృతికి దర్పణాలు. ప్రకృతి ఆరాదన, పూరాణ పురుషులపై గల భక్తి భావన పండుగల్ని జరుపుకోవడం ప్రధానంగా కనిపిస్తుంది.

వినోదాన్ని, వృత్తిపరమయిన విశ్రాంతిని కల్గించే ఈ పండుగల్లో కొన్ని కేవలం ఒక రోజుతో. ముగిస్తే, మరికొన్ని ఉత్సవాల రూపంలో కొన్ని రోజులు వరకూ కొనసాగుతాయి. పండుగ రోజున పరిపక్వ భోజనాలకు ఎంత ప్రాముఖ్యం ఉంటుందో, ఉపవాస దీక్షలకు కూడా అంతే ప్రాధాన్యం ఉంటుంది.

"ఉంటే పండగ లేకుంటే ఎండగ " వంటి సామెతలున్నాయి. ఇవి లేమిలోని నిరాశను చెబుతాయి. కాని ఉన్నదాంట్లోనే పండుగ పేసుతో పరమాన్నం తినమని ప్రబోధిస్తాయి. ఇవి ఆశల్ని అగుగంటకుండా చేసి, కొత్త ఆవల్ని పురికొల్పుతాయి.

అన్నమయ్య సంకీర్తనలలో సామాన్యుడు చేసుకొనే పండుగలున్నాయి. అలాగే దేవాలయ పర్వాల్లోకూడా ఉన్నాయి.

**5.6.1 ఉగాది :**

తెలుగు వారి పండుగల్లో ఉగాదికి ప్రథమస్థానం. చైత్ర శుక్ల పాడ్యమి మనకు సంవత్సరాది. తెలుగు నెలల్లో చైత్రం మొదటి నెల. ఏ పౌర్ణమినాడు చిత్తా నక్షత్రం వస్తుందో ఆనెల చైత్రం. ఈ పండుగనాడు మామిడి తోరణాలతో ఇంటిగుమ్మాలు అలంకరిస్తారు. కటుంబంలో వారంతా సంతోషంగా ఈ పండుగ జరుపుకొంటారు. ఉగాది పచ్చడి ఆరగించడం సంప్రదాయం. ఉగాది నాడే వసంత నవరాత్రులు ప్రారంభమైతాయి.

ఒక నాయిక నాయకుని చూచింది. చూచిన చూపులు ఉగాది పండుగవలె ఉన్నట్లు వర్ణించడం ఇచట గమనించదగింది.

కన్నుల పండుగ సేసు కలికి మేడపై నుండి
నిన్ను దప్ప కిట్టి చూచి నిన్నమాపె
న్నతి నొక నిమిషముగాది పండగ నేసె
తన్ను దానె తనలోని తమకాననను 17-184

**5.6.2 దీపావళి :**

"తమసోమా జ్యోతిర్గమయ" అనేది వేదాలు, ఉపనిషత్తుల నినాదం. చీకటిని తొలగింపచేసి వెలుతురు దిశగా తీసుకుపొమ్ము అనేది దీని అర్థం.

దీపావళి ఆంధ్ర దేశంలో ప్రత్యేకించి దక్షిణ భారత దేశంలోనూ మూడు నాళ్ల పండుగ. ఆశ్వయుజ బహుళ చతుర్దశి, అమావాస్య, కార్తీక శుద్ధ పాడ్యమి ఈ మూడు నాళ్లను కలిపి సమగ్రంగా ఏర్పడింది దీపావళి పండుగ. ఈ మూడు దినాలలో మొదటిది నరక చదుర్దవి, రెండవది దీపావళి అమావాస్య, మూడవది బలి పాడ్యమి. అని వేరు వేరు పేర్లలో మూడు రోజులు పండుగగా అమల్లో ఉన్నా, దీపాల వరుసలూ. బాణసంచాల ధ్వనితో కూడిన వెలుగుల ప్రాధాన్యం సంతరించుకున్న ఇది ఈ మూడు రోజులు నిండైన పండుగగానే సాక్షాత్కరిస్తుంది. ఇది ఉత్తర భారత దేశంలో అయిదు రోజుల పండుగ. ఆశ్వయుజ బహుళ త్రయోదశి, చతుర్ధశి, అమావాస్య, కార్తీక శుద్ధ పాడ్యమి, విదియ అని అయిదు రోజుల పండుగ.

అన్నమయ్య ఈ దీపావళినే దివ్వెల పండుగగా పేర్కొండం గమనార్హం.

"మానినికి నింతలోనె మంచి వుట్లు పండగాయ
ఆనెటి నీమించునధరామృతము
తానక మాయ నిదిగో తగు దివ్వెల పండగ
పానినీకరుణఁజూచే పచ్చిచూపులు" 15-88

**5.6.3 కృష్ణ జయంతి /శ్రావణ బహుళాష్టమి :**

రామకృష్ణావతారాలు మహా విష్ణువు సంపూర్ణావతారాలు. కృష్ణావతారం దశావతారాల్లో ఎనిమిదవది. శ్రీకృష్ణుడు లోకోత్తర సుందర మూర్తిగా మహా బల పరాక్రమ శాలిగా, రాజనీ నిపుణుడుగా, తత్త్వవేత్తగా వర్ణింపబడ్డాడు.

ఈ మహామహుని జన్మదినోత్సవం శ్రావణ బహులాష్టమినాడు జరపుతారు. అష్టమినాడు రోహిణి నక్షత్రంలో రాత్రి కృష్ణుడు జన్మించాడు. అందుచేత అష్టమినాడు పగలంతా ఉపవాసం చేసి సాయంకాలం కృష్ణ విగ్రహం ఊరేగించడం, పూజించడం జనన సూచికంగా ఉయ్యాలలు కట్టి ఆడించడం వంటివి ఆచారాలుగా నిలిచి ఉన్నాయి. అన్నమయ్య సంకీర్తనల్లో కృష్ణ జయంతి చాలా చోట్ల గోచరమవుతుంది.

"భూమిలోన గొత్తలాయను బుత్రోత్సవమిదివో
నేమపు కృష్ణ జయంతి నేడేయమ్మా " 8-161

"శ్రావణ బహుళాష్టమి నవరేత్రి కాడను
శ్రీ విభుఁడుదయించెఁజెలులాల వినరె " 10-287

### 5.6.4 విజయ దశమి :

శరన్నవరాత్రుల తర్వాత దశమి నాటి రోజు చేసే పర్వోత్సవం విజయదశమి. విజయ దశమి నాటి రోజు ఆయా మతస్థులు తమ తమ విశ్వాసాలకు అనుగుణంగా బేతాల పూజ, ఆయుధపూ., అపరాజిత దేవి పూజలు చేస్తారు. దీనినే దసరా అని వ్యవహరిస్తారు. అన్నమయ్య సంకీర్తనలలో విజయదశమి కూడా చోటు చేసుకుంది.

"భజన నిందరి గూడి పంతమున నమ్ము వేసె
విజయ దశమిని శ్రీ వేంకటేశుడు
సుజనుల దేవతల పొరిది నందరి గాచు
విజయవరు చేకొనె విష్ణు దేవుడు " 9-183

### 5.6.5 పెను పండగ :

భోగి, మకర సంక్రాంతి, కనుము అనే మూడు పేర్లలో మూడు రోజులు జరిగే పండుగ, ఎన్నో విశిష్టతలను తనలో ఇముడ్చుకొని తెలుగు వారి సంస్కృతికి దర్పణం పడుతుంది.

నేడు మూడు రోజులు జరుపబడుతున్న ఈ పండుగ పూర్వం నెల రోజుల కాలంపాటు కొనసాగేది. మూడు రోజుల ఈ పండుగ పిల్లల పేరుతో భోగిగా, పెద్దల పరంగా సంక్రాంతిగా పశువులకు ప్రత్యేకించి కనుముగా వ్యవహారంలో ఉంది.

అన్నమయ్య పెను పండుగలు చేసి అన్నాడు. ఐతే తెలుగు వారికి సంక్రాంతి అని అర్థం. ఈ పండుగ మార్గశిర పుష్యమాసాల్లో వస్తుంది. తాళ్లపాక అన్నమయ్య సంక్రాంతిని పెనుపండుగగా పేర్కొన్నాడు.

"పెనుఁబంగుగలు సేసి పిలిపించె నిన్న మాపె
పెనగేఁజిత్తపు చింత పెనులంపటముల
చెవులఁబడంగ సేసె చెలి నీ సుద్దులు విని
నవకపు వేడుక నిన్నటి మాపె " 17-184

### 5.6.6 లక్ష్మీ దేవి పండుగ :

లక్ష్మీ పూజ. దీనినే వరలక్ష్మి వ్రతం అని కూడా అంటారు. ఈ వ్రతం శ్రావణమాసంలో పౌర్ణమికి వెనుకటి శుక్రవారంనాడు చేస్తారు. ఆ రోజు అనుకూలంగా లేక పోతే శ్రావణమాసంలో ఏ శుక్రవారం రోజయినా చేయవచ్చు. ఈ వ్రతం ముఖ్యంగా సత్సంతాన ప్రాప్తికి, దీర్ఘ సౌమాంగల్యానికి చేస్తారు. అన్నమయ్య వరలక్ష్మీ వ్రతాన్ని లక్ష్మీదేవి పండుగగా తెలియజేయడం గమనించదగింది.

" పచ్చిగా లక్ష్మిదేవి పండుగలు సేసెనిదె
యిచ్చకుఁడ శ్రీ వేంకటేశ నిన్నుఁగూడెనూ " 17-184

### 5.7 నోములు :

కొంతమంది ప్రజలకు తమ ప్రయత్నాలకు మించిన అతీతమయిన ఒక శక్తి ఉందని భావిస్తారు. ఆ నెపంతోనే వారు నోములు, వ్రతాలు, పండుగలు జరుపుకుంటారు. ఈ నోములు నోచే అలవాటు ప్రతిగ్రామంలోనూ కనిపిస్తుంది. నోములు నోచేవారి ఇంట్లో ప్రతి ఒక్కరూ చాలా నిష్టగా ఉండాలని గ్రామీణుల నమమ్మకం. ఒక నాయిక నోచిన నోముల్ని అన్నమయ్య క్రింది కీర్తనలో పేర్కొన్నాడు.

"భామ నోచిన నోము ఫలము సఫలముగాను
కామతాపంబునకు కాండవము నోమె
కొమ్మ చలిమందులకు గొంతి దామెర నోమె
కమ్మఁదావులకు మును గౌరి నోమె
నెమ్మదిని కన్నీట నిండుఁగొలకుల నోమె
ముమ్మడించిన వగల ముచ్చింద నోమె
చెదరు గందంబునకు చిట్టి బొట్టు నోమె
కదియు పులకలకు మొలకల నోమె
ముదిత మాటాడకిదె మోనదాగెలు నోమె
నెలత మొగమునకు వెన్నెలమించులటు నోమె
వెలయుఁగాంతికి వీధి వెలుగు దాఁనోమె " 12-127

### 5.8 ఆచారం :

ఆచరింపబడేది ఆచారం. ఇది వయసును బట్టి, కులాన్ని బట్టి, సామాజిక వ్యవస్థను బట్టి, దేశాన్ని బట్టి మారుతూ ఉంటుంది. పెద్దలకు సంబంధించిన ఆచారాలు, పసిపిల్లలకు తెలియవు. ఆరోగ్యవంతునికి సంబంధించిన ఆచారాలు రోగికి అవసరంలేదు. బ్రాహ్మణాది వర్ణాలకు సంబంధించినవి ఇతర కులాలకు లేవు. దాక్షిణాత్యులకు సంబంధించిన ఆచారాలు ఔత్తరాహులకు లేవు.

ఆచారం అనే పదం భిన్నార్థాల్లో ఉపయోగించబడుతుంది. సమాజంలోని సభ్యులు అందరూ ఆచరించే పనుల్ని ఆచారాలంటారు. ఆచారం, అనాచారం, సదాచారం, డంభాచారం మూడచారం మొదలయినవి పదాలు భిన్నభిన్న సందర్భాల్లో ఉపయోగింపబడుతున్నాయి. జనాలు సామూహికంగా అనుసరించే సంప్రదాయం కూడలినే ఆచారం అంటున్నారు. వ్రతం, పండుగ, జాతర, ఉత్సవం మొదలయినవి ఆచరణలన్నీ ఆచరణలోకి వస్తాయి. గృహ వైద్యం కూడా సామాజిక ఆచారాల్లో ఒకటి. ఇందులో విశ్వాసం ముఖ్యం. జనన మరణ సమయాల్లో ఆచరించే వివిధ ఆచారాల వల్ల సంస్కృతి వైవిధ్యం అర్థమవుతుంది.

ఆచారం అనే మాట స్పష్టమయిన ఆలోచనా విధానం, ఆచరణను తెలియ జేస్తుంది. మానవుని నిత్య జీవితంలో అలవాటుగా చేసే పనులు, ఆ పనుల్లో అంతర్లీనమయిన నియమాలు, తరతరాలుగా ఆచరించడం వల్ల భావి తరాల కందజేసే సాంస్కృతిక రీతులు, అందలి విశిష్టతలు, ప్రత్యేకతలు ఆచారాలకిందికి వస్తాయి. శృతులు, స్మృతులు ప్రమాణమవడం వల్ల అవే ఆచారాలకు మూలమయ్యాయి. అన్నమయ్య సంకీర్తనల్లో ఆచారాలకు సంబంధించి దాఖలాలు పలుచోట్ల కనిపిస్తాయి.

"సహజాచారములెల్లా సర్వేశ్వరుని యాజ్ఞే
అహమించి నమ్మకుండుటదియే పాషండము " 1-431

"ఉక్కుఁగంభములోఁబెట్టి వుగ్రనారసింహుడు
మొక్కలపు హిరణ్యుని ముందల వట్టి
గక్కసఁగడుపు చించి ఘనమైన పేగులు
వెక్కసపు జంధ్యాలుగా వేసుకొన్నాడు " 11-210

నేడు కూడా పండుగలు, జాతరలు మొదలైనవి గ్రామాల్లో జరుపుకుంటారు. తమ కోర్కెలు నెవేరేందుకు, తమ కష్టాలు తీరేందుకు పండుగకు ఎదురు మొక్కు ఆచారం విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో కనిపిస్తుంది. ఈ పండగ మొక్కు అన్నమయ్య సంకీర్తనలలో చోటు చేసుకుంది.

" నీడ నుండె అలసిని నిలుచుండె లసీని
పాడితోడనె మొక్కరే పండగ మొక్కు " 15-213

ఏదైనా వేడుక సమయాల్లో తమ ఇండ్ల ముందు ముగ్గులు వేయడం పరిపాటి. ఈ ముగ్గులు అనేక రకాలు. రాగి పండితో ముగ్గు వేయడం ఉత్తర కోస్తా జిల్లాల్లో కనిపిస్తుంది. కొందరు రంగులతో వేస్తారు. కొందరు కర్పూరంతో వేస్తారు. అలాగే అన్నమయ్య సంకీర్తనలో కప్పురపు ముగ్గు ప్రస్తావన కనిపిస్తుంది.

"ఏటికి రేఁచేవు సారె నిటె నా సిగ్గు
గాఁటపు నానగవులె కప్పురపు ముఁగ్గ 13-389

వ్రతాలు స్మార్తులకు మాధ్వులకు ఉన్నాయి. అయితే వైష్ణవులకు లేవు. వారికి జయంతులు మాత్రమే ఉన్నాయి. ఆ జయంతులనే వారు పాటిస్తారు. అందుకు ఉదాహరణగా శ్రీకృష్ణ జయంతి, నారసింహ జయంతి, అలాగే పూజల్లో పాటించే 16 సేవలు అన్ని మతాలకు సంబంధించినవే.

"షోడశ కళానిధికి షోడశోపచారములు
జాడతోడ నిచ్చలును సమర్పయామి " 1-134

**5.8.1 కర్మకాండ :**

జాతకర్మ చేయడం, పుత్రోత్సవాన్ని పాటించడం, పుణ్యాహవచనం, నామకరణం మొదలయినవి నేడు గ్రామల్లో చేసే కర్మలే. ఇవన్నీ చిన్న పిల్లలకు చేసే ఆచార కర్మలు. అందుకు ఉదాహరణగా ఈ క్రింది కీర్తన గమనించదగి ఉంది.

"అదె చంద్రోదయ మాయ హరి అవతారమందె
మొదలు జాతక కర్మములు సేయరో
అదనపుత్రోత్సవమట పుణ్యావహము చేసి
కదిసి యట్టె నామకరణలు సేయరో " 9-172

మానవ జీవిత చక్రంలో ఇతర దశలలాగే మనిషి మరణానికి సంబంధించి కూడా కుల, మత, ప్రాంతాలను బట్టి ఎన్నో ఆచారాలు ఉన్నాయి. వాటిలో అత్యంత ప్రధానమైన అత్యధికులచే నిర్వర్తింపబడే ఆచారాలు కర్మలు.

"ఇందరూ నేఁటే టఁజేసే ఇంద్ర యోగపు ముద్దలు
అందుకొని యారగించి నాతఁడావీడు
చెంది మునులు సతుల సతఁదెప్పించుక మంచి
విందులారగించినాఁడు వీఁడా నాఁడు " 2-48

**5.9 వినోదం :**

కేవలం కష్ట సుఖాలతోను, ఒడి దుడుకులతోను మాత్రమే జీవితం సాగితే అది నీరసంగా ఉంటుంది. దుర్భరంగా ఉంటుంది. ఎలాగైనా తప్పించుకొని పారిపోవానిపించేదిగా ఉంటుంది. అందువల్లనే జీవితంలోని తీవ్రతలను, బరువును తగ్గించి తేలిక పరిచేందుకు నూతన ఉత్సాహాన్ని పెంచుకొని జీవితాన్ని మళ్లీ ఎదుర్కొనేందుకు వినోదా లేర్పడ్డాయి. ఈ వినోదం లేకుంటే మనిషికి ఏనాడో పిచ్చి పట్టి ఉండేది. అందుకే ఇవి జీవితంలో ప్రాముఖ్యం వహించాయి. కాయకష్టం చేసుకొని కడుపు నింపుకొనే గ్రామీణులకు వినోదాలు లేక పోతే వారి జీవితం దుర్వాహ్యంగా, దుర్భరంగా ఉంటుంది.

వినోదమంటే క్రీడాదులతో ప్రొద్దు పుచ్చడం, వినోదానికి క్రీడ, వేడుక అనే అర్థాలు కనిపిస్తాయి. మనసుకు ఉల్లాసాన్ని కలిగించే వినోదాలు తేలికి పరిచే క్రీడలు ప్రొద్దుపుచ్చడానికి తోడ్పడే క్రీడలు రెండూ వినోదాల క్రిందకే వస్తాయి. అన్నమయ్య కాలంలో ఎలాంటి వినోదాలుండేవో పరిశీలించడం సమంజసం.

వేట కాంక్షను వెంటబెట్టుకొని వినోదం కోసం వేటకు వెళ్లడం ఆనాటి సంపన్నులతోను ముఖ్యంగా రాజకుటుంబాలలో కనిపిస్తుంది. ఈ వేటలో గంటలు, వలలు వాడే వారని అన్నమయ్య ప్రయోగాలు తెలుపుతున్నాయి. చేపల వేటలో గాలము ఉపయోగం కనిపిస్తుంది.

అడవి పందులను వేటాడేందుకు వెళ్లడం ఆనాడేకాదు, ఈనాడు కూడా కనిపిస్తుంది. గంట వేట ప్రయోగం ఆధ్యాత్మపరంగాను, తక్కినవి శృంగారపరంగాను అన్నమయ్య ప్రయోగించాడు.

"గంట వేటలో తగులు కాఁపురమా
కంట వత్తి వెట్టి కాచేఁకాపురమా
గంటుగిందుగాఁబొరలే కాఁపురమా
కంటమి శ్రీవతి కృప కాఁపురమా 2-34
వేయకురే వాల నాపై వెన్నెలఁగలప్పుడే
ఆయెడ నల్లు నేరేళ్ల నుట యెఱఁగరా 25-440
గాలము వంటిది నా కౌగిటి కూటమి నీకు
తూలి మరి యెందుకునుఁదొలఁగరాదు 17-414
పాపరేని కొండ మీదఁబంది వేఁట లాడనేర్చు
గోపసతుల మానమెల్ల కొల్లలాడనేర్చును 12-233

పొట్ట పోసుకోవడం కోసం ఏర్పడ్డ వృత్తే అయనా, ఇంద్రజాలం కూడా వినోద ప్రదర్శనాల్లోనే చేరుతుంది. తెలంగాణాలో ఎక్కువగా కాటిపాపలు అనే గిరిజన తెగవారు, రాయలసీమలో ఎక్కువగా దేశ దిమ్మరులు, సర్కారు ప్రాంతంలో మెట్ట జంగాలు వారు ఇంద్రజాల ప్రదర్శనలు నిర్వహింస్తుంటారు. ఇంద్రజాలం కనికట్టు విద్య మంత్ర ఔషధాదులచేత ఒక విధమయిన పదార్థన్ని మరియొక విధంగా చూపే విద్య 'మాయ' అని శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు విశదపరిచింది. ఇంద్ర జాలికులు ఊరూర తిరిగి భిక్షమెత్తుకొనేటపుడు ఈ ఇంద్రజాలాన్ని ప్రదర్శిస్తారు. నడుముకున్న చిన్న సంచిలో ఇంద్రజాల ప్రదర్శనకు పనికివచ్చే గచ్చకాయలు, మాయల బొమ్మ, పాములు, తేళ్లు, కప్ప, తిరిగేరాయి ఉంటాయి.

ఇంద్ర జాలికులు వేపాకు, మట్టి మొదలయిన వాటిని చల్లి పాములు, తేళ్లు, కప్పలు సృష్టిస్తారు. అవి కేవలం కనికట్టు ద్వారా వారి జోలె నుండి హస్తలాఘవంతో బయటకి వచ్చేవే. ఈ ఇంద్రజాల ప్రదర్శనలు అన్నమయ్య కాలంలోనూ నిర్వహించబడేవని సంకీర్తనల వల్ల తెలుస్తొంది.

"ఇందరూ నేఁడేఁటఁజేసే యింద్ర యోగపు ముద్దలు" 2-48

"పాము నాడించిన యట్టి బాల జోగి పిన్నవాఁడు
వాముల వెన్నలు దినే వలువ కాఁడు
చేముంచి కొండ లెత్తే సిద్ధ విద్యలవాఁడు
కామినులాల వచ్చేఁగానరటే మీరు" 30-112

"ఆ రూఢి మంత్ర సిద్ధుఁడవయ్యేనే యాసలును" 2-213

కొయ్య లేదా తోలు బొమ్మలాట అత్యంత ప్రాచీనమయిన కళారూపం. మనిసి చేతవేలి కొసలు సూత్రాన్ని (దారం) ధరించి కదిలిస్తూ, బొమ్మలను ఆడించే అద్భుతమయిన ప్రక్రియ ఇది. ఇది తోలుబొమ్మలు, చెక్కబొమ్మలు, గుడ్డలతో చేసిన బొమ్మలు మొదలయిన వైవిధ్యాలను కలిగి ఉంటుంది.

బొమ్మలను కథా సూత్రానుగుణంగా ఆడిన్నూ మాటలను, పాటలను నేపథ్యంలో సూత్రధారుడు సమకూరుస్తాడు. నేర్పంతా ఆడించే వాడి చేతిలో ఉంటుంది. వాయిద్య సహకారం కూడా వీరికి ఉంటుంది. స్త్రీ పాత్రలకు స్త్రీలే గొంతులు సమకూర్చడం విశేషంగా పేర్చొదగింది. మన తెలుగు ప్రాంతానికి సంబంధించినంత వరకు తోలు బొమ్మలాటకే ప్రాముఖ్యం ఎక్కువగా ఉంటుంది. అన్నమయ్య ఆధ్యాత్మిక ప్రబోధంలో ఉదహరణ ప్రాయంగా తోలుబొమ్మలాటకు సంబంధించిన సంక్షిప్త వివరణ కనిపిస్తుంది.

"తోలు బొమ్మలు దొరకొని గడియించి
గాలి చేత దానిఁగదలించి
తూలేటి రసములు తొమ్మిది గడియించి
నాలుగు ముఖముల నలుపున నాడించ" 1-163

వినోద ప్రదర్శనాల్లో పేర్కొదగిన మరో ప్రక్రియ నాటకం. వినోదానికి, విజ్ఞానానికి ఉపయోగపడే ఉత్తమ శక్తివంతమయిన సాధనం నాటకం. తొలి తెలుగు నాటకం 1860 లో వెలువడినందువల్ల అన్నమయ్య కాలంలో ఏలాంటి నాటకాలు ప్రదర్శింపబడేవో, ఏ భాషకు సంబంధించిన నాటకాలు ప్రదర్శింపబడేవో తెలుసుకోవడానికి ఆదారాలు మృగ్యం. నేటి నాటకాల తొలి రూపాలైన వీధి నాటకాలు ప్రదర్శింపబడేవని ఊహించవచ్చు. వీటినే వీధి భాగవతాలు అని వ్యవహరిస్తారు. అన్నమయ్య ఆధ్యాత్మపరంగా ప్రయోగించిన నాటకశాల ప్రయోగాన్ని బట్టి ఆనాడు నాటక శాలలుండేవని, వాటిలో ప్రతిమలు చెక్కడాలు చోటు చేసుకొన్నవని తెలుస్తుంద. శృంగార పరంగా ప్రయోగించిన ప్రయోగాన్ని బట్టి నాటక ప్రదర్శనలు ఉనికి బోధపడుతుంది. మరో శృంగార పరమయిన ప్రయోగం ద్వారా నాటకాలు నాటకశాలల్లో జరిగేవని అవగాహనకు వస్తుంది.

"నంటు నేసి నవ్వినవ్వి నాఁటకాలేపచరించి
యింటనే జాగరము సేయంచెఁగాతాను
వెంట వెంటఁదిరిగాడివేమారుఁగరగించి
దంటతనమున నాకు దిక్కఁగాతాను" 18-24

సంసారపు నాటకశాలలో ప్రతిమనైతి
కంసాలి శ్రీ వేంకట పతిమాయలోన 2-6

అలరి నాటకసాల యాటలు చూచుఁగాని
నెలకొన్న కోరికలు నెట్టన నాయందునే 34-17

ఇవేగాకుండా బొమ్మలాట, చక్రపు బిల్లాట (3-44), దాగిలి ముచ్చులాట (32-152) కోలాటం (25-349), గొబ్బిళ్ల (12-98), పగడాసాలాట (32-471) బిల్లదీపు లాట (8-179), వామన గుంటలు పులిజూదం (13-167), గచ్చకాయలాట (30-185), అల్లో నేరేళ్ల(12-179), మొదలయినవి వినోదం కోసమే సాగేవని తెలుస్తోంది. వీటిని గూర్చి బాల్య క్రీడా విశేషాలనే శీర్షిక క్రింద చర్చించడం జరిగింది. తందాన పాటలు (7-151), తెరచీర (17-326), ఏలాటం (19-206), దోబూచి (12-227),

మొదలయినవి కూడా వినోదం కోసమే సాగేవని తెలుస్తూ ఉంది.

తీరిక సమయాల్లో, ఇద్దరు గాని నలుగురుగాని లేక ఆరుగురుగాని దాయాలాడే అలవాటు ఉంది. రంధ్రాలు వేసిన రెండు చన్ని కొయ్యలను బాగా దొర్లేటట్టు వేస్తారు. దానిలో వచ్చిన సంఖ్యను బట్టి కాయలను కదలిస్తారు. అన్ని కాయలు తొందరగా పల్లు అయితే గెలిచినట్టు భావిస్తారు. ఈ విధంగా దాయాలాడడం అన్నమయ్య కాలంలోనూ ఉండేదని అతని పాట తెలియజేస్తుంది.

"చొల్లెపు ఉట్టులతోడ సుద్దులెందాఁకాఁజెప్పేవు
అల్లదె మాయిల్లు దాయాలాడుదము రావోయి " 28-304

స్త్రీలూ స్త్రీలుగాని, పురుషులు పురుషులుగాని లేదా స్త్రీ పురుషులిద్దరూ గాని వినోదం కోసం చదరంగం ఆడడం కనిపిస్తుంది. అన్నమయ్య పాటలోని ఈ చంరంగం ఆట కపిపిస్తుంది.

"దివ్వెలెత్తఁబొద్దు కాడతెరలోన నున్నవాని
రవ్వగా బిలిచి చదరంగాలే మాడీనే" 35-4

ఒక అంశానికి సంబంధించి అవును కాదను కోవడంతో పందేలు వేసుకోవడం సంహజం. అన్నమయ్య కాలంలో పందేలు వేసుకొనే అలవాటు ఉందనడానికి అయనప్రయోగమే సాక్ష్యం.

"అందుకెంత గడించేవే అతని మీద
పందెము వేయఁగాచేయి పట్టేఁగాక " 22-7

అన్నమయ్య కీర్తనలో కనిపించే నెత్తము పందెము అనే ప్రయోగం పాచికలాటలో పందేలు వేసుకొనే ఆనాటి అలవాటును తెలయి జేస్తుంది.

"నెత్తము పందుముతోడ నేను నీవు నాడఁగాను
యెత్తు చెప్పీ నీకు నాపె యెవ్వతో కాని " 34-10

పొద్దుపోనివాళ్లు పొడుపు కథలు వేసుకోవడం, దాన్ని విప్పినవాళ్లు మారు కథలు వేయడం అన్నమయ్య కాలంలో కనిపిస్తుంది.

"కందువ నాతఁడు నాతోఁగతలు చెప్పగాను
సందుసుడి నీమాటలు చవులైనటే" 24-247
అన్నియు నీయందే అమరెనట
కన్నియు ఇందుకు మారుగత చెప్పవే " 30-7

రాత్రిపూట పురాణ కథలు చెప్పుకోవడం ఇపుడు కూడా కనిపిస్తుంది. ఈ పురాణ కథలు ప్రశక్తి అన్మయ్య కీర్తనల్లో ఒక చోట కనిపిస్తుంది.

"వినుఁబరాణ కథలు వివరించి యొక వేళ
పెనచి సందేహములె పెంచునొకవేళ " 1-97

డబ్బు పెట్టి ఆడే ప్రతి ఆట జూదమే. ఈ జూదం ప్రస్తావన అన్నమయ్య సంకీర్తనరాశిలో చాలా చోట్ల కనిపిస్తుంది.

"నవ్వు నవ్వి నీతోను నటనలు సేసేనంటే
యెవ్వలనో జాజమాడేవేమే సేతును
పువ్వుల ఎలె నీమేను పొదిగి భోగించే నంటే
చివ్వనఁచెంజేమటల చిత్తడిమై నున్నది" 14-28

## 5.10 కళలు:

కళ మానవునికి ప్రధాన విజ్ఞాన కాంక్షల ప్రతిఫలం. జీవితం పరిపూర్ణం కావడం, జీవిత గూడార్థాలు విస్తరించడం, కళ పరమావధి అవుతుంది. ఉపయోగ పడే ఏ విద్య అయినా కళే. హేమ చంద్రుడు 'కళ' అంటే శిల్పం, విజ్ఞానం అనే అర్థాలు చెప్పాడు. అమరకోశంలో కళ అంటే విద్య అని చెప్పబడింది.

కళలు 64 అని ప్రసిద్ధి వీటిలో కవిత్వం, సంగీతం మొదలయినవి లలిత కళలు. ఇతరములయినవి ప్రయోజన కళలు. ఏది ఏమయినా సౌందర్యం, ప్రయోజనం అనేవి కళా ధర్మాలుగా నిరూపించవచ్చు. తాళ్లపాక అన్నమయ్య కీర్తనల్లో కళలకు సంబంధించిన కీర్తనలు కూడా చోటు చేసుకున్నాయి.

ఒక నాయిక విరహంతో నాయకుని రూపాన్ని గోడపై వేసుకుంటున్నట్లుగా ఈ క్రింది కీర్తనలో కవి వర్ణించాడు.

" వీడే మిచ్చెనంటా వచ్చి వెలది పానుపు మీద
పాడు కొంటానున్నది నీ పాదములెల్లా
గోడపై నీ రూపము కోరి చిత్తరువుగాను
వేడుకతో వ్రాసుకొంటా వేగించుక వున్నది " 19-449

అన్నమయ్య 'కళ' శబ్దాన్ని వివిధ రకాల అర్థాలలో ప్రయోగించాడు.

"జీవ కళ నంటి నట్టి చిక్కు వదిలించుకొంటే
దేవుడు తన చేజిక్కి తిరమౌట " 2-506

"కమ్ముకొన్న నీమోము కళలు దేవారగాను" 31-69

"చూపుల గళలు నిండె సురతము పంట వండె
వోపిక నిన్నాపె నోరూరించెనయ్య " 29-222

"చెక్కుల కళలు మించె చేతుల జెమట నిండే " 31-286

### 5.10.1 వాయిద్యాలు :

అన్నమయ్య సంకీర్తనల్లో వాద్య శబ్దం, వివిధ వాయిద్యాల ప్రస్తావన అనేక చోట్ల కనిపిస్తుంది.

" ధర పై బ్రహ్మాది దేవత లెల్లాను వచ్చిరదె
వరుసతో వాయిద్యాలు వాయించరో " 31-432

వాయిద్యాలలో కిన్నెర, గంట, తాలాలు, తుత్తురు కొమ్ము, దివ్య దుందుభులు, దేవ దుందుభులు, పిల్లనగ్రోవి,భేరులు, మేళం, వీణ మొదలయినవి అన్నమయ్య సంకీర్తనల్లో కనిపిస్తాయి.

మచ్చుకు కొన్ని :

కిన్నెర :

నెలత మంచముపై కిన్నెర వాయించి వాయించి
తలకొని నీవు రాఁగాఁదలవంచెను 26-95

గంట :

"గురుడ ధ్వజమదే ఘంటారావములదే 8-164

తాళము :

"ఉంచానఁగతి(?) గతుల మాదేవుతుత్తురుగొమ్ము
అంచలఁదాళముఁగూడె నదె వినవయ్యా 19-207

తుత్తురుగొమ్ము :

పొంకపు తుత్తురు కొమ్ము పొలుపైన నీ సొమ్ము
వేంకట నగము చాయపిట్టల రాయ 12-96

దేవ దుందుభులు :

దేవ దుందభులు మ్రోసె దిక్కు తెల్లాఁజల్లనాయ
శ్రీ వేంకటేశుడితోడి చిత్తగించీని 26-558

పిల్ల గ్రోవి :

"పిల్ల గ్రోవి రవములు చెరయించగానే నదే
గొల్లెతల మట్టెలకు గుండె మతి
పల్లవపు పదముల పాటలు పాడుచు 30-114

భేరులు :

కావించి భేరులు మ్రొసె గరుడ ధ్వజంబెక్కి
దేవతలు రారో దేవుని పెండ్కికిని 8-194

వీణె:

వీణె నేను వాయించఁగ వేడుకతోడ నట్టె

రాణించిన సతులలో (తో) రతికిఁజెప్పించెదను 29-462

శంఖం :

"మౌనపు శ్రీ వేంకటేశ మొపి గంటేలానే

బూని శంకమూదగానే పార యొత్తేనే 27-458

పై వాయిద్యాలను సంబంధిత వృత్తికారులు వాయిస్తారు. ఈ వాయిద్యాలు ఉత్సవాల్లో, సంబరాల్లో, వేడుకల్లో ఎక్కువగా వాయిస్తారు.

### 5.11 నమ్మకాలు :

మానవునికి సమాజం నుండి లభించే సాంస్కృతిక అంశాల్లో విశ్వాసం ఒకటి. అదిమ మానవుని కాలం నుండి ఆధునిక కాలం దాకా ఈ నమ్మకాలు జీవనంలో అనివార్యమయిన అంశాలు. వైయక్తిక భయం నుండి పుట్టిన ఈ విశ్వాసాలు సమాజం అందించిన కానుకలే. కొన్ని విశ్వాసాలలో వైజ్ఞానిక సత్యం ఉంటుంది. సామాన్య మానవులలో చెలామణిలో ఉన్న కొన్ని నమ్మకాలు భయం నుండి ఏర్పడినవే. పురాణం, ఇతిహ్యాం, ఇతిహాసం మొదలయినవి విశ్వాసాలకు కారణాలు. సామాన్యంగా విశ్వాసంలో భావన, క్రియ అనే రెండు అంశాలున్నాయి. పిల్లిన చూచినపుడు శంకించడం భావన అయితే, బయటకు పోకుండావెను దిరగడం క్రియ. భాష పుట్టనప్పటి నుండి విశ్వాసాలు ఒకరి నుండి ఇంకొకరికి ప్రసారమయ్యాయి. ఈ నాగరికి ప్రపంచంలో కూడా నమ్మకాలకు కొరత లేదు. మూహూర్తం, శకునం, భవిష్యం, దయ్యం, భూతాలు మొదలగు వాటికి సంబంధించిన నమ్మకాలు ఇంకా సాగుతూనే ఉన్నాయి. యజ్ఞాయాగాదుల, జాతర వ్రతం మొదలగువి ధార్మికమైన నామ్మకాలు. ఈ నమ్మకాలు ఎక్కువగా గ్రామీనుల్లోనే కనిపిస్తాయి.

నమ్మకాలను వైజ్ఞానికాలు, అవైజ్ఞానికాలు అని కొందరు విమర్శించారు. గృహ వైద్యానికి సంబంధించిన విశ్వాసాలు వైజ్ఞానిక విశ్వాసాల కోవకు చెందుతాయి. లోక పరిశీలనం నుండి పిట్టిన వాతావరనానికి సంబంధించిన పశుపక్షాదులకు చెందిన నమ్మకాలు ఈ కోవకు చెందుతాయి. దయ్యం, భూతం, ప్రాణబలి, పూనకం మొదలయిన ఆచారాలు బలమయిన నమ్మకాలు నుంచే పుట్టాయి. తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనల్లో అనేక విశ్వాసాలు కనిపిస్తాయి. అన్నమయ్య సంకీర్తనల్లో విశాసం అనే మాట చాలా చోట్ల కనిపిస్తుంది. విశ్వాసం అంటే నమ్మకం. మచ్చుకు :

"కాలము కడమ లేదు కర్మము కడమ లేదు

కేలి విశ్వాసము గలిగిన పాటి 27-90

### 5.11.1 నొసటి వ్రాతను నమ్మడం:

వ్రాతలు అనేక రకాలు. కాగితపు వ్రాత, తాళపత్ర వ్రాత, తామ్ర పత్రవ్రాత, శిలలపై వ్రాత మొదలగునవి. వ్రాతలన్నీ మానవుడు వ్రాసేవి. అయితే నొసటి వ్రాత అనేది బ్రహ్మ దేవుడు వ్రాస్తాడు. ఆ వ్రాత ప్రకారం మానవ జీవితం సాగుతుందని గ్రామీణుల నమ్మకం. ఆధ్యాత్మిక విశ్వాసం ఉన్నవారికి ఈ వ్రాత పట్ల నమ్మకం ఎక్కువ. అన్నమయ్య సంకీర్తనల్లో నొసటి వ్రాతను చాలా చోట్లు స్పష్ట చేశాడు. మచ్చుకు -

"నుదుట వ్రాసిన వ్రాలు నూరేండ్ల పత్రము
పొదలు నా కర్మమే పూట కావు 1-469
తొలి జన్మంబున దోష కారియై
నలుగడ దిప్పెను వ్రాత 1-233

### 5.11.2 భూత విశ్వాసం :

ఒక వ్యక్తి ఆత్మ హత్య కారణం వల్లనో లేదా ఇతర పన్నాగం వల్లనో అసువులు కోల్పోతే ఆ జీవి కాలం తీరే దాకా భూమిలో భూత ప్రేత పిశాచంగా జీవిస్తాడని గ్రామీణుల నమ్మకం. అన్నమయ్య సంకీర్తనల్లో ఈ భూతాల ప్రస్తావన చాలా ఛోట్ల కనిపిస్తుంది.

"బూతమై అడవిలో బొక్కుచుదానుఁడక యీ
బూత జన్మమేల మోచె యిచ్చిన ప్రాని" 1-299
"పుడమి నిందరి బట్టి భూతము కడు
బొడవైన నల్లని భూతము" 1-109

పాపం చేస్తే నరకానికి వెళతారని, పుణ్యం చేస్తే స్వర్గానికి వెళతారని గ్రామీణుల్లో నాటుకు పోయిన విశ్వాసాల్లో ఇది ఒకటి. ఈ విషయాన్ని అన్నమయ్య ఒక సంకీర్తలో తెలయ జేశాడు.

"ఉండగిలి నరకాల నుడుక బోయెద మింక
వండ గిని కూరవలె నాయ బతుకు" 1-90

### 5.11.3 బాల రక్షకు సంబంధించిన నమ్మకం :

పసి పిల్లలకు దిష్టి లేదా దోష నివారణకోసం అనేకమయిన రక్షలు వాడే అలవాటు గ్రమీణుల్లో ఉంది. అన్నమయ్య ఆధ్యాత్మిక సంకీర్తల్లో వివిధ రక్షల ప్రస్తావన కనిపిస్తుంది.

"పులుగు నెక్కిన వాడే పులుగు దోషపు రక్ష
ఱలు బాలుఁడైన వాఁడే బాల గ్రహ రక్ష
మొలచి పిన్నైమిన్ను ముట్టిఁబెరగిన వాఁడే
తొలఁగ దోసేటి ముట్టు దోషపు రక్ష
బూ(పూ?) తకిఁజంపిన వాఁడే బూతికి వాకిట రక్ష
పాతాళనఁగూర్మమైన పతి గుంత దోష రక్ష
ఘాతఁగరుణాకరుడై కరుణాదృష్టి వాఁడే
మాతర తరముఁదిష్టి మంత్రపు రక్ష
పాముపైఁబండేటి వాఁడే పాముల వాకట్టు రక్ష
సేమపు సర్వ జీవాత్మ జీవ రక్ష

నేమపు శ్రీ వేంకటాద్రి నిలయుండై యున్నవాడే
యేమిటాను మావురుఁటి యంటి రక్ష 10-54

పై కీర్తనలో రక్షల ప్రస్తావనే గాకుండా దశావతారాల్ని కూడా కవి వర్ణించాడు.

అలాగే మునిమాపు వేళ పిల్లల్ని వీధులలో తిప్పడం మొదలయినది అరిష్టమనే భావన అన్నమయ్య శ్రీకృష్ణ కీర్తనలో వ్యక్తం :

"సారెకు నంటకురేఁజడనందురు
ధీరుడాతడున్నతపు దేహియట
బాయిట బెట్టకురే పక్షలు పాడేది పొద్దు
వోయమ్మ బాలులకు నొప్పదందురు
మాయపు బలుకొగటి మచ్చిక నీ బాలుని
చేయిచ్చి యొక్కించుకొన జేరేనట
పంచల దిప్పకురే పాములు వెల్లేటి పొద్దు
కొంచెపు "బాలులు బైకొను నందురు
మించిన పామొకటి మెరసి యీ బాలుని
దించక మొక్కించుకొన దిరిగేట
అలమి పట్టకురే అంటగా కుండెడి వారు
తోలరమ్మ బాలులకు దోసమందురు
కలికి యీ తిరువేంకట పతిగదిసిన
వెలగి వేగమే చీర చిక్కినట " 12-247

ఇప్పటికీ కాస్త ప్రాచీన విశ్వాసాలకు ప్రాధాన్య మిచ్చే మునిమాపటి వేళ పిల్లల్ని తిప్పరు. అంటయిన వారు పిల్లల్ని తాకడానికి ఏ మాత్రం సమ్మతించరు కూడా. సగినాలుక్కు సంబంధిచంన ప్రస్తావన కూడా కనిపిస్తుంది ఈ క్రింది కీర్తనలో

"సోయగపు సగినాలు చూచి చెప్పితినిదివో
తీయని నా రుణమెట్ట తీర్చేవో ఇపుడు 33-325

## 5.12 సామెతలు :

ఒక విస్తృతమయిన విషయం అందంగా, అర్ధవంతంగా సంక్షిప్తంగా ఒకటి లేదా రెండు వాక్యాల్లో ఇమిడి వుండే ఇది సామేత అవుతుంది ఈ సామెతలు సందర్భశుద్ధి, సమయ స్ఫూర్తి, భాష పొందిక, భావ పరంపరతో ఉండి నిండుదనంతో తొణికిసలాడుతూ ఉంటాయి. సందర్భనుసారంగా ప్రయోగించడానికి యోగ్యమయిన మాటల కూర్పు వుంటుంది.

సామ్యం, ప్రచుర్యత, తరతరాల అనుభవ మూలం, సాంప్రదాయికత, సంక్షిప్తత, శ్రవ్యత

అనేవి తెలుగు సామెత ముఖ్య లక్షణాలుగా చెప్పవచ్చు. అన్నమయ్య సంకీర్తనల్లోని సామెతల్ని మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. మొదటిది ప్రాచీన కాలం నుండి ప్రజానీకంలో ప్రచారం పొందుతూ అన్నమయ్య రచనల్లో కనిపించేవి.

శక్తికి మించిన కోరికను కలిగి ఉండడం వ్యర్థ ప్రయాస, కాలయాపన మాత్రమే కాదు, దాని వల్ల మానానికీ, ప్రాణానికీ కూడా భంగం కలుగుతుంది. ఈ విషయాన్ని అన్నమయ్య విశద పర్చాడు.

"అందని పండ్లెకేల అఱ్రు చాచేవీపు " 3-67

ఏమీ మాట్లాడని వ్యక్తితో ఊరందరు పిలిచినా పలుకడు. అటువంటి వ్యక్తితో ఎవ్వరు చాలలేరు. వియ్యానికైనా, కయ్యానికైనా సరిజోడు కావాలంటారు. ఈ విషయాన్నే అన్నమయ్య ఈ క్రింది పాటలో చేప్పాడు.

"ఊరకున్నవారి కూరోపదన్నుట్టు " 25-540

ఈలాగే అనేక రకాలయిన కీర్తనలు కనిపిస్తాయి.

రెండవది - ప్రసిద్ధ సామెతలకు బింబ ప్రతిబింబాలుగా కనిపించేవి. అంటే వ్యవహారంలోని సామెతలకు అన్నమయ్య వాక్యాలకు పోలిక లెక్కువగా ఉంటాయి.

కొందరు మందుమతులయిన వ్యక్తులు ఉంటారు. తమ దగ్గరే ఉన్న వస్తువునే ఊరంతా వెతుకుతారు. దానికి కారణం వారికున్న అమితమయిన ఆలోచనలే. ఈ విషయాన్నే ఈ క్రింది కీర్తనలో అన్నమయ్య తెలియ జేశాడు.

"మేడమీది మేక పిల్లను బెట్టుకొని వూరంతా వెదకాడు "
అరుత లింగము గట్టి పరువతమేగిన భక్తుడు " 5-19

కొందరు ప్రత్యేకమయిన వ్యక్తులు ఉంటారు. వారి మనస్సు కూడా విలక్షణంగా ఉంటుంది. వారికి ఎన్ని చెప్పినా తమ గుణాన్ని వారు పోనిచ్చుకోరు. ఎపుడూ వక్రబుద్ధితోనే ప్రవర్తిస్తారు. సహజంగా కుక్కతోక వంకర, వెదురు బద్దలు తోకకు కట్టి బిగించినా మరలా వెదురు బద్దలు విప్పిన వెంటనే వంకరగా తయారవుతుంది. ఆ కుక్క తోకతో కొందరి వ్యక్తుల మనస్సును పోల్చి చెబుతారు. ఈ విషయనాన్నే అన్నమయ్య ఈ క్రింది కీర్తనలో తెలియ జేశారు.

"కుక్కతోక వంకర
ఏటి వంకలు దిద్దవసమా " 4-58

ఇలాగే సహజమయిన సామెతల్ని అన్నమయ్య సంకీర్తన రావిలో చాలా వరకు చోటు చేసుకున్నాయి.

మూడవది - వాడుకలో లేక పోయినా అన్నమయ్య రచనల్లో వాడబడి క్రమంగా జన వ్యవహారంలో సామెతలుగా నిలిచి పోయినవి చాలా వున్నాయి. మచ్చుకు రెండు. ఇనుము గట్టిగా ఉంటుంది. లక్క లగ్గి తగలడంతోనే కరిగి పోతుంది. అలాగే ఆత్మస్థైర్యం ఉంటే ఎటువంటి వారినైనా ఎదిరించవచ్చు. మనిషి బలంగా ఉండవచ్చు. కాని మనస్సు పిరికైతే ఎందుకూ పనికి రారు. అని ఈ క్రింది కీర్తలో అన్నమయ్య చెప్పాడు.

" ఉక్కువంటి గుండెలోన లక్కవంటి మనసు " 14-297

చీకూ చింతా లేనివారు పుష్టిగా హాయిగా ఉంటారు. మనిషి మానసిక బాధలకి గురి అయితే అతడెంత తిన్నా అసంతృప్తిగా ఉంటాడు. పొరుగింటి వారి దగ్గర తిట్లు తిని నానాబాధలతో పాయసాన్నంతిన్నా ప్రయోజనం లేదు. సొంతంగా గంజి కాచుకున్నా అదే ఆనందంగా ఉంటుంది. ఈ విషయాన్నే అన్నమయ్య ఈ క్రింది కీర్తలో తెలుపుతాడు.

" కంత లేని గుడి సొక్క గంపంతయినాఁజాలు

చింతలేని యంబలొక్క చేరెఁడే చాలు " 11-3-48

ఇలాగే అన్నమయ్య సంకీర్తన రావిలో ఆలా సామేతలు కనిపిస్తాయి.

**5.13 గ్రామీణుల మనో భావము :**

గ్రామీణుల మనస్తత్వాన్ని పరిశీలించినపుడు మానవుడు శక్తికి మించిన కోరికలు కలిగి ఉండడం, స్వార్థపూరితమయిన జీవితాన్ని గడపడం, వివేక రహితంగా ప్రవర్తించడం మన మనో భావాన్ని ఎదుట వారికి స్పష్టం చేయక పోవడం, గొప్పలకు పోయి తనకంటె ఉన్నతులను అనుకరించి అపహాస్యానికి గురి కావడం, తన రక్షలో ఉన్నవారి మీద కూడా దౌర్జన్యం జరపడం, కారణం లేకుండా గాభరాపడి నవ్వులు పాలు కావడం వంటివి ఎన్నో చెప్పుకోవచ్చు.

పూర్వ జన్మ సంస్కారాన్ని బట్టి గాని తాము మసలుకునే సాంస్కృతిక వాతావరణాన్ని బట్టి గాని ప్రజల మనస్తత్వాలు ఏర్పడే అకాశం ఉంది. అంటే ప్రజల మనో భావాలు ఆనాటి సంస్కృతికి, వారి సంస్కారానికి అద్దం పడతాయన్నమాట. అందువల్లనే అన్నమయ్య నాటి సాంస్కృతిక జీవిత పరిశాలనలోనే నాటి మనస్తత్వ పరిశీలన కూడా ఇమడ్చడం జరుగుతూ ఉంది. నేటి లాగే నాడు కూడా విబిన్న మనస్తత్వాల ప్రజలు, విభిన్న ఆలోచనాధ్వనులు వాటిని అన్నమయ్య విస్మరించలేదు. నిర్లక్షించనూ లేదు. తన సంకీర్తల్లో స్థానం కల్పించాడు. స్థాలీపులాక న్యాయంగా మనల్ని కూడా తెలుసుకేనేటట్టు చేశాడు.

ప్రతి మనిసిలోనూ రకరకాల ఆలోచనలు, రకరకాల అభిరుచులు, రకరకాల ఆశలు. ఇది అన్నమయ్య పాటలోనూ ప్రతిధ్వనిస్తుంది.

" ఎన్ని కొలువులు దనకు నెన్నియును చరణలు

ఎన్ని యాసలు మరియు నెన్ని మోహములు

ఎన్ని గ్వర్వములుఁదనకెఇన్న దైన్యంబులివి

ఇన్నియునుఁదలప మరి యెన్నైన గలవు " 11-3-36

ఉన్నవాటిని లేనివాటిని ఊహించుకుని కోరుకునే మనస్తత్వాన్ని ఇక్కడ చూడవచ్చు.

"కామించునూరకే కలవియు లేనిపి

యేమి గట్టుకొని నీదేహి

వాములాయ నిరువది యొక వావులు

యేమని తెలసెనో యీదేహి 1-419

అందని మాను పండుకు ఆశపడే మనస్తత్వం ఈనాడే కాదు, ఆనాడు కూడా ఉంది.

" ముందు వెనక చూడక మొక్కలపు పరువేల

అందని మాని పంటికి నాసపడవచ్చునా " 3-96

అయిన దానికి, కాని దానికి తప్పులు బట్టే మనస్తత్వం నేటి అత్తలకే కాదు ఆనాటి అత్తలకు కూడా సొంతం.

" చుంచుల మాయత్తవారు చొప్పు వట్టేరు " 32-169

ఇల్లాలున్నవారు కూడా వెలయాలి కోసం లేదా మరో మానిని కోసం మరులుగొనే మనస్తత్వం అన్నమయ్య కీర్తనల్లో కనిపిస్తుంది.

" ఇంతిని వద్ద చెట్టుక యేల పిలిచీనె నన్ను

బంతి గట్టరతులేమి పేసుల దొడ్డే " 17-505

పేదవాళ్లు ధనికుల ఆదరణకు పాత్రమయినపుడు తక్కివాళ్ల అసూయతో కుళ్లడం ఆనాడు కూడా కనిపిస్తుంది.

"మేదరింటి లంజవోయి మేదినీవు దగులఁగ

గోదిలి కువిటులెల్ల గల్లినయట్టు " 11-2-31

అన్నమయ్య అధ్యాత్మ సంకీర్తనల్లోనూ గ్రామీణుల మనస్తత్వాన్ని తెలిపే అంశాలు అడుగడుగునా కనిపిస్తాయి. వాటి గురించి తెలియ జేయడం ఆయన ఉద్దేశ్యం కాకపోయినా ఇతర విషయాలు ప్రస్తావించేటపుడు అవి దొర్లుతాయి.

తన ఇచ్ఛానుసారం జరగుతున్నంత వరకు మనిషి అన్నంటికీ తానే కర్త ననుకుంటాడు. తన వల్లనే అంతా జరుగుతుందనుకుంటాడు. తను అనుకున్నది ఏదీ జరుగకపోయే సరికి అంతా దేవుడి మాయే అని అన్నిటికీ ఆ దేవుడే ఉన్నాడని వేదాంతంలో పడతాడు. ఈ మనస్తత్వాన్ని ప్రతిబింబించే మాటల్లో ఒక్కటే దిక్కులేని వారికి దేవుడే దిక్కు అనే మాట. దీన్ని అ్నమయ్య తన కీర్తనల్లో వాడుకున్నాడు. ఆ కాంల మనస్తత్వానికి అద్దం పడుతుంది.

" దిక్కులేని వారికెల్లా దేవుడొక్కడే దిక్కు

చిక్కిన వారికి నెల్లా శ్రీపతే గతి " 3-291

మనసు స్వభావాన్ని మానసిక అవస్థలను ఒక మాటలో చిత్రంతో అన్నమయ్య కళ్లకు కట్టినట్టు చిత్రించాడు. ఏ ఇబ్బందీ లేనపుడు మనసు నిశ్చలంగా, నిశ్చింతగా ఉంటుంది. ఏదైనా ఒక తాకిడి ఏర్పడినపుడు అలలు అలలుగా నీల్లు కదిలినట్టు అనేక మయిన తాకిల్లు అందులోనుంచి అవిరభవిస్తాయి. ఎంతో అశాంతిని, అలజడిని సృష్టిస్తాయి. ఈ విషయాన్నే అన్నమయ్య మనోహరంగా వర్ణించడం ఇక్కడ గమనించవచ్చు.

" తలంచుకుండగ వలె తలంచితె గ్రామాదులు

పొలుచు నిప్పుల నెయి పోశినట్టు
కలుగ కుండగవలె కలంగి తనే మనసు
చెలంగి చీమల పుట్ట చిమ్మ రేగినట్టుందు " 2-369

నాయకుని చేతలు నాయిక హృదయాన్ని గాయపరచాయి. ఆమె వాటిని దాచుకోలేక సిగ్గుతో తల దాచుకునే సమయంలో చెలులు వాటిని ప్రస్తావించారు. అది పుల్ల మీద చల్లిన ఉప్పులాగ నిప్పును తలపించే బాధ కలిగించిందని నాయిక వాపోతుంది. పరుల ఎత్తు పొడువు లేదా దెప్పి పొడుపు మనసు మీద ఎటువంటి ప్రభావాన్ని కిగిస్తుందో చక్క/గా ఆవిష్కరించే అన్నమయ్య మాటలు పరికించ దగ్గవి.

" చెప్పకు చెప్పకు నాకు సిగ్గయ్యానికనేల
నొప్పి సేసె నాత డింత సొచ్చితి నేను
కప్పిన(బోవు నేతలు కాలినపుండ్ల లోన
నుప్పులు చల్లక తలరోసతులు " 12-33

ధర్మ సాధనం కోసమే శరీరమని విజ్ఞులు భావిస్తే తిని తిరగడం కోసమే అని అజ్ఞులయని గ్రామీణులు భావిస్తారు. అన్ని విద్యలు, అన్ని వృత్తులు అందుకేనని వారి అభిప్రాయం. ఈ అభిప్రాయాన్ని ఆధారంగా చేసుకొని వచ్చిన జాతీయమే ' కోటి విద్యలు కూటి కొరకే " అన్నది.

" కోటి విద్యలును గూటి కొఱకె పో
చాటువ మెల(గేటి శరీరికి
తేటల నా(కలి దీరిన పిమ్మట
పాటుకు(చాటే బయలైపోవు " 11-1-44

ఒక ఇబ్బంది మీద మరో ఇబ్బంది వచ్చి పడినపుడు బాధ మరింత అధిక మౌతుంది. బాధ కలిగించే గోరు చుట్ట మీద రోకటి పోటు పడడం మరీ బాధకరం కదా. అమాయకులయిన గ్రామీణుల అభివ్యక్తికి వారి మనస్తత్వ ప్రదర్శనకు ఈ ఉదాహరణ చక్కగా సరిపోతుంది.

" పోకలంతేసి ముత్యముల కంఠ సరులవి
వ్యంగపు గుబ్బల మీద వేగుంగాక మానునా
కాకల నడుము చిక్కెంగదె గోరు చుట్టు మీద
రోకటి పోటాయె నమ్మరో తరుణి " 3-306

ఒక అపకారునికి మరో అపకారం చేసే మనస్తత్వం సామాన్యుల్లో కనిపిస్తుంది. ఆ అపకారం ముందటి దానితో సమానమే. అయితే ' కుక్క కాటుకు చెప్పు దెబ్బ ' అని గ్రామీనులు దానిని శ్లాఘిస్తారు. అటువంటి మనస్తత్వాన్ని ప్రతిబింబించే ఈ సామెతకు కూడా అన్నమయ్య తన సంకీర్తల్లో స్థానం కల్పించడం గమనిచదగ్గ అంశం.

" బుక్కన రిక్కన చెల్లు బూమన కామన పేరి
బక్కల నిందరి నోర బాడి పాడి
యెక్కుడైన తిరువేంకటేశుని దలంచలేక
కుక్కు కాటు చెప్పు కూడెనిన్న రోతలు " 2-195

హరిని ఎంతగా తలిస్తే అంత కలిమి, సుఖము కలుగుతాయని ఆనాటి వారి నమ్మకం. పైడి ఉన్నంతే తూకమని, పిండంతే నిప్పటి అని విశ్వాసం. దీనివల్ల ఉన్న దానితో సరిపుచ్చుకొనే ఆనాటి గ్రామీణుల మనస్తత్వ ం అభివ్యక్త మౌతుంది. అన్నమయ్య పాట దీన్నే సూచిస్తుంది.

" తలపులో హరి నెంత దలఁచేనేఁడే వాసి
కలిమియు సుఖమును గల దంతే
తులఁదూఁచెంత తూఁకము నంతే
నెలకొన్న పిండెంత నిప్పటీ నంతే " 1-213

ఒక దాని వల్ల వచ్చే కష్టాన్ని తట్టుకోలేక మరొక దాని మరుగు జొచ్చినపుడు దానికంటే కూడా అధిక కష్టం వస్తే మనిషి మనసు మరింత సంక్షోభిస్తుంది. ఎద్దు తన్నగా, తన్నే స్వభావం కల గుఱ్ఱం చాటుకు వెళ్లినట్లయిందని మౌనంగా రోదిస్తుంది. అన్నమయ్య ఇటువంటి మనస్తత్వాన్ని కూడా తన పాట ద్వారా దిజ్మ్రాత్రంగా సూచించాడు.

" బూటకములు నెల్ల బొరలి సంసారంబు
పాటు దెచ్చిన యీ బ్రదుకు
నీటుగ నెద్దు దనిన నీ గుఱ్ఱము
చాటుకేగినయట్టి చందమాయే " 2-192

ఒక గొప్ప ప్రయోజనాన్ని ఆశించి మాత్రమే గొప్పకార్యానికి పూనుకోవాలి. చాల స్వల్పమయిన ప్రయోజనాన్ని ఆశించి గొప్ప కార్యానికి పూనుకోవడం హాస్యస్పదం. అజ్ఞానమయం. అయితే తమ అజ్ఞానాన్నే మహాజ్ఞానమనుకొని చాలా మంది ఈ విధంగా ప్రవర్తిస్తుంటారు. వీరు ఈ మనస్తత్వాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ అన్నమయ్య వారిని అవహేళన కూడా చేశాడు.

" కొండ దవ్వుట యోలుక కొరకాతా
గొండ యెక్కుట దిగుట కొరకా
కొండల కోనేటి పతి గొలిచి తనదు
నిండినాపద లెల్ల నీఁగ వలెఁగాక " 1-115

ఉపకారం చేసిన వారికి అపకారం చేయడం అసహ్యకరం. అధిక్షేపకరం. అయితే ఈ మనస్తత్వం నాటి ప్రజలలో ఉన్నట్టు అన్నమయ్య పాట ఒకటి దానిని బయట పెడుతుంది.

" పూవుల చేసిన వారి బొగ్గిటవేతురా
నీవేమి సేసినాను నిండనవ్వీ నతఁడు " 26-246

తన సమీపంలోనే ఉన్న వస్తువుల్ని గ్రహించకుండా అది ఎక్కడో ఉందని అన్నిచోట్లా వెదికే వెఱ్ఱి ఈనాడే కాదు ఆనాడు కూడా ఉండేది. ఈ వెఱ్ఱి మనస్తత్వాన్ని వెక్కిరిస్తూ వాళ్ల అజ్ఞానాన్ని సున్నితంగా విమర్శిస్తూ అన్నమయ్య చేసిన వ్యాఖ్యానమే అందమయిన ఈ మాటల పాట.

"మేడ మీద మేక పిల్లను బెట్టుకొని వూరంతా వెదకాడు
అరుతలింము గట్టి పరువతమేగిన భక్తుడు " 5-19

ఎన్నిచూసినా ఎన్ని విన్నా ఏమాత్రం మారని మనస్తత్వాలు ఎన్నో ఎన్నో. వాటిని సంస్కరించడం మామూలుగా మార్చడం ఎవరికీ తరం కాదు. అందువల్లనే కుక్కతోక వంకర అని, ఏటి వంకర తీర్చలేరని సామెతలు వచ్చాయి. ఈ సామెతను వాడిన అన్నమయ్య తన కాలంలో కూడా ఇటువంటి మనస్తత్వం ఉనికిని ధ్వనింప జేశాడు.

"కుక్కతోక వంకర
ఏటి వంకలు దిద్ద వసమా " 4-58

ఇతరుల తప్పును ఓర్చుకున్నపుడు చుట్టరికం బలపడుతుంది. అలా ఓర్చుకొని నాడు అది చెడ్డరికంగా పరిణమిస్తుంది. ఓర్చుకునే మనస్తత్వం ఓర్చుకోని మనస్తత్వం రెండూ కూడా ఆనాడు ఉండేవని అన్నమయ్య పాట వల్ల అభివ్యక్తమౌతుంది.

"ఓరిచితే జుట్టరికమొల్లకుడె జెట్టిరిక
మీరసవు వాపోటు వీడనేల " 26-108

ఎంత చేసుకుంటే అంతే సిద్ధిస్తుందనే మనస్తత్వం ఆనాడు కూడా ఉండేదనేందుకు అన్నమయ్య పాటే ఆధారం.

"తన కర్మ మెంత చేఁతయు నంతే
గొనకొన్న పని యంత కూలీనంతే " 1-213

నమ్మేటట్లు అబద్ధాలు చేప్పే నైజం నరనారీమణుల ఇరువురికి సొంతం. అందునా దక్షిణ నాయకులకు అది తప్పదు. ఈ మనస్తత్వాన్ని తెలిపే అన్నమయ్య పాట గమనించదగి ఉంది.

"కొమ్మ చూడవే కొలిమి గూటిలో
నమ్మోడి సూదులె యదెవీఁడు
ఎమ్మెలు నెరవుచు నెక్కడ దిదిగో
నమ్మిక బొంకులు నను సొలసీని " 12-124

ఎక్కువ ఇబ్బంది పడి ఏదో పొందడం కంటే ఇబ్బంది పడకుండా కొంత మేలు పొందినా కుదవకాదనే మనస్తత్వం ఆనాటి వారిలోనూ అధికంగా ఉండేది. అన్నమయ్య పాటే ఇందుకు ఉదాహరణ.

"లంపట పడని మేలు లవలేశమే చాలు

రొంపి కంబమైకంటె రోయుటె చాలు
రంపపు గోరిక కంటె రతి వేంకటపతి
పంపున నాతని జేరే ధనమే చాలు " 11-3-48

అనే మనస్తత్వం ఆనాటి వారిలో ఉన్నట్లు అందువల్ల వారు మనశ్శాంతితోనే మనుగడ సాగించినట్లు అన్నమయ్య పాటను బట్టి మనము ఊహించుకోవచ్చు.

"జాగరము సేయనేల సలిగా నిద్రించ నేల
వేగి నీవే గి నందుకు వెంట రానేల
ఆకట బంతము లేల అట్టె పందతనమేల
చేకొని గోరంట నేల సిగ్గు పడనేల
మేకుల శ్రీ వేంకటేశమేలు నన్ను భ్రమయించి
పైకొని కూడితవింక చాసడుగ నేల " 15-169

ఈ శృంగార సంకీర్తనలో మొదటి తొందరపడి తరువాత తటపాయించే మనస్తత్వం కనిపిస్తుంది. మంచికిగాని, చెడుకుగాని గ్రామీణులు తమకు పరిచితమయిన వస్తువుల్నే ఉపమానాంగా ఎన్నుకొని ఎదుటి వ్యక్తికి అర్థమయ్యేలా వివరిస్తారు. ఈ స్వాభావాన్ని గ్రామీణుడైన అన్నమయ్య తెలసినవాడు కావడం వల్ల తన రచనల్లో అలాంటి ఉపమానాలకు ఆధ్యాత్మికంగా, శృంగారాత్మకంగా అన్వయించి విరించి చెప్పాడు.

పాత్రత అన్నది చాలా విషయలాలలో అవసరం. విద్యలోను, వ్యవహారం లోనూ మరీ దానంలోనూ పాత్రతకు ప్రాధాన్యం ఉంది. వాన అన్నిచోట్లా కురుస్తుంది. ముత్యపు చిప్పలో పడిన వాన చినుకు ముత్యమౌతుంది. పెంకుల్లో పడిన వాన కొన్ని రోజులకు రంగుమారి వాసన కట్టి క్రమంగా ఇంకి పోతుంది. కురిసేవాన ఒకటైనా, కురిసే స్థానం బట్టి మారుతుంది. హరిదాసులు ముత్యపు చిప్పలో కరిసివవానయితే, అల్పులు పెంకుల్లోని నీళ్ల లాంటివారు.

"కోరి ముత్యపుఁజిప్పలఁగురిసిన వానయు
సారెంఁబెంకులలో వాన సరియౌనా
శ్రీరమణుఁడిన్నింటానుఁజేరి యుంటే నుండెఁగాక
సారెకుంఁబాత్రా పాత్ర సరిగతింతా లేదా " 2-44

ప్రపంచమంతా అనుబంధాలతో ముడిపడింది. బాగా ఆలోచిస్తే ఏ అనుబంధమూ స్థిరముకాదు. అనుబంధాలలో దేహానుబంధం చిత్రమైంది. పెరిగి పెద్దయ్యే దాకా సోదరులతో అనుబంధం ఎక్కువగా ఉంటుంది. పెళ్లయ్యాకా తనకంటూ పిల్లలు పుట్టాక వాళ్లమీద మమకారం పెరుగుతుంది. సోదరుల మీద మమకారం తరిగి పోతుంది. చివరకు ఈ రెండు రకాలయిన మమకారాలు కొట్లాటలకే దారి తీస్తాయి. సోదరులు కలహించుకొంటారు. కొడుకులు తండ్రితో జగడాలాడతారు. దేహ సంబంధమయిన ఈ వ్యవహారామంతా మాయా ప్రాయం.

ఈలాగే చిన్నతనంలో కని, పెంచి, పోషించిన తల్లిపై భక్తి అనురాగం, ఆప్యాయత క్రమంగా తరిగి పోతుంది తనకంటూ ఇల్లాలు వచ్చాకా ఒక ల్లు ఏర్పడ్డాకా, తల్లి మీద అన్నిరకాల అనుబంధాలు తగ్గుముఖం పడతాయి ఇంటకి ముంగిలికి ఉన్న దగ్గర అనుబంధం లాంటిదే ఇది.

"ఇద్దరు దేహ సమ్మంధ మిదివో మాయ
గద్దించి యాడవుండునో కాడసారీ తాను
తోడఁబెట్టిన మమత తొడంగి కొన్నాళ్లకు
వాడికె పుత్రుల మీఁద వలె నుండదు
వేడుక వారెవ్వరో వీరవ్వరో కాని
కూడు పెట్టి వీరికే కొట్లాడీ వారికే
తల్లిమీఁదఁగల భక్తి తనకే కొన్నాళ్లకు
యిల్లాలు మీఁద వలె నింత వుండదు
వెల్లవిరిసినది యెంత విచారించనిది యంత
యిల్లు ముంగిలొక్కరిది యెరవు వొక్కరిది" 2-92

పంచదార అంటే ఎవరికైనా పంచ ప్రాణం. పంచదారకు నాలుక చప్పరించని వాడు అరుదు. తీపు అన్నది సుఖానికి, సంతోషానికి, ఆరోగ్యానికి అవసరం. చేదు అన్నది బాధకు, అప్రియానికి గుర్తు. కాని లోకంలో కొందరు పంచదార ఉన్నప్పటికీ చేదే కోరుకుంటారు. పంచదార పుణ్యమయితే, ఆ పుణ్యకార్యాల జోలికి పోక పాపాలకు సిద్ధమవుతారు. అందుచేత భగవంతుడా జీవికి బుద్ధి చెప్పవలసిందిగా అన్నమయ్య ప్రాధేయ పడ్డాడు.

"పై పై నెదరు కట్టఁబంచదార వుండఁగాను
చేపట్టి యడిగి తెచ్చి చేదు దిన్నట్టు
పూపలైన చెతిలోనే పుణ్యములు వుండాను
పాపములుచవి యంటాఁబట్టబొయ్యీ జీవుడు" 2-103

గ్రామీణులకు మాలతనము, ముట్టు, ఎంగిలి, మద్యము, మాంసము మొదలయినవి బాగా పరిచయమయిన విషయాలు. అన్నమయ్య వీటిని కామ క్రోధ లోభాదులకు అన్వయించడం సబబుగా ఉంది. వీటిలో మోహాన్ని, మదాన్ని, సంసారాన్ని వర్ణించిన తీరు రమణీయం. మద్యం సేవించినవాడు మరలా ఆ అలవాటు మానుకోవడం సాధ్యమయ్యే విషయం కాదు. మద్యం మనస్సు దోచేది. మనస్సు పెడదారి పెట్టించేది. నగరాల్లో కంటే గ్రామాల్లోనే ఈ మద్య పాన విహారాలు ఎక్కువగా కినిపిస్తాయి. అలాగే కలవారి ఇండ్లలో అయితే మాంసానికి 'మసాలా' జత చేసి బాగా వండుతారు. కాని గ్రామాల్లోని తిండి రుచికంటె కూడా ఆకలి తీరడం ఒకటే పరమావధిగా భావిస్తారు. అందుచేత వయో మదాన్ని పట్టి మాంసముతో అన్నమయ్య ఉపమించాడు. వట్టి మాంసం రుచికరమయింది కాదు. ఎముకలతో కూడిన మాంసం రుచి అయ్యింది. అలాగే 'ఇంటిగుట్టు వ్యాధి రట్టు' అనే సామెత. గుట్టుతోడి సంసారం గోడమరగులాంటిది. గోడ ఉన్నంత వరకే ఇంటికి రక్ష.

గోడ పడిపోతే ఇంటికి రక్ష లేదు. అలాగే సంసారం కూడా రట్టయి పోతుంది.

" చుట్టి మద్యము వంటిది చొక్కించు మోహము
వట్టి మాంసము వంటిది వయో మదము
పుట్టిన భ్రమ వంటిది పొదిగిన మచ్చరము
పుట్టిపడి నోరూరించునూరకే ప్రాణులను " 2-211

గ్రామాల్లో రచ్చమాని దగ్గర పదిమంది చేరడం, మాట్లాడుకోవడం, ఎవరి దారిని వారు పోవడం మామూలు విషయం. రచ్చమాని దగ్గర రాని చర్చలేదు. తీర్చని తగవు లేద. విచారించని విషయం లేదు. ఆడని మాట లేదు. అయితే అవన్నీ నిలకడయినవి కావు. వాటిని గాలికి పోయే మాటలుగా చెప్పుకోవడం నేటికీ గ్రమాల్లో ఉంది. అలాగే 'విష్ణు స్తోత్రం' మాత్రం గాలికి పోదు. వాటికి పరమార్థం ఉంది.

" గాలిఁబోయే మాఁటలు లోకములోని సుద్దులేల్లా
గాలిఁబోవెన్నడును శ్రీకాంతునుతులు " 2-242

అన్నమయ్యలో వ్యవసాయానికి సంబంధించిన ఉపమానాలు ఎక్కువ కనిపిస్తాయి. వీటిని గురించి నాల్గవ ప్రకరణంలో కొంత వివరించడం జరిగింది. అన్ని వృత్తుల్లో కెల్ల కర్షక వృత్తి మిన్న. అతని మీదనే సామాజిక జీవనం ఆధారపడి వుంది. రైతు తన భూమి కనువుగా తగినన్ని విత్తనాలే వేయాలి. ఎక్కువ విత్తనాలు వేయడం వల్ల పెంట లెక్కువ రావు. ఒక నియమం ప్రకారం దూర దూరంగా చాలుచాలుకు విత్తనాలు విత్తితేనే పండుతాయి. అలాగే ఆడవారెందరున్నా, రాజు కరుణించిన ఆడదే పట్టపురాణి. అదే మోస్తరు హరి కృప కలవాడే పూజ్యుడు. గ్రామాల్లో ఒక కయ్యలో (పొలం) బాగా పంట పండడం మరొక చోట ప్రక్కనే పండకుండడం మనం చూస్తూనే ఉన్నాం. అలాగే మాయ అన్నది ఒక చోట భ్రమింప జేస్తుంది. మరొక చోట సత్యంగా తలపిస్తుంది.

రైతు తన పంట బాగా పండితే గ్రామాన్ని వదులుకోడు. నగర జీవితాన్ని అసహించు కుంటాడు. పంట పండక పోతే అతడు అల్లాడిపోతాడు. పండిన భూమికి కరవు లేదు. అలాగే భర్త ఉన్న స్త్రీకి, తండ్రి ఉన్న కొడుకుకి రక్షణ ఉంది. ఇదే మోస్తరు దేవుని దయ ఉన్నవాడు భాగ్యవంతుడవుతాడని అన్నమయ్య భావన.

" ధరని నెందరెన్ని తపములు చేసినాను
హరి కృప గలవాఁడే అన్నిటాఁబూజ్యుడు
మితిలేని విత్తులెన్ని మేదినిపైఁజలినాను
తతితో విత్తినవే తగఁబండును
యితర కాంతలు మఱి యెందరు గలిగినాను
పతి మిన్నంచినదే పట్టపు దేవులు " 2-260

నాగరకులకు నాగరిక భాషలో బోధించాలి. విద్యార్థులకు వారి మనస్సుమున కనుగుణముగా

బోధించాలి. అలాగే అన్నమయ్య రైతులకు అనుగుణంగా తాత్త్వికాలు చెప్పాడు. ఆవుగాని, ఎనుముగాని వదిలిపెడితే అన్ని పొలాల్ని నాశనం చేస్తుంది. చివరకు ప్రక్కవానితో కూడా కొట్లాట పెట్టిస్తుంది. పంట నాశనమయితే వాటిని బందెల దొడ్డిలో తోలడం నాటికి నేటికీ తెలసిన విషయమే. ఆ ఆవునో, ఎద్దునో 'నిట్ట' కు కట్టి తగినంత మేతవేసి శిక్షణ ఇస్తే, ఆ జంతువులతో పనులు చేయించుకోవచ్చు. అదే మోస్తరు మనస్సును కూడా అదుపులో పెట్టాలని అన్నమయ్య బోధన.

"అందుకే సుమ్మీ నేఁజేసే ఆచారాలు దైవమా
సిందవాయి నామనసునీపై నిలుపవే
బట్ట బయటఁదోలితేను బందె మేము బసురముయు
పట్టి మేపితేను తనపనులు సేయు
ఇట్టె వదలి తేను యెందైనాఁబారుమనసు
కట్టుక నేమస్థుడైతే కైవసమై యుండును " 2-341

గ్రామాల్లో పని పాటలకు ఇతరుల మీద ఆధారపడక తప్పదు. మరీ రైతు జీవితంలో స్త్రీల సాహచర్యం ఎక్కువే ఉంటుంది. నారు పోసినప్పటి నుండి కోత దాకా కూలి పనికి స్త్రీలు అవసరం కూడా. పొట్ట గడవడానికోసం ఆడవాళ్లు పొలం పనికి రావడం సహజం. వారిలో వయస్సు వారూ ఉండవచ్చు. మాటకారి మగువలు ఉండవచ్చు. అలాంటివారితో మజమానులు 'ఏకస్కం'తో లేదా పరిచయానికో మాటలు కలపడం సహజం. ఆ మాటలకు మురిపిపోతున్నట్టు కులకడం కూడా కొందరి ఆడవారిలో కనిపిస్తుంది. కాని వారు గడుసరులు. వారి పట్ల కాస్త జాగ్రత్తగా మసలు కోవడం ఎప్పటికైనా మంచిది. అలాగే కోపాన్ని నిలపడం కష్టమని అన్నమయ్య సహజ ధోరణిలో వివరించాడు.

"మాటలాడవచ్చుఁగాని మనసులు పట్టరాదు
చాటువ కెక్కిన యట్టి సతులఁగంటే
కోటి చదువఁగ వచ్చు కోపము నిలుపరాదు
జూటరై పోకఁడు దున్ను సోఁకనాడితేను " 2-474

కోపం అబిమానవంతుల లక్షణం ఆ కాపాన్ని దిగమింగుకునేవారు కొందరు. కోపంతో నానాహంగామా చేసేవారు కొందరు. కోపాన్ని ఎదుటి వ్యక్తిని అనుసరించి ప్రదర్శించుకేవారు కొందరు. అన్యాపదేశంగా ప్రదర్శించుకునేవారు కొందరు. ఈ అన్యాపదేశంలో కూడా పరిచితవస్తువులే వాడడం అన్నమయ్య ప్రత్యేకత.

అన్నమయ్య కవితను కొందరు యధాతధంగా అనుకరిస్తే వారిని దృష్టిలో పెట్టుకొని "వెఱ్ఱులాల మీకు వేడుక కలిగితేను " అనే కీర్తన వ్రాసినట్టు వదంతి. ముడిచి వేసిన పూవు - కుదిచి వేసిన పుల్లే సద్దికూటి మీది ఉమ్మి వేయడం నేతి బీరకాయ నేయి మొదలయిన ఉపమానాలు ఎదుటి వ్యక్తిని ఆట పట్టించేవి. అదే సమయంలో వారిచేతల్ని అసహించుకునేవి.

" ముడిచి వేసిన పువ్వు ముడువ యోగ్యముగారు

కుడిచి వేసిన పుల్లె కుడువఁగాఁగాదు
గంపెడు ముకదినగా నొక్క వరిగింజ
తెంపునఁగలసితే తెలియనెట్టు వచ్చు
వుమిసిన తమ్మలో నొక కొంత కష్టము
సమకూర్చి చవిగొని చప్పగించనేల
చిబికి వేసిన గింజ చేతఁబట్టఁగనేల
గబుక కెంగిలి బూరే గుడగఁగమరి యేల
మించి చద్దికూటి మీఁద నుమిసినట్టు
మంచి దొకటి చెప్పి మరి చెప్పనేరక " 2-494

అన్నమయ్య రాయలసీమలోనే పుట్టాడు. రాయలసీమలోనే జీవించాడు. రాయలసీమలో వర్షపాతం తక్కువ. అన్నమయ్య నాటికి చెరువులు కూడా తక్కువే. కొండల నుండి ఉరిసిన జలం చెరువుల్లో నిలువచేసుకోవడం ఆనాటి పద్ధతి.

చెరువులు నిండినప్పటికీ ఎండలు బాగా కాస్తే, ప్రయత్నమంతా శూన్యమే. కలియుగం ఎండలయితే, ధర్మం ఇంకిన చెరువులాంటిదని అన్నమయ్య గ్రామీణులకు అనుగుణంగా వర్ణించడం సబబుగా ఉంది.

"ఇల గలియుగమను యెండలు గాయగ
చెలగి ధర్మమను చెరులింకె
పొలసి మీ కృపాంబుధి చేరితి మిదె
తెలిసినా దాహము తీర్చవే " 3-19

ఈలాగే నదిపారుతూ ఉంటే లేదా జలధార కొండ్లో పడుతుంటే ప్రక్కన భూముల్లో నీటిమట్టం పెరుగుతుంది. ఈ విషయాన్నే మనసుకు మదానికి జతచేసి అన్నమయ్య చెప్పాడు.

"భారపుఁజిత్తుము ప్రవాహ రూపము
పూరెటి మదములు పూటెత్తి
తీర వింద్రియపు దేహ భ్రాంతులు
కోరేటి కోర్కులఁగొండలు వెరిగె " 3-50

గ్రామాల్లో ఒకరికొకరికి ఆత్మానుబంధం సహజంగా ఉంటుంది. ఎవరికాపదయినిన తమ ఆపదగా భావించడం గ్రామీణుల అలవాటు. ఏదయినా కారణంవల్ల పల్లెటూరి వ్యక్తిని రక్షక భటులు పట్టుకొని వెలితే, గ్రామస్థులంతా కలిసి అతణ్ణి విడిపించుకొని వచ్చి గ్రామం పరువు కాపాడడం నాటికీ, నేటికీ సమానం. అలాగే గ్రామాల చుట్టూ ఉన్న అడవిలో తమ గ్రామీణులుగా లేదా పొరుగువారు గాని లేదా ప్రయాణం సాగించేవారు గాని దారి తెలియకుండా అవస్థపడుతుంటే వారికి ఓదార్చి వారు

చేరవలసని మార్గానికి దారి చెప్పడం అలవాటు. ఆలాగే దిక్కుమాలిన వ్యక్తులు గ్రామానికి వస్తే వారికి అన్నపానాదులు సమకూర్చి ఆదరించడం కూడా అలవాటే. అదే మోస్తరు తన్ను భగవంతుడు కాపాడాలని అన్నమయ్య తన సహజ ధోరణిలో వేడుకున్నాడు.

"తెరువు దప్పి యడవిఁదిరిగేటి వారిఁదెచ్చి
తెరువునఁబెట్టిదురు తెలిసినవారలు
దిక్కువాలినట్టివారిఁదెచ్చి దయగలవారు
దిక్కయికాతురు వారి దిఁగోయరు " 3-70

రచ్చల్లోగాని, ఇంటిలోగాని, పంచాయితీ వేళల్లోగాని వాద వివాదాల్లో ఉపదేశం చేయడం పెద్దవారిది వంతు. ఆ ఉపదేశం సమస్య బట్టి, సంవాదం బట్టి, వినేవారిని బట్టి మారుతూ వుంటుంది. దురుసుగా మాట్లాడడం వల్ల ఇబ్బందే గాని లాభం లేదు. వారినుద్దేశించి " మంచి తనమే వల్లే మాటలాడే అప్పుడెల్లా " అని అన్నాడు. గ్రామాల్లో మోతుబరి లేదా భూఖామందులు స్త్రీజనాన్ని ఎవడయినా చూస్తే ఇబ్బందికి లోనుకావడం తథ్యం. వారి అందచందాలు సొగసుదనం, నాజూకుతనం సహజంగా ఆకర్షించేవి అయినప్పటికీ జాగ్రత్తపడడం మంచిది. ఈలాంటి పరిస్థితులకు లోనయిన వ్యక్తికి ఉపదేశాత్మకంగా "భ్రమయకుండగ వలె పడతుల కంటేను " (3-158) అని అన్నమయ్య చెప్పాడు.

బూతు అన్నది గ్రామీణుల జీవితంలో ఒక భాగం. ఇది పరిహాసానికి గుర్తు. కొన్ని సందర్భాలలో మొరటు తనానికి గుర్తు. మరికొన్ని వేళల్లో రాసిక్యానికి గుర్తు. కొన్ని సమయాలలో మనసులోని భావాలకు బాహ్య రూపం. బూతు మాటలకు కొన్ని సందర్భాలలో అసలు అర్థం ఉండదు. అందువలన వాటిని పట్టించుకునే వారు ఉండరు. సంసారమంతా బూతుల మయమే. ఈ విషయాన్నే " బూతుల సంసారమే భోగించేము " (3-177) అని చెప్పాడు. అన్నమయ్య భక్తుడయినా (లంజ) అనే మాటను చాలా చోట్ల వాడాడు. ఈ విషయం నాల్గవ ప్రకరణంలో ప్రస్తావింపబడింది.

గ్రామాలలో బాంధవ్యాలు అనేక రకాలుగా ఉంటాయి. మామకోడళ్ల అనుబంధం పరమ పూజ్యంగా ఉండాలి. కాని కొన్ని సాంఘీక మర్యాదలకు విరుద్ధంగా కూడా ఉండవచ్చు. ఇలాంటివి కొదరికికంటపడవచ్చు. కొన్ని వేళల్లో కోడలు కుమల్లి పోవడానికి కారణమూ కావచ్చు. ఈ విషయాన్నే అన్నమయ్య 'మగడు విడిచినా మామ విడివని యట్లు " (3-220) అని చెప్పాడు.

చూపులనేక రకాలు. వాటిలో మోహం ఉండవచ్చు. కసరు ఉండవచ్చు. విసురు కనిపించవచ్చు. సందేహము తొంగి చూడవచ్చు. సరసం తొణికిసలాడ వచ్చు. రాసిక్యం కళ్లల్లో మెరిసిపోనూ వచ్చు. చాలా మంది పురుషుల మధ్య ఒక స్త్రీ ఉంటే అందరి చూపులు ఆమె మీదనే నిలుస్తాయి. ఇది మానవ సహజం. పురుష స్వాభావం. అయితే గ్రామాలలో ఇది ఒక తప్పు క్రింద రాదు.

'పెక్కు పురుషులోన బెరశొక సతి యుంటే
యిక్కువై యందే నాఁటు నిందరి చూపు" 3-293

గ్రామాలల్ ఎవరినైనా పురుగు కరిస్తే, అందరూ బాధపడడం, విషం విరుగుడుకు ప్రయత్నం చేయడం సహజం. ఆలాగే దయ్యం పట్టితే గుడ్డలు పారేసుకుని పరువు లెత్తడం తెలిసిన విషయమే. అలాంటప్పుడు మంత్రాలు వేయడం, రక్షలు కట్టడం, మొక్కు కోవడం వగైరాలు చేస్తుంటారు. ఈ భావాలనే అతివలకు అన్వయించి చెప్పడం కొంతవరకు నాగరిక, గ్రామీణుల మనస్తత్వాలను సరిపోయినవే.

" అతివలనెడి సర్పాలధరాలు గఱ చిన
తతి మదన విషాలు తలకెక్కెను
మితిలేని రతుల దిమ్మరి వట్టె దేహాలు
మతిమఱచెనిందుకు మందేదొకో " 3-256

గ్రామాలలో బంకమట్టితో గోడలు కట్టడం అలవాటు. ఆ గోడను కడిగితే రొంపి తప్ప మరేమి లేదు. అలాగే కొందరి ఇళ్లలోని కథలు కూడా ఇంతే. వాటి జోలికి వెళ్లకుండడం బుద్ధిమంతుల లక్షణం. శివుడు గొప్పవాడా, విష్ణువు గొప్పవాడా అని తర్కించుకోవడం తప్పుకాదు గాని చర్చ మాత్రం నిష్ప్రయోజనం. ఈ విషయం అర్థంకావడం కోసం అన్నమయ్య గోడ ఉపమానాన్ని చాలా చక్కగా వాడుకున్నాడు.

" గోడ గడుగఁగఁబోతేఁగొనదాకా రొంపే
ఆడుకోలు తర్క వాదాలటువంటివే " 3-568

భర్త దూరంగా ఉన్నప్పుడు స్త్రీ అతనిపై ఎంతటికినుకయైనను వహింప గలదు. కాని అతడు కనిపించి మాట్లాడినంతనే తన కోపము నామె మరచిపోతుంది. ఇది గ్రామీణ స్త్రీలలో సహజం. ఈ విషయాన్నే నాయికతో చెలికత్తె చెప్పిన విధానాన్ని అన్నమయ్య తెలియ జేశాడు.

" ఏటికె యిందురూ నన్ను ఎరిఁగిన పనులకు
నాటకములు నాతోను నడపగల వలెనా
దవ్వుల నన్ను కోపము దగ్గరి నప్పుడు లేదు
ఇవ్వల నుండి విభునేల తిట్టేవె
చివ్వన నాతఁడు వచ్చి చేయి పట్టి తీసితేను
నవ్వకుండఁగలవా నేనవ్వుదుఁబో అపుడు " 15-282

విష్ణుల అవతారాలు అనంతం. వాటిలో దశావతారాలు ముఖ్యమైనవి. అన్నమయ్య దశావతారాల్ని అనేక బంగిమల్లో వర్ణించాడు. జానపద మూర్తిగా కూడా దశావతారలను వర్ణించాడు.

"శిఖుత నవ్వులవాడు శిన్నెకా వీఁడు
వెఱపెఱ గడు సూడవే సిన్నెకా
పాలను మేనివాఁడు బోర వీపువాఁడు
నెలను మోరవాఁడు సిన్నెకా

గొలుసుల వంకల కోరలతో బూమి
వెలసినాఁడు సూడవే సిన్నెకా
మేటి కుఱుచవాడు మెడమీది గొడ్డలి
సీటకాలవాడు సిన్నెకా
ఆటదాని బాసి అడవిలో రాకాశి
నేటలాడీ జూడవే సిన్నెకా
బింకపు మోఁతల పిల్లగోపి వాడు
సింక సూపులవాఁడు సిన్నెకా
కొంకక కలికియై కొసరి కూటె నన్ను
వేంకటేశుడు సూడవే సిన్నెకా " 12-182

పొలుసులు దేరిన మేనితో, బొర వీపు కలిగి, భుజం మీద గొడ్డలిని వుంచుకొని, పిల్లన గ్రోవి వూదుకుంటూ, కురువ దేహంతో తిరుగాడే అనాగరక రూపుడు పల్లె పడుచుతో నెరపె శృంగారం గ్రామీణ మైనదే.

" ఓసోసి యెందు బొయ్యేనే వొయ్యారపు గొల్లెతా
దోసము నంటక తొలగఁరటు
మూసెవె గుబ్బలఁగొంగు మురిపెంపు గొల్లెతా
మాసినది చీరకొంగు మందకేఁగ నియ్యరా " 12-72

మందకు వెళుతున్న ఓ గొల్లెతను అటకాయించి చూపులతో, చేతలతో ఆరడి పెట్టే అనాగరక నాయకుని కాముక ప్రవృత్తిని తెలిపే కీర్తన ఇది

వరస కలిపి, సరస చేరి నాయకను ఆరడి పెట్టే అచ్చమైన పల్లీయుడు ఈ నాయకుడు. ఆమె వారిస్తున్నా అతను సటకారితనంతో, బూటకాలతో ఆమెను దక్కించుకోవడానికి దారులు వెదుకుతుంటాడు.

"వదినెంటాఁబిలిచేవు వద్దు సుమ్మీ యెవ్వరోయి
వదినెలు నీకు వాడవారి మరఁది
అత్తనంటాఁబిలిచేవు అక్కడ నీక్కడ నీకు
అత్తలెవ్వరోయి వూరఁబొత్తులల్లుఁడా " 12-323

గ్రామీణ నాయకలు శ్రీకృష్ణుని వాడ వారి మరది అని సంబోధించడంలోను, వూరబొత్తు లల్లుడనడంలోను గ్రామీణ నాయకుడయిన శ్రీకృష్ణుడు ఊరి యువతులతో జరిపే స్వేచ్ఛా విహారంవిదితమవుతుంది.

" లంజకాఁడ వొదువు నీలాగులెల్లఁగానవచ్చె
ముంజేతఁబెట్టిన సొమ్ముల కద్దమేలరా " 12-84

గ్రామాల్లో స్త్రీలు తమ భర్తలు తప్పుచేస్తే కఠినమయిన మాటలతో దూషిస్తారు. ఆ దూషనలకు మగవారు ఏమాత్రం బాధపడరు. అలాగే పై కీర్తనలో అదుపు తప్పిన ఆవేశంతో నాయిక తీవ్రపదజాలంతో నాయకుణ్ణి దూషించే వైనం స్పష్టమౌతుంది.

"గొల్లెతలకేలరా గోవ జవ్వాది నీకు
చెల్లఁగాక యెటువలె జేసినా నన్ను
కట్టినది అంచుల తొగరుఁజీర సందిఁ
బెట్టినది మొలవంక పెద్దగాజు
మెట్టినది కంచుమట్టెల మించు మోత చేతఁ
బట్టినది చల్లబడె పట్టకురా నన్నును" 12-103

గ్రామీణుల వేష భూషనాలలతో గోపాంగన స్వరూపాన్ని అన్నమయ్య పై కీర్తనలో తెలియ జేవాడు. నాయిక పెద్ద అంచువున్న చీర ధరించింది. చేతులకు పెద్ద వెడల్పయిన గాజులు, పాదాలకు సవ్వడి చేసేకంచు మట్టెలున్నాయి. జడకు వెండి కుప్పెలు వేలాడుతున్నాయి. కేశాలు మాసి చెమట వాసన వేస్తున్నాయి. ఇటువంటి అనాగరికురాలైన నన్ను చేరదీసే నాయకున్ని అత్మాన్యూనతా భావంతో వలదని వారిస్తుంది. నాయకుడు తనకు అందనివాడనీ, అతని చెంత తాను వుండ దగననీ ఒక వుదాత్తభావం కనిపిస్తుంది.

"కొలమున మొదలనె గొల్లవారము యీ
చలమునఁబగ నిన్ను సాధించ నేరుతుమా
కన్నుల నద్దవింపుచు గయ్యాళిం చేవు వోరి
వెన్నలుఁబాలు నమ్మేటి వెత్తి వారము" 12-242

గ్రామీణ జీవితం ఎన్నో కులవృత్తులవారి ఐకమత్యంతో సాగిపోయే ఒక సంఘటిత వ్యవస్థ. అందులో గోవుల ఆలనా పాలనా చూసుకునే గొల్లలు అమాయకులని ప్రతీతి. అందుకే నాయకి నాయకునితో అంటూంది. "కొలమున మొదలనే గొల్లవారము" అని ఆ జాతి పంతాలకు పోయి, పగ సాధించేటంతటి లౌక్యమైందికాదు. వాడవాడలా తరిగి నేతిదుత్తలతోపాటు పాలు, పెరుగు అమ్ముకుని జీవించే వారి శరీరాలు నేతి వాసన వేస్తున్నాయి.

మజ్జిగ చిలికి వెన్నతీసి అమ్ముతూ ఆ చిన్న వ్యాపారంతోనే తృప్తిపడే తమను తమ పని చేసుకోనీక దారి కాచి పైపైకి వస్తూ చేయి పడితే అతని కిన్నెర పీటుల గిలిగింతలు అర్థం చేసుకోలేని వాళ్లం మేము అని నాయికతో పలికించడంలో అన్నమయ్య గ్రామీణ జీవన మనస్తత్వాన్ని క్షుణ్ణంగా పరిశీలించా డనిపిస్తుంది. ఏమీ నేరని వారమంటూనే నాయిక తన కూరిమిని నాయకునికి తెలపడంతో పల్లె పిల్ల జాణ తనాన్ని ఎత్తి చూపినట్లు అనిపిస్తుందిక్కడి.

"వేటకాఁడ నంటా నా వెంటఁబాయవు వోరి
చీటకపు చెంచెత నా చేతిలా గెరఁగవా

పొదలో నేనేసినపులి నీవేసితివని
పెద్ద పెద్ద యెలుగుల బెదరించేవు
కుదురు గుబ్బల నిన్నుఁగుమ్మదునోవుండేవోయేను
చిదియఁగామేటి చెంచెత నన్నెఱఁగవా " 12-217

స్త్రీ పురుషుల పనిపాటల్లో సమంగా కాయకష్టం చేయడం మారుమూల గ్రామ సీమల్లో మనకు కనిపిస్తూనే వున్న మామూలు విషయం. పురుషుడు ఏ వృత్తిని అవలంబిస్తే స్త్రీ ఆ వృత్తిలో అతనికి సహకరించడం సహజం. వేట అరణ్య ప్రాంత ప్రజలకు దైనందిన విషయం. వేటలో కూడా తను పరపురుషుడితో సాటిదాననని చాటిచెబుతున్న మేటి చెంచెత నాయకుణ్ణి తిరస్కరించడం పై కీర్తనలో కనిపిస్తుంది.

"చేరి తమ వూరి వార్రి చెఱ పట్టుకొని పోతే
కోరి కుయివోయి తెచ్చుకొన్నట్టు
బడి దప్పి తిరిగేటి పడుచుల తమవారు
తడయక తెచ్చుక ఆదిరించినట్లు " 2-6

గ్రామీణులకు రక్షక భటుల భయం ఎక్కువ. గ్రామీణుల్లో ఒకరిని రక్షక భటుల బంధించి, తీసుకువెళితే తక్కినవాళ్ల కుయ్యో మొర్రో అని వెళ్లి, కాళ్లా, వేళ్లా పడి ఎలాగే బ్రతిమలాడి తీసుకువస్తారు.

పద్ధతికి విరుద్ధంగా తిరిగే పడుచును పట్టుకు వచ్చి తమలో చేర్చు కోవడం గ్రామీణులకు పరిపాటి. ఈ విధంగా విష్ణు మాయకు లోబడిన తనను విష్ణువే ఆదరించాలని అన్నమయ్య తెలియ జేశాడు. అన్నమయ్య ఇచ్చిన ఉదాహరణల్లో ఆనాటి గ్రామీణుల ఆత్మీయత పరోపకారం పట్ల ఉండే మక్కువ కనిపిస్తుంది.

"పాయపు సతుల గుబ్బల పెద్ద పొట్లాల
కాయము వడి నొత్తి కాఁచఁగను
రాయిడి చే ఘనమాయఁగాని లోని
మాయపు పెను దెవులు మానక పోయె " 1-273

అనుభించే కొద్దీ ఇంకా అనుభవించాలనే మానవ మనస్తత్వం ఈ కీర్తనాంశం ద్వారా వ్యక్తమౌతుంది.

"మొల పూలి గొల్లెత మురియుచును
వలవంత దిరిగీని వాడ వాడలను
నొసలి కస్తూరితో గన్నుల నవ్వీనిదివో
పసివాడు గొల్లెత వాడలను
కసరుచు హరి మీఁది కాంకల కోపముతో
యెసరుఁజెమట గోర యెమ్మెలఁజిమ్ముచును " 12-372

వాడ వాడల తిరిగే గొల్లెత మొలనూలు తొడగించి. సిగలో సంపంగలను తురుముకుంది. ఆమెను పార్శ్వం నుంచే చూస్తే కండదేరిన మామిడి కాయలాంటి వంపుతో కనిపిస్తుంది. నుదుట కస్తూరితో, కళ్లతోనే నవ్వుతున్నట్లుంది. కాంతి వంతమయిన చూపుల్ని వెదజల్లుతూ వుంది. చెలువవుటుంగరాల్ని చేతి వేళ్లకు పెట్టుకుంది.

గ్రామాల్లో పెత్తందారులదే పై చేయి. వారి భూములకు హద్దులు లేవు. వారి ఆగడాలకు అంతులు లేవు. సామాన్యుడు ఏ చిన్న తప్పు చేసినా, పెద్ద తప్పుగా భావిస్తారు.

"పారుచు నగరి డాగు పసుర మెవ్వరికచేసి
పైరు మేసినా నందు బందె లేదు" 3-462

దాంపత్య జీవితంలో స్త్రీ పురుషిని కంటె గుట్టుగా ఉంటుంది. ప్రణయ జీవిత రహస్యాన్ని పురుషుడు అందరితో ఏ మాత్రం బహిర్గతం చేసిన స్త్రీ సహించదు.

"అచ్చలాన నీవు నన్ను నడిగేవు మాట లెల్లా
రచ్చలోనఁజెప్పుదురా రామల సిద్ధి
కచ్చులెట్టి మోహమంత గలవాడనైతేను
తచ్చి నీవు లేచి యేకతానకురారాదా" 21-3

గ్రామాల్లో రకరకాల మనస్తత్వాలు కలిగి ఉంటారు. పొరుగువాని చేతలనే పొరుగువాడు మెచ్చడు. భాగ్య హీనుని మాటను భాగ్యవంతుడు మెచ్చడు. ప్రతి గ్రామంలో ఈ రకమయిన మనస్తత్వం కనిపిస్తుంది. దానికి కారణం వారిలో నాటుకుపోయిన అసూయ, ద్వేషం. ఈ విషయాన్నే అన్నమయ్య -

"పొరుగువానిచేత ఆ పొరుగువాఁడు మెచ్చఁడు
నరుల కర్మములు నానావిదాలు" 7-13

**5.14 పరిశిష్టం :**

ఆలవట్టం :

ఆలవట్టమంటే విసనకఱ్ఱ. ప్రాచీన కాలంలో తాటాకులతో వీటిని తయారు చేసేవారు. ఇపుడు కూడా ఇవి గ్రామాల్లో కనిపిస్తుంటాయి. ఆలవట్టం ప్రస్తావన అన్నమయ్య కీర్తనల్లో చాలా చోట్ల కనిపిస్తుంది.

"ఆలవట్టము విసరేవంటాఁబరాకై వుండితే
ఆలపై ఆతనికి నివాస కొలిపేవా 31-67

బెల్లం

బెల్లం మదురమయిన పదార్ధం. దీన్ని స్వామి నైవేద్యానికి ఉపయోగిస్తారు. మధురమయిన ఆ పూపాల తయారీలో కూడా బెల్లానికి స్ధానం ఉంది. బెల్లపు అట్లు రాయలసీమలో ప్రసిద్ధమయిన

పండివంట. కడప జిల్లాల్లలోనే, చిత్తూరు జిల్లాలోను బెల్లపు అన్నం దేవతా నైవేద్యాలకు, అల్పాహారాలకు వాడడం కనిపిస్తుంది. చెఱుకును పండించి పంట బాగా పరిపక్వానికి వచ్చిన తరువాత చిన్న చిన్న ముక్కలు చేస్తారు. వాటిని చెఱకు గానుగలో వేస్తారు. గానుగు తిరుగుడుతో చెఱుకు ముక్కల నుండి పాలు వేరుపడి అందుబాటులోకి వస్తాయి. వాటిని పెద్ద పెద్ద పెనాల్లోకి పోసి అందుకని వేయబడ్డ పెద్ద పెద్ద "పొవ్వు" లమీద పెట్టి బాగా మరగబెడతారు. పాలు బాగా మరిగిన తరువాత కొన్ని రసాయన పదార్థాలు కూడా అందులో వేసి పాకంగా తయారు చేస్తారు. అందులో నుంచి దగిన పాకాన్ని ముద్దలుగా చేసి నిలువ ఉంచుతారు.

"వేప చేఁదు పండితేను వెసనేల బెల్లమవును
పై పై బలిమి సేసే భ్రమయింతేకాక " 3-123

నిలువుటద్దం :

ఇది గృహోపకరణాల్లో ఒకటి. నిలువుటద్దాలు సంపన్నుల ఇళ్లలోను, రాజ ప్రాసాదాలలోను, పెద్ద పెద్ద ఆలయాల్లోను ఉంటాయి. పూర్తి దృశ్యాన్ని సమగ్రంగా ప్రతిబించించి ఇవి చూపరులకు కనువిందు కలిగిస్తాయి. నిలువుటద్ద ప్రసక్తి అన్నమయ్య సంకీర్తనల్లో పలుతావుల్లో కనిపిస్తుంది.

"నెలత చెక్కులే నాకు నిలువు టద్దములు
అలరు తావి పూర్పులాట వట్టాలు " 26-7

నీలాటి రేవు :

నీలాటి రేవు ప్రతీ గ్రామానికి ఉంటుంది. స్త్రీలు వెళ్లి అక్కడ నుంచి నీళ్లు తీసుకువస్తారు. గుంటల్లోనే, నదుల్లోను, చెరువుల్లోనే స్త్రీలు నీళ్లు ముంచి తీసుకు వెళ్లేందుకు ఒక ఘట్టాన్ని ఏర్పరచుకుంటారు. దాన్నే నీలాటి రేవు అని వ్యవహరిస్తారు. ఈ రేవు దగ్గర అప్పుడప్పుడు స్త్రీలు కొంత మంది గుమిగూడడం వల్ల పరస్పరం ఆసక్తి కరమయిన ఊరివారి విషయాలు మాట్లాడుకుంటారు. పైలా వచ్చీనులో ఉన్న యువకులు, యువతులతో మాట్లాడి ఉడుకును, ఉబలాటాన్ని తగ్గించుకునేందుకుగాను మాటు వేసే కేంద్రాలుగా కూడా నీలాటి రేవులు ఉపయోగపడతాయి. ఈ నీలాటిరేవు ప్రసక్తి అన్నమయ్య శృంగార సంకీర్తన ఒకటి కనిపిస్తుంది.

" తచ్చి నీలాటి రేవుల తగిలి సన్నలు సేసి
వచ్చి మాట లాడుకొంటా బాలకృష్ణుడు " 33-550

సుక్కురారము :

దీన్ని రాయలసీమలో లక్ష్మివారము అని కూడా అంటారు. ముత్తయిదువులు తలంటుబోసుకొని, తులసికి మొక్కె ఆచారం కూడా కొన్ని చోట్ల కనిపిస్తుంది. కొందరు శుక్రవారం నాడు తమ ఇంట్లో నుంచి పూచికపుల్లకూడా వెలుపలికి వెళ్లడం ఇష్టపడరు. దానితోబాటు తమ ఇంటి సంపదంతా కూడా వెళ్లి పోతుందని వారి నమ్మకమే దీనికి కారణం.

" చొక్కపు నీ పెండ్లి నేఁడే సుక్కురారము
అక్కరతో నిన్నియు నవధరించవయ్యా " 24-558

ఆనాటి ప్రజలు ముదిమి మానువుకునే ఆశతో మందులు తినేవరాని తెలుస్తూ ఉంది.

"కోరి ముదిమి మానువుకొనే యాస మందులంటా
వూరకే చేఁదులు దిన నొడబడును " 2-213

## 5.15 గ్రామీణుల భాష :

పామర భాషకు సారంగపాణి మొదలయినవారు ప్రాధాన్యమిచ్చారు. అన్నమయ్య గ్రాంధిక, శిష్ట వ్యవహారికి, సామాన్య ప్రజావ్యవహారంలోని భాషలకు మూడింటకీ ప్రాధాన్యమిచ్చాడు. అటు పండితుల్ని మెప్పించడానికి సంస్కృత భాషను, శిష్టులకు ప్రీతి కల్గించడానకి శిష్ట వ్యావహారిక భాషను, ఇటు గ్రామీణుల్ని అలరింప చేయడానికి గ్రామీణ భాషను సంకీర్తనల్లో చోటు కల్పించాడు గ్రామీణ ప్రజల వాడుక భాషకు సంబంధించిన కీర్తనలు కొన్ని కనిపిస్తాయి.

పండితులు కానివారు పామరులు. వారికి శిష్టులతో పరిచయం ఎక్కువ అయినా వారి భాషలో జాతీయం కొట్టువచ్చినట్టు కనిపిస్తుంది. సైగా తమ భావాల్ని సూటిగా అర్థమయ్యేటట్లు చెప్పడం గుర్తించవచ్చు.

"చిలినోరి కేడ దెత్తు సంపదేడ దెత్తువీని
సవరించుటేనా సంపదిది గాదా
పచ్చడాలెక్కడ దెత్తు పట్టు చీర లేడ దెత్తు
వెచ్చ నండ్లేడ దెత్తు వెంట వెంటను
తెచ్చిన యీ పచ్చడము దేహమిది వెంట వెంట
వచ్చీ గాక తన్నుఁగానె వద్దనగ వచ్చునా " 11-1-30

"సల్లు సూపుల సలమారి యిక
నెల్లఃబో నన్ను సెనక డుగా
సంకు సక్రముల సక్కనయ్యకు దన
వుంకువవోనా వొళ్లెల్లా
సంకనున్న తన సదురాలి మొర గైన
సింక సూపు నాపై నిమ్మడుగా " 12-370

"సిన్నవా డనని నమ్మసెల్లదు నిన్ను
సిన్నైన యాటడెల్ల సిక్కు నీరై పోయను
అవుర బాలకిసునరండాయడ నీవు సంటిపాలు
నవునంటా నెత్తురెల్ల సప్పరించ గా
కవకవనవ్వి నవ్వి కన్నులు ఁదేలఁగిలఁగ
సవరిన్ని యాటదెల్ల సప్పు సరై పోయను " 12-15

"జిగురు వంటి వాఁడె శినకాటి చింత
శిగురమ్మ బోనీ డె శినకాటి
నే తి కుత్తిక వాఁడు సెనకుండ దాఁచిన
పాత పెద్ద విల్లు బలువున
నా తి కొరకు వచ్చి నడిమికి విఱిశిన
శేత లాఁడు గదె శినకాటి
రట్టడి శేతల రాకాశి నాయని
పట్టుపు శెలియలి బడవేశి
కొట్టగొన ముక్కుఁగోశివేశినట్టి
శిట్టగీడు గదెశినకాటి
నిలువున వెంకట నగమునఁగోనేటి
నెలవున సొంపుతో నెలకొని
కలిమి పడుసుతోడి కా పురమున్నట్టి
శెలుగులాఁడుఁగదే శినకాటి" 12-367
"సీతక పడుసుఁదోసిటి పాల మగఁడు
బాతి పడిన నగ పడునటె వీఁడు
మూడుగాళ్ల పెద్దముసలి సవులు గొన్న
పాడి మేకల పాల పాశము
వేడి జుట్టి న తల్లి వేఁకటియై కన్న
వా డు వీ డు శిన్నవాఁడటే వీఁడు
కొండలంత సమ గుబ్బల రాకాశి
మిండెతఁగవిశొపై మింగ రాఁగా
గుండె దగులునొక్క కోలనె సరగన
సెండి వేసినట్టి విసువచటె వీఁడు
రవ్వల సేఁతల రాకాసి నాయని
కొవ్విన మదము తెక్కొలుఁగొని
యివ్వల దిరువెంకటేశుడై యున్నాఁడు
గువ్వెక విను జట్టి గొనె గదె వీఁడు 12-378
శిఱుత నవ్వులవాఁడు శిన్నెకా వీ డు

వెఱ వెఱగడు సూడవే సిన్నెకా
పొలసు మేనివాడు బోర వీపువాడు
నెలసుమోర వాఁడు సిన్నెకా
గొలసుల వంకల కోరలతో ఁబూమి
వెలసినా డు సూడవే సిన్నెకా
మే టి కుఱుచవాడు మెడమీ ది గొడ్డలి
సీటకాలవాడు సిన్నెకా
ఆటదాని బాసి అడవిలో రాకాశి
చింకవు మోతల పిల్లగోవివాడు
పింక సూపులవా డు సిన్నెకా
కొంకక కలికియై కొసరి కూడెనన్ను
వెంకటేశుడు సూడవే సిన్నెకా 12-182

### 5.15.1 గ్రామీణుల ఉచ్చారణా విశేషాలు :

వ్యావహారిక పద ప్రయోగానికి 'ఉచ్చారణ' ప్రాణం వంటిది. ఈ ఉచ్చారణ వ్యాకరణ విరుద్ధంగా కావచ్చు గాని, గ్రామీణుల సహజ సంభాషణలకు దర్పణం లాంటిది. ఒక గ్రామంలో పుట్టి పెరిగిన అన్నమయ్య గ్రామీణ ధర్మాన్ని పాటించాడు. వారి ఉచ్చారణను యథాతథంగా గ్రహించి కీర్తనల్లో శాశ్వతం చేశాడు.

అరంపండు (అరటిపండు) 13-284
అక్కలాల (అక్కలార) 29-548
అచ్చుత (అచు త) 10-3
అనవలశాన (అనవలెచాల) 25-2
అప్పణ (అర్పణ) 29-191
ఆటదాని (అడదాని) 13-338
ఆడ (అక్కడ) 6-65
కాపిరాలు (కాపురాలు) 29-216
కుచ్చితము (కుత్సితము) 28-242
కూరిమి గలితే (కూరిమి గలిగితే) 26-93
గనము (ఘనము) 24-21
గాతికి (ఘాతకు) 27-322

చక్కురము (చక్రము) 13-218
చయ్యాట (సయ్యాట) 24-250
ఆతుమ (ఆత్మ) 2-242
ఆశ్చరియము (ఆశ్చర్యము) 8-109
ఇంస (హింస) 6-6
ఇత్తము (ఇచ్ఛేదము)29-20
ఈడ (ఇక్కడ)665
ఉపారము (ఉపహారము) 22-537
ఎగ సెక్కేలు (ఎకసక్యాలు) 26-242
ఏడ (ఎక్కడ) 6-74
ఎనిగె (ఏనుగ) 13-239
కంమోపు (గంప మోపు) 1-197
కప్రము (కర్పూరము) 7-68
కానికే (కానుక) 29-106
కానికలు (కానుకలు) 29-106
పరువతము (పర్వతము) 5-19
పాశము (పాయసము) 27-458
దిష్టాంతము (దృష్టాంతము) 15-203
దూరతగాక (దూరట గాక) 25-461
దూసకము (దూషకము) 26-350
నాయము (న్యాయము) 22-394
నిక్కెము (నిక్కము) 22-394
నిక్కెము (నిక్కము) 17-271
నిచ్చలము (నిశ్చలము) 15-114
నిరుహేతుకము (నిర్హేతుకము ) 6-106
నెత్రు (నెత్తురు) 10-52
పంకించు (పరికించు) 29-535
పాతర (పాత్ర) 13-222
పానిపట్టి (పనిపట్టి) 25-265

పొస్తకాన (పుస్తకాన) 14-386

చింక (జింక) 12-112

చిరుకులు (చినుకులు) 24-73

చెరిత్రము (చరిత్రము) 2-321

చౌలు (చవులు) 24-2

జరసేరా (జడ సేరా) 25-189

జఱయుచు (జడయుచు) 25-199

జాతియ్యము (జాతీయము) 26-201

జాజమాడి (జాదమాడి) 27-45

తక్కరి (టక్కరి) 29-11

తారుకాణ (తార్కాణము) 29-26

తామెర (తామం) 17-553

తిట్టపై (దిట్టవై) 9-64

తెంకి (టెంక) 26-27

తేగరాయ (త్యాగరాయ) 2-245

యెశోద (యశోద) 29-337

రండు (రెండు) 4-273

రుకిమిణి (రుక్మిణి) 26-233

రేతిట నుండి (రాత్రి నుండి) 22-295

లేత నెందురు (లేదనందురు) 1-67

లోసుగా (లెస్సగా) 25-33

వాడికె (వాటిక ) 13-273

వావాదము (వాగ్వివాదము ) 27-503

బాయిదాలు (వాయిద్యాలు) 17-403

వెంగెము (వంగ్యము) 24-12

వేసంగికాలము (వేసవి కాలము) 13-444

శంకనినాదము (శంఖ నినాదము) 5-83

శాయక (జేయక) 15-279

పోయితో (పోయినచో) 10-84

బమ్మచారి (బ్రహ్మచారి) 13-387

మినిసెంటా (మినషి యంటా) 10-256

మిరేలు (మిరియాలు) 29-428

మోతుగ (మొదుగ) 24-249

శోదకత్తె (చోద్య కత్తె) 24-13

మోనము (మౌనము) 22-149

మోహముగత్తో (మోముగలిగితే) 26-44

యాల (ఏల) 13-10

సంకు (శకంము) 8-24

సంతము (సొంతము) 35-119

సగినాలు (శకునాలు) 13-506

సాధవా (సాధువా) 25-9

సమమందము (సంబంధము) 13-236

సక్కురారము (శుక్రవారం) 14-453

సుగుట వన్నిటా (సుగుణవన్నిటా) 22-506

సుభ సోభభవము (శుబ శోభనము) 24-6

సూరియుడు (సూర్యుడు) 3-560

హల్ల కల్లోలము (అల్ల కల్లోలము) 1-155

ఇది స్థూల దృష్టి మాత్రమే గాని సమగ్రంగా పరిశీలించవలసి ఉంది.

కరువు కాటకం :

విజయనగర కాలము క్రీ. శ. 1472-74 లో పెద్ద కరువు వచ్చింది. ఆ కరువలో చాలా మంది బలి అయినట్టు తెలుస్తుంది. ఆ కాలములనేతాళ్లపాక అన్నమయ్య ఇట్లు తెలియ జేశాడు.

" కడు నజ్ఞానపు కరువు కాలమిదె
వెడల దొబ్బి మా వెరవు దీర్చవే" 8-19

అని ఎండల తీవ్రంగా కాయడం వల్ల చెరువులింకిపోయినవి, వాడగాలుపు వీచినవి.

## 5.16 అన్నమయ్య సంకీర్తనల్లో కొన్ని భౌగోళికి ప్రదేశాలు :

అన్నమయ్య తన సంకీర్తనా రాశిలోఅర్చామూర్తులేగాక, కొన్ని ఆంధ్ర దేశపు భూభాగాల పేర్లు కూడా కనిపిస్తున్నాయి. అయితే అవి చాల వరకు పరిసరాలే కావడం గమనించదగ్గ అంశం. ఈ ప్రదేశాలు రెంటు రకాలు . 1. తిరుమల పరిసరాలు, 2. కడప కనుమలు.

తిరుమల పరిసరాలు :

తిరుమల పరిసరాల్లో కనిపించే పల్లవిరాయమఠం, ఏట్లపేడ, అవ్వచరి, మోకాల్ల మడుగు, పూలతోటలు, వనాలు, గోపురాలు, పాపవినాశనం, ఆకాశ గంగ, పెద్దయెక్కుడు, కిక్కిరిసి ఉన్న మహా వృక్షాల్ని అన్నమయ్య -

"అదే చూడు తిరువెంకటాద్రి నాలుగు యుగము
లందు వెలుగొందు ప్రభమీరగాను" 5-130

అని కీర్తనలో వర్ణించాడు. ఇవేగాక తిరుమల యాత్ర ఆనాటి యాత్రీకుల కెంత హాయి గొలిపేదో -

" తోరణములే తోవెల్లా మూరట బారట మూంచిన లతల
కూటమి మటముల గోపురంబులు
తేరుగడపలే తెరువెల్లా
కోరిన పండు గురివి నేటి తరువులు
తోరములైన వెదురు జొంపములు
ఆటలు విరువులునందపు టురుపులు
పాటలు వననైబవ మెల్లా
కూటువ నెమళ్ల కోవిల గుంపులు
పేటల దేట పెను గూటములును
వింజామరలును విసన కట్టెలును
గొంజ గొడుగులే కొండెల్లా
అంజన గిరి రాయుడు వేకంటపతి
సంజీవని వరుసల కొదవగును" 11-3-52

అనే కీర్తన వల్ల స్పష్టం. అన్నమయ్య కీర్తనల్లో తిరుమల కొండల ప్రసక్తి సామూహికంగాను, విడివిడిగాను ఉంది.

"కట్టెదుర నైకుంఠము కాణాచయిన కొండ
తెట్టెరాయ మహిమలే తిరుమల కొండ " 9-182

"మిసిమి నంజన గిరి మీద వసంత వేళను
వెస గల్ప వృక్షము విరుల్నిట్టు" 19-107

"వెంగట నల్లదిఇవో శేషా చలము
నింగినున్న దేవతల నిజవాసము " 5-23

"అతడు పూర్వాద్రి మీద నమరె నిందరు జూడ
నీతడు శ్రీవెంకటాద్రి నారసైనవాడు " 8-114

అహోబల గిరులు :

తిరుమల కొండల్లో గురుడాద్రి అనే పేర్లుండే అహోబల కొండల్లో కూడా ఈ పేర్లున్నాయి.

"అచ్చలపు బ్రహ్మాండ దినీ బెద్ద గుహ
చెచ్చెర నహోబలాద్రి సింహాసనము " 8-154

"కంటిమి నేడిదే గరుడా చలపతి
యింటి వెలుపగు యీశ్వడితడు
శ్రీ నరసింహము చిన్మయ కాంతుడ" 11-1-209

"కొండలే పీటలుగా గూచున్నా లెదురుబడి
నుండేనే నారసింహుడు నాదిలక్ష్మియు
వెండి బైడి నిండుకొన్న వేదాద్రి గరుడాద్రుల
పెండి లాడేరిద్దరును ప్రయముల జూరడే " 24-436

5.17 కనుమలు :

అన్నమయ్య కడప మండలానికి చెందినవాడు. ఎటువంటి వారికియినా పుట్టిన ఊరిపై, మండలంపై మమకారం సహజం. అదీగాక కడప మండలంలో ఎన్నో కనుమలున్నాయి. వాటిని అన్నమయ్య మధుర భక్తికి సమన్వయిస్తూ వర్ణించాడు.

"సొంపుల నీ వదనపు సోమ శిలక నుమ
యింపులెల్ల జేకొనగ నిల్లు నీపతికి
కలికి నీపిఱుదనే గద్దెరాతి కనుమ
మొలనూళ్ల తలచే ముందచుకొన్నది
కలయ బోకముడినే కట్టు వడ్డది
అలరు విలుతు దారి కడ్డము నీపతికి
ఇదివో నీకెమ్మోవి యెట్టు శిలకనుమ
కదిసిలేజిగురుల గుప్పుకొన్నది.
వదల కింతకు దలవాకిలైనది
మదనుని బారికి మాటు వోనీపతికి
కాంత నీ చిత్తమే దొంగలసానికనుమ
యింతటి వేంకటపతి కరనైనది

పంతపు నీ గుబ్బలే గుబ్బల కొండ కనుమ
మంతనాల కనుమాయ మగువ నీపతికి " 12-115

పై కీర్తనలో సోమశిలకనుమ, గద్దెరాతి కనుమ, ఎఱ్ఱ శిల కనుమ, దొంగలసాని కనుమ, గుబ్బల కొండ కనుమల్ని అన్నమయ్య ప్రస్తావించాడు.

ఒక ప్రదేశం మీద అనురక్తి ఏర్పడడానికి నాలుగు కరాణాలు. మొదటిది పుట్టిన ప్రదేశం కావడం, రెండవది పెరిగిన ప్రదేశం కావడం, మూడవది తనకు సంతోషాన్ని, ఆశ్చర్యాన్ని కలిగించిన ప్రదేశం, కావడం, నాల్గవది చారిత్రక, పౌరాణిక, సాంఘిక ప్రసిద్ధి పొంధి వుండడం.

అన్నమయ్య తన సంకీర్తనలలో తిరుమల, కడప, కర్నూలు ప్రాంతాలలోని వివిధ ప్రదేశాలు వర్ణించాడు. వీటిని వర్ణించడంలో కారణాలు కనిపిస్తున్నాయి.

మొదటిది గ్రామీణులకు ఆయా ప్రదేశాల మీద ఉన్న మక్కువను గుర్తించి తాను వివరించడం, రెడవది చారిత్రక ప్రాధాన్యం వివరించడం, మూడవది తనకూ, తన భక్తికీ, తన ప్రచారానికి అనుకూలం కావడం. అందుచేతనే ఈ ప్రదేశాల వర్ణనలలో సామాన్య గ్రామీణుని లాగా తాదాత్మ్యం చెందాడు. తనివితీరా దర్శించాడు. తన్మయత్వంతో పాడాడు.

అన్నమయ్య సంకీర్తనల్లోని ఆధ్యాత్మిక జీవన విధానాన్ని పరిశీలిద్దాం.

'రజనములు దుర్గుణ గణ
భంజనములు విమల కమల భవ జనక గుణా
సంజనములు సుజ్ఞాన ధ
నాంజనములు తాళ్లపాక యన్నయపదముల్ "

# సంఖ్యాసూచి


| | | |
|---|---|---|
| 1. | ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి | పుట 2 |
| 2. | ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి | పుట 2 |
| 3. | ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి | పుట 10 |
| 4. | ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి | పుట 10 |
| 5. | సప్తపది | పుట 34 |
| 6. | సప్తపది | పుట 39 |
| 7. | సప్తపది | పుట 39 |
| 8. | తాళ్లపాక అన్నమయ్య సాహిత్యంలో తెలుగునాడు | పుట 170 |
| 9. | తాళ్లపాక అన్నమయ్య సాహిత్యంలో తెలుగునాడు | పుట 172 |

## ఆరవ ప్రకరణం

# ఆధ్యాత్మిక జీవనం

# 6. ఆధ్యాత్మిక జీవనం

జీవితంలో సుఖము, దుఃఖము మారి మారి వస్తుంటాయి. ఏదీ శాశ్వతంగా నిలువదు. అందువల్ల అశాంతి, అలజడి మనసును క్రుంగదీస్తుంది. శాంతి, సంతోషము కరువయితాయి. అందువల్ల ఆ సుఖ దుఃఖ ద్వంద్వాన్ని అధిగమంచి శాశ్వతమయిన శాంతి సంతోషాల్ని పొందాలనే ఆరాటం మానవునిలో అధికమయింది. భగవంతుణ్ని చేరుకుంటే అతిలౌక్యమయితే నిశ్చలమయని, నిర్మలమయిన శాంతి సంతోసాలు లబిస్త్యాన్న విశ్వాసం కుదిరింది. అందువ్లనే ఆధ్యాత్మిక చింతన ప్రారభమయింది. అధ్యాత్మ అనే మాటలో అధి, ఆత్మ అనే రెండు పదాలున్నాయి. 'అధి' అంటే పైన అని సంస్కృతాంధ్ర నిఘంటుకారులు అభిప్రాయం. 'ఆత్మ' అంటే బ్రహ్మము అని విజ్ఞాన సర్వస్వము. అధ్యాత్మ చింతన అంటే సర్వోన్నతమయిన బ్రహ్మ చింతన అని అభిప్రాయము. బ్రహ్మ సర్వాత్మకుడు, సర్వవ్యాపకుడు కాబట్టి అనేక రకాల దైవారాధన ఈ పరిధిలోకే వస్తుంది. 'ఆర్తి' పోగొట్టుకునేందుకు, భగవత్సాక్షాత్కారాన్ని పొందే వేరు వేరు ఉద్దేశ్యాలతో భగవంతుణ్ణి ఆరాధిస్తారు. భగవంతుణ్ణి గురించి ఆరాధించే విధానము, తదనుగుణంగా జీవితాన్ని గడిపే పైనం, వీటిన మతం అని కూడా వ్యవహరిస్తారు. జీవితంలో చోటు చేసుకొనే అధ్యాత్మిక అంశాన్నిట్టి ప్రజల అధ్యాత్మిక జీవనాన్ని బేరీజు వేసుకోవచ్చు. అన్నమయ్య నాటి అధ్యాత్మిక జీవనం ఎలా ఉండేదో తెలుసుకోవడానికి చేసిన ప్రయత్నమే ఈ అధ్యాయ రచన.

ఆధ్యాత్మిక జీవితానికి మతము ఆయువు పట్టు. నాటికి, నేటికి మతం, భాష రెండునూ రాజకీయాలలో చాలా బలమయినటువంటి అంశాలు. భారత దేశంలోరకరకాల మతాలు పుట్టాయి. హిందూ, జైన,బౌద్ధ, చార్వాకాది మతాలు 15వ శతాబ్ది దాకా విశృంఖల విహారం చేశాయి. మతం పేరుతో మారణ హోమం కూడా జరిగింది. ఒక్క హైందవ మతంలోనే లెక్కలేనన్ని శాఖలు, ఉపశాఖలు పుట్టకు వచ్చాయి. తమ తమ ఆధిక్యతను చాటించుకున్నాయి. రాజు బట్టి మతం మారిపోవచ్చింది. ప్రత్యేకించి "యథా రాజ తథా ప్రజా " అన్నది మతం వల్ల ఏర్పడ అబాణకం అని-చెప్పక తప్పదు. దీన్ని బట్టె శక్తి ఆలయాలు శివాలయాలుగా, శివాలయాలు వైష్ణవాలయాలుగా కొన్ని సందర్భాల్లో జైన బైద్ధ ఆలయాలు వైష్ణవాలయాలుగా మారి పోయాయి. దీనికి ఒక మతంపై మరొక మతం వారి గెలుపు, రాజుల ఆదరణ, ప్రజల మనోభీష్టం కారణం కావచ్చు. కాకతీయుల కాలంనాడు శైవం అందలంఎక్కితే, విజయనగర కాలంనాడు వైష్ణవానికి అగ్రస్దానం దక్కింది. ఆ వైష్ణవంలోనూ 'వడగళ' 'తెంగల' సంప్రదాయాలు ఏర్పడ్డాయి. ఇక మూర్తి ఆరాధనలో కూడా విష్ణువే కాక ఇతర, విఠల, జగన్నాధ ఆరాధనలు కూడా వ్యాప్తిలోకి వచ్చాయి. దీనివల్ల పల్లెటూళ్లలో పట్నాలలో మతమంటే ఏమిటో, ఏ దేవుణ్ణి సేవించాలో తెలియని పరిస్దితి ఏర్పడింది. భౌద్ధిక వాదానికి సంబంధించిన పరిజ్ఞానం గ్రామీణులకు అవసరం లేదు. సామాన్య మానవునికి తెలిసే విధంగా చెప్పడం చాలా అవసరం. ఈ అవసరాన్ని గుర్తించిన వారే వాగ్గేయకారులు. వీరు సామాన్య మానవునిలాగా మతం గురించి బాహ్య చర్చ చాలా చోట్ల చేశారు.

మతం అంటే అభిప్రాయం, సమ్మతి, శాస్త్ర సమ్మతం, తెలియబడింది, పూజింపబడింది, (త్రిమతములు, వైష్ణవం, శైవం, శాక్తం, గాణపత్యం, సైరం, కాపాలికం) అని అర్థాలు.

**6.1 అన్నమయ్య సంకీర్తనల్లో మతం :**

అన్నమయ్య కాలంలో ప్రజలకు మతం పట్ల గట్టి అభినివేశం వుండేది. దక్షిణ దేశంలోని వీరశైవ, అద్వైత సంప్రదాయాలే కాకుండా, ఉత్తర దేశం నుండి మరికొన్ని సంప్రదాయాలు దక్షిణ దేశంలో ప్రాకాయి. రామానుజ మతమే వైష్ణవం అని భావించేవారికిపై మతాలు కొరకుపడని కొయ్యలయ్యాయి. సామాన్య మానవునికి దిక్కుతోచని పరిస్థితులు ఎదురయ్యాయి. అందువలన అన్నమయ్య సామాన్య మానవునిలాగా మతం గురించి బాహ్య చర్చ చేశాడు.

"ఎక్కడి మతము లింక నేమి సోదించేము నేము
తక్కక శ్రీమతి నీవేదయ జూతుగాక " 2-52

"అన్ని మతములు సతియైతేను వాసిలేదా
చెన్నగు 'బురాణాలు' చెప్పుగాక" 2-170

" వింత చదువుల వల్ల వేవేలు మతాలు గంటి " 2-256

"పెక్కు మతములు చూచి బెడు పడ్డ వారు లేరా " 2-495

"ఎవ్వరు వేల్పులో ఎరుగమి సుర
లెవ్వరో నేమెఱుగము " 11-2-17

**6.2 అన్నమయ్య కాలంనాటి మత సంప్రదాయాలు :**

అన్నమయ్య కాలం నాటికి ఆంధ్ర దేశంలో అనేక సంప్రదాయాలు ప్రచారంలో ఉన్నాయి. వాటిలో వీరశైవ సంప్రదాయం ముఖ్యమయినది. ఈ సంప్రదాయాన్ని అన్నమయ్య ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రస్తావించాడు.

**6.2.1. వీరశైవ సంప్రదాయం :**

శైవం నుండి వెలువడిన ఒక శాఖ వీరశైవం. వీరశైవ మతాన్ని లింగాయత మతమని కూడా అంటారు. వీరు తమ మత చిహ్నంగా లింగాన్ని ధరిస్తారు. అందువల్ల లింగాయతులయ్యారు. వీరశైవం ఎప్పుడు స్థాపితం అయ్యిందో చెప్పడం కష్టం. లోక వ్యవహారాన్ని అనుసరించి వీరశైవ మతానికి దార్శనిక సిద్ధాంతం శివ విశిష్టాద్వైతం. వీరు శివుడే పరతత్వమని విశ్వసిస్తారు. ఆ శివుడు విశిష్టుడు. శక్తి శివునిలోనే వుంటుంది. శివుడు అనంతుడు. స్వయంప్రకాశుడు. చేతనా చేతన రూపమైన జగత్తంతా కారణ రూపంతో శివునియందే అణగి ఉంటుంది. శివుడు కోరినప్పుడు సృష్టి కార్యానికి ఉపక్రమిస్తాడు. శివుడు స్థితికారకుడు, లయకారకుడు. ఆయన లీల వల్లనే సృష్టి కార్యం కొనసాగుతుంది.

వీరశైవ దర్శనంలో " స్థలం, లింగం, అంగం" అనేవి చాలా ముఖ్యమయిన పదాలు. సాధారణంగా ప్రదేశం అనే అర్థంలో వాడబడే 'స్థల' పదానికి ఈ దర్శనంలో విశ్వానికి ఆధారం,

భూమి అని అర్థం. వీరశైవమతంలో మరొక విలక్షన కల్పన మానవ శరీరంతో లింగానికి అభేదం కల్పించడం. దీనిని బట్టి పరమ దైవమయిన లింగానికి పరమిత జీవుడైన అంగానికి అభేదం కల్పించడం. దీనిని బట్టి పరమ దైవమయిన లింగానికి పరిమిత జీవుడైన అంగానికి అభేదం.

అన్నమయ్య తన కాలంఓనాటి వీరశైవుల గురించి, వరి ఆచార విశ్వాసాలను గురించి ఈ క్రింది కీర్తనల్లో తెలిజ జేశాడు.

" అరుత లింగము గట్టియది నమ్మ జాలిక
పరువత మేగిన బత్తుడ నైతి " 1-13

" అరయ జీవుల కెల్లా నభేదమైతే
గురుడు శిష్యుడు లేడు కూడద ధర్మము
సహజలీలా విభూతి సర్వము మిధ్యయైతే " 1-13

" అక్కటం రావణు బ్రహ్మ హత్యనీకు నీడది
పుక్కిటి పురాణ లింగపూజ నీకు నేడది " 9-204

" కలకాలమునకు లింగము మీద యొలుకయై
తలకొనియె నాత్మ పరితాపము " 11-3-109

"మారు చేతు లీయ వద్ద మారుగాళ్లీయవద్దు
బీరాన గుండెలు గోసి పెట్టవద్దు
గోరపడి చిచ్చులోన గూండాలు చాఅవద్దు
ఊరకే మీ వారమని వున్న జాలు
నిడిదల లియ్యవద్దు జీవాల జంప వద్దు
బడిబడి పగ్గాలుబొరవద్దు " 11-2-62

పై కీర్తనల బట్టి వార శైవులకు లింగరాధన పట్ల అనురక్తి, శివాధిక్యం పెట్ల పట్టుదల, భక్తి ప్రదరశన పట్ల అచంచల విశ్వాసం మొదలయినవి తెలుసోవచ్చు

### 6.2.2 అద్వైత సంప్రదాయం :

అద్వైతమ్ ద్వే ఇతేయస్యతత్ద్వితం. ద్వాతయేవ ద్వైతమ్, నద్వైతం అద్వైతమ్ - అని విగ్రహం . రెండు విధాలుగా లేనిది, ఒకటేవిధం. అంటే విజాతీయమయిన జగత్తు మిధ్య కాబట్టి, విజాతీయే లేనందువల్ల విజాతీయ భేదం ఆత్మకు ప్రాప్తించదు. సజాతీయ మయిన మరొక ఆత్మ లేనందువల్ల సజాతీయ భేదం కూడా ఆత్మకు ప్రాప్తించదు. విజాతీయ స్వగత శూన్యమయిన చిద్రూప బ్రహ్మ మొక్కటియే సత్యం. ప్రపంచమంత మిధ్య అని అద్వైతం.

ఈ అద్వైతగురు పరంపర శ్రుతి, స్మృతి పురాణేతిహాస ప్రసిద్ధం సదాశివ, విష్ణు, చతుర్ముఖ, బ్రహ్మ, వశిష్ఠ, శక్తి, పరాశర, వ్యాస, శుక యోగీంద్రలు తద్వారా గౌడపాదాచార్య గోవింద భగవత్పాదులను

ఉపద్రష్టలై ఈ అద్వైత్వాన్ని భూలోకంలో వ్యాపింపజేశారు. జీవాత్మకె పరమాత్మలకు దశాభేదమే కాని వస్తువు ఒక్కటే అనునది అద్వైతం [1].

## అన్నమయ్య సంకీర్తనల్లో అద్వైతం :

అన్నమయ్య కీర్తనల్లో పలుచోట్ల అద్వైత మత సిద్ధాంతాలు కపిపిస్తాయి. అన్నమయ్య నందవరీక వంశమునకు చెందని స్మార్త బ్రాహ్మణుడు. కావున అతడు కులానుగంగా అద్వైతి. అయితే మత స్వీకరణతో గట్టి వైష్ణవముగా మారింది. కాని కొన్ని పట్టులందు వంశక్రమంగా వచ్చిన అద్వైత వాసన జిడ్డు ఈతనిని వదలలేదు. "అన్నమయ్య ఆధ్యాత్మిక సాధానికంతటికి పునాది ఆయన అద్వైతవిజ్ఞానం. అసలు అన్నమయ్య వైష్ణవుడు కాడు, గొప్ప అద్వైతి. వైష్ణవ మతాన్ని ఆయన మధ్యలో పుచ్చుకున్నాడు. మధ్య వైష్ణవుని నామాలు పెద్ద అష్టట్టు నామాలు పెద్దగా దిద్ది వుండవచ్చు. నారాయణుణ్ణే ఏకైక దైవమని కొనయాడివుండవచ్చు. మాధవేతర కథా బధిరుడే కావచ్చు. అయనా చిన్నప్పటినుంచి ఒంటబట్టిన అద్వైత తత్వాన్ని మరువలేక పోయాడన్నమయ్య ఈ అద్వైత దృష్టిని అన్నమయ్య కీర్తనల్లో మూడు కోణాల్లో పరిశీలించవచ్చు. 1. దేవతా స్తుతి, 2 అద్వైత సిద్ధాంతాలు, 3. అద్వైత పరిభాష.

### 6.2.2.1 దేవతాస్తుతి :

వైష్ణవులకు నరసింహుడు సాక్షాత్తు విష్ణుమూర్తి. కాని అద్వైతులకు నరసింహుడు హరిహర మూర్తి. వారికి నరసింహస్వామి ఊర్ధ్వభాగం శివరూపం. క్రింది భాగం విష్ణురూపం. ఆకంఠం విష్ణురూపాయ అత ఊర్ధ్వ శివరూపిణే" అన్నది ప్రమాణం. శివస్తుతిలో నమక చమకాదులకు ప్రాధాన్యం ఉంది. అద్వైతులు శివపూజలో నమ్మకాలను విధిగా చదువుతారు. కానీ వైష్ణవుల పూజలలో ఎక్కడా నమక చమకాలు ప్రసక్తి కనబడదు. అద్వైతి కావడం వల్ల అన్నమయ్య ఈ నమక చమకాలలో నరసింహుని -

" నమక చమకమిత నారసింహా
నవనీత చోర శ్రీనారసింహా " 1-259

అని కీర్తించాడు 2.

### 6.2.2.2 అద్వైత సిద్ధాంతాలు :

అద్వైత సిద్ధాంతాలలో మాయా వాదం, శుద్ధ చైతన్యం, సమదర్శనత్వం మొదలగునవి ప్రధానమయినవి.

## మాయావాదం :

అద్వైతులు మాయ వల్ల కనబడే ప్రపంచం అంతా, ప్రకృతిలో బయటకు కనబడని పరమాత్మ తస్యమని నమ్ముతారు. అందుల్లే అద్వైతుల్ని మాయా వాదులంటారు. అన్నమయ్య సంకీర్తల్లో పలుచోట్ల మాయావాద ప్రసక్తి కనిపిస్తుంది.

"తలలేదు తోకలేదు దైవమాయలకు

తెలిసియు తెలియక తిరిగేము నేము
ఏమి సేయవచ్చు హరి యెలయించే మాయలివి
వేమరునాతని గొల్చి వేడుకొంటగాక
ఎరగడు సరసుఖమిశ్వరుని మాయలను
నెఱి విచారముల నెగడిన దాక
పుట్టు మాలిన బొకిలి నన్ను
దిట్టివదే మొసి దిమ్మరిమాయ " 107

ఇంకను ఈ మాయా 7-224, 10-67, 6-180, 8-234, 15-100, 11-1-79, 11-3-133, 7-122, 10-134 కీర్తనలలో కనబడుతుంది.

### 5.2.2.2.1 శుద్ధ చైతన్యవాదం :

అద్వైత మతానికి చైతన్యం ఒక పటిష్టమైన సత్యం. వారు ఈ శుద్ధ చైతన్యానికి భిన్నంగా ఏదీలేనది అంటారు. ఈ విషయాన్నే అన్నమయ్య -

" నెరి చైతన్య మెల్లా నీ సొమ్మె వుండగాను
యెరుక నొక్కటే కాక మెవరున్నా రీడను
తెలియని వారికి తెర మరగు
తెలసిన వారికి దిష్టంబిదియే "

పై వాక్యాల్లో తెలియ జేశాడు.

### 5.2.2.2.2 సమదర్శనత్వం :

అన్నమయ్య సాదన సంపత్తి కోసముపదేశించిన ఆధ్యాత్మ గుణ సంపత్తి కూడా కొత్తది కాదు. అద్వైతుల సమదర్శనమే ఇది అన్నమయ్య "శరణాగతి ' అన్నప్పటికీ అతవి దృష్టిలో శరణాగతి కర్థం వేరు. అది జ్ఞానం కాని దాసత్వమే. శరనాగతి కాదు. ఇదే సమదర్శనం. ఈ విషయాన్నే అన్నమయ్య రచనల్లో -

"దైవ మొక్కడే సంతత భజనీయుడు
భావము సమబుద్ధి బాయక దగదు
హరియే సకలాంతరాత్మకుడట గాన
తిరమై యొకరి నిందింప దగదు
అరయగ లోకముల నిత్యమటుగాన
మరిగి కొందర మీది మమతము వలదు "

తెలియ జేశాడు.

### 5.2.2.3 అద్వైత పరిభాష :

ఒక్కొక్క మతానికి కొన్ని పరిబాషలు ఉదాహరణలు ఉంటాయి. అద్వైత భావమే కాదు, అద్వైత పరిభాషకూడా అన్నమయ్య తన సంకీర్తనల్లో తెలియ జేశాడు.

"వరుసల నన్నిటా వన్నె బంగారమే
పరిపరి విధములా పలు సొమ్ములైనట్టు
వెలయ వేంకటేశ వివిధ జంతువులకు
అలవి లేని భూమే ఆధారమైనట్టు
జలములోపల చందురు నీడవలె
నలుగడల గదలీ నామనసు
వెలుచు మేఘములు గప్పి సూర్యునివలె
వెలగదు నాలోని విజ్ఞానము
చిత్తమే పాపము చిత్తమే పుణ్యము
చిత్తమే మోక్ష సిద్ధియును"

హరి దైవమని అంటూ ప్రజలకు వైష్ణవ మతాన్ని గూర్చి వైష్ణవులు ఉద్బోధించారు. పరమతస్థులతో వాదులకు దిగారు. హరి దైవమని నమ్మని వారికి వీరి ఉద్బోధమిది -

"పాపము పాపము ప్రజలారా
పైపై నిటువలె పలుక కురో
హరి యందుఁబుట్టినజుఁడును శివుఁడును
హరితో సరి వీరనుటెట్లు
సొరి గొండలందు బుట్టిన శిలలివి
సరుస బెట్టితే సరియౌనా" 9-61

ఆరు శాస్త్రముల, నారు మతంబుల నారు గర్మములైన నామ - ఈ రీతిల మిము గొలువకు యెవ్వరికుపాయము లేదు. సోహమ్మనియు, దాసోహమ్మనియు, సంఉగుణంబనియు, నిర్గుణమనియు బలు తెర గుల వాదించు వారికి సమాధానమిచ్చుచు సకలోపాసకులకు నందును సగుణంబే ప్రమాణము. సకల మునీంద్రులు పూజించే సాకరమే ప్రమాణము (7-178) అని వివరించారు[3].

### 6.3 నాస్తికులు :

నాస్తికులు గూర్చి కూడా అన్నమయ్య సంకీర్తల్లో ప్రస్తావించాడు.

"ఇట్టి నాస్తికుల మాట నేమని నమ్మెడిదింక
పట్టిసముల మాంటానే భక్తుల దూషింతురు" 3-33

విష్ణువే దైవతం. విశ్వసించే మతం వైష్ణవ మతం. విష్ణు భగవానుడే వేద కాలం నాటి దేవత. ఇతడే పరాత్పరుడు, జగదీశ్వరుడు, వైష్ణవ మతానికి అంకురం ఋగ్వేదంలో కనబడుతుంది. మహా భారతేతిమాసంలో పరమాత్మ లేదా పరబ్రహ్మ నారాయణుడని విష్ణువని వర్ణిస్తూ ఇతడే వాసుదేవుడని చెప్పబడింది.

**6.4 అన్నమయ్య కాలంనాటి అర్చామూర్తులు :**

అన్నమయ్య కాలంనాటికి వైష్ణవానికి సంబంధించిన శ్రీమద్రామానుజ సంప్రదయమే కాకుండా మరికొన్ని ఆరాధన సంప్రదాయాలు వచ్చాయి. వాటిలో విఠలారాధన, జగన్నాథారాధన, రాధామాధవ ఆరాధన, హనుమదారాధన మొదలగునవి ముఖ్యమైనవి.

**6.4.1 విఠలారాధన :**

విఠలుంటే పాండురంగ విఠలుడని అభిప్రాయం. ఈ విఠలుడు మహా రాష్ట్రంలో భీమానదికి ఉపనది అయిన చంద్రభాగ నదీ తీరంలో సాక్షాత్కరించిన మూర్తి. ఈ మూర్తి జినదేవుడని, శివుడని అభిప్రాయ భేదాలున్నాయి. అయినా ద్వైత మతానుయాయులు, తుకారాం లాంటి భక్తులు ఈ స్వామిని విష్ణువుగానే కీర్తించారు. విజయనగర రాజుల కాలంలో కార్ణటాంధ్ర ప్రాంతాలు కలిసిమెలిసి ఉండేవి. అందువల్ల కన్నడిగులు తెలుగువారి మధ్య ఎన్నో ఆదాన ప్రదానాలు జరిగాయి. వాటిలో విఠలారాధన ఒకటి. అన్నమయ్య విటలుణ్ణి వేంకటేశ్వరునిగా భావించాడు. ఆ కారణం వల్లనే హరిదాసులు కూడా వేంకటేశ్వరుణ్ణి విఠలరూపంగా సాక్షాత్కరించుకోన్నారు [3]ఏ. ఈ సమాభావనవల్ల కర్ణాటాంధ్ర ప్రాంతాలలో ఎన్నో విఠలాలయాలు ఉన్నాయి. వేంకటేశ్వరాలయాలు వెలిశాయి.

**6.4.1.1 అన్నమయ్య సంకీర్తనల్లో విఠలుడు :**

అన్నమయ్య విఠలుని సంకీర్తనలు వ్రాయడానికి ప్రధానంగా రెండు కారణాలున్నాయి.

మొదటిది అన్నమయ్యది విస్తృత వైష్ణవ మతాభిమానం. విశిష్టాద్వైతాన్ని స్థాపించినవారు రామానుజులవారు. ఆళ్వారులు 108 దివ్వ తిరుపతుల్ని దివ్య దేశాలుగా కీర్తించారు. వారికి శ్రీరంగం, అహోబలం, కంచి, తిరుపతి ప్రధాన మత కేంద్రాలు. మరి నాలాయిర దివ్వ ప్రబంధం పవిత్ర గ్రంథం. మంత్రాలకిచ్చిన గౌరవాన్ని ఈ నాటికీ తమిళులు దివ్య ప్రబంధ పఠనానికి ఇస్తారు. అన్నమయ్య మొదట స్మార్తుడు. ఘన విష్ణువు చలువతో వైష్ణవుడయినాడు. అందువల్లే చైతన్యుల పంథాను గౌరవించాడు. రాధా మాధవుల్ని కొనియాడాడు. ద్వైతులు హనుమంతునికిచ్చే స్థానాన్ని గుర్తించి ఆళ్వార్ల కంటె అధికంగా కీర్తనలు వ్రాశాడు. మరి మహారాష్ట్రులు, మాధ్వులు విఠలునికిచ్చే ఆదరాన్ని గుర్తించి విఠల సంకీర్తనలు వ్రాశాడు.

అన్నమయ్యకు ఆశ్రయమిచ్చినవాడు సాళువ నరసింహరాయలు. అన్నమయ్య ఆశీర్వాద బలం వల్ల సామాన్య దండనాథుడు సార్వభౌముడయ్యాడు. విజయనగర పట్టాభిషక్తుడయ్యాడు. అప్పటికే విజయనగరంలో విఠలారాధన ఉంది. ఇమ్మడి దేవరాయలు విఠల స్వామికి చేసిన కైంకర్యం గురించిన ప్రస్తావన క్రీ.శ 1508 నాటి శాసనంలో ఉంది. అన్నమయ్య విజయనగరాన్ని ఎన్నోసార్లు దర్శించినట్టుంఇ. మమారాష్ట్ర భక్తులైన జ్ఞానదేవ నామదేవాదుల ప్రభావం విజయనగరం ప్రజలపై వుండాన్ని అన్నమయ్య గుర్తించాడు. మహమ్మదీయుల ధాటికి గురికాకుండా హిందూ మతాన్ని రక్షించడానికోసం స్థాపించబడిన విజయనగర సామ్రాజ్య ఉత్తమాశయంకోసం విభేదాలను విస్మరించడం న్యాయమని అన్నమయ్య భావిచం ఉండవచ్చు. అందువల్ల దక్షిణాది వైష్ణవులకు విఠలుడు శ్రీ రంగడంత ముఖ్యుడు కాకపోయినా, అన్నమయ్య తన కీర్తనల్లో విఠలునికి శాశ్వత స్థానం కలిప్పించి ఇతరులకు మార్గ దర్శకుడయ్యాడు [4] అని భావించారు.

" వసుధఁజూడ పిన్నవాని వలె నున్నవాఁడు
దెసనన్ని విద్యలాను వెలసె విఠలుడు " 2-217
"మొక్కులీడవయ్యా నీవు ముద్దు పిట్టలా మా
పక్క వాయ నెపపడును పండరంగ విట్టలా " 26-369
" రసికుడ కాదు పండరంగినాథా నీ
పసల జిక్కితి మిదే సండరంగినాధా" 17-127
విఠలుణ్ణి వేంకటేశ్వరునిగా భావించి అన్నమయ్య కొన్ని కీర్తనలు వ్రాశాడు.
"ఎలమి శ్రీ వేంకటేశుడితడే పదారువేల
చెలులతో గూడినాడు శ్రీ పిట్టలేశుడు
బల్లిదపు శ్రీ వేంకటపతి వై పాండురంగాన
చల్లగా ఫెలకొంటివి జయ విఠలేశ్వరా " 10-171
"వెన్నతో శ్రీ వేంకటాద్రి విట్టలేశా నీవు
వెన్నుడవు వెయ్యి వామాల పిల్లలేశా " 26-449

**6.4.2 రాధామాధవ ఆరాధన :**

ఉత్తరం నుండి దక్షిణానికి ప్రాకిన మరొక ఆరాధన సంప్రదాయం రాధామాధవ సంప్రదాయం. ఇది నింబార్క మతానికి సంబంధించినది. ఇతని మతంలో రాధకు ప్రత్యేక స్థానం ఉంది. "చైతన్యుని " రచనలలో కూడా రాధా కృష్ణుల ప్రేమ తత్త్వం స్పష్టంగా కనబడుతుంది. ఈ రాధను మొదట ఆంధ్ర దేశంలో కావ్యోన్ముఖంగా ప్రస్తావించినాడు శ్రీనాధుడు. అతడు తన భీమేశ్వర పురాణంలో

" వాలిక మోము మత్తవన
బరివా కిశోర లాస్యలీలపై
వాలిచి పచ్చకప్పురపు
వాసనతోడి ముఖార వింద తాం
బూలపు మోవి మోపి పయి
మోపుచు రాధకు నిచ్చు ధూర్త గో
పాలుడు బ్రోచు గావతన న
పారకృపామతి మంత్రయన్ననిన్ " - భీమేశ్వర పు.ఆ. 1. పద్యం 3.

భారత, భాగవత, హరి వంశాలోల రాధ లేదు. బ్రహ్మ వైవర్తపురాణం బ్రహ్మ ఖండం, 45వ అధ్యాయంలో రాధ ప్రసక్తి ఉంది. గోలోకంలో బృందావనం ఉంది. శత శృంగామనేచోట మల్లికావనంలో జగన్నాథుడు రత్న సింహాసనంలో ఆసీనుడై ఉన్నాడు. అపుడు క్రీడాభిలాష కలిగింది. ఆ మల్లికావనంలో ఎవరేది అనుకొంటే అలా జరుగుతుంది. అంచేత ఆ స్వామి రెండు రూపాల వాడయ్యాడు. కుడి దేహం కృష్ణుడయితే, ఎడమ భాగం రాధ అయ్యింది.

**6.4.2.1 అన్నమయ్య సంకీర్తనల్లో రాదా మాధవులు :**

అన్నమయ్య సంస్కృత సంకీర్తనంలో రాధ పూర్వ జన్మ వృత్తాంతం కనిపిచందు.

"అతి శోభితేయం రాధా
సతత విలాస వశా రాధా
దర్పక బలబోధా రాధా
తర్పణ గంధవిధా రాధా
దర్శక రసవేధా రాధా
తారి తావరోధా రాధా
్రధా రాధా
దారి తాను రోధా రాధా
ధారి తాపరాధా రాధా " 4-48

పై కీర్తనలో కృష్ణ లాలితమయిన రాధా వర్ణన కనిపిస్తుంది. వీరి లాలనను అన్నమయ్య వర్ణించాడు.

"రాధా మాధవ రతి చకితమితి
బోధావహం శ్రుతిభూషణం " 3-664

"పావన రాధా పరిరంభసుఖ
శ్రీ వైభవ సుస్థిరోభవతి " 12-166

**6.4.3 జగన్నాధారాధన :**

జగన్నాధుడయిన శ్రీకృష్ణ భగవానుని ఆలయం ఇక్కడ ఉండడం వల్ల దీన్ని జగన్నాథం అంటారు. ఇది భారత దేశంలోని ప్రజలందరికి తెలిసిన ఆలయం. ఆలయానికి మూడు వైపులా మాగాణి భూములు, తూర్పు దిక్కున సముద్రం ఉన్నాయి. ఆలయ ప్రధాన గోపుంర ఎత్తు 192 అడుగులు. ఈ ఆలయానికి చాలా విశాలమయిన ప్రాంగనం ఉంది. ఆలయం పొడవు 652 అడుగులు, వెడల్పు 630 అడుగులు. ఆలయ ప్రాంగణంలో దాదాపు నూట ఇరవై హిందూ మత అంతరాలయాలు ఉన్నాయి. ఇదులో జగన్నాథ స్వామి ఆలయం ముఖ్యమయింది. ఆలయానికి ఎదురుగా పెద్ద ధ్వజస్తంభం ఉంది. ఆలయంలోపల కానుకల మందిరం, నృత్య మండప, సభామందిరం, గర్భగుడి ఉన్నాయి. గర్భగుడిలో బలరామ, సుభద్ర సమేతుడై శ్రీ కృష్ణ భగవానుడు జగన్నాథస్వామి అనే పేరుతో ఉన్నాడు. సృష్టి, స్థితి, లయ కారకులలో స్థితి కర్త అయిన జగన్నాథుడు అత్యంత ప్రేమమూర్తి, స్థితికర్త కావడం వల్ల మానవ కోటికి అత్యంత ప్రియుడు. జగన్నాధాలయంలో గొప్ప వాడినిగాని, చిన్న వాడని గాని బీద భాగ్య వంతుడనే భేదంగాని, బ్రాహ్మణ చండాలుడనే భేదంగాని, జాతి మత విచక్షణలు లేవు. ప్రజలంతా గుంపు గూడి స్వామిని సేవిస్తారు. ఆలయంలోని పూజారులు 'మంగలి' కులంవారు. వీరిచే నివేదితమయిన ప్రసాదాన్ని బ్రాహ్మణులాదిగా అన్ని కులాలవారు స్వీకరిస్తారు. అందుచేతనే స్వామివారిని, పూరీక్షేత్రాన్ని ' సర్వం జగన్నాథం' అంటారు.

**పూజాదికాలు :**

స్వామివారికి నిత్య పూజలు జరుగుతాయి. ఇవిగాక, స్వామి ఆలయంలో సంవత్సరానికి 24 పర్యాయాలు ఉత్సవాలు జరుగుతాయి.

ఇందులో ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో జరిగే బ్రహ్మోత్సవాలు, రథోత్సవాలు ముఖ్యమైనవి. జగన్నాథ, బలరామ, సుభద్రల చందన తరు నిర్మిత విగ్రహాలు వేర్వేరు రథాలపై ఉంచి ఊరేగిస్తారు. జగన్నాథస్వామి రథం చాలా పెద్దది. దీనికి 16 చక్రాలున్నాయి. ఈ రథాలను లాగడానికి జాగీరుదారులున్నారు. వివిధ వాద్యాలతో సామివారి రథోత్సవం కోలాహలంగా వుంటుంది. ఈ స్వామి ఆరాధన అన్నమయ్య కాలం నాటికవ విస్తరించిది. అన్నమయ్య బహుశః ఈ క్షేత్రాల దర్శించి ఉండవచ్చు. లేదా గజపతుల ప్రభావం వల్ల ఆంధ్ర దేశంలోనూ ఈ స్వామి ఆరాధనపట్ల మక్కువ పెరిగి ఉండవచ్చు[5].

" ఒగి నొడ్డె భాషలాడి నొడ్డె వాడ నైతిని
తెగి తెలుంగాడ నేర్చి తెలుగువాడనైతి
అగడై శ్రీ వేకంటేశ అన్నియు విడిచి నేను
తగునాదాసుండైన దాసరి నైతి " 9-90

### 6.4.3.1 అన్నమయ్య కీర్తనల్లో జగన్నాథుడు :

అన్నమయ్య సంకీర్తనల్లో ' జగన్నాథ ' ప్రస్తావనతో ఒకచోట కనిపిస్తుంది. కొన్ని కీర్తల్లో పూరీ జగన్నాథ ఆలయ స్మరణ పూర్వకంగాను కనిపిస్తుంది.

"నారాయణ జగన్నాథం త్రిలోకైక
పారాయణం భక్తి పావనం
దూరీ కరోమ్యహం దురత దూరేణ సం
సార సాగర మగ్నచంచలత్వేన " 1-265

"దేవజగన్నాథమంటే తెగని జన్మములేవి
కైవశము నా మనసుగారదుగాక " 1-407

"పురుషోత్తమ దివ్యపుర జగన్నాథా " 7-195

"జగన్నాథుడు వీడే సర్వరక్షకుడు వీడే " 11-1-205

### 6.4.4. హనుమదారాధవ :

రామానుజ వైష్ణవంలో పంచాయుధాలకు గరుత్మంతాదులకు ప్రాధాన్యం ఎక్కువ. ద్వైత సంప్రదాయంలో హనుమంతునికి అగ్రస్థానం ఉంది. మధ్వాచార్యుల వారు హనుమదవతారమని భావించడం వల్ల ద్వైతుల ఆ మూర్తికి అగ్రతాంబూల మిచ్చారు. ఉత్తరాంధ్ర ప్రాంతలలో ప్రత్యేకంగా హరిదాస సంప్రదాయాల వల్ల రాయలసీమలో ప్రత్యేకించి అనంతపురం, చిత్తూరు జిల్లా ప్రాంతాల్లో ఎన్నో హనుమదాలయాలు వెలిశాయి.

### 6.4.4.1 అన్నమయ్య కీర్తనల్లో హనుమంతుడు :

అన్నమయ్య కీర్తనల్లో హనుమత్సంకీర్తన లెక్కువగా కనిపించాడానికి ప్రధాన కారణాలు

మూడు. మొదటిది అతడు కర్ణాటాంధ్ర ప్రాంతంవాడు కావడం, రెండవది శ్రీపాదరాయలు పురందర దాసు మొదలు హరి దాసుల రచనల్లో హనుమత్ప్రస్తావన విశేషంగా కనబడడం. మూడవది తాను అన్ని ఆరాధనల సమన్వయం కోరేవాడు కావడం. అన్నమయ్య హనుమత్సంకీర్తనల్లో మధ్వాచార్య పరంగా కాకుండా కేవలం రామభక్తునిగా హనుమంతుని కీర్తించాడు. భగవద్భక్తికి ప్రాధాన్యమిచ్చేటపుడు అన్నమయ్య హనుమంతునికే అగ్రతాంబూల మిచ్చాడు.

"ఏమని నుతింపవచ్చు నీతని రూపము
భీమ విక్రము డితడు పెద్ద హనుమంతుడు" 7-116

మొక్కరో మొక్కరో వాడే ముందరి నిలుచున్నాఁడు
యొక్కవ రాయుని బంటుయేకాంగ వీరుడు 9-12

"ఎక్కడా నెదురు లేక యీరేడు లోకములందు
వాక్కడే నిలిచెనమ్మవు గ్రహనుమంతుడ" 10-85

చీటికి మాటికి తురుష్కులు దండయాత్రలతో చీరాకు పడుతున్న హైందవ జాతికి ఐరంటా, మత సమన్వయానికి, ప్రత్యేకించి వైష్ణవ మత ప్రచారానికి అన్నమయ్య నడుము కట్టాడాని స్పష్టం. అందువల్లే అనేక ఆరాధన సంప్రదాయాలను సమన్వయించే ప్రయత్నం జరిగిందని తెలుస్తుంది.

**6.5 గ్రామాలు - అర్చమూర్తులు :**

సశాస్త్రీయమయిన ఆరాధనా పద్ధతులు నెలకొనడమే గాకుడంగా సామాన్యులు కూడా సేవించి తరించేందుకు గ్రామ సీమల్లోను వేరు వేరు అర్చామూర్తులతో ఎన్నో ఆలయాలు నెలకొల్పబడ్డాయి. తమిళంలో "కయల్ ఇల్లా ఊరిల్ కుడి యిరుక్క వేండాం" అనే మాట వుంది. 'కోవెల లేని ఊర్లో ఉండకూడదు' అని అర్థరం. గ్రమాలు అనేక రకాలు. వాటిలో అగ్రహారం ఒకటి. అగ్రహారమంటే బ్రాహ్మణులు నివసించే జనపందకాదు. ఆగ్రామంలో హరిహరుల ఆలయాలున్న ప్రదేశమని అభిప్రాయం.

అన్నమయ్య కాలంనాటి గ్రామాలు అమాయకతకు నిలయాలు. కల్ల కపటం తెలయని మనుష్యులకు నిలయాలు. అందుకే దైవతలు గ్రామాలు వెతుక్కుంటూ వెళ్లారు. అక్కడ నెలకొని తమ అభయాస్త్రాలతో చల్లని చూపులతో గ్రామీణులను కాపాడారు. గ్రామాల్లో ఆలయాలు వెలసి, వాటికెంతో శోభను చేకూర్చాయి. కళలు కూడా వాటినంటిపెట్టుకొని వర్ధిల్లసాగాయి. ఆలయాలు అందలి అర్చామూర్తులు ఆనాటి జనంలో భక్తిని, పారమార్థక చింతనను, ధర్మ చింతనను పెంపొందించాయి. అందువల్ల అన్నమయ్య నాటి గ్రామాలు పావనాలుగా పరిపూర్ణ జీవనాలుగా భాసిల్లాయి. అన్నమయ్య భక్తి మత ప్రచారం కోసం ఎన్నో గ్రామాలు సందర్శించి ఉండవచ్చు. వాటిలో కనిపించే జీవన రేఖలను తన కీర్తనల్లో అలవోకగా పొందుపరచాడు. తాను వెళ్లిన గ్రామాల్లో వైష్ణవ క్షేత్రాలు మాత్రం పేర్కొన్నాడు. అక్కడ అర్చామూర్తుల్లను కొనియాడుతూ వాటిని ప్రస్తావించాడు. అన్నమయ్య దర్శించిన అన్నమయ్య దర్శనానికి నోచుకొన్న గ్రామాలు రాయలసీమ, సాగర సీమలోనే ఉన్నాయి. కొన్ని కర్ణాటాంధ్ర ప్రాంతాలలో వున్నాయి. కొన్ని ఏ జిల్లాలో ఎక్కడ ఉందో తెలియనివి వున్నాయి.

ఏయే దేవతలు ఏయే గ్రామాల్లో వెలసి ఎంత వైభవాన్ని ప్రదర్శించారో తెలుసుకోవడం ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. అన్నమయ్య వైష్ణవుడు కావడం వల్లను, విష్ణుభక్తి అతని విశ్వాసం కావడం వల్లను ఎక్కువగా వైష్ణవాలయాలకు తావలాలైన గ్రామాలనే దర్శించాడు.

**6.5.1. వేంకటేశ్వరుడు :**

విష్ణు దేవతలగు అర్చామూర్తులలో వేంకటేశ్వరుడు ఒకడు. ఆనాటి కలియుగ ప్రత్యక్ష దైవం. కాలుషాపహారుడు. వేంకటేశ్వరుని ప్రధాన స్థానం తిరుమల. సుప్రసిద్ధ వైష్ణవ క్షేత్రాలలో చోటు చేసుకున్న తిరుమల జగద్విఖ్యాత పుణ్య క్షేత్రం. దేశ విదేశాల నుంచి భక్తులు యాత్రికులై ఇచటకు వస్తారు. పలు కాలాల్లోను యాత్రికుల సందోహంతో తిరుమల కిక్కిరిసి ఉంటుంది పురాణాల్లోను వేంకటాచల ప్రసంస కనిపిస్తుంది. తమిళ వాఙ్మయంలో కూడా సంగ కాలంలోనే తిరుమల ఉనికి ప్రస్తావితం. చారిత్రకంగాను దీనికి ప్రసిద్ధి ఉంది. అన్నమయ్య పురందరదాసు, పెద తిరుమలయ్య, చిన తిరుమలయ్య, త్యాగరాజు మొదలయిన సుప్రదసిద్ధ వాగ్గేయకారులు వేంకటేశ్వరుని పాడి పరవశించి తరించారు. తక్కిన వారిని తరింప జేశారు.

అన్నమయ్య కాలంలోనూ బాగా ప్రసిద్ధి వహించిన తిరుమలలో బ్రహ్మోత్సవంతోబాటు ఇతర ఉత్సవాలు కూడా జరిగేవి అన్నమయ్య కన్యాదాతగా వ్యవహరించి మొట్టమొదట కల్యాణోత్సవం నిర్వహించడం ఇక్కడ చెప్పుకోదగ్గ అంశం.

రోజూ ఉదయం నుంచి రాత్రి పవళింపు దాకా జరిగేవి నిత్యోత్సవాలు. వాటిలో మేలుకొలుపు, కొలపు, ఏకాంతసేవ పాటల ప్రసక్తి అన్నమయ్య కీర్తనల్లో కనిపిస్తుంది.

**మేలుకొలుపు :**

కావిరింతయు విరిసె కడు సంధ్య బొద్దాయ
శ్రీ వేంకటేశుని విచ్చేయుమనరే " 10-130

**కొలువు :**

" సురలు నీయవసరము చూచుకొని కొలువునకు
సరవినా ఇత్తపడి సందడించేరు " 2-426

**ఏకాంతసేవ :**

" అద్దో నీ పాదాలు పాడి అట్టే నిన్నుజోకొట్టితే
కొద్ది మీర వలపులు గుప్పళించేవు " 3-529

ఇలాగే వారోత్సవాల్లో అభిషేకం, పర్వోత్సవాల్లో ఉగాది, శ్రీరామన పట్టాభిషేకం, వసంతోతసవం, కోడై తిరునాళ్, ఉట్ల ఉత్సవం, అనంత పద్మనాభ చతుర్దశీ ఉత్సవము, బ్రహ్మోత్సవం, కల్యాణోత్సవం, డోలోత్సవం, రథోత్సవం, విజయదశమి, పుష్పయాగం, దీపావలి, వనభోజనోత్సవం, ధనుర్మాసోత్సవం, తెప్పోత్సవం, కౌముదీ మహోత్సవం మొదలయినవి కనిపిస్తాయి[6].

6.5.2. ప్రసన్న వేంకటేశ్వరుడు :

రాయలసీమలో పేర్కొనదగ్గ నగరం కడప. ఇది జిల్లా కేంద్రం హిందూ ముస్లింల సమైక్య సంస్కృతికి సజీవ చిహ్నం. ఒకప్పుడు కడప చాలా చిన్న గ్రామం. ఇప్పటికీ వేంకటేశ్వరుడున్న కడపను 'పాత కడప' గా పిలవడం గమనించవచ్చు. ఇది ప్రాచీనతను చాటుతూ ఉంది. ఇక్కడ ప్రసన్న వేంకటేశ్వరుడు నెలకొని తన ప్రసన్న దృక్కులతో ప్రజలను పాలిస్తూ ఉన్నాడు. ఆవైపు నుంచి తిరుమల యాత్రకు వచ్చేవాళ్లు దేవుని కడపలోను దేవశిఖామణిని సందర్శించి తిరుమలకు రావాలని ఐతిహ్యం. తిరుమల యాత్ర ద్వారా ప్రాయమయిన మజిలీగా పరిగణింపబడుతున్నందువల్ల దీనికి దేవుని కడప అనే వ్యావహరనామం కలిగి ఉన్నట్లు కూడా చెబుతారు. ఈ గ్రామం మద్రాసు - బొంబాయి రైలు మార్గంలో ఉంది.

ఈ స్వామికి పాంచరాత్ర ఆగమం ప్రకారం పూజలు జరుగుతున్నాయి. ఆలయంలో షట్‌బేరాలున్నాయి. ఇక్కడ పాంచరాత్ర ఆగమం నిర్దేశం మేరకు దేవాలయంలో షట్‌బేరాలుండడం విశేషం. దేవాలయాల్లో షట్‌బేరాలుండడం చాలా అరుదు. అన్నమయ్య ఈ స్వామివారిని దర్శించి నలభై కీర్తనలు రచించిపాడాడు. కడప రాయనికి జరిగే ఉత్సవాల్లో అన్నమయ్య రథోత్సవం, కళ్యాణోత్సవాలను తన కీర్తనల్లో ప్రస్తావించాడు. ప్రతి సంవత్సరం రథసప్తమి నాడు రథోత్సవం నిర్వహిస్తాడు. ఈ రథోత్సవం. రథసప్తమినాడు అరుణోదయానికి ముందే నదిలో దీపం వదిలి స్నానం చేయాలి. స్నానం చేసేటపుడు ఏడు జిల్లేడు ఆకులు, ఏడు రేగు ఆకులు తలపై పెట్టుకోవాలి. దీన్నే ' ఉత్తరాయణపుణ్యాకాలమని' భావిస్తారు. ఇలాంటి రోజున కడపలో జరిగే రథోత్సవ వైభవాన్ని అన్నమయ్య -

"కన్నుల పండుగాయ గడప రాయని తేరు
మిన్ను నేల శృంగారములు మితి మీరినట్లు
కదలె గదలే నదే గరుడధ్వజుని తేరు
పొదిగి దేవ దుందుభులు మ్రోయగ " 8-93

వర్ణించాడు. అలాగే రథంలో ఊరేగే వారిని మరొక కీర్తనలో:

"కాంతతో శ్రీ వేంకటేశ కడపలోతేరెక్కి
యింతలో నన్ను గూడి వీధులేగతివి నీవూ " 17-47

వర్ణించాడు.

కడప శ్రీనివాసునికి జరిగే కల్యాణోత్సవాన్ని అన్నమయ్య తన కీర్తనల్లో తెలియ జేశాడు.

"సిగ్గరి పెండ్లి కొడుక చెలువరాయ నన్ను
వెగళించిక నీవు వెస జెలువరాయ " 28-108

అలాగే మదుర భక్తి, విశ్వరూపం మబానుడి

"కాదనకునామాట కడపరాయ నీవు
గాదె బోసే వలపులు కడప 'రాయ " 19-458

గాలివీడు కడప జిల్లాలో ఉంది. ఇది ఒక మండల కేంద్రం. కోట రైల్వేస్టేషనుకు 25 కి.మీ. దూరంలో ఉంది. గాలివీడు గ్రామంలో మూర్తి వేంకటేశ్వర సామి. ఈ స్వామిపై అన్నమయ్య ఒక అధ్యాత్మిక కీర్తన పాడాడు.

"ఒక్కడవే లోకాన కొడయవు నీవె
దిక్కుగా నెవ్వరు లేరు తిమ్మినాయడా
పాలికొల్పిచందిరెడ్డి పంట సేయ బొద్దు లేక
గాలివీటి కాపురాన గసుగందగా " 11-4-1

మతంగాద్రి ప్రాచీన కర్ణాటాంధ్ర ప్రాంతంలో ఉంది. ఈ గ్రామంలో వేంకటేశ్వరుడున్నాడు. ఈ మతంగ పర్వతం మాల్యవంత పర్వాతం. వీటి మధ్య భాగంలో శ్రీ వేంకటేశ్వరుడున్నాడు. అన్నమయ్య ఈ స్వామిని -

"మతంగ పర్వతము మాల్యవంతము నడుమ
సతమై శ్రీ వేంకటేశ్వరుడున్నవాడు
శరణన్న వారికి చనవిచ్చి రక్షించి
గరిమబుజించు వారి గరుణ జూపి
పరిపూర్ణమగు తుంగ భద్ర తటము నందు
విరివి గొన్నవాడు శ్రీ వేంకటేశ్వరుడు " 10-167

కీర్తించాడు.

చింతునూరు గ్రామం ఎక్కడిదో తెలియడం లేదు. బహుశః ఇది రాయలసీమలోని గ్రామం కావచ్చు. ఇక్కడ వెలసిన స్వామి శ్రీ వేంకటేశ్వరుడు. అన్నమయ్య ఈ స్వామిని దర్శించి ఒక శృంగార కీర్తన పాడాడు

"చింతనూరిలోన నీకుంజెయు చాచినితండు
మందె మేళమేలె వాని మానలేవు నీవు
కందువలర నగుతా యిట్టెకనకరాయండిపుడు
విందువలె నేయునవె శ్రీ వేంకటేశుండితడు " 3-66

చిత్తూరు జిల్లాలో మొలకల చెరువు మండలంలోని గ్రామం దేవుల్చెరువు. ఇది తిరుపతి - గుంతకల్లు రైలు మార్గంలో బత్తరాపురం రైల్వే స్టేషనుకు 5 కి.మీ దూరంలో ఉంది. ఈ గ్రామంలో వేంకటేశ్వరుడు వెలిశాడు. అన్నమయ్య దేవుల చెరువు వేంకటేశ్వరుని దర్శించి ఒక శృంగార కీర్తన పాడాడు.

"ఏవంక నేరిచితివో యింతేసి నీవు
దేవుల చెరువు యేలే తిరువెంకటేశా " 29-217

'భూపతి చెరువు' అనేది గ్రామనామం కాదు. భూపతి రాయలు కట్టిన చెరువు ప్రాంతం కావచ్చు. చెరువుల దగ్గర స్వామి ఆలయాలుండడం అరుదేమీ కాదు. ఇది ఏమారుమూల పల్లెలోనో ఉండి ఉంటుంది. కాని శ్రీ గౌరిపెద్ది రమసుబ్బశర్మగారు 'చెరువు అంటే కోనేరు అనే అర్థం ఉంది. కోన్ అంటే తమిళంలో ప్రభువు అని అర్థం. కోన్ + ఏరు = కోనేరు - స్వామి పుష్కరిణి అని అన్నారు. భూపతి చెరువు శ్రీ వేంకటేశ్వరునిపై అన్నమయ్య ఎనిమిది కీర్తనలు పాడాడు[8].

" త్రిజగములు నేలిన తిరువేంకటేశుండ
బజన నలిచితి భూపతి చెరువుకాడను " 4-49

తిరువెంగళప్పుడు, వెంకటప్ప శబ్దమే వెంగళప్ప అయి వుంటుంది.

" చెప్పవయ్య నాతోను చెలినీకెంత చుట్టమో
తెప్పల భూపతి చెర్వు తిరువేంకళప్ప డా " 32-281

**6.5.3. గోవిందరాజ స్వామి :**

విష్ణుదేవుని నామాల్లో గోవింద నామం కూడా ఒకటి. రాజశబ్దం శ్రేష్ఠ వాచకం. దీన్ని బట్టి గోవిందరాజ ఘనత వ్యక్తమవుతుంది. ఇప్పటికీ కన్నడిగులు రైలు దిగగానే 'గోవిందరాజ పట్టణానికి' వెళ్లాలని కోరుకుంటారు. తిరుపతిలో గోవిందరాజుకు ఆలయం ఉంది. ఈ ప్రాంతాన్నే పూర్వ కాలంలో గోవిందరాజ పట్టణం అని వ్యవహరించేవారని ప్రతీతి. తిరుపతి ఒకప్పుడు గ్రామం. ఈ గ్రామంలో గోవిందరాజాలయం, కోదండరామాలయం. నాదమునివీధి అనే భాగాలున్నాయి. ఈ ఆలయాల చుట్టూ గ్రామం పెరిగింది. ఇక్కడి స్వామి శయన ముద్రలో వెలసిన అర్చమూర్తి. తిరుమలకు వచ్చే యాత్రికులందరు గోవిందరాజ స్వామిని కూడా దర్శించి ఆయన అనుగ్రహానికి పాత్రులై వెళ్లడం కనిపిస్తుంది.

గోవిందరాజస్వామి దేవాలయంలో ఎన్నో మూల విగ్రహాలున్నా అన్నమయ్య తిరుపతి గోవిందుని మాత్రం కీర్తించినట్లు కనిపిస్తుంది. గోవిందరాజస్వామిని శ్రీనివాసునికి అభేదంగానే అన్నమయ్య భావించాడు.

"తిరమై శ్రీ వెంకటాద్రి తిరుపతలోపలను
గొరబాయ నీబ్రతుకు గోవిందరాజా 2-364
తెంకిని శ్రీ వెంకటాద్రి దిగువ తిరుపతిలో
కొంకక వరములిచ్చే గోవిందరాజు " 5-303
ఇమ్మల శ్రీ వెంకటాద్రి నెరవై తిరుపతిలోన
కొమ్మలతో నీడు వెట్టి గోవిందుడు 27-384

తిరుపతిలోన నొద్దిక శ్రీ వేంకటేశుడై
గొరబైనవ్వీగదె గోవిందరాజా 17-575

గోవిందరాజ స్వామికి నిత్యోత్సవం, కొలువు, రాజకొలువు, సఖీజనంతో కూడిన గోవిందరాజ కొలువు, పవళింపు సేవలు జరుగుతున్నట్లు అన్నమయ్య కీర్తనల వల్ల తెలుస్తుంది. పర్వోత్సవాల్లో ఉత్సవం, కల్యాణోత్సవం కూడా జరుగుతున్నట్టు విదితమౌతుంది[9].

### 6.5.4. చెన్నకేశవ స్వామి :

కేశి అనే రాక్షసుణ్ణి వధించినవాడు కేశవుడు. విష్ణు దేవుని కృష్ణావతారంలో జరిగిన లీల ఇది. కాబట్టే కృష్ణునికి కేశవుడు అనే నామం వచ్చింది. కృష్ణుని మీది అభిమానం కొద్దీ భక్తులు, రేపల్లివాసులు చిన్నికేశవ అని ఉంటారు. అది కాలక్రమేణ చెన్నకేశవ అనే రూపాంతరం చెంది ఉంటుంది. చెన్న శబ్దానికి అందం అనే అర్థం కూడా ఉంది. అందమయిన కేశవుడుగా జనం స్వామిని అభిమానించి ఉండవచ్చు. రాయలసీమ ప్రాంతంలో ఈ చెన్నకేశవ స్వామికి అనేక గ్రామాల్లో దేవాలయాలు ఉన్నాయి. రాయలసీమ వాసుల్లో అనేకులు నేటికీ ఈ స్వామి పేరు పెట్టుకోవడం వారికి ఆ స్వామి మీద ఉన్న అభిమానాన్ని సూచిస్తుంది.

'కోన' కడప జిల్లాలో ఉంది. దీన్నే పాలకొండ కోన అంటారు. ఇక్కడ వెలసిన స్వామి చెన్నకేశవుడు. ఈ స్వామిని పాలకొండరాయుడు అని కూడా అంటారు. దట్టమయిన పొదలు, కొండ చరియలు, జలాశయాలు ఉన్న ప్రాంతం. ఇది విహారయాత్రకు ప్రసిద్ధి. స్వామివారు నిలబడి భక్తులకు అభయమిస్తున్నాడు. ఈ స్వామిని అన్నమయ్య ప్రస్తావించాడు.

" నేనొకటి సేయగాను నీవొకటి సేసేవు
కోన చెన్నరాయడ నీ గుణమింక మానవు" 17-423

గండికోట కడప జిల్లాలో ఉంది. ఇది మైలవరం మండలంలోని గ్రామం. ఇది జిల్లాలో ప్రసిద్ధిపొందినచారిత్రాత్మక దుర్గం. మద్రాసు - బొంబాయి రైలు మార్గంలో ముద్దనూరు స్టేషనుకు 15 కి.మీ దూరంలో ఉంది. ఇచట కూడా చెన్నకేశవ స్వామి వెలిశాడు. అన్నమయ్య ఈ స్వామిని దర్శించి నాలుగు కీర్తనలు రచించి గానం చేశాడు[10].

" చెల్లునా నీకీ పనులు చెన్నకేశవా
కొల్లవాడ వౌర గండికోట చెన్నకేశా " 26-50

• కడప జిల్లా ప్రొద్దుటూరు మండలంలో చింతకుంట గ్రామం ఉంది. ఇది మద్రాసు - బొంబాయి రైలు మార్గంలో యర్రగుంట్ల రైల్వేష్టేషనుకు 25 మైళ్ల దూరంలో ఉంది. ఈ గ్రామంలో చెన్నకేశవ స్వామి వెలిశాడు. ఈ స్వామి వారిని అన్నమయ్య కంభం రాయనిగా పేర్కొన్నాడు.

" ఘనుడవు చింతకుంట కంభమురాయ మము
గనుగొని రక్షించు కంభము రాయ " 29-209

నల్లబల్లి గ్రామం కడప జిల్లా ముద్దనూరు మండలంలో ఉంది. ఇది మద్రాసు - బొంబాయి రైలు మార్గంలోని ముద్దనూరు రైల్వే స్టేషనుకు 3.8 కి.మీ. దూరంలో ఉంది. ఇచట చెన్నకేశవ స్వామి వెలిశాడు. అన్నమయ్య ఈ స్వామిని దర్శించి అయిదు కీర్తనలు పాడాడు 11. ఈ చెన్నకేశవ స్వామిని అన్నమయ్య చెన్నుడని, చెన్నరాయడని, చెన్నకేశవుడని, ఆదికేశవుడని కీర్తించాడు.

"నల్లబల్లి చెన్నుడు నాపాలిటి వెన్నుడు
యెల్ల జీవలుకు మరి యిన్నిటా బ్రసన్నుడు" 10-108

"పాయపువాడు నల్ల బల్లి చెన్నుడు
వేయి నామముల వెన్నుడు" 10-22

పాలగిరి గ్రామం కడప జిల్లా వీరపనాయనిపల్లె మండలంలో ఉంది. ఇది మద్రాసు-బొంబాయి రైలు మార్గంలోని యర్రగుంట్ల రైల్వేస్టేషనుకు 14 మైళ్ల దూరంలో ఉంది. ఈ గ్రామంలోకూడా చెన్నకేశవస్వామి ఆలయం ఉంది. గర్భగుడిలో స్వామి నిలబడి ఉన్నాడు. భక్తులకు అభయమిస్తున్నాడు. స్వామివారికి ఎదురుగా గరుత్మంతుడు అంజలిఘటిస్తున్న భంగిమలో ఉన్నాడు. అన్నమయ్య పాలగిరి చెన్నకేశవ స్వామి నుద్దేశించి ఒక శృంగార సంకీర్తన పాడాడు.

"కంటిరా నీగుణ మెల్ల కడగడనే
పంట మోపితేనే కాడ పాలగిరిరాయడా" 30-182

"పెద్దచెప్పలి గ్రామం కడప జిల్లా కమలాపురం మండలంలో ఉంది. ఇది కమలాపురం రైల్వే స్టేషనుకు 4 మైళ్ల దూరంలో ఉంది. ఈ గ్రామంలో చెన్న కేశవస్వామి వెలిశాడు. అన్నమయ్య ఈ స్వామిని దర్శించి ఒక కీర్తన పాడాడు.

"పరునకు మపటంత వచ్చేగాని
గెరసు దాటకు వోయి కేశవరాయ
ఆగి కూడితివి నన్ను అలసితి రతులలో
వీగేవు చెప్పలి శ్రీ వెంకటరాయా" 13-307

ప్రొద్దుటూరు ప్రస్తుతం మండల కేంద్రమయినా, అన్నమయ్య కాలం నాటికి చిన్న గ్రామమే. ఇది మద్రాసు - బొంబాయి రైలు మార్గంలోని యర్రగుంట్ల రైల్వే స్టేషనుకు 9 మైళ్ల దూరంలో ఉంది. ఈ గ్రామం కడప జిల్లాలో ఉంది. ఇచట చెన్నకేశవస్వామి వెలశాడు. ఈ స్వామిని ఉద్దేశించి అన్నమయ్య ఒక కీర్తన కీర్తించాడు.

"కరుణించవయ్య యిక కడు జాణవైదువు
వారిసేరింతుల పొదటూరి చెన్నరాయా" 13-537

పొట్లదుర్తి గ్రామం కడప జిల్లా 'యర్రగుంట్ల" మండలంలో ఉంది. ఇది యర్రగుంట్ల రైల్వే స్టేషనుకు 5 మైళ్ల దూరంలో ఉంది. ఈ గ్రామంలో కూడా చెన్నకేశవ స్వామి వెలశాడు. ఈ స్వామి నుద్దేశించి అన్నమయ్య ఒక కీర్తన పాడాడు.

" వేగమే నీవు గూడితే వెస భ్రమసితి గాని
చేగల నీమేను పచ్చి చేయనైతిగా
భోగపు శ్రీ వేంకటేశు పొట్ల గొరితి లోన
నీగతి జెన్నుడవైతే నెనసితిగా " 27-499

భోగపు శ్రీ వేంకటేశు అనే మాటను బట్టి అన్నమయ్య కాలం నాటికి పొట్లదుర్తి చెన్నకేశవుడు అంగరంగ వైభవాలతో విరాజిల్లేవాడని ఊహించడానికి వీలుంది.

మాచనూరు గ్రామం కడప జిల్లా పెండ్లిమర్రి మండలంలో ఉంది. ఇది కడపకు 25 కి.మీ. దూరంలో ఉంది. ఈ గ్రామంలో కూడా చెన్నకేశవ స్వామి వెలశాడు. స్వామి నుద్దేశించ అన్నమయ్య మూడు కీర్తనలు పాడాడు[12].

" కాగలింతే విన్ను గాదనగ గలనా
లోగి యందులకే చొక్కి లోనైదుగాక
నాగులెల్ల దీర మాచవోలి చెన్నుడవై
మూగితి శ్రీ వేంకటేశ మోపియిచ్చేగాక " 27-495

మాడువూరు గ్రామంలో కడప జిల్లా అట్లూరు మండలంలో ఉంది. ఇది కడపకు 25 కిమీ. దూరంలో ఉంది. ఇనట చెన్నకేశవస్మాఇ వెలశాడు. గర్భగుడిలో వరుసగా చెన్నకేశవస్వామి, నారాయణస్వామి మాధవరాయస్వామి ఉన్నారు. అన్నమయ్య మాడుపూరు కేశవస్వామి నుద్దేశించి ఏడు అధ్యాత్మ శృంగార కీర్తనలు కీర్తించాడు[13].

" చేరి యందెల మొతతో చెన్న కేశవా
యీరీతీ మాడువూరిలో నిట్లాడేవా " 8-179

వత్తలూరు గ్రామం కడప జిల్లా పుల్లంపేట మండలంలో ఉంది. ఇది మద్రాసు - బొంబాయి రైలు మార్గంలో రాజంపేటకు 6 మైళ్ల దూరంలో ఉంది. వత్తలూరులో చెన్నకేవ స్వామి వెలశాడు. ప్రస్తుతం ఆలయంలో విగ్రహం లేదు. స్వామి ఆయుధాలు మాత్రమే ఉన్నాయి. ఆలయానికి ఉత్తర భాగంలో పోతులమ్మ, అంకాళమ్మ అనే గ్రామ శక్తులున్నారు.

స్వామివారికి నిత్యపూజ నిర్వహణ లేదు. సంవత్సరానికి ఒకసారి శ్రావణమాలసంలో పదకొండు దినాలుపాటు తిరుణాళ్లు జరుగుతుంది.

బక్తాదులు మొక్కుబడులు చెల్లిస్తారు. ఈ స్వామి నుద్దేశించి అన్నమయ్య ఒక కీర్తన పాడాడు.

" వత్తలూరి కేశవా వెన్నెవీడ జేసేవా
బత్తిగలవాడనైదు పట్టకువయ్యా " 28-108

సంబటూరు కడప జిల్లా కమలాపురం మండలంలో ఉంది. ఇది కమలాపురానికి 3 మైళ్ల

దూరంలో ఉంది. సంబటూరులో చెన్నకేశవస్వామి ఆలయం ఉంది. అన్నమయ్య ఈ చెన్నకేశవ స్వామినుద్దేశించి ఎనిమిది కీర్తనల్లో స్తుతించాడు[14]. ఇందులో అన్నీ శృంగార సంకీర్తనలే. అన్నమయ్య ఈ స్వామిని చాలాసార్లు దర్శించినట్టు కీర్తనల వల్ల తెలుస్తుంది.

"చక్కని యీ చెన్నుడూ సంబటూరి చెన్నుడూ
అక్కడనిక్కడ చూపి అసలు లేచీని" 17-162

చాగలమఱ్ఱి ఇపుడు మండలమయిన అన్నమయ్య కాలం నాటికి గ్రామమే. ఈ గ్రామం కర్నూలు జిల్లాలో ఉంది. ఇది కడపకు 57 కి.మీ. దూరంలో ఉంది. ఈ గ్రామంలో చెన్నకేశవ స్వామి ఆలయం ఉంది. స్వామి వారికి ప్రతి సంవత్సరం మాఘమాసంలో ఉత్సవాలు జరుపుతారు. అన్నమయ్య చాగలమఱ్ఱి చెన్నకేవవుని దర్శించి ఆరు శృంగార కీర్తనలు పాడాడు[15].

"ఇచ్చలోని దానేను ఇన్నిటా నీకు
గుచ్చులేమిటికిరా చేగలమఱ్ఱి చెన్నడు" 25-162

వెలుగోడు గ్రామం కర్నూలు జిల్లాలో ఉంది. ఇది మండల కేంద్రం. ఇది గుంతకల్లు - గుంటూరు రైలు మార్గంలోని నంద్యాలకు 32 కి.మీ. దూరంలో ఉంది. అన్నమయ్య కాలం నాటికి ఇది చిన్న గ్రామమే. ఈ గ్రామంలో చెన్నకేశవ స్వామి వెలశాడు. స్వామి వారికి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆశ్వయుజ శుద్ధ ఏకాదశి నుండి దశమి వరకు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా విజయదశమి రోజు దశమీ దర్శనం. ఉత్సవాలు కూడా జరుగుతాయి. అన్నమయ్య ఈ స్వామిని దర్శించి ఒక కీర్తన పాడాడు.

"కూంకుమాంక వక్ష వెలగోట కేశవా సర్వ
శంకాహరణ నమో జగదేక కేశవా" 11-1-96

చుక్కలూరు లేనేది నాటి గ్రామాల్లో ఒకటి. ఆ గ్రామంలో ఉండే స్వామి చెన్నకేశవుడు ఈ స్వామినుద్దేశించి అన్నమయ్య ఒక కీర్తనలో కీర్తించాడు.

"చక్కని మోగము వాఁడు జాజుల దండలవాడు
వుక్కు మీరిన వమ్ముల వుయ్యారి వాఁడు
అక్కజపు సతులచే నాటపాటల వినీని
చుక్కఁలూరి చెన్నునీఁజాడరమ్మ చెలులు" 35-2

### 6.5.5. కృష్ణుడు / గోపాలుడు / మదన గోపాలుడు / జనార్దనుడు :

విష్ణుదేవుని దశావతారాల్లో కృష్ణావతారానికి ఒక ప్రత్యేకత ఉంది. లోకోత్తర లీలల్ని ప్రదర్శించి, లోకులను ఆకట్టుకోవడమే గాక, ధర్మ సూక్ష్మాలు అనేకం వెల్లడి చేశాడు కృష్ణుడు. అటు రసికుల హృదయాల్లోను పారమార్థిక చింతనతో భక్తుల ఎదలోనూ కృష్ణుడు సమానంగా చోటు చేసుకున్నాడు. కృష్ణుని రూపు, చూపు, వృత్తాంతం, సిద్ధాంతం, తెలుగు వారిని బాగా ఆకట్టుకున్నాయి.

తెలుగు దేశంలో అనేక కృష్ణాలయాలు గ్రామాలలో కూడా వెలిశాయి. అనేక కృష్ణ నామాలతో ఎన్నో అర్చామూర్తులు వెలసి ఎందర్నో తరింపచేశాయి.

ఉదయగిరి నెల్లూరు జిల్లాలో ప్రస్తుతం ఒక మండల కేంద్రం. మద్రాసు విజయవాడ రైలుమార్గంలోని కావలి రైల్వే స్టేషనుకు 50 మైళ్ల దూరంలో ఉంది. ఉదయగిరిలో వెలసిన స్వామి కృష్ణుడు. కాని ప్రస్తుం గర్భగుడిలో మూర్తి లేనందువల్ల పూజలు జరగడంలేదు. అన్నమయ్య ఈ స్వామిని దర్శించి అయిదు కీర్తనలు పాడాడు [16]. ఇందులో రెండు ఆధ్యాత్మికం, మూడు శృంగారకీర్తనలు.

"ఏచ్చేన వీడెనె యాడీ లీదే కృష్ణుడు
పొచ్చెము లేనివాడు వుద్దగిరి కృష్ణుడు" 10-172

"ఉద్దగిరి కృష్ణుడు వుబ్బరికాడు వీడు
ముద్దులు చూపుతానే ముసుగులు దీసెనే" 25-174

ఇందులో ఉత్సవ వర్ణనలు లేవు. కేవలం బాలకృష్ణుని క్రీడలే వర్ణితాలు.

గండవరం గ్రామం నెల్లూరు జిల్లా కొవ్వూరు మండలంలో ఉంది. మద్రాసు - విజయవాడ రైలు మార్గంలోని కొడవలూరు రైల్వేస్టేషనుకు రెండు మైళ్ల దూరంలో ఉంది. ఈ గ్రామంలో గోపాలకృష్ణుడు, ఆంజనేయస్వామి నరసింహస్వామి, ఉదయకలేశ్వర స్వామి ఆలయాలు ఉన్నాయి. అన్నమయ్య వేణుగోపాల స్వామిన దర్శించి కీర్తనలు పాడాడు. ఈ స్వామివారికి బ్రహ్మోత్సవాలు చైత్ర శుద్ధ ద్వాదశి నుండి బహుళ విదియ (మార్చి - ఏప్రిల్) వరకు ఆరు రోజులపాటు జరుగుతున్నాయి. ప్రస్తుతం రెండు రోజులకొకసారి స్వామివారికి దీపారాధన నైవేద్యాలు పెడతారు.

"లాలనుచునూచేరు లలనలిరుగడల
బాలగండవర గోల నినుజాల" అన్న. చరిత్ర, పీఠిక, పుట 63

ఈ పాటలో ఉయ్యాలవూస్తు లాలిపాట పాడుతున్న ప్రౌఢాంగనల సౌందర్యా వర్ణనలు వారి విలాస చేష్టాదులు వర్ణించాడు. బహుశ : ఇది డోలోత్సవ కీర్తన కావచ్చు.

తిరుపట్ల గ్రామంలో నెలకొన్న స్వామి మదనగోపాలుడు. ఈ స్వామిని దర్శించి అన్నమయ్య ఒక జోలపాట పాడాడు.

"జోవచ్చుతానంద జోజోముకుంద
రావె పరమానంద రామ గోవింద
మంగళము తిరుపట్ల మదన గోపాల" అన్న.చరిత్ర.పీఠిక, పుట. 61

ఈ తరుపట్ల గ్రామం గురించి విశేషాలు లభించడం లేదు.

'బండాతరుకూరు' అనే గ్రామం రాయలసీమలో లేదు. ఎక్కడ ఉందో కూడా తెలియదు. ఈ ఊరిలో నెలకొన్న స్వామి జనార్దనుడు. అన్నమయ్య ఈ స్వామిని దర్శించి ఒక శృంగార కీర్తన పాడాడు.

"చల్లగా బండాతుకూరి జనార్దనుడై
యెల్లగా శ్రీ వేంకటేశుడోవాయవాడే " 30-157

6.5.6 రఘురాముడు / కోదండ రాముడు :

విష్ణుదేవుని దశావతారాల్లో రామవతారం ఎంతో విశిష్ట మయింది. మానవాంశ, దైవాంశ, ఒక్కటే ఆదర్శ మానావత్వానికి సజీవ నిర్వచనంగా ఈ అవతారం అమరింది. ఒకే మాట, ఒకేబోటి, ఒకే బానం అన్న సిద్ధాంతాలపై రామావతార తత్వం విలసిల్లింది. తెలుగువారికి రాముడన్న రామకథ అన్నా మాటల కందని అబిమానం. పరవశింప చేసే భక్తి. తమ జాతిలో ఒకడుగా రాముణ్ణి గ్రహించిన జాతి తెలుగు జాతి. తమ జీవన సరళిలో ఒక అంశంగా రామకథను పరిగ్రహించి తాదాత్మ్యం చెందే తత్వం తెలుగు వారిది. పర్యవసానంగా ఊరూర రామ మందిరాలు వెలశాయి. ఆలయాలు నెలకొన్నాయి. ఎంరో భక్తులు రామ చరితాన్ని గానం చేశారు. ఎందరో వాగ్గేయకారులు తారక రాముని తదేకంగా పాడి తరించారు. అన్నమయ్య రఘురాముడు నెలకొన్న అనేక ఆలయాలను దర్శించాడు. ఆయా గ్రామాల్లో రఘురాముని తనివితీరా పాడాడు.

గుత్తి అనే గ్రామం అనంతపురం జిల్లాలో ఉంది. చరిత్రాత్మకమయిన గ్రామం. 'గుత్తి' ప్రస్తుతం ఇది మండల కేంద్రం కూడా. ఇది మద్రాసు - బొంబాయి ప్రధాన రైల్వే రహదారిలో ఉంది. అన్నమయ్య గుత్తి రఘురామునికి సంబంధించి ఒక కీర్తన పాడాడు..

"సౌమిత్రి సహోదర దశరథ రామా
చేముంచి గుత్తిలో వెలసిన రఘురామా " 9-210

ఈ కీర్తన గుత్తి రఘురాముని పట్టాబిషేకోత్సవ సమయములోని కీర్తన కావచ్చు

ఒంటిమిట్ట కడప జిల్లాలో చాలా ప్రసిద్ధి పొందిన చారిత్రక గ్రామం. ప్రస్తుతం ఇది మండల కేంద్రంగా కూడా మద్రాసు - బొంబాయి రైలు మార్గంలో ఉంది. కడపకు 15 మైళ్ల దూరంలో ఉంది. ఈ గ్రామంలో కొదండరామస్వామి వెలశాడు. అన్నమయ్య ఈ స్వామిని దర్శించి ఒక కీర్తనలో కీర్తించాడు.

"ఇందులోనే కానవద్దా యతడు దైవమని
వెందువలె పొంటిమిట్ట వీరరఘురాముని " 5-302

ఒంటిమిట్ట రఘురాముని వీర రఘురామునిగా కీర్తించడం ఇందలి విశేషం.

దాసరపల్లె అనేది ఒక గ్రామం. ఈ ఊరిలో రఘురాముడు వెలశాడు. ఈ స్వామిని దర్శించి అన్నమయ్య ఒక అధ్యాత్మ కీర్తన పాడాడు.

"ఈవల దాసరిపల్లె నిరువుకొని మీ
సేవకుల మమ్ము నేలే శ్రీరామచంద్ర " 8-157

గండికోట కడప జిల్లా మైలవరం మండలంలో ఉంది. ఈ గ్రామంలో శ్రీరామచంద్రుడు వెలశాడు. ఈ స్వామిని అన్నమయ్య దర్శించి ఒక కీర్తన పాడాడు.

" ఈవేళ శ్రీ వేంకటాద్రినిరవై నన్ను గూడితవి
చేవ దేరగ గండికోట శ్రీరామచంద్ర " 26-50

వాయల్పాడు చిత్తూరు జిల్లాలో ఉంది. ఇది ప్రస్తుతం ఒక మండల కేంద్రం. ఇది పాకాల - ధర్మవరం రైలు మార్గంలో ఉంది. మదనపల్లెకు 18 కి.మీ. దూరంలో ఉంది. ఈ ఊరిలో పట్టాభిరాముడు వెలశాడు. అన్నమయ్య ఈ స్వామిని దర్శిచి ఆరు కీర్తనలు పాడాడు[17].

" అల్లనాడే రాఘవుడు హరివిల్లు విరిచేను
యెల్లనేడ్లే పెండ్లాడి నిదివో నిన్ను
వుంకువ వావిలిపాట నుండి శ్రీవెంకటగిరి
తెంకుల నిన్ను గూడి తిరుమాయనమ్మా " 32-40

6.5.7 రంగనాయకులు :

విష్ణువుకు రంగనాయకులు అనే పేరు కూడా ఉంది. 'అరంగమ్' అనే తమిళ శబ్దానికి ద్వీపం అనే అర్థం. శ్రీరంగంలో వెలసిన విష్ణుదేవుని అర్చామూర్తిని రంగనాయకుడు అని ఈ కారణగానే వ్యవహరించాడు. దీన్ని ఆధారంగా చేసుకొని అనేక ప్రదేశాలలో రంగనాయక నామంతో అర్చా మూర్తులు అనేకం నెలకొనడం జరిగింది. ఆంధ్ర ప్రదేశంలో కూడా అనేక చోట్ల రంగాలయాలు వెలశాయి. అన్నమయ్య వీటిని సందర్శించి అనేక కీర్తనలు పాడాడు.

పులివెందుల కడప జిల్లాలో ఉంది. ఇది ప్రస్తుతం ఒక మండల కేంద్రం. అయినా అన్నమయ్య కాలం నాటికి చిన్న గ్రామమే. ఇది పాకాల -ధర్మవరం రైలు మార్గంలో కదిరి రైల్వేస్టేషనుకు 27 మైళ్ల దూరంలో ఉంది. ఈ ఊరిలో రంగనాయకస్వామి వెలశాడు. ఈ స్వామికి ఉత్సవ సమయంలో ప్రతిరోజు ఊరేగింపు ఉంటుంది. అన్నమయ్య ఈ స్వామిని దర్శించి ఒక శృంగార కీర్తన పాడాడు.

" ఇంకనేల వెరపు యెదుటనే వున్నారము
వంక లొత్తికిక మటి వద్దు వద్దు
వెలినవ్వేల పదారు వేల బెండ్లాడితివి
బలిమి కాడవుగావా భావించినదే
కలిసితి మిదే శ్రీ వెంకటరాయనేము " 20-15

6.5.8 నృసింహుడు :

విష్ణుదేవునికి ప్రచండ వైఖరికి ప్రతీకగా భక్తాను రక్తికి చిహ్నంగా వెలసిన అవతారం నరసింహావతారం. జీవ జెంతు పరిణామ క్రమంలో ఒక సంధిదశను సూచించే విధంగా నరసింహ రూపం వెలువడింది. దుష్ట శిక్షణ, భక్త పరిపాలనా లక్ష్యంగా ఈ అవతారం చోటు చేసుకుంది. ప్రజల మొక్కులను సొక్కి మక్కువ చూసి వరాలిచ్చే దిక్కుగా నరసింహుడు తెలుగువారి హృదయాన్ని

దోచుకున్నాడు. పర్యవసానంగా అనేక గ్రామాల్లో నరసింహ ఆలయాలు వెలశాయి. ఆంధ్రదేశంలోని నృసింహాలయాల్లో అహోబలందే అగ్రస్థానం.

కదిరి ప్రస్తుతం అనంతపురం జిల్లాలో ఉంది. అన్నమయ్య కాలం నాటికి కదిరి కడప జిల్లాలో ఉండేది. ఈ గ్రామం ప్రస్తుతం ఒక మండల కేంద్రం. ఇది పాకాల - ధర్మవరం రైలు మార్గంలో ఉంది. కదిరిలో లక్ష్మినరసింహస్వామివెలశాడు. ఈ స్వామికి ఉగాది, వసంతోత్సవం, శ్రీరామనవమి, నృసింహ జయంతి, ఉట్ల ఉత్సవం, వినాయక చవితి, దసరా ఉత్సవం, విజయదశమి, బృందావనపూజ, కార్తీక దీపోత్సవం, ధనుర్మాసోత్సవం, ముక్కోటి ఏకాదశి, సంక్రాంతి, ఉత్తరాయణ పుణ్యకాలం, పారువేట ఉత్సవాలు జరుగుతాయి. ఈ కదిరి నృసింహునిపై అన్నమయ్య మూడు కీర్తనలు పాడాడు

"చెలగి కదిరిలోన శ్రీ వేంకటాద్రి మీద
మెలగేటి చక్కని లక్ష్మినారసింహము " 10-182

"వెకిలి యగుచు శ్రీ వెంకటేశ్వరుడె
ప్రకటపు దుష్టుల భింజించెనిద్విమ " 10-32

అన్నమయ్య కదిరి నరసింహస్వామి సంకీర్తనలలో ఆకార వర్ణనకే ప్రాధాన్యం కనిపిస్తుంది.

"కదిరి నృసింహుడు కంభమున వెడలె
విదితముగా సేవించరా మునులు
బాలలోచనము భయదోగ్రముఖము
జ్వాలామయు కేసరములును
కాల రౌద్ర సంఘటిత తంతములు
హేలాకతి ధరియించుక నిలిచే " 10-332

జిల్లావాండ్లపల్లి గ్రామం కడప జిల్లాలో చిన్న మండెం మండలంలో ఉంది. మద్రాసు - బొంబాయి రైలు మార్గంలో కడప రైల్వే స్టేషనుకు 42 మైళ్ల దూరంలో ఉంది. గర్భగుడిలో నరసింహస్వామి నిలబడి ఉన్నాడు. స్వామికి ఎదురుగా అంజలి ఘటిస్తున్న గరుత్మంతుడు ఉన్నాడు. ఈ స్వామి వారికి జూన్ నెలలో 9 రోజులపాటు ఉత్సవాలు జరుపుతారు. చివరి రోజు తిరునాళ జరుగుతుంది. అన్నమయ్య ఈ మండెం రాయని దర్శించి తొమ్మిది శృంగార కీర్తనలు పాడాడు[18]. దీన్ని బట్టి అన్నమయ్య చాలాసార్లు ఈ స్వామిని దర్శించినట్లు తెలుస్తుంది.

"మమ్ము శ్రీ వేంకటేశుండ మండెము రాయండవై
సమ్మతించి గూడె ఎట్టి చనవిత్తునా " 3-94

పెద్దముడియం కడప జిల్లాలో ఉంది. ఇది ప్రస్తుతం ఒక మండల కేంద్రం. కాని అన్నమయ్య కాలం నాటికి చిన్న గ్రామమే. మద్రాసు - బొంబాయి రైలు మార్గంలోని ముద్దనూరు

రైల్వేస్టేషనుకు 26 మైళ్ల దూరంలో ఉంది. ఈ గ్రామంలో నృసింహస్వామి వెలశాడు. అన్నమయ్య ఈ స్వామిని దర్శించి ఒక కీర్తన పాడాడు:

"జయమయనీకు నాడెనురసములూ
నయగారి ముడియము నారసింహా" 17-139

'వేయి నూతుల కోన' కడప జిల్లాలో పెండ్లిమర్రి మండలంలో ఉంది. ఈ గ్రామం మద్రాసు - బొంబాయి రైలు మార్గంలోని కడపకు 13 మైళ్ల దూరంలో ఉంది. ఈ గ్రామంలో నృసింహస్వామి వెలవాడు. అన్నమయ్య ఈ స్వామిని దర్శించి అయిదు కీర్తనలు రచించి గానం చేశాడు. స్వామి వారికి వైశాఖ శుద్ధ పౌర్ణమినాడు గరుడోత్సవం జరుగుతుంది. ఆ దినం స్వామిని చిన ఊరేగిస్తారు. ఆ గరుడోత్సవాన్ని తిలకించిన అన్నమయ్య

ఆడరమ్మ పాడరమ్మ అంగనలు చూడరమ్మ
వేడుకఁబరుష లెల్ల వీధి నుండరమ్మా
అల్లదివో వోగు నూతులైభలేశు పెద్దకోన
వెల్లివాల నీటి జాలు వెడలే కోన" 11-1-80

అన్నాడు.

అహోబలం చిన్న గ్రామం. ఇది కర్నూలు జిల్లాలో శిరవోలు మండలంలో ఉంది. ఈ గ్రామం అడవుల మధ్య నల్లమల కొండల్లో ఉంది. కొండమీద ఉండే ప్రాంతానికి ఎగువ అహోబలం అని, పెద్ద అహోబలం అని అంటారు. క్రింది ప్రాంతానికి దిగువ అహోబలం అని, చిన్న అహోబలం అని అంటారు.

అహోబలంలో లక్ష్మీనరసింహస్వామి వెలశాడు. ఈ స్వామికి ప్రతి సంవత్సరం ఫాల్గుణమాసంలో (ఫిబ్రవరి, మార్చి) బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాలు ఫాల్గుణ శుద్ధ పంచమినుండి 11 రోజులపాటు జరుగుతాయి. ప్రాచీన సంప్రదాయం ప్రకారం జరిగే ఈ కార్యక్రమాల్లో మొదటి దినం దిగువ అహోబలం స్వామికి అంకురార్పణ, రెండవ దినం ధ్వజారోహణం, బేరిపూజ, మూడవ ధినం సూర్యప్రభ వాహనం, నాల్గవ దినం హనుమద్వాహనాల్లో ఊరేగిస్తారు. ఎగువ అహోబలంలో కూడా అంకురార్పణ, ధ్వజారోహణం, శేషవాహనం, అశ్వవాహనం, హనుమద్వాహనాల్లో ఊరేగిస్తారు. అలాగే కళ్యాణోత్సవం, మరియు అవరోహణం అనేవి క్రమంగా 11 రోజులు జరుగుతాయి. ఇందులో బ్రహ్మోత్సవ వైభవం జరుగుతుంది. ఫాల్గుణ పూర్ణిమనాడు ఈ దేవునికి తిరునాళ జరుగుతుంది. ఈ ఉత్సవాలలో చెంచులకు ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే చెంచుల ఆడపడుచు చెంచులక్ష్మీదేవేరి. ఆటవీకులైన చెంచు, కోయలకు ఈ స్వామి ఆరాధ్య దైవంగా ఉన్నాడు. అందువల్ల చెంచు వారికి ఇప్పటికి కొన్ని విశేష పూజలు జరుగుతున్నాయి.

అన్నమయ్య సంకీర్తనల్లో అహోబలం ప్రస్తావన కనబడడానికి మూడు కారణాలున్నాయి. మొదటిది శ్రీమద్రామానుజులవారు స్థాపించిన మఠాల్లో అహోబలం మఠం ఒకటి కావడం. తరువాత

అది వైష్ణవులకు ముఖ్య కేంద్రమయింది. రెండవది అన్నమయ్య 25వ సంవత్సరం ఆదివన్ శఠగోపయతి దగ్గర సకల వేదాంత శాస్త్రాలు నేర్వడం. మూడవది విష్ణ్వవతారాల్లో నరసింహాస్వామికి ప్రత్యేకత ఉండడం.

"వినరయ్య నరసింహ విజయము జనులాల
అనిశము సంపదలు నాయువునొసగును" 11-1-218

పై కీర్తనలో అన్నమ్య హరిభక్తి విభవములైన అహోబల నరసింహావతార కథ ఘట్టాలను నరసింహ విజయంగా గానం చేశాడు. అన్నమయ్య ఎగువ అహోబలాన్ని దిగువ అహోబలాన్ని వేరు వేరు కీర్తనల్లో కీర్తించాడు. మొత్తం 65 కీర్తనల్లో వర్ణించాడు[19].

**ఎగువ అహోబలం :**

"అదివో చూడరో ఆదిమ పురుషుని
పెదయౌభళము మీది నెనుసింహము" 1-13

"పెదయౌభళము గొండ బెరిగీవిదే
వదలక కొలిచితే వరము లిచ్చేని" 11-1-13

**దిగువ అహోబలం :**

దిగువ అహోబలంలో ఉండే స్వామిని అన్నమయ్య ఉగ్ర నరసింహస్వామిగా వర్ణించాడు. పెద్దయౌభళమని పేర్కొనక పోవడం వల్ల దిగువ అహోబలం అని ఊహిచడానికి వీలుంది.

" అందపు శ్రీ వేంకటాద్రి నహోబలమునకు
ఇందిరపు నీకు ఇదనై వుండగను" 30-482

" ఒక్కటి మీదిద్దరు నహోబలేశ
వుక్కళమై కాచుకొండహోబలేశ" 27-202

అన్నమయ్య సంకీర్తన రాశిలో శ్రీ నరసింహస్వామికి జరిగే నిత్యోత్సవ వివరాలు కానరావు. అయితే బ్రహ్మోత్సవంలోభాగమయిన తురణోత్సవ, కళ్యాణోత్సవ కొలువు ప్రశంసలు మాత్రం కనిపిస్తాయి. ఇవేగాక నారసింహ జయంతి ప్రశంస కూడా ఉంది.

" దేవ శిఖామణి దివిజులు పొగడగ
వేవేలగతుల వెలసేవాడే
వీధుల వీధుల వెస దురగముపై
భేరిల్లుంబల్లెము బిరబిర దిప్పుచు
మొదము తోడుత మోహన మోరతి
యే దెస చూచిన నేగేవాడే
కన్నుల దిప్పుచు కరములు గదల

న్నల రాగెను చౌకళించుచును
అన్నిటి దేజి యాడల దేవుడు
తిన్నగ వాగేలు దిప్పేనాడే
వలగొన దిరుగుచు వాలము విసరుచు
నిలచి గుఱ్ఱములు నేర్పులు చూపగ
బలుశ్రీ వెంకటపతి యహోబలవు
బొలమున సారెకు బొదలీవాడే " 2-93

అనే కీర్తనలో తురగోత్సవాన్ని వివరించాడు.

కల్యాణోత్సవం :

అన్నమయ్య కీర్తనల్లో స్వామి కల్యాణోత్సవ ప్రశంస స్పష్టంగా కానరాకపోయినా ఛాయలు మాత్రం కనిపిస్తాయి.

" తొల్లె అన్నిటా బుద్ధి మంతురాలవమ్మా
చల్లగా నితనికి నొబ్బులనైతివమ్మా
తొడమీద గూచుండి తోసిలించి తలబాలు
విడువక చల్లేనమ్మా వేమారు నీవు
పడతి నీ విబుని కోపము మానుమాని అవే
జడియక పెట్టే మంత్రాక్షతలాయనమ్మా
ముసిముసినవ్వులతో మొగలము చూచి చూచి
యొసగి ఆకు మడచి యిచ్చేవమ్మా
వెసవీ మోవితేనెల విందులారగించటుటకు
ఇసుమంత డేగ పదనిచ్చినట్లమ్మా
ఆయశ్రీ వెంకటాద్రి అహోబలేశ్వరుని
గూరిమితో గాగలించి కూడితివమ్మా
నేరుపుతో నతని సొమ్ముగా జేసుకొని
ధారుణి పెట్టి బెట్టి దాచినట్లమ్మా " 19-343

ఈ కీర్తనలో 'తలబాలు' 'మంత్రాక్షతలు' ' విందులారగించడం' అనే మాటలను బట్టి స్వామి కల్యాణోత్సవం ఊహించవచ్చు.

**నారసింహ జయంతి :**

అన్నమయ్య సంకీర్తనా రాశిలో నరసింహ జయంతి ప్రస్తావన ఉన్న కీర్తన ఒకటి కనిపిస్తుంది. ఈ నారసింహజయంతి అనాది నుంచి జరుగుతుందనడానికి క్రింది కీర్తన నిదర్శనం.

"నరులార నేడు వో నారసింహ జయంతి
సురలకు నానందమై శుభలము లొసగెను " 11-1-14

**6.5.8.1 అహోబలంలో నవనారసింహులు :**

ఎగువ అహోబలంలోను దిగువ అహోబలంలోను వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి భక్తులకు తొమ్మిది రూపాల్లో దర్శన మిస్తారు. భక్తుల కొర్కెలను మన్నించి అనుగ్రహిస్తున్నాడు. ఈ నవనారసింహులను అన్నమయ్య మూడు (1-453, 5-278, 10-182) కీర్తనల్లో ప్రస్తావించాడు.

"నవనారసింహ నమో నమో
భవనాశతార యహోబల నారసింహ
సతత ప్రతారౌద్ర జ్వాలా నారసింహ
వితత వీరసింహ విదారణం
అతిశయకరుణ యోగానంద నరసింహ
మతి శాంతపు కానుక మాని నారసింహా
మరలి బీభత్సపు మట్టె మళ్ల నరసింహా
నరహరి భార్గోటి నారసింహా
పరిపూర్ణ శృంగార ప్రహ్లాద నరసింహ
సిరుల నద్భుతపు లక్ష్మీనారసింహ
వదన భయానాకపు వరాహ నారసింహ
చెదరని వైభవాల శ్రీ నరసింహ
అదన శ్రీ వెంకటే అందు నిందు నిరవైతి
పదివేలు రూపములు బహు నారసింహ " 1-453

అన్నమయ్య కనకగిరి నారసింహునిపై రెండు శృంగార సంకీర్తనలు రచించిగానం చేశాడు. ఈ గ్రామాన్ని గూర్చి ఇతర విషయాలేవి కానరావు.

"నంటున కనకగిరి నారసింహ
వెంటె వెంట నాకు గానే వేడుక పడేవు " 31-159
నాగదే బూతండిదె రసికుండగు కెలవాడి

కౌగిట రమణితోడ కనకగిరి వాసి " 3-14

బొమ్మిరెడ్డి చెర్ల గ్రామం గుఱ్చి ఇతర వివరాలేవీ కనిపించడం లేదు. ఈ ఊరిలో నారసింహస్వామి వెలశాడు. అతడు ప్రహ్లాదవరదుడు. ఈ స్వామికి జరిగే కొలువును అన్నమయ్య -

"కొమ్మలాల యిదే మంచి కొలువు వేళ
చిమ్ముచు విన్న పాలెల్ల జేయురే యివుడు
భామ దొడపై నిడుక ప్రహ్లాద వరదుడు
ఆముకొని సరసములాడు చున్నాడు
దోమటి వలపులను తొప్పదోగి చెమటల
ఆమని వేడుక నోలలాడు చున్నాడు.
చెవి విడెమియ్య నోలలాడుచున్నాడు
నలువంక బక బక నవ్వుచున్నాడు.
వులకల జొంపముల పువ్వు దొంలతోడ
చెలరేగి మచ్చికలు సేయుచున్నాడు
పొదిలకి మమ్ముతోడ బొమ్మిరెడ్డి చెర్ల హరి
యిందరి శ్రీ వేంకటేశుడేలు చున్నాడు
సందడిరతులఁబొక్కి జవ్వనమదము మించె
మందెమేళము సేసుక మన్నింపు చున్నాడు " 13-449

**6.5.9 సౌమ్యనాథుడు :**

నందలూరు కడప జిల్లాలో ఉంది. ఇది చారిత్రాత్మక గ్రామం. ఇది మండల కేంద్రం కూడా. ఇది మదరాసు -బొంబాయి రైలు మార్గంలో ఉంది. బాహుదా నదీ తీరంలో ఉంది. ఈ గ్రామ ఆలయంలో సౌమ్యనాథుడు నిలబడి భక్తులకు అబయమిస్తున్నాడు. ప్రక్కనే దేవేరి సుందరవల్లి అమ్మవారున్నారు. స్వామిని అత్యంత సౌందర్యవంతునిగా శిల్పులు తీర్చిదిద్దారు. అందుకే ఈ స్వామిపేరు సౌమ్యనాధుడంటారు. ఈ స్వామికి ఆషాఢమాసంలో (జూన్, జూలై) పదిరోజులపాటు ఉత్సవాలు జరుగుతాయి.

అన్నమయ్య ఈ స్వామిని దర్శించి నాలుగు కీర్తనలు వ్రాశాడు[20].

"ఒరి శ్రీ వేంకటగిరి నుండి వచ్చి కూడితివి .
మేరలో నెలదలూరి మేటి చొక్కనాథా " 26-175

"సొమ్ములలో విఙ్ఞవీగే చొక్కనాదుపోదు
సుమ్మీ నీకు నాకుఁబొక్కనాథా " 27-436

" సొమ్ములతో విఱ్ఱ వీగే చొక్కనాథా " అనడం బట్టి అన్నమయ్య కాలం నాటికి ఈ స్వామికి సకలాభరణాలుండేవని అంగరంగ వైభోగంగా వుండేదని స్పష్టమవుతూంది.

**6.5.10 హనుమంతుడు :**

హనుమంతుడు వాయుపుత్రుడు. విశ్వరూపుడు రామకార్య దురంధరుడు. రామానుగ్రహపాత్రుడు. ధీరోదాత్త చరిత్రుడు. గొప్ప బల సంపన్నుడు. ఆ స్వామిని ఆశ్రయిస్తే అన్ని కష్టాలు పోతాయని విశ్వాసం. హనుమంతుడు కాబోయే బ్రహ్మకావడం వల్ల నుదుటవ్రాతలు కూడా చక్కగా వ్రాస్తాడని ఆశ. ఈ అంశాలు ఆధారంగా హనుమద్భక్తి అన్నిచోట్ల వ్యాపించింది. ఆంధ్ర దేశం కూడా దీనికి మినహాయింపు కాదు. రాముణ్ణి తన ఇల్లవేల్పుగా కొలుచుకొనే తెలుగువారు హనుమంతుడికి కూడా అంతే ప్రాధాన్యత నిచ్చి ఆరాధించారు. హనుమదాలయాలు అనేకం వెలశాయి. భక్తుడయిన అన్నమయ్యకు పరమభక్తుడయిన 'పావని' పట్ల భక్తి అపారం. అందుకే అతని కీర్తనల్లో అనేక గ్రామాల్లో వెలసిన ఆంజనేయుని అర్చామూర్తులు చోటు చేసుకున్నాయి.

తిరుపతి అన్నమయ్య కాలంలో చిన్న గ్రామమే. తిరుపతిలో మూడు హనుమదాలయాలున్నాయి. అవి కోదండరామస్వామి ఆలయానికి ఎదురుగా, గోవిందరాజస్వామి ఆలయానికి ఎదురుగా, ప్రాచ్యకళాశాల సమీపంలోను ఉన్నాయి. ఇందులో కోదండరామస్వామి ఆలయానికి ఎదురుగా ఉన్న హనుమదాలయం తూర్పుముఖంగా ఉంది. మిగిలిన రెండు ఆలయాలు పశ్చిమ ముఖంగా ఉన్నాయి. వీటిలో శ్రీ కోదండరామస్వామి ఎదురుగా ఉండే హనుమదాలయం మిగిలిన రెండింటికంటే పెద్దది. అందులోను శ్రీరాముని భక్తుడుగా అంజలి ఘటిస్తూ శ్రీరాములవారికెదురుగా వుండడం వల్ల అన్నమయ్య ఈ స్వామినే కీర్తించి ఉండవచ్చు. ఈ స్వామివారికి పూజలు వైఖానస ఆగమం ప్రకారం జరుగుతున్నాయి.

"మగటి మిగల హనుమంతరాయ
దిగువ పట్టణంలో దేవహనుమంత " 7-16

మంగాంబుధి అనే గ్రామమే శ్రీనివాసమంగాపురం కావచ్చు. ఈ గ్రామంలో హనుమంతుడు వెలశాడు. అన్నమయ్య ఈ స్వామిని దర్శించి మూడు అధ్యాత్మ సంకీర్తలు పాడాడు[21].

"బలుదైత్యులను దుంచ బంటతనము మించి
కలకాలమును నెంచ కలిగితిగా
అలశ్రీ వేంకటపతి యుండనే మంగాంబుధి .
నిలయపు హనుమంత నెగడితిగా " 11-1-163

కలశాపురం హంపి మాల్యవంటానికెదురుగా ఉన్న పర్వతంలో ఒక చక్కని హనుమద్విగ్రహమున్నది. గుడి చిన్నదైనా హనుమంతుని విగ్రహం పెద్దది. సుమారు 10 అడుగుల ఎత్తు. కలశాపురమాంజనేయులు అనే నేటి వ్యవహారం. కలశాపురం అనే గ్రామం ఆ దేవాలయం చుట్టు ప్రక్కనే ఉందంటారు. (రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ, లా.పభావి.పీఠిక, పుట.9). ఈ గ్రామం

లోని ఆంజనేయ స్వామిని అన్నమయ్య భక్తితో 13 కీర్తనల్లో కీర్తించాడు[22].

" పొంకిపు కలాశాపురహనుమంతుడు
వేంకటరమణుని వేడుక బంటు " 1-279

మతంగాద్రి కర్ణాటక రాష్ట్రంలో బల్లారి జిల్లా హోస్పేట తాలూకాలోని గ్రామం. ఇది హంపి ప్రాంతం. ఈ గ్రామం హుబ్లీ - గుంతకల్లు రైలు మార్గంలో హోస్పేటకు 10 కి.మీ. దూరంలో ఉంది. ఇక్కడ ఆంజనేయస్వామి వెలశాడు.

" పంతగాడు మిక్కిలి నీపవనజుడు
రంతుకెక్కి మతంగా పర్వత పవనజుడు "

పై పరిశీలన బట్టి అన్నమయ్య పర్యటన ఎక్కువగా రాయలసీమకే పరిమితం అయిందని తెలుస్తుంది. రాయలసీమ గ్రామాల్లో వెలసిన వైష్ణవాలయాలను మాత్రమే అన్నమయ్య ప్రస్తావించాడు. శివాలయాలను స్మరించకపోవడం వల్ల ఆయా గ్రామాల్లో శివాలయాలు లేవనుకోవడానికి వీలులేదు. విష్ణు శివాలయాలతో ఇతర దేవతల ఆలయాలతో కూడా అన్నమయ్య నాటి రాయలసీమ గ్రామాలు రక్తికే గాని భక్తికి కూడా నిలయాలని తెలుస్తూ ఉంది. ఈ ఆలయాల్లో జరిగే ఏవో కొన్ని కైంకర్యాలకు సంబంధించి మాత్రం అన్నమయ్య సంకీర్తనల్లో దాఖలాలు కనిపిస్తున్నాయి. ఆయా గ్రామాల్లో వెలసి అర్చామూర్తులను వినుతింగచి వివశుడు కావడమే అన్నమయ్య ఉద్దేశ్యం.

ప్రాచీన గ్రామాలు ఆలయాలకు ఆలవాలం. ఆలయాలు విద్యా కేంద్రాలు, కళా కేంద్రాలు. ప్రాచీన సంస్కృతి ఆలయాలలో నాటికి నేటికి నిలిచి వుంది. ఆస్తిక్య బుద్ధికి, ధర్మ చింతనకు, సర్వ మానవ సమానత్వానికీ ఆలయ సంస్కృతి ఉత్తేజాన్ని కలిగిస్తుంది. అందువల్లనే అన్నమయ్య ఆలయాలు దర్శిస్తూ, ఆలయాలు కేంద్రంగా గల గ్రామాలకు వెళుతూ గ్రామీణులకు ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని, ఉల్లాసాన్ని, ఉద్విగ్నతను కలిగిస్తూ భక్తి ప్రచారం చేశాడని ఊహించవచ్చు.

### 6.6 భక్తి :

వ్యక్తుల్ని పండితులు, పామరులు అని రెండు రకాలుగా వర్గీకరించడం అలవాడు. గ్రామీణుల్ని చాలా వరకు పామరులనడం తప్పుకాదు. వీరు పఠన జ్ఞానం కంటె కూడా శ్రుత జ్ఞానానికి ప్రాదాన్యామిస్తారు. సిద్ధాంత రాద్ధాంతాలతో వారికి పనిలేదు. ప్రత్యేకించి తమకందుబాటులో ఉన్న వ్యక్తి మాటల్ని విశ్వసిస్తారు. చేతల్ని అనుకరిస్తారు. వారి బాటే పామరులకు వెలుగు బాటగా ఉంటుంది. మత విషయంలోనే ఇంతే. జ్ఞాన యోగ, కర్మ, భక్తి మార్గాలలో పామరులకు చేతనైంది భక్తి.

భక్తి 'భజనేవాయాం' ధాతువు నుండి పుట్టింది. అతీత శక్తిపట్ల గౌరవం, భయం, కృతజ్ఞత కేవలం ఆచారానుకరణలు భక్తికి కారణాలుగా చెప్పవచ్చు. లాక్షణికులు నవ విధ భక్తుల్ని వివరించారు. అన్నమయ్య ఇవేగాక మరికొన్ని భక్తి విభేదాలు కూడా చెప్పాడు.

" నానాభక్తులివి నరుల మార్గములు
యేనెపానపైనా నాత డియ్యకొను భక్తి

హరికి గా వాదించుటది ఉన్మాద భక్తి
పరుల గొలువకుంటు పతివ్రతా భక్తి
అరసి యాత్మ గా మటదియే విజ్ఞాన భక్తి
అరమరచి చొక్కుటే ఆనంద భక్తి
అతి సాహసాల పూజ అది రాక్షస భక్తి
అతని దాసులనేవే అదియే తురీయ భక్తి
క్షితి నొకపనిగోరి చేసుటే తామస భక్తి
అతడేగతని వుండుటది వైరాగ్య భక్తి
అట్టే స్వతంత్రుడైట అది రాజసభక్తి
నెట్టిన శరణనుటే నిర్మల భక్తి
గట్టిగా శ్రీవేంకటేశు కైంకర్యమే సేసి
తట్టుముట్టులే నిదేతగ నిజభక్తి " 2-469

వీటిలో గ్రామీణులకు ఉన్మాదభక్తి రాక్షసభక్తి, తామస భక్తి మొదలయినవి చాలా ఇష్టమని చెప్పవచ్చు. ఇవి మన: ప్రవృత్తికి సంబంధించినవి.

### 6.6.1 ఉన్మాద భక్తి :

పామరులు మంచి చెడ్డలు తెలియనివారు. తాము నమ్ముకున్న దానిని సత్యమని విశ్వసిస్తారు. ఆ సత్యం కోసం కొన్ని వేళల్లో మొండిపట్టుదల కూడా పడతారు. మొండిగా వాదిస్తారు. ఇంచుమించు గ్రామాల్లో తమ నాయకుని కోసం అండదండగా నిలిచిపోరాడే పద్ధతికి సంబంధించినది. ఈ భావమే దైవాలకి అన్వయించినట్లయితే ఉన్మాదభక్తి .

"పాపము పాపము ప్రజలారా
పై పై నిటువలె పలుకకురో
హరి యందు బుట్టిరజుడును శివుడును
హరితో సరి వీరను దుట్లు
హరి గొండలదు బుట్టిన శిలలివి
సరుస బెట్టితే సరియౌనా" 9-61

### 6.6.2 రాక్షస భక్తి :

పురాణాల్లో రాక్షస భక్తి చిత్రంగా వర్ణితం. వారిలో 'హఠం' కనిపిస్తుంది. ఫలితమయ్యే దాక తానేమయిపోయినా నిరీక్షించడం కనిపిస్తుంది. ఒకరకంగా వారి హఠంలో లౌకికతకే ప్రాధాన్యం ఉండవచ్చు. సాహసాలతో పూజ చేయడం ఇందులో ప్రధానాంశం. రావణ, ఇంద్రజిత్తు, హిరణ్యాక్ష,

హిరణ్య కశిప మొదలయిన రాక్షసుల భక్తి ఈలాంటిదే. వీరి భక్తిని మనసులో పెట్టుకుని సామాన్యులకు హెచ్చరిక చేయడం అన్నమయ్యలో కనిపిస్తుంది.

"మొక్కరో మీరు మోసపోక మీకు
దిక్కు దెసైన ఆదిదేవునికి
మారు చేతు లీయ వద్దుమారుగాళ్లీయ వద్దు
చీరాన గుండెలు గోసి పెట్టవద్దు
గోరపడి చిచ్చులోన గుండాలు చాఅవద్దు
ఊరకే మీవార మని వున్న జాలు
సిపిదల లియ్యవద్దు జీవాల జంపవద్దు
బడిబడి పగ్గాల బారవద్దు
సిడి మీ ద బిత్తర చిమ్ములు చిమ్మగవద్దు
కడ నుండి .... దారి గన్న జాలు " 11-2-62

**6.6.3 తామస భక్తి :**

గునాలు మూడు రకాలు. సాత్వికం, రాజసం, తామసం, తామసంలో మాలిన్యం తప్పక ఉంటుంది. అయితే అది పిల్లల మీద తల్లికున్న అతి వాత్సల్యంలాంటిది. భర్త మీద భార్యకున్న అమిత భక్తి లాంటిది. గురువు మీద శిష్యునికున్న అతిశయ గౌరవం లాంటిది. ఒకరి తృణీకారాన్ని ఈ భక్తి సహించదు. ఒకరి లోపాన్ని ఎత్తి చూపినా అంగీకరించదు. తాను నమ్మింది సత్యం. తానాడింది సత్యం. తానాచరించేది సత్యం అనడమే ఈ భక్తిలో విశేషాలు.

"ఎందుకు విచ్చే వేల యిన్నియు నాలోనివే
అందయులే చేకొనదే ఆరడి నీకేల ?
కాముకు డవై గోపికల బొందు బ్రియమైతే
కాముకత్వము నాయందు గల దెంతైనా
గోమున కంసాదులపై క్రోధమే ఘనమైతే
నాముల క్రోధమదివో నాలో నున్నది
లోకుల చీరలికుండే లోభమే ప్రియమైతే
యీకడ లోభము నాలో హెచ్చినదిదే
మాకుల మద్దలు దొబ్బెమదమే ప్రయమైతే
చేకొను మదము నాలో సేసాసేన
మతిశిశుపాలునిపై మత్సరమే ప్రియమైతే

మెఱయు మచ్చర మిదే మించీనాలో
తరిశ్రీ వేంకటపతి దాసులపై మోహము
నెఱి నీకు బ్రియమైతేనేనే కానా " 7-214

**6.7 పూజారి :**

ఆలయాల్లో ఇపుడు ఉన్నట్టే అన్నమయ్య నాడు కూడా పూజారు లుండేవారు. ప్రతి నిత్య అర్చామూర్తికి అభిషేక అర్చన నైవేద్యాదులు సమకూర్చడం వీరి కర్తవ్యం. ఉత్సవాల్లో కూడా వీరి పాత్ర పేర్కోదగ్గవి. అమాయక గ్రామీణులకు దైవం తరువాత దైవ మంటివారు పూజారే. గ్రామీణుల కవసరమయిన సలహాలివ్వడం ఆచరించవలసని అనేక విషయాలు బోధించడం అనతి పని. ఆలయ మాన్యం నుంచి వచ్చే ఆదాయం పూజారికి కొంత ముట్టుతుంది. గ్రామంలోని వారు కూడా తమ కున్నంతో తృణమో ఫణమో ముట్టజెప్పి పూజారికి కుటుంబ పోషణకు తోడ్పడతారు. మొదట మృదువుగానే సాగిన పూజారి వ్యవస్థ తరువాత మహాకరినంగా పరిణమించి మధ్యకాలంలో కొరకురాని కొయ్యగా తయారయ్యింది. ప్రజల అమాయకతను ఆధారం చేసుకొని వారిని దోపడీ చేయడానికి కూడా కొందరు పూజారులు వెనుకాడలేదు. అందువల్లనే దేవుడు వరమిచ్చినా పూజారి వరమీయడ మనే సామెత ఏర్పడి వ్యాప్తిలోకి వచ్చింది.

"దేవర వరమిచ్చితేతేరకాడు పూజారి
భావించి తొల్లిటి దానఫలమింతేకాదు " 17-30

**6.7.1 మడి :**

స్నానం చేసిన తరువాత మడిబట్ట కట్టుకొని అనుష్ఠానాలు పూర్తి చేయడం విప్రుల ఆచారం. ఇది అన్నమయ్య కాలంనాడు కూడా ఉన్నట్టు అతని మడి శబ్దపు ప్రయోగం సూచిస్తుంది.

"తొడికీ దొడుకడు పుడుకీనుడు కడ
కడికీ గుడర డు కడు జేర డు
మడికీ గుడికీ మానిన మమతల
బుడికీ బుడికీ బుడికీ నయ్యా " 1-313

**6.7.2 వేద పఠనం :**

పూర్వకాలవిప్రులు వేదాధ్యయన తత్పరులు. గురుకులాల్లా కూడా వేదాధ్యయనం సాగుతూ ఉండేది. శ్రుతపూర్వకంగా, శ్రుతి పేర్వంగా శ్రుతుల అధ్యాయంన సాగేది. బ్రాహ్మీ ముహూర్తంలోనే స్నానాదులు పూర్తిచేసుకున్న వటువులు వేదాధ్యయనం ప్రారంభించేవారు. ఆ ప్రాంత మంతా వేదధ్యయనంతో పవిత్ర వాతావరణాన్ని సంతరించుకునేది. ఈ అంశాన్ని తలపించేలా అన్నమయ్య వేదధ్యయనాన్ని నామమాత్రంగా ప్రస్తావించాడు.

" ఈ రీతి లోకమెల్లా దమయిచ్చు కొల దులనయితే
దూరాన గొర్కెరలు చదువవా వేదాలు " 11-3-158

**6.7.3 సంధ్య :**

సూర్యోదయ మధ్యాహ్నం సూర్యాస్తమయ కాలాలను త్రిసంధ్యలని వ్యవహరిస్తారు. ప్రాంతః సాయం సంధ్యలలో వార్చి గాయత్రీజపం చేయడం బ్రాహ్మణుల ఆనవాయితీ. దీన్నే సంధ్య వార్చడం అంటారు. సహజ వైష్ణవాచార వర్తనుల సహవాసమే తమకు సంధ్యావార్చడం వంటిదని అన్నమయ్య అభిప్రాయపడడం గమనార్హం.

" సహజ వైష్ణవాచార వర్తనుల
సహవాసమే మా సంధ్య " 1-10

**6.8 పూజా విధానం :**

విశ్వరూపుడు, విరాట్స్వ రూపుడయిన భగవంతుణ్ణి యెదలో పదిలంగా నిలపడం అర్చించి ఆరాధించడం అందరికీ సాధ్యపడే పనికాదు. కాబట్టి తమతమ అబిరుచులను బట్టి తదనుగుణవయిన రూపాలను ఏర్పరచుకొని అర్చించే ఆచారం వచ్చి ఉంటుంది. తద్వారా ఏకాగ్రత, తన్మయత్వము కుదిరి క్రమేపి భగవదనుభూతి సిద్ధించే అవకాశం ఉంది. అందేకే మన హైందవ సాంప్రదాయంలో అర్చనకు అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. నేడు వ్యాప్తిలో వున్న అర్చన విధానాన్ని అన్నమయ్య నాడు కూడా అమలులో ఉన్నట్లు ఆయన రచనలు తెలియ జేస్తున్నాయి. మనము ఏర్పరచుకున్న భగవన్మూర్తిలోనే ఆ భగవంతుణ్ణి ఆవహించుకొని కోరడం ఆవాహనం (ఆవాహయామి) ఆ తరువాత భగవంతునికి ఆసనాన్ని సమర్పిస్తారు(ఆసనం సమర్పయామి). హస్తంలో అర్ఘ్యం ఇస్తారు.

(హస్తమో) : అర్ఘ్యం సమర్పయామి (తరువాత పాద్యాన్ని సమకూరుస్తారు. (పాదయో: పాద్యం సమర్పయామి . తరువాత స్నానం చేయిస్తారు. స్నపయామి స్నానం సమర్పయామి. ఆ తరువాత ఆచమనీయం చోటుచేసుకుంటుంది. స్నానానంతరం ఆచమనీయ సమర్పయామి. చందనం పూస్తారు. గంధం ధారయామి. తరువాత వస్త్రాలు సమర్పిస్తారు. వస్త్రయుగ్మం సమర్పయామి. యజ్ఞోపవీతాన్ని వేస్తారు. యజ్ఞోపవీతం సమర్పయామి. యజ్ఞోపవీతానికి బదులు అక్షతలు వేస్తారు. యజ్ఞోపవీతార్థం అక్షతన్ సమర్పయామి. ఒక్కొక్క మంత్రాన్ని చెబుతూ తరువాత పూలు వేస్తూ పూజిస్తారు. పుష్పానాని పూజయామి. స్వామికి ధూపం వేస్తారు. ధూపమాఘ్రాపయామి. దీపం చూపిస్తారు. దీపం దర్శయామి. స్వామికి నైవేద్యాన్ని ఉంచుతారు. నైవేద్యం సమర్పయామి. తాంబూలం ఉంచుతారు. తాంబూలం సమర్పయామి. చివరగా హారతి ఇస్తారు. కొన్ని ఆలయాల్లో జరిగే ఈ హరాతిని ముత్యాల హారతి అని కూడా వ్యవహరిస్తారు. నేటికీ తిరుమల ఆలయంలో వెంగమాంబ పేరు మీదుగా తిరిగొండవారి ముత్యాల హారతి జరగడం గమనించదగ్గ అంశం. ఈ పూజా విధానాన్ని దృష్టిలో పెట్టుకొని అన్నమయ్య రచించిన ఒక కీర్తన నాటి పూజా విధానానికి దర్పణం.

"ఇంతకంటే నేమీ సేసేమిదే మామానస పూజ
సంతతము నీవు తొల్లే సర్వ సంపన్నుడవు
అంతర్యామివైన మీకు నావాహనమదివో
అంతటా విష్ణు డ మీకు నాసనము వేసినది
వంతపు కోనేరే మీకు బలుమారు నర్ఘ్యము
చెంతనే గంగాజలము చల్లే మీకు బాద్యము
జలధులన్నియును నాచమనీయము మీకు
అలయా వరుణజల మదియే స్నానము
వలనుగా హిమహిమలే వస్త్రా భరణములు
అలవేదములే మీకు యజ్ఞోపవీతములు
యిరువుగ గుబ్బతొల్లిచ్చినదే మీకు గంధము
ధరమాలాకాయిని పూదండలే మీకు పువ్వులు
ఉరుగతి మైనుల హోమమే మీకు ధూపము
తిరమై మీకు రవి తేజమే దీపము
నానామృతమునే మీకు నైవేద్యతాంబూలములు
షోడశ భక్తి షోడశోపచారములు
అనుక శ్రీ వేంకటేశ అల్మేల్మంగ పతివి
తానకపు జపములే తగమీకు నుతులు" 2-272

"సంతసాన మా టీలాడే సంబురముతోడనే
యింతలో మూత్యాల ఆరతెత్తి మఱచితిని" 13-159

"అంగనల చూపులు ఆరతుల వంటివి
కుంగక నీవు కొలువై కూచున్నవేళ" 2-292

**6.8.1 అఖండదీపం :**

ఆలయ ప్రాంగణాల్లో పెద్ద గంగాళంలో ఎప్పుడూ ఒక దీపం వెలుగుతూ ఉంటుంది దీన్నే అఖండ దీపం అంటారు.

"దిట్టయై కోరి యఖండ దీపమెత్త గ బోలు
నిట్ట చూపే చూచీని నిష్వైరగై" 30-61

మారనాత్త్రాయితే ఇతి మంత్రః అని మంత్రశబ్దానికి వ్యుత్పత్తి. మననం చేసి తరించేదు!

మంత్రాలు ఏర్పడ్డాయి. గురుముఖతః ఒక మంత్రాన్ని పొంది, దాని అధిదేవతల నుద్దేశించి తదేక ధ్యానంతో జపిస్తే దైవ సాక్షాత్కారం సిద్ధిస్తుందని పెద్దలు చెబుతారు. ఇలాంటి మంత్రజపం మోక్షాన్ని ఉద్దేశించిగాని లేదా ఐహిక లక్ష్యాలుద్దేశించిగానిచేస్తూ ఉంటారు. యోగ సాధనలో కూడా మంత్రోపదేశ ప్రాముఖ్యతం వహిస్తుంది.

"కొంగుపై డియగు గురుమంతంబులు
సంగడి వైష్ణవ సంభాషలు
నింగికి భూమికి నిజపురాణములు
సంగతిగలనీ సంకీర్తనలు" 3-247

"తనివోని యాగ తంత్రములు లక్షలు సంఖ్య
అనఘుడై చేసిన యటమీ ద" 1-144

"కొండల కొట్టగొనల గోరమైన తపములు
పండు బలములలోని పచ్చిమేతలు" 30-190

**6.9 వ్రతం :**

ఏదయినా ఒక నియమాన్ని నిర్విఘ్నంగా నిరంతరంగా సశాస్త్రీయంగా పాటిస్తే, దాన్ని వ్రతం అంటారు. ఏకాదశి, శిరాత్రి వంటివి దైవ సంబంధమయిన ఆధ్యాత్మిక వ్రతాలు.

" ఇతర సతులతో నీవెపుడు మాటాడకుండా
వ్రతము వట్టించెనా వనిత నీకు" 30-512

**6.9.1 ధనుర్మాస వ్రతం:**

మార్గశిరంలో వచ్చేది ధనుర్మాసం. ఈ మాసంలో ఆచరించే వ్రతాన్ని ధనుర్మాస వ్రతమని వ్యవహరిస్తారు. గోకులంలో గోపికలు కాత్యాయనీ వ్రతాన్ని ఈ మాసంలోనే ఆచరించినట్లు భాగవత కథనం. గోదాదేవి కూడా ఈ నెలలోనే ఈలాంటి వ్రతాన్ని ఆచరించి ఆశయ సిద్ధి పొందిందని ఐతహ్యం. దీన్నే తిరప్పావై వ్రతం అని అంటారు. వైష్ణవులు గోదాదేవి రచించిన తిరుప్పావైలోని పాశురాలను గానం చేస్తూ ఈ వ్రతాన్ని కొనసాగిస్తారు. ఇదే ధనుర్మాస వ్రతమనే వ్వహరింపబడుతుంది. ప్రాతఃకానాన లేచి స్నానం చేసి దివ్యప్రబంధ పారాయణం చేసి ఉపవాసముండి విష్ణువు నారదించడం ఈ వ్రతం ముఖ్యాంశం.

"అరుదుగా ధూపముల బహు దీ
పాదులను తాంబూల విధులను
పరబూజింపుఁడు సమస్త
ప్రభు ధనుర్మాసమున విధులన్ఘనులు" 11-2-45

**6.10 సన్యాసాలు :**

బ్రహ్మచర్య గృహస్థ, వానప్రస్థ సన్యాసాలనే చతురాశ్రమాలు నాటికి, నేటికీ కూడా ఉన్నాయి. అన్నిటినీ సన్యసించి పరివ్రాజకులై తిరిగే వారు అన్నమయ్య కాలంలోనే ఉన్నట్టు ఆయన శృంగార సంకీర్తలోని సన్యాస శబ్ద ప్రయోగం సూచిస్తుంది.

"సారె సారె వీడలేలు శాఖా (కా) హారములు
సారమైన సిగ్గులు పైపై సన్యాసాలు " 13-265

**6.11 తులసి :**

తులసి వైష్ణవులకు అత్యంత ప్రీతిపాత్రం. విష్ణుదేవుల అర్చామూర్తులను పూజించేటపుడు ఉపయోగించడం పరిపాటి. ఇంటి ప్రాంగణంలో తులసిమొక్క పాతి తులసకోటను నిర్మించి పెంచడంతోబాటు, ముత్తయిదువులు ఆరాధించే ఆచారం నాటికీ నేటికీ కూడా ఉంది. వైద్యపరంగానూ తులసి ఉపయోగం ఎంతయినా వుంది. తులసీదళంతోనే భగవత్కృపకు పాత్రులయిన వైష్ణవులెందరో ఉన్నారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని అన్నమయ్య వైష్ణవ ఘనతనుతులసివల్ల పొందగలిగిన " తుల " లేని ఔన్నత్యాన్ని ఒక ఆధ్యాత్మ సంకీర్తవలో పేర్కొన్నాడు

"పట్టెడు దులసి నీపాదములపై బెట్టి . ..
జట్టి గొనిరి మొక్షము జాణలు నీదాసులు" 3-49

**6.12 ఇంటి దైవం :**

తమ పూర్వులు ఆరాధించిన దైవాన్ని తరతరాలుగా ఆరాధించడం పరిపాటి. తమ పూర్వులు ఆరాధించిన దైవం తమ కుటుంబ సంక్షేమాన్ని సౌభాగ్యాన్ని తామర తంపరలుగా పెంచుతుందనే దృఢ విశ్వాసం ఈనాటికీ ఉంది. తమ కుటుంబ కార్యక్రమాలన్నింటిలోను ఆదైవానిదే అగ్రతాంబూలం. ప్రతి పనీ చేసేముందు ఆ దేవుని ప్రార్థించి అనుగ్రహం పొందడానికి ప్రయత్నింస్తారు. ఇంటివారు ఆరాధించే దైవం కాబట్టి ఇంటి దైవ మనే మాట సార్థకం అయింది. కొన్ని కుటుంబాలు కలిపిన ఒక కులం వారు ఆరాధించే దైవాన్ని కులదైవమని అంటారు. ఈ పద్ధతి అన్నమయ్య కాలంలో కూడా ఉన్నట్టు ఆయన కీర్తలు చెబుతాయి.

"పిల్లిగాని నల్లిగాని పిన్న యెలుకైన గాని
కల్లగాని పొల్లగాని కాని యేమైనా
బల్లిదు డై వేంకటాద్రి పై నున్న యాతడే మ
మ్మెల్ల కాలమును నేలే యింటిదైవము " 1-214

**6.13 బలి :**

బలి శబ్దానికి ఆమారమని అర్థం. శక్తికి సంబంధించిన దేవతలకు, క్షుద్ర దేవతలకు జంతు బలులు ఇవ్వడం నేటికీ కనిపిస్తుంది. అయితే ఇప్పటికంటే కూడా పూర్వ కాలంలో జంతుబలులు

ఎక్కువగా ఉండేవని తెలుస్తుంది. అలాంటి బలులు, ఆహుతిలు ఏవీ అవసరం లేదు. స్వామిని నమ్మి ఉంటేనే చాలు అని తెలియజేస్తూ ఆ బలుల జాబితాను ఈ క్రిది కీర్తనలో అన్నమయ్య పొందుపర్చాడు.

" మారు చేతులీయ వద్ద మారుగాళ్లియ వద్దు
బీరాన గుండెలు గోసి పెద్దవద్దు
ఊరకే మీవారమని వున్నజా లు
సిడిదల లియ్యవద్దు జీవాల జంపవద్దు
బడి బడి పగ్గాల బొరవద్దు " 11-2-62

**6.14 నమ్మకాలు :**

జనంలో ఎపుడేర్పడ్డవోకాని పరంపరాగతంగా కొన్ని నమ్మకాలు వస్తూ ఉంటాయి. వాటిని లౌకికాలు, ఆధ్యాత్మికాలు అని వర్గీకరించుకోవచ్చు. అన్నమయ్య కాలంలో వ్యాప్తిలో ఉన్న ఆధ్యాత్మిక నమ్మకాలను అక్షర బద్ధం చేసి అన్నమయ్య తరువాత వారికందించాడు. తాము ఎదురు చూచినంత అందక పోతే జరగక పోతే పూర్వం తాము చేసుకున్న దానఫల మింతేఅని సంతృప్తి చెందడం జనంలో కనిపిస్తుంది. దాని ఫలాన్ని బట్టే అన్నీ తమకు సమకూరుతాయనే విశ్వాసం ఈతలపోతకు జీవనాడి.

" దేవ వర మిచ్చితే తేరకాఁడు పూజరి
భావించి తొల్లిటి దానఫలమింతేకాక " 17-30

విష్ణుపాదం నుంచి ఉద్భవించిన గంగశివుని తలమీద చిందులైనిన గంగ గొప్ప మహిమోపేత మయిందని హైందవుల విశ్వాసం. దానిలో స్నానం చేసిన వారికి, ప్రాణం త్యజించిన వారికి పాపాలు పటాపంచలవుతాయన్న భావన దృఢతరంగా ఉంది. అందువల్లనే గంగాతీర్థస్నానం, గంగతీర్థ సేవనం హైందవులకు అవశ్యకర్తవ్యమని అభిజ్ఞోక్తి. అందువల్లనే అన్నమయ్య తిరుమల్లోని తీర్థాలన్నీ కూడా గంగా తీర్థమని పేర్కొన్నాడు. తత్తుల్యమని అభిప్రాయం.

" తగిన గంగాది తీర్థములు నీకడళ్ల
జగతి దేవతలు నీజల జంతుల " 2-426

మరణిచాక పుణ్యం చేసినవాళ్లు, స్వర్గానికి, పాపం చేసినవాళ్లు నరకానికి వెళతారన్నది హైందవుల గట్టి నమ్మకం. స్వర్గము, నరకము ఉన్నాయన్న ఊహే ఈ నమ్మకానికి బలం.

" హరి కుక్షిగతమై యఖిల లోకములెల్ల
నరకము స్వర్గమన్న నయమెంచనేలా " 11-145

వాగ్గేయకారులలో దీక్షితులు, శ్యామశాస్త్రి త్యాగయ్య లాంటివారు మధ్య తరగతి వ్యక్తులకు, సంస్కృత ప్రావీణ్యం గలవారికి, మాతృ భాషలో బాగా పరిచయమున్నవారికి అనుకూలంగా సంగీత గమకాలతో కృతులు వ్రాశారు. అయితే అన్నమయ్య సామాన్యులకు కూడా అందుబాటులో వుండే

రాగాల్ని కీర్తనలు వ్రాశాడు. తనకంటె ముందున్న వీరశైవ విశృంఖాలాన్ని గమనించి వారు మతాన్ని ప్రచారం చేసిన సాహిత్య ప్రక్రియల్ని దృష్టిలో పెట్టుకొని తానుకూడా అదే రీతిలో వ్రాశాడు. జానపదులు మెచ్చుకొనే విధంగా ఆధ్యాత్మిక భావనల్ని తుమ్మెద, చిలుక, హంస, తందాన, లాలి, జోల మొదలయిన సంబోధనలలో వివరించాడు. మచ్చుకు కొన్ని

తుమ్మెదపద :

" తొల్లింటి వలెగావు తుమ్మెదా ఇంక
పొల్లవుగా మమ్ము నో తుమ్మెదా " 4-9

చిలుకపాట :

"జీవాత్ముమై యుండు చిలుకా నీ
వావలికి పరమాత్ముడై యుండు చిలుకా " 1-50

హంసపాట :

" దిబ్బలు పెట్టుమ దేలినదిదివో
ఉబ్బు నీటి పై నొక హంస " 1-16

తందనాన పాట :

" తందనాన ఆహి తందనాన పెరే
తందనాన భళా తందనాన " 7-151

లాలిపాట :

" లాలనుచు నూచేరు లలన తిరుగడల
బాల గండవర గోపాల నిను జాల " అ.చ.పీ.పు 63

జోలపాట :

" జ్యోవచ్చుతానంద జోజోముకుంద
రావె పరమానంద రామగోవింద " అ.చ.పీపు . 61

అన్నమయ్య పాడినవి 32 వేల కీర్తనలు. అయితే లభ్యమయినవి 12 వేలు మాత్రమే. లభ్యం కాని కీర్తనలలో కూడా అన్నమయ్య దర్శించిన గ్రామాలు, గ్రామ దేవతలు, గ్రామీణుల అలవాట్లు, నమ్మకాలు, వృత్తులు మొదలయినవాని 'ఉల్లేఖనం' ఉండి ఉండవచ్చు. త్యాగయ్య, క్షేత్రయ్య మొదలయినవారిలో కంటె 'గ్రామీణ సంస్కృతి ' అర్థం చేసుకోవడానికి అన్నమయ్య కీర్తనలు సహకరిస్తాయనడంలో సందేహంలేదు.

## సంఖ్యా సూచి

1. తాళ్లపాక అన్నమయ్య సాహిత్యంలో తెలుగునాడు, పు. 15

2. తాళ్లపాక అన్నమయ్య సాహిత్యంలో తెలుగునాడు, పు. 16

3. తాళ్లపాక కవుల పదకవితలు - భాషా ప్రయోగ విశేషాలు, పు. 502

   ఎ. తాళ్లపాక అన్నమయ్య సాహిత్యంలో తెలుగునాడు, పు. 19

4. రామయ్య - త్యాగయ్య,పు. 56

5. తాళ్లపాక అన్నమయ్య సాహిత్యంలో తెలుగునాడు, పు. 23

6. 14-153, 7-46, 17-184, 11-77, 13-445, 26-49, 20-240, 8-161, 12-57, 11-329, 11-3-134, 9-94, 13-192, 18-194, 28-96, 7-140, 1-67, 1-400, 2-110, 9-183, 20-209, 13-60, 17-184, 20-408, 11-2-45, 2-143, 7-192, 11-47

7. 8-190, 8-93, 14-80, 31-325, 22-21, 25-490, 25-252, 17-290, 17-45, 17-291, 17-501, 17-245, 3-235, 27-139, 3-236, 24-472, 24-403, 28-123, 20-225, 20-257, 20-449, 25-153, 28-108, 3-580, 3-234, 10-209, 19-500, 19-497, 19-458, 19-357, 19-302, 30-396, 13-108, 31-476, 29-326, 25-577, 25-324, 25-133, 17-563.

8. 22-432, 31-157, 4-40, 30-368, 20-592, 25-424, 30-489, 25-175.

9. 2-364, 25-143, 24-414, 24-479, 29-154, 24-479, 12-141, 13-470, 29-454, 20-95, 10-128, 19-22, 20-450, 13-183.

10. 24-367, 26-50, 29-323, 25-165.

11. 10-168, 10-282, 19-329, 25-249, 30-161.

12. 10-78, 26-157, 27-495.

13. 8-179, 13-47, 20-227, 20-229, 20-232, 20-237.

14. 17-162, 17-455, 19-342, 27-498, 29-245, 29-552, 31-33.

15. 3-562, 3-556, 13-451, 27-205, 25-162.

16. 10-172, 22-432, 8-233, 8-235, 10-369, 24-174.

17. 32-40, 7-39, 7-19, 6-178, 15-146.

18. 1-259, 3-94, 5-162, 13-229, 13-455, 13-513, 19-524, 27-370, 31-388.

19. 2-117, 2-125, 2-137, 2-138, 2-236, 5-13, 5-261, 5-278, 6-93, 6-112, 6-228, 7-9, 7-4, 7-44, 7-121, 7-274, 9-217, 9-218, 9-231, 14-141, 14-140, 15-217, 19-206, 19-343, 19-471, 19-472, 22-17, 22-314, 22-430, 24-209, 24-436, 25-158, 25-385, 27-202, 27-472, 29-241, 30-482, 31-120, 31-182, 31-183, 31-128, 31-329, 13-495, 24-210, 24-300, 10-175, 10-175, 10-162, 10-140, 10-29, 18-271, 1-85, 1-436, 1-453, 8-151, 8-236, 11-1-171, 11-1-193, 11-1-194, 11-1-202, 11-1-215, 11-1-218, 11-1-229, 11-1-232, 11-1-136.

20. 3-237, 19-331, 26-175, 27-436.

21. 11-1-167, 11-1-164, 11-1-163.

22. 10-279, 7-133, 8-144, 8-148, 8-232, 9-13, 9-213, 9-232, 10-155, 10-167, 11-1-172, 11-1-188, 11-1-211.

# ఉపయుక్త గ్రంథసూచి


| | | |
|---|---|---|
| అనంతకృష్ణ శర్మ, రాళ్లపల్లి, రామసుబ్బశర్మ, గౌరిపెద్ది | : | శృంగార సంకీర్తనలు : అన్నమాచార్య విరచితములు, సంపుటం 19, 20 1965, సంపుటం 22, 1975 తి.తి. దేవస్థానముల ప్రచురణ, తిరుపతి |
| అనంతకృష్ణ శర్మ, రాళ్లపల్లి శ్రీనివాసాచార్యులు, ఉదయగిరి | : | ఆధ్యాత్మ సంకీర్తనలు, అన్నమాచార్య విరచితములు, సంపుటం 7-181 సంపుటం 8-1952, తి.తి. దేవస్థానముల ప్రచురణ, తిరుపతి |
| అనంతకృష్ణ శర్మ, రాళ్లపల్లి | : | ఆధ్యాత్మ సంకీర్తనలు, అన్నమాచార్య విరచితములు, సంపుటం 9,10 1952, సంపుటం 11-, 1955 తి.తి. దేవస్థానముల ప్రచురణ, తిరుపతి |
| అనంతకృష్ణ శర్మ, రాళ్లపల్లి | : | శృంగార సంకీర్తనలు, అన్నమాచార్య విరచితములు, సంపుటం 13, 1960 సంపుటం 14, 1961 తి.తి. దేవస్థానముల ప్రచురణ, తిరుపతి |
| ఆనందమూర్తి, వేటూరి | : | తాళ్లపాక కవుల కృతులు - వివిధ సాహితీ ప్రక్రియలు, ప్రభాకరం ప్రచురణలు, హైదరాబాదు, 1974. |
| ఆనందమూర్తి, వేటూరి | : | తాళ్లపాక కవుల పదకవితలు, భాషా ప్రయోగ విశేషాలు ప్రభాకర ప్రచురణలు హైదరాబాదు, 1976. |
| ఆనందమూర్తి, వేటూరి | : | తొలి సంకీర్తన కవులు, ఆంధ్ర ప్రదేశ్ సంగీత, నాటక అకాడమి, కళాభవన్, హైదరాబాదు, 1975 |

ఆనందమూర్తి, వేటూరి : వైష్ణవాంధ్ర వాఙ్మయం శ్రీనివాసం,
6/2, ఆర్.టి. విజయనగర్ కోలనీ,
హైదరాబాదు 1986

ఆరుద్ర : సమగ్ర ఆంధ్ర సాహిత్యం,
7 వ సంపుటం,
యం. శేషాచలం అండ్ కో
మద్రాసు, 1965

ఆరుద్ర : సమగ్ర ఆంధ్ర సాహిత్యం,
11వ సంపుటం,
వెల్డన్ ప్రెస్, మద్రాస్, 1967

ఉమాదేవి, జి. : తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనల్లో
కవి సమాయలు,
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి
సమర్పించిన లఘు సిద్ధాంత వ్యాసం
అ ముద్రితం, 1986, తిరుపతి

కృష్ణమాచార్య, ఎక్కిరాల : కళ్యాణ సంస్కృతి,
తి.తి. దేవస్థానముల ప్రచురణ,
తిరుపతి, 1980.

కృష్ణమూర్తి, సి : రాయలసీమలోని ముఖ్య దేవాలయాలు,
58, గోవిందరాజు నగర్, తిరుపతి, 1982.

కృష్ణారావు, వై.వి.
బలరామమూర్తి, ఏటూకూరి : ఆంధ్ర ప్రదేశ్ దర్శిని
విశాలంధ్ర పబ్లిషింగ్ హౌస్
చంద్రం బిల్డింగ్స్
విజయవాడ, 1976.

ఖండవల్లి లక్ష్మీ రంజనం : ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి
బాలసరస్వతి బుక్ డిపో
ఎడ్యుకేషనల్ పబ్లిషర్స్
కర్నూలు, మద్రాసు.

గంగప్ప, ఎన్ : అన్నమాచార్య ప్రముఖ వాగ్గేయకారులు
తులనాత్మక అధ్యయనం,
శశీ ప్రచురణలు, గుంటూరు, 1992

గంగప్ప, ఎన్ : అన్నమాచార్యుల సంకీర్తనలు -
రాయలసీమ మాండలిక పదప్రయోగం,
భారతి, మాసపత్రిక, డిసెంబరు, 1976.

గంగప్ప, ఎన్ : తెలుగు వాగ్గేయకారులు,
యువభారతి,
5, కింగ్స్ వే,
సికింద్రాబాదు, 1983.

గంగప్ప, ఎన్ : పదకవితా పితామహుడు
శశీ ప్రచురణలు,
గంటూరు, 1986.

గంగప్ప, ఎన్ : తెలుగులో పదకవిత,
శశీ ప్రచురణలు,
సి-73, శ్రీనివాసనగర్
గుంటూరు, 1983

గోపీకృష్ణ : శ్రీనివాస మంగాపురం మరియు
మన ఆలయము చరిత్ర
తి.తి. దేవస్థానముల ప్రచురణ,
తిరుపతి, 1980

గోవిందరాజు. పి : అన్నమయ్య కీర్తించిన కదిరి
నృసింహస్వామి
ఆంధ్ర ప్రభ దినపత్రిక
ఆదివారం అనుబంధం
6-7-1986.

గోవిందరాజు.సి : తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనల్లో ఉత్సవ విశేషాలు, శ్రీనివాస ప్రచురణలు, రామసముద్రం, 1987.

గోవిందస్వామి నాయుడు, ఎం : అనంతపురం జిలా గ్రామ నామాలు - భాషా సామాజిక పరిశీలన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సమర్పించిన సిద్ధాంత వ్యాసం అముద్రితం, 1983.

చిన్నన్న, తాళ్లపాక : అన్నమాచార్య చరిత్రము తి.తి.దేవస్థానముల ప్రచురణహ తిరుపతి.

చెంగల్రాయ శెట్టి, కె : ఆంధ్రుల సాంఘిక ఆర్థిక చరిత్ర - (శాసనాలు, సాహిత్యం, ఆధారంగా) (క్రీ.శ. 1300-1600) ముద్రితం పి.హెచ్.డి. శ్రీ.వెం. సిద్ధాంత గ్రంథం, తిరుపతి 1991

చెంగారెడ్డి, డి : చిత్తూరు జిల్లా స్థలపురాణాలు సంస్కృతి ప్రియదర్శిని పబ్లికేషన్స్ తిరుపతి, 1985

జగన్నాథరావు, బి.డి. : శృంగార సంకీర్తనలు, అన్నమాచార్య విరచితములు, సంపుటం 18 తి.తి.దేవస్థానముల ప్రచురణ 1964, తిరుపతి.

1964

జయ చంద్రాంరెడ్డి : ప్రచీనాంధ్ర సాహిత్యంలో వినోద క్రీడల పరిశీలన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఎం.ఫిల్., డిగ్రీకి సమర్పించిన సిద్ధాంతవ్యాసం, నవంబర్, 1978

జోగారావు, యస్వీ : ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర ఆంధ్ర విశ్వకళా పరిషత్, వాల్తేరు, 1961

తంగెడ కిషన్‌రావు : ప్రాచీనాంధ్ర కావ్యాలలో జానపద విజ్ఞానం, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి పి.హెచ్.డి.పట్టం కోసం సమర్పించిన సిద్ధాంతవ్యాసం, అముద్రితం, 1990

తిరువేంగడ సూరి, జి : తిరుమల తిరుపతి క్షేత్ర మాహాత్మ్యము, జి.టి. సూరి, శ్రీకాళహస్తి, 1982

దమోదరం,టి : జానపద సాహిత్యంలో యాదవ యుద్ధకథలు - సాహిత్య సామాజిక, సాంస్కృతిక అంశాలు, రాజేశ్వరి పబ్లికేషన్స్, 380-ఎ, గాలివీది, తిరుపతి, 1989

నరసయ్య, యస్.పి. : ఆంధ్రదర్శిని, విశాలాంధ్ర ప్రచురణాలయం, బంకిన్హోం పేట పోస్టు, విజవాడ, 1954

నరసింహాచార్యులు, చేట్లూరు : ఖాద్రి స్థల పురానం, కదిరి, అనంతపురం జిల్లా, 1934

నాగభూషణం, రాంపల్లి : తిరుపతి క్షేత్ర సాహిత్య సమీక్ష, పవన్‌కుమార్ ప్రచురణలు, తిరుపతి, 1983

నారాయణాచార్యులు, పుట్టపర్తి : వాగ్గేయకార పదకృతి సాహిత్యం, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి, కళాభవన్, హైదరాబాదు, 1975

ప్రతాప్‌రెడ్డి, సురవరం : హిందువుల పండుగలు; బాలసరస్వతి బుక్ డిపో, కర్నూలు, 1953

ప్రభాకర శాస్త్రి, వేటూరి : అన్నమాచార్య విరచితం - అధ్యాత్మ సంకీర్తనలు, 5వ సంపుటం తి.తి. దేవస్థానముల ప్రచురణ, తిరుపతి, 1950

: శృంగార సంకీర్తనలు, అన్నమాచార్య విరచితములు సంపుటం 4, తి.తి. దేవస్థానముల ప్రచురణ, తిరుపతి, 1947

: అన్నమచార్య చరిత్రము, తి.తి. దేవస్థాన ప్రచురణ, తిరుపతి, 1949

పార్వతీదేవి, పి : అన్నమయ్య సంకీర్తనలు - నాయికా నాయకతత్త్వం, శ్రీ, వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి, పిహెచ్.డి పట్టంకో సంపుమర్పించిన సిద్ధాంతవ్యాసం, తిరుపతి, 1990

బలాసుబ్రహ్మణ్యం, జూలకంట : అన్నమయ్య పదకవితల్లో రామకథ, 6-2-96, ఎ.టి. నగర్, తిరుపతి, 1981

మునిరత్నం. జె : అన్నమయ్య ఆళ్వారులు - తులనాత్మక పరిశీలన, కల్పనా పబ్లికేషన్, తిరుపతి, 1992

మహాదేవ శాస్త్రి. కొట : హిందూదేశ పుణ్యక్షేత్రాలు, 2వ లైనే, క్రాస్ రోడ్డు బ్రాడీపేట, గుంటూరు, 1951

మోహన్, జి.యస్ : ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన దేవాలయాలు, శ్రీనివాస పబ్లికేషన్స్, మలయపూరు- 515 766, వయా కల్యాణదుర్గం, అనంతపురం జిల్లా

మోహన్, మేడసాని : అన్నమయ్య పదాల్లో భక్తిరస సోపానాలు ఆంధ్రజ్యోతి దినపత్రిక, 1-4-1987

రంగనాథాచార్యులు కె.కె. తెలుగులో తొలి సామాజ కవులు ఆంధ్ర సారస్వత పరిషత్తు తిలక్ రోడు హైదరాబాదు

రంగనాథాచార్యులు, ఉప్పల తిరుపతి చరితము (అనువాద గ్రంథము) తి.తి. దేవస్థానముల ప్రచురణ, తిరుపతి 1978

రజనీకాంతరావు, బాలాంత్రపు ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము, విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ, 1958

అన్నమయ్య అధ్యాత్మిక కృతి, ఆంధ్రప్రభ, దినపత్రిక, 16-6-1985

రఘునాథాచార్యులు ఎస్.బి సప్తగిరి, తి.తి. దేవస్థానముల ప్రచురణ, తిరుపతి. 1986

రఘుమారెడ్డి, యెల్దండ పల్లె పదాలలో ప్రజా జీవనము. గురుకుల విద్యా పీఠం, యెల్దండ, కలువకురి తాలూకా. మహబూబ్‌నగర్ జిల్లా 1979

రాజగోపాలరాజు, శి శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల జీవిత చరిత్రము తాళ్లపాక చినతిరువేంగళనాథుడు (చిన్నన్న), తి.తి. దేవస్థానముల ప్రచురణ, తిరుపతి, 1976

రామచంద్ర. తిరుమల : తెలుగు పండుగల్లు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు, 1975

రామసుబ్బ శర్మ, గండపెద్ది : అన్నమాచార్య సారస్వత కళారాధనము, సప్తగిరి, మాసపత్రిక, అక్టోబరు, 1975

రామసుబ్బ శర్మ, గౌరిపెద్ది : ఆధ్యాత్మ సంకీర్తనలు
అన్నమాచార్య విరచితములు
సంపుటం 1, 1980 సంపుటం 2
1981 టి.టి.డి. ప్రచురణ, తిరుపతి

రామసుబ్బ శర్మ, గౌరిపెద్ది : తాళ్లపాక అన్నమాచార్య జీవిత చరిత్రం,
తాళ్లపాక చిన తిరువెంగళనాథ విరచితము,
టి.టి.డి. ప్రచురణ,
తిరుపతి - 1978

రామసుబ్బ శర్మ, గౌరిపెద్ది : శృంగార సంకీర్తనలు,
అన్నమాచార్య విరచితములు
సం.12, 1976
సం.24, 1977
సం.25, 1977
సం.26, 1979
సం.28, 29 1980
సం. 31, 1984
తి.తి.దేవస్థానముల ప్రచురణ, తిరుపతి

రామసుబ్బ శర్మ, గౌరిపెద్ది : శృంగార సంకీర్తనలు,
అన్నమాచార్య విరచితములు,
సంపుటం 32, 33, 34, 35
అముద్రితం

రామరాజు, బిరుదురాజు : తెలుగు జానపద గేయ సాహిత్యము
జానపద విజ్ఞాన ప్రచురణలు
హైదరాబాదు, 1978

రామలక్ష్మి, బిరుదురాజు : తెలుగు జానపద గేయ సాహిత్యము
జానపద విజ్ఞాన ప్రచురణలు
హైదరాబాద్ 1978

రామలక్ష్మి, ఆరుద్ర : తాళ్లపాకవారి పలుకుబళ్ళు,
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
హైదరాబాదు, 1971

లింగమూర్తి, కపిలవాయి : సాలగ్రామ చరిత్రమ్, 1534
వాణీ సదనం, నాగర్ కర్నూలు, 1984

లీలావతి, పొన్నా : అన్నమయ్య సంకీర్తనల్లో జానపద గేయ
ఫణితులు, పొన్నా పబ్లికేషన్స్
పానకం, చంద్రగిరి తాలూకా,
చిత్తూరు జిల్లా, 1986

విజయరాఘవాచార్యులు. బి : శృంగార సంకీర్తనలు,
అన్నమాచార్య విరచితములు
సంపుటం 3, టి.టి.డి. ప్రచురణ,
తిరుపతి, 1937

విజయలక్ష్మి, మూలె : కమలాపురం తాలూకా రెడ్ల కుల గాథలు,
ఇంటిపేర్లు, గోత్రాలు - భాషా సామాజిక
పరిశీలన, పిహెచ్.డి. సిద్ధాంత గవ్వాసం,
ఎమ్బిఎమ్మార్ ప్రచురణలు,
నిడుజువ్వి 516309

విద్యావతి, ఎ : తాళ్లపాక కవుల సాహిత్య సేవ
ఎ.లక్ష్మణస్వామి, జిల్లా కోర్టు దగ్గర,
ఈడేపల్లి, మచిలీపట్నం - 1979

విశ్వనాథ రెడ్డి, కేతు : కడప ఊర్ల పేర్లు
నవ్య పరిశోధక ప్రచురణలు,
తిరుపతి, 1976

వాణి, కేసర్ల : తాళ్లపాక అన్నమాచార్యుల పద కవితల్లోని
అలంకారాలు పరిశీలన
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి
సమర్పించిన పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం
అముద్రితం, 1982

వేంకట సుబ్రమణ్యం, యం : అన్నమాచార్య నాట్య సంకీర్తనలు,
భారతి మాస పత్రిక, మే, 1983

వెంకట రమణ, ఆదిభట్ల : మన వాగ్గేయకారులు,
సప్తగిరి, మాసపత్రిక,
నవంబరు, 1986

వెంకట శేషయ్య, వెనుమూరు : తాళ్లపాక కవులు
బాలజీ ప్రెస్, చిత్తూరు - 1979

వేంకట రంగయ్య, మామిడిపూడి : సంగ్రహ ఆంధ్ర విజ్ఞాన కోశము,
8వ సంపుటం, సంగ్రహ ఆంధ్ర విజ్ఞాన
కోశ సమితి, హైదరాబాదు, 1971

వేంకట రామిరెడ్డి, బత్తుల : రాయలసీమ పుణ్యక్షేత్రాలు,
అనంత సాహితీ పబ్లికేషన్స్, గుత్తి,
అనంతపురం జిల్లా, 1986

వేణుగోపాల్, విట్ట : ప్రాచీనాంధ్రసాహిత్యంలో గిరిజన జీవ చిత్రణ
18వ శతాబ్దం వరకు
ఉస్మానియా విశ్వవిద్యాలయ పిహెచ్.డి.
సిద్ధాంత వ్యాసం, అముద్రితం

శారద, కె : తెలుగు పరిపాలనా పరిభాష-మధ్యయుగం
లాస్య పబ్లికేషన్స్,
తిరుపతి, 1987

శివప్ప, దాశెట్టి : తాళ్లపాక అన్నమయ్య సాహిత్యంలో
తెలుగునాడు
జోత్స్న స్రవంతి పబ్లికేషన్స్
రామాకులపల్లె, 1990

శ్రీనివాసాచార్యులు, ఉదయగిరి : ఆధ్యాత్మిక సంకీర్తనలు
అన్నమాచార్య విరచితము,
సంపుటం 6, టి.టి.డి. ప్రచురణ
తిరుపతి, 1951

శ్రీనివాసాచార్యులు, ఉదయగిరి : శృంగార సంకీర్తనలు,
అన్నమాచార్య విరచితములు,
సంపుటం - 15, 1961
సంపుటం - 17, 1963
టి.టి.డి. ప్రచురణ, తిరుపతి

శ్రీనివాసులు శెట్టి, కామిశెట్టి : తాళ్లపాక అన్నమయ్య పాటలు
టి.టి.డి. ప్రచురణ
తిరుపతి, 1976

శ్రీనివాసులు శెట్టి, కామిశెట్టి : తాళ్లపాక అన్నమాచార్యుల జయంతి
ఉత్సవ సంచిక
టి.టి.డి. ప్రచురణ, తిరుపతి, 1978

శ్రీనివాసాచార్యులు, ఉదయగిరి : అన్నమాచార్య విరచితం అధ్యాత్మ సంకీర్తనలు
6 వ సంపుటంము
తి.తి.దేవస్థాన ప్రచురణ, తిరుపతి, 1951

శ్రీరాములు, బి : అన్నమయ్య సంకీర్తనల్లో గ్రామీణజీవితం,
అన్నమయ్య విగ్రహ ప్రతిష్ఠ ప్రత్యేక సంచిక,
అభినయ ఆర్ట్స్ అకాడమి,
విశాఖపట్నం, 1992

శ్రీరాములు, బి : అన్నమయ్య సంకీర్తనల్లో ఆటలు,
సప్తగిరి పబ్లిషర్స్,
తిరుపతి, మే 1992

సంగమేశం, ముట్నూరి : అన్నమయ్య, యువభారతి
5 కింగ్స్ వే,
సికిందరాబాదు, 1983

సంగమేశం, ముట్నూరి : అన్నమాచార్య సాహితీకౌముది,
టి.టి.డి. ప్రచురణ, తిరుపతి,
1981

సర్వోత్తమరావు, కె : అన్నమయ్య - త్యాగయ్య
పారిజాతా ప్రచురణ
శ్రీపురం కోలనీ,
తిరుపతి, 1988

సర్వోత్తమరావు, కె : అన్నమయ్య హనుమత్సంకీర్తనలు,
పారిజాత ప్రచురణలు, 6-7-554,
శ్రీపురం కాలనీ,
తిరుపతి, 1983

సర్వోత్తమరావు, కె : రామదాసు - త్యాగయ్య
పారిజాత ప్రచురణలు
6-7-554, శ్రీపురం కాలనీ
తిరుపతి, 1984

సర్వోత్తమరావు, కె : సంకీర్తనల్లో సామాన్య మానవుడు,
579వ అన్నమయ్య జయంతి
ఉత్సవ సంచిక,
అభినయ ఆర్ట్స్ అకాడమి, ప్రచురణ
1987, మే విశాఖపట్నం.

సాంబశివరావు, గుమ్మా : అన్నమాచార్య సంకీర్తనలలోని వర్ణనలు
రాజమండ్రి, 1990

సుందరమ్, ఆర్వీయస్ : జానపద సాహిత్య స్వరూపం,
జానపద విజ్ఞాన సమితి,
బెంగుళూరు, 1976

సుగుణ, యస్ : అన్నమాచార్యులు సంకీర్తనలు -
స్త్రీ సంబంధి పాటలు,
గగన్‌మహల్ కాలనీ1-2-310/1,
హైదరాబాదు,1986.

సుధాకర రెడ్డి, తిరుమూరు : కృషీవలుడు అన్నమయ్య,
సప్తగిరి, మాసపత్రిక
తి.తి. దేవస్థాన ప్రచురణ,
తిరుపతి, మే, 1986.

సీతారామమ్మ, ఓరుగంటి : తాళ్లపాక వారి సాహిత్యము సమకాలీన సాంఘిక జీవనము, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి పిహెచ్.డి. పట్టం కోసం సమర్పించిన సిద్ధాంత వ్యాసం. 1990

హనుమచ్ఛాస్త్రి, జానమద్ది : కడప సంస్కృతి - దర్శనీయ స్థలాలు, 1-508, గాంధీనగర్ కడప, 1981

హనుమచ్ఛాస్త్రి, జానమద్ది : దేవుని కడప శ్రీ వేంకటేశ్వర ఆలయ ప్రచురణ, దేవుని కడప కడప జిల్లా, 1978

**కన్నడ గ్రంథాలు :**

అక్కమహాదేవి : అన్నమయ్య మత్తు పురందరదాసు కీర్తన గళ్ సాంస్కృతిక అధ్యయునగళు మైసూరు విశ్వవిద్యాలయానికి సమర్పించినపిహెచ్.డి. సిద్ధాంతవ్యాసం, ముద్రితం 1989

చిదానంత మూర్తి, ఎం : వచన సాహిత్య సామాన్యనిగె సాహిత్య చరిత్రె, 5 వ సంపుటం బెంగుళూరు విశ్వవిద్యాలయప్రచురణ 1975.

శ్రీనివాసరావు, కొరటి : వ్యాసరాయరు ఆనందనిలయ ప్రకాశన, బెంగుళూరు - 16

హిందీ గ్రంథాలు

సంగమేశం, ముట్నూరి : అన్నమయ్య ఔర్ సూర్‌దాస్ టి.టి.డి. ప్రచురణ తిరుపతి, 1976

ఆంగ్ల గ్రంథాలు :

Chandrasekhar, A : Census of India, 1961
Vol. II, Andhra Pradesh Fairs
and Festivals, Part VIII 8 (7)
Nellore District, 1965
Part VII B (II)
Kurnoor District, 1963.

Edgar Thurston : Castes and Tribes of
South India,
Cosmo Publiciations,
Delhi - 110 006
1975.

Mahalingam, T.V. : Administration & Social Life
Under Vizianagaram Second Edn.,
University of Madras
Madras, 1969.

Narasimha Reddy, D : A study of some minor Temple
Festivals,
Padmsri Publications,
Tirupati, 1983

Nilakanta Sastri, K.A., : A History of South India,
Oxford University Press,
Delhi, Bombay, Calcutta, 1976

Parabrahma Sastry, P.V. : Inscriptions of Andhra Pradesh,
Cuddapah District,
Part II
Govt. of Andhra Pradesh
Hyderabad, 1978

Rajagopal, M.V. : Kurnool District Gazetteer,
Govt. Public Bureau,
Hyderabad, 1974.

Ramesan, N : The Tirumula Temple,
T.T.Devasthanams,
Tirupathi, 1980

Rangaswamy Iyyagar, V : Alammelamangapuram
T.T.D. Publications,
Tirupati, 1980

Sarvottama Rao, K : Vaishnavism of Annamacharya, Sapthagiri, Monthly Edition, T.T.D. Tirupati, October, 1984.

Sivasankaranarayana, Bh : Cuddapah District Gazetteer The Govt. Publications Bureau, Hyderabad, 1967.

Sivasankaranarayana, Bh : Anantapur District Gazetter, The Govt. Publications Bureau, Hyderabad, 1970

Subramanyam Sastry, Sadhu : T.T.D. Inscriptions Vol.I, 1931,s Vol. II, 1933 Sri Mahanta's Press 21, Anderson Street, Madras

Subramanyam Sastry, Sadhu : Report on the Inscriptions of the Devasthanams, Tirupathi, Sri Mahanta's Press, 21, Anderson Street, Madras, 1930


Venkataramana Reddy, P : Annamayya's Concept of Avatara, Sapthagiri, monthly T.T.Devasthanams, Publications, Tirupati, Sept. 1984.

Vijaya Raghavacharaya, V : T.T.D. Inscriptions, Vol. III, 1935, Vol. IV, 1936, Vol.V, 1937 Vol. VI Part-I, 1937 Sri Mahanta's Devasthanams Press, 21 Anderson Street Madras.

Vijaykumar, S : Culture of Sacred Town Study of Tirumala Tirupathi S.V. University, Ph.D. thesis 1984.

...RARY & ... TIRUPATI 4.3.7.15.

# రచయిత పరిచయం



పేరు : **డా॥ బొంతు శ్రీరాములు**

తల్లిదండ్రులు : బొంతు మహాలక్ష్మి, బొంతు అప్పలనాయుడు

జన్మస్థలం : అల్లుపాల్తేరు, బాడంగి మండలం, విజయనగరం జిల్లా

విద్యాభ్యాసం : బి.ఎ., ప్రొద్దుటూరు, కడప జిల్లా

పరిశోధన : ఎం.ఏ., శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి
పి.హెచ్.డి. తెలుగు అధ్యయనశాఖ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలం, తిరుపతి

పరిశోధనాంశం : తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనల్లో గ్రామీణ జీవితం

వృత్తి : 1994-96 వరకు ప్రిన్సిపాల్, ఇందిరాగాంధీ డిగ్రీ కళాశాల, బొబ్బిలి
1996-99 తెలుగు లెక్చరర్, ఇందిరాగాంధీ డిగ్రీ కళాశాల, బొబ్బిలి
ప్రస్తుతం - తెలుగు లెక్చరర్, రాజా. ఆర్.ఎస్.ఆర్.కె. రంగారావు కళాశాల, బొబ్బిలి, విజయనగరం జిల్లా

ప్రవృత్తి : చదవడం, వ్రాయడం

ముద్రితాలు : 1. తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనల్లో - ఆటలు
2. తాళ్లపాక అన్నమయ్య సంకీర్తనల్లో - గ్రామీణ జీవితం
అభినయ ఆర్ట్స్ అకాడమి, విశాఖపట్టణం.